ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

విశాఖపట్నం  f: fb.com/vaartha

Published from Visakhapatnam, Vijayawada, Hyderabad,Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

3-10-2024 గురువారం సంపుటి: 30 సంచిక: 246 పేజీలు: 14 వెల: 6.50

ఇజ్రాయెల్ తర్వాతి టార్గెట్ ఖమేనీ! 5వ పేజీ
రైల్వే ట్రాక్ పేల్చివేత: జార్ఖండ్‌లో దుండగుల దుశ్చర్య


బుధవారం న్యూఢిల్లీలో స్వచ్ఛతా కార్యక్రమంలో విద్యార్థులతో కలిసి రోడ్డు శుభ్రం చేస్తున్న ప్రధాని మోడీ


బుధవారం మచిలీపట్టణంలో స్వచ్ఛతసేవ కార్యక్రమంలో రోడ్లు శుభ్రం చేసిన సిఎం చంద్రబాబు

# రాష్ట్రంలో చెత్తపన్ను రద్దు

**సంక్రాంతి నుంచి పి-4 కార్యక్రమం అమలు**

**దీపావళి నుంచి మహిళలకు ఉచిత సిలిండర్లు**

**మచిలీపట్నంలో స్వచ్ఛతాసేవ కార్యక్రమంలో రోడ్లు శుభ్రం చేసిన సిఎం చంద్రబాబు**

**2025 డిసెంబర్‌కు బందరు పోర్టు నిర్మాణం పూర్తి**

**విజయవాడ,సెప్టెంబరు2,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో పేదరికం నిర్మూలించడమే ప్రభుత్వ కీలక లక్ష్యమన్నారు. ఈ క్రమంలోనే సంక్రాంతి నుంచి సూపర్ సిక్స్ పథకాల అమలులో భాగంగా సంక్రాంతి నుంచి పి-4 కార్యక్రమం అమలు చేయనున్నట్లు వెల్లడించారు. ఆకలి,దారిద్ర్యం అనే పరిస్థితులులేని సమాజం ఏర్పాటు చేసే దశగా ఈ కార్యక్రమంలో ఉంటుందన్నారు. రాష్ట్రంలో ఇక నుంచి చెత్త పన్ను రద్దు చేస్తున్నట్లు సిఎం చంద్రబాబు ప్రకటించారు. నేటి నుంచి ఎక్కడా చెత్తపన్ను వసూలు చేయవద్దని ఆదేశించారు..గాంధీ జయంతి సందర్భంగా మచిలీపట్టణంలో నిర్వహించిన స్వచ్ఛత సేవ కార్యక్రమంలో సిఎం చంద్రబాబు పాల్గొన్నారు. స్వేచ్ఛత సేవా కార్యకర్తలు, పారిశుద్ధ్య కార్మికులు, నగరానికి చెందిన వివిధ విద్యాసంస్థల విద్యార్థులు, మంత్రులు, ప్రజాప్రతినిధులతో కలిసి సిఎం చంద్రబాబు స్వయంగా రోడ్డులు ఊడ్చారు. ఈ క్రమంలోనే ఆయన నేషనల్ కాలేజీ సెంటరులో గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళిని అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మచిలీపట్టణంలో జరిగిన గాంధీజయంతి సభలో చంద్రబాబు పాల్గొని ప్రసంగించారు. మహాత్మాగాంధీ అహింసా సిద్ధాంతంతో ముందుకు వెళ్లారన్నారు. బానిసత్వం వద్దు, స్వాతంత్రమే ముద్దు అని నినదించారు. 2014 అక్టోబరు2 స్వచ్ఛ భారత్‌కు ప్రధాని నరేంద్రమోడీ శ్రీకారం చుట్టారన్నారు. దీనికి అందరం ఆయనకు అభినందనలు చెప్పాలి. నీతి ఆయోగ్‌లో స్వచ్ఛ భారత్‌పై ఉపసంఘం ఏర్పాటు చేసారు. దీనికి తాను చైర్మన్‌గా ఉన్నాను,చెత్త నుంచి సంపద సృష్టించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టాను, రాష్ట్రంలో 2019లో వచ్చిన ప్రభుత్వం వ్యవస్థలను చిన్నాభిన్నం చేసింది. రోడ్లపై 85లక్షల మెట్రిక్ టన్నుల చెత్త కుప్పలుగా పేరుకుపోయింది. సంవత్సరంలోపు చెత్త మొత్తం శుభ్రం చేయించాలని పురపాలక మంత్రి పి,నారాయణను ఆదేశించామన్నారు.

స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ ధ్యేయంగా ముందుకు వెళ్లాలి,2029 నాటికి ఈ లక్ష్యానికి చేరుకోవాలన్నారు. ప్రతి ఒక్కరూ స్వచ్ఛ సేవకులు కావాలన్నారు. భవిష్యత్తులో రోడ్లపై చెత్త ఉండకూడదన్నారు. ప్రజలు ఆరోగ్యం బాగుందంటే దానికి కారణం స్వచ్ఛసేవకులే, కొందరు స్వార్థపరులు ఆంధ్ర జాతీయ కళాశాలను కబ్జా చేసారు. ప్రభుత్వం దాన్ని స్వాధీనం చేసుకుంటుందన్నారు. జాతీయ జెండా రూపశిల్పి పింగళి వెంకయ్యపేరు మీద వైద్యకళాశాలను ఏర్పాటు చేస్తామన్నారు. సంక్రాంతినుంచి పి-4 కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నాం.,డ్వాక్రా సంఘాల తరహాలో స్వచ్ఛ సేవకుల కోసం ప్రత్యేక గ్రూపులు ఏర్పాటు చేస్తామన్నారు. స్వచ్ఛ సేవకుల కుటుంబాలను ఆదుకుంటామన్నారు. >>2


బుధవారం కుమార్తెలతో కలిసి తిరుమలేశుని ధ్వజస్తంభం వద్ద మొక్కుతున్న డి.సిఎం పవన్ కల్యాణ్

# కుమార్తెలతో కలిసి పవన్ శ్రీవారి దర్శనం

- ప్రాయశ్చిత్త దీక్ష విరమణ
- డిక్లరేషన్‌పై చిన్నకుమార్తె తరపున సంతకం
- భక్తితో అన్నప్రసాదం స్వీకరణ
- వారాహి డిక్లరేషన్ బుక్‌కు స్వామివారి ఆశీస్సులు

**తిరుమల,అక్టోబరు 2, ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి,జనసేనాని పవన్ కల్యాణ్ ఇద్దరు కుమార్తెలతో కలసి బుధవారం ఉదయం కలియుగ ప్రత్యక్షదైవం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. దేవుని లడ్డూల తయారీలో కల్తీనెయ్యి ఉపయోగించారని వివాదంతో స్వామి అపచారం జరిగింది... క్షమించమని వేడుకుంటూ ఆయన చేపట్టిన ప్రాయశ్చిత్త దీక్షకూడా విరమించారు. ఉదయం విఐపి బ్రేక్ దర్శనాల సమయంలో పవన్‌కల్యాణ్ ఇద్దరు కుమార్తెలు ఆద్యకొణిదెల, పలీనా అంజలి కొణిదెలతో కలసి ఆలయ మహద్వారం నుండి లోనికెళ్ళారు. తొలుత ధ్వజస్తంభానికి మొక్కారు. అనంతరం ఆనంద నిలయంలోనికి చేరుకుని ఏడుకొండల వేంకటేశ్వర స్వామిని దర్శించుకున్నారు. కానుకలు సమర్పించారు. రంగనాయకుల మండపంలో వేద పండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్య చౌదరి, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, వసతికల్పన విభాగం డిప్యూటీ ఇఒ భాస్కర్, వింగ్ విఎస్ఒ ఎస్టీవిరామ్‌కుమార్ ,అర్చకులు శ్రీవారి తీర్థప్రసాదాలను డిసిఎం పవన్‌కల్యాణ్‌కు అందజేశారు. వారివెంట తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, జిల్లా ఇన్‌చార్జి డాక్టర్ హరిప్రసాద్ ఉన్నారు. కాగా శ్రీవారి దర్శనం ముగించుకుని దీక్షను కూడా పవన్ విరమింపజేశారు. ఇదిలా >>2



3-10pg2exHMNWJQE.qxd:3-10pg2exHMNWJQE.qxd 1/1/02 7:04 AM Page 1





గాంధీ జయంతి సందర్భంగా రాజ్‌ఘాట్‌లో మహాత్మునికి నివాళులర్పిస్తున్న రాష్ట్రపతి ముర్ము



గాంధీ జయంతి సందర్భంగా రాజ్‌ఘాట్‌లో మహాత్మునికి నివాళులర్పిస్తున్న ప్రధాని మోడీ

# మహాత్ముడికి నివాళులర్పించిన రాష్ట్రపతి ముర్ము, ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ, అక్టోబర్ 2:** జాతిపిత మహాత్మాగాంధీ జయంతి సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ఆయనకు నివాళులర్పించారు. బుధవారం ఉదయం ఢిల్లీలోని గాంధీ స్మారకం రాజ్‌ఘాట్ వద్దకు వెళ్లి మహాత్ముడికి అంజలి ఘటించారు. అంతకుముందు సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా ప్రధాని ఆయనకు నివాళులర్పించారు. సత్యం, సామరస్యం, సమానత్వం అనే సిద్ధాంతాలతోనే బాపూజీ జీవితం గడిచింది. ఆయన ఆదర్శాలు దేశ ప్రజలకు ఎల్లప్పుడూ స్ఫూర్తినిస్తాయి అని గాంధీజీని గుర్తుచేసుకున్నారు. ఆయనతో పాటు పలువురు ప్రముఖులు రాజ్‌ఘాట్ వద్ద జాతిపితకు నివాళులర్పిం చారు. ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్, లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా, లోక్‌సభలో ప్రతిపక్షనేత, కాంగ్రెస్ ఎంపి రాహుల్‌గాంధీ, ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ వికె సక్సేనా, ఢిల్లీ ముఖ్యమంత్రి అతిశీ తదితరులు మహాత్ముడి సేవలను స్మరించుకున్నారు.



బుధవారం మచిలీపట్నంలో మహాత్మాగాంధీ, లాల్‌బహదూర్‌శాస్త్రి చిత్రపటాల వద్ద నివాళులర్పిస్తున్న సిఎం చంద్రబాబు

## మహాత్మునికి, లాల్‌బహదూర్ శాస్త్రికి సిఎం చంద్రబాబు నివాళి

**విజయవాడ అక్టోబరు 2 ప్రభాతవార్త ప్రతినిధి:** అహింసా మార్గంలో ఉద్యమించి బానిస సంకెళ్లు తెలంచి బ్రిటిష్ పాలకుల నుంచి దేశానికి విముక్తి కలిగించిన మహాత్ముడి బోధనలు నేటికీ అనుసరణీయమని సిఎం చంద్రబాబు అన్నారు. జాతిపిత మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా ఆయన నివాళి అర్పించారు. ఆత్మా భామానం, ఆత్మగౌరవం వేరెవరో పరిరక్షించరు. మనకు మనమే వాటిని కాపాడుకోవాలని గాంధీ చెప్పిన మాటలు స్ఫూర్తిదాయకమన్నారు. జాతిపిత చూపిన బాటను అనుసరిస్తూ దేశాన్ని ముందుకు తీసుకువెళ్లడమే మన ముందున్న కర్తవ్యమని చెప్పారు. జై జవాన్ జై కిసాన్ పిలుపునిచ్చే దేశాన్ని ముందుకు నడిపించిన నాయకుడు లాల్ బహదూర్ శాస్త్రి అని చంద్రబాబు తెలిపారు. ఆయన నిజాయితీ నిరాడంబరత, వ్యక్తిత్వం, త్యాగశీలత అందరికీ స్ఫూర్తిదాయకం కావాలని చెప్పారు.

## అధిక వడ్డీలు వసూలు చేస్తే క్రిమినల్ కేసులు

### - మంత్రి అనిత హెచ్చరిక

**విజయవాడ అక్టోబరు 2 ప్రభాతవార్త ప్రతినిధి:** వడ్డీల పేరుతో సామాన్య ప్రజలను ఇబ్బంది పెడితే సహించేది లేదని హోంమంత్రి అనిత హెచ్చరించారు. ఏలూరు కాల్ మనీ ఘటనపై ఆమె స్పందించారు. ఆమె మీడియాతో మాట్లాడుతే కాల్‌మనీ వ్యాపారులపై కఠినంగా స్పందిస్తామన్నారు. కిస్తీలకు ముందే వడ్డీ కోత, సమయం దాటితే డబుల్ కిస్తీ పేరుతో చేసే కాల్ మనీ వ్యవహారంపై ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. అధిక వడ్డీలు, అక్రమ వసూళ్లతో వేధిస్తే క్రిమినల్ కేసులు పెడతామని హెచ్చరించారు. రాష్ట్రవ్యాప్తంగా ఇలాంటివి జరగకుండా ప్రత్యేక నిఘా వ్యవస్థ ఏర్పాటు చేసినట్లు చెప్పారు. రోజూవారీ వడ్డీ పేరుతో సామాన్య ప్రజలను జలగల్లా పీల్చిపిప్పి చేసేవారిని సహించబోమన్నారు. వసూళ్ల పేరుతో అమాయకులను బలి చేసే వారిపై ఉక్కుపాదం మెపుతామని చెప్పారు. వడ్డీ వ్యాపారాలను సీరియస్‌గా తీసుకున్నామని మంత్రి అనిత తెలిపారు. వైకాపా నేత కాల్ మనీ దందాకు తాము బలయ్యామని ఇటీవల ఏలూరులో బాధితులు ఆరోపించారు. అప్పు ఇచ్చి దానికి ఇష్టమొచ్చినట్లు వడ్డీలు కట్టించుకునే వారని, సమయానికి కట్టకపోతే అసభ్యపదజాలంతో తిట్టేవారని వాపోయారు. భయపడి కట్టినా ఇంకా బకాయి ఉన్నారంటూ వేధించేవారని పేర్కొన్నారు. అప్పు ఇచ్చిన సమయంలో తీసుకున్న ప్రామిసరీ నోట్లతో ఇప్పుడు కోర్టుల చుట్టూ తిప్పుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో ఇప్పటికే ఏలూరు ఎస్పీతో మంత్రి అనిత ఫోన్‌లో మాట్లాడివివరాలు తెలుసుకున్నారు. సీఎం చంద్రబాబు పాదయాత్రకు నేటికి 13 ఏళ్ళు అన్నారు. వస్తున్నా,మీ కోసం పేరిట ఆయన నిర్వహించిన పాదయాత్రలో అనేక సమస్యలు గుర్తించి పరిష్కరించారు.ఇంకా ఆ దిశలో కృషి చేస్తున్నారన్నారు.

## చంద్రబాబు మోసాలపై ప్రజలు ఆగ్రహంతో ఉన్నారు

### మాజీ సిఎం జగన్

**విజయవాడ అక్టోబరు 2 ప్రభాతవార్త ప్రతినిధి:** నాలుగు నెలలు కాకముందే ప్రజల్లో చంద్రబాబు పట్ల ఆగ్రహం పెరిగిందని మాజీ సిఎం, వైయస్సార్సీ అధ్యక్షుడు జగన్‌రెడ్డి అన్నారు. తాడేపల్లిలో పార్టీ అనుబంధ విభాగాల అధ్యక్షులతో మాజీ సిఎం జగన్ మోహన్ రెడ్డి సమావేశం అయ్యారు. ఈ సందర్భంగాఆయన మాట్లాడుతూ 4 నెలల్లో ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకత వచ్చింది. సూపర్‌సిక్స్ లేదు. సూపర్ సెవెన్ లేదన్నారు. చంద్రబాబు మోసాలపై ప్రజలు ఆగ్రహంతో ఉన్నారు. స్కూల్స్ పోయాయి, చదువులు పోయాయి, విద్యాదీవెన, వసతి దీవెన, అమ్మఒడి, ఆరోగ్య శ్రీ, డోర్ డెలివరీ, వాలంటర్లీ వ్యవస్థ, రైతు భరోసా వ్యవసాయం ఇలా మొత్తంపోయాయని పేర్కొన్నారు. ఇలా అన్ని అంశాల్లోక పరిపాలన కుప్పకూలింది. విద్య వైద్య వ్యవసాయ రంగాల్లోరాష్ట్రం తిరోగమనంలో ఉందని మాజీ ముఖ్యమంత్రి జగన్ అన్నారు. ఇక రాష్ట్రంలో రెడ్ బుక్ పరిపాలన కొనసాగుతోందని వైఎస్సార్సీ అధినేత జగన్ విమర్శించారు. తప్పుడు కేసులు పెడుతున్నారు. లా అండ్ ఆర్డర్ ఎక్కడా కనిపించడంలేదు. పారదర్శకత అన్నది ఎక్కడా లేదు. విజయవాడ వరద బాధితుల కష్టాలు వర్ణనాతీతం ఎన్యుమరేషన్‌ను సరిగ్గా చేయలేక పోయారు. కలెక్టర్ల కార్యాలయం చుట్టూ బాధితులు తిరగాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆయన అన్నారు.పరిపాలన ఇంత ఘోరంగా ఉంది. అందుకనే ప్రజలను డైవర్ట్ చేయడానికి కొత్త టాపిక్స్ తెరమీదికి తెస్తున్నారు. ఆ కొత్త టాపిక్స్ ఏంటో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదన్నారు. వీళ్ల చేసిన పనులతో దేవుడికే ఆగ్రహంతెప్పిస్తున్నారు అని జగన్ మోహన్ రెడ్డి పేర్కొన్నారు. అలాగే పార్టీ బాగుంటేనే మనం అంతా బాగుంటాం అని వైఎస్ జగన్ అన్నారు. పార్టీలో కష్టపడి పనిచేసే వారికి ప్రాధాన్యత ఉంటుంది. నేను కేవలం మీ అందరి ప్రతినిధిని మాత్రమే పార్టీ మన అందరిదీ అన్న విషయాన్ని గుర్తించండి పార్టీకోసం కష్టపడేవారికి, ఆ ప్రక్రియలో నష్టపోయినవారికి పూర్తిగా అండగా ఉంటాం వారికే ప్రధమ ప్రాధాన్యత ఉంటుందని మాజీ సీఎం చెప్పుకొచ్చారు.దేశంలో అత్యంత బలమైన పార్టీగా తీర్చిదిద్దే కార్యక్రమాన్ని మొదలుపెట్టాం పార్టీకి లక్షల మంది కార్యకర్తలు, కోట్ల మంది అభిమానులు ఉన్నారు.వీరందర్నీ మన పార్టీ వ్యవస్థల్లోకి తీసుకురావాలి.పార్టీ పిలుపు ఇస్తే పైస్థాయి నుంచి కింది స్థాయి వరకూ కదలిక రావాలి అని సూచించారు.

## విద్యుత్ ఛార్జీలపై వామపక్షాల ఆందోళన

**ఒంగోలు, ప్రభాతవార్త :** ఎన్నికల ప్రచారంలో అప్పటి వైఎస్సార్సీ ప్రభుత్వాన్ని విమర్శించిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తాను అధికారంలోకి వచ్చిన తరువాత కూడా అలాగే వ్యవహరిస్తున్నారు. విద్యుత్ ఛార్జీలను పెంచబోమంటూ ఐదేళ్ల ఇవే ధరలను కొనసాగిస్తామని చెప్పిన చంద్రబాబు సర్దుబాటు ఛార్జీల పేరుతో ధరల బాదుడుకు దిగారని విపక్ష నేతలు ఆరోపిస్తున్నారు. ట్రూఆఫ్ ఛార్జీల పేరుతో రూ. 8వేల 114 కోట్ల రూపాయల భారాన్ని ప్రజలపై మోపేందుకు ప్రభుత్వం సిద్ధమైందన్న సమాచారంతో వామపక్షాలు వాడవాడలా ఆందోళనకు దిగాయి. ట్రూఆఫ్ ఛార్జీల ప్రతిపాదనలను విరమించుకోవాలంటూ డిమాండ్ చేస్తున్నారు. రాష్ట్ర ఖజానా ఖాళీగా ఉందంటూ బాదుడు మొదలు పెట్టింది కూటమి సర్కారు. గత ప్రభుత్వం ఇదే రకంగా ట్రూ ఆఫ్ ఛార్జీలను అమలు చేసి విద్యుత్ ఛార్జీల భారం మోపింది. అప్పుడు ఆ ధరలపై మండిపడ్డ చంద్రబాబు ఇప్పుడు అదే మార్గంలో పయనిస్తుండటం విడ్డూరంగా ఉందని వామపక్షాలు వ్యాఖ్యానిస్తున్నాయి. ప్రజలపై భారం మరింత మోపడానికి తెలియకుండానే ఈ విద్యుత్ ఛార్జీల మోత పడనుంది. సర్దుబాటు ఛార్జీల పేరుతో వడ్డనానికి దిగితే ఆందోళనకు దిగుతామని సీపీఎం నేతలు హెచ్చరిస్తున్నారు. మరో వైపు ప్రభుత్వం నుంచి ఈ ప్రతిపాదనలపై ఎలాంటి కామెంట్స్ రాలేదు. ఎవరు దీనిపై స్పందించక పోవడంతో విపక్షాలు, ప్రజలు మరింత బలపడే అవకాశం ఉంది. నిజానికి కూటమిగా ఏర్పడిన టిడిపి, బిజెపి కూడా తమ ఎన్నికల మేనిఫెస్టోలో విద్యుత్ ఛార్జీలను పెంచబోమని చెప్పింది. దీంతో పాటు ప్రతి ఎన్నికల ప్రచార సభలో చంద్రబాబునాయుడు, పవన్ కళ్యాణ్‌లు బాదుడే బాదుడు అంటూ వ్యంగ్యాస్త్రాలు విసిరారు. వైఎస్సార్సీ ఓటమికి విద్యుత్ చార్జీలు పెంచడం కూడా ఒక కారణమని అంటారు. చిరు వ్యాపారులు ముఖ్యంగా విద్యుత్ ఛార్జీలు చెల్లించలేక అనేక ఆర్థిక ఇబ్బందులు పడ్డారని అనేక మంది గుర్తు చేస్తున్నారు. కాని కూటమి ప్రభుత్వం మాత్రం అధికారంలోకి వచ్చిన వంద రోజుల తరువాత ఈ విద్యుత్ చార్జీల పెంపు ప్రతిపాదన తేవడంపై విపక్షాలే కాదు జనాగ్రహానికి రాష్ట్ర ప్రభుత్వం గురికాక తప్పదన్న విశ్లేషణలు వినిపిస్తున్నాయి. విద్యుత్ ఛార్జీలు పెంచబోమని స్మార్ట్ మీటర్లు తొలగిస్తామని, ప్రజలకు ఇచ్చే హామీలను నిలబెట్టుకోవాలని కోరుతూ ముఖ్యమంత్రి చంద్రబాబుకు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు ఒక లేఖ కూడా రాశారు. గత ప్రభుత్వం వ్యవసాయ పంపుసెట్లకు అక్రమంగాబిగించిన స్మార్ట్ మీటర్లను తొలగిస్తామని మీరు ఎన్నికల్లో వాగ్దానం చేశారు. ఆ మేరకు తొలగించాలని కోరుతున్నారు. విద్యుత్ ఛార్జీలు పెంచబోమని, స్మార్ట్ మీటర్లు తొలగిస్తామని మీరు ప్రజలకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని ఆయన చంద్రబాబుకు రాసిన లేఖలో శ్రీనివాస్ వివరించారు.

## డల్లాస్‌లో గాంధీ విగ్రహాన్ని సందర్శించిన మంత్రి కొండపల్లి శ్రీనివాస్

**సచివాలయం,అక్టోబర్ 2,ప్రభాతవార్త :** గతవారం రోజులుగా అమెరికాలో తన పర్యనను విజయవంతంగా కొనసాగిస్తున్న రాష్ట్ర సూక్ష్మ,చిన్న, మధ్య తరహా పరిశ్రమలు,గ్రామీణ పేదరిక నిర్మూలన ప్రవాసాంధ్రుల సాధికారత సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ జాతిపిత మహాత్మాగాంధీ జయంతి సందర్భంగా డల్లాస్ లోని గాంధీ విగ్రహాన్ని సందర్శించారు.రాష్ట్ర శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్న పాత్రుడితో కలసి స్థానిక తెలుగు సంఘాల ఆధ్వర్యంలో ఈ పర్యటన సాగింది .అహింసా, శాంతి ఆయుధంగా స్వేచ్ఛ,సమానత్వంకోసం పోరాడి దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిన మహానేత జాతిపిత మహాత్మాగాంధీ అని మంత్రి కొండపల్లి కొనియాడారు.ఈ సందర్భంగా జాతిపిత మహాత్మాగాంధీ ఆశయాలను గుర్తుచేసుకొని, భవిష్యత్ తరాలు మహాత్మాగాంధీ బాటలో పయనించాలని మంత్రి పిలుపునిచ్చారు.రాష్ట్ర శాసన సభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ జాతిపిత మహాత్మా గాంధీ ప్రపంచదేశాల్లో సుప్రసిద్ధులని,శాంతి సమానత్వం కోసం ఆయన అహింసా మార్గంలో జరిపిన పోరాటం భవిష్యత్ తరాలకు స్ఫూర్తిదాయకమన్నారు.

## సాగు నీటి సంఘాల ఎన్నికలకు ఉత్తర్వులు జారీ

**విజయవాడ, అక్టోబరు2,ప్రభాతవార్తప్రతినిధి:** సాగునీటి సంఘాల ఎన్నికల నిర్వహణకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. భారీ, మధ్య,చిన్న నీటి పారుదల శాఖల ప్రాజెక్టుల వారీగా సాగునీటి సంఘాలకు ఎన్నికలు జరుగనున్నాయి. సాగునీటి సంఘాల ఓటర్ల జాబితాను సిద్ధం చేయాలని కమాండ్ ఏరియా డెవలప్‌మెంట్ అథారిటీ కమీషనర్‌కు ఆదేశాలు జారీచేసింది. ప్రాజెక్టుల పరిధి ఆధారంగా ఓటర్ల జాబితాను సవరించాలని అధికారులకు సూచించింది. ఆయకట్టు, డిస్ట్రిబ్యూటర్‌లు, ప్రాజెక్టుల పరిధిలో కొత్తగా వచ్చిన ప్రాంతాలను కలిపి ఓటర్ల జాబితాను సిద్ధంచేయాలని ఆదేశించింది

## 10న మంత్రిమండలి సమావేశం

**విజయవాడ,అక్టోబరు2,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర మంత్రి మండలి సమావేశం 10వ తేదిన సచివాలయంలో సిఎం చంద్రబాబు అధ్యక్షతన జరుగుతుంది.ఈ సమావేశంలో ఉచితంగా మూడు సిలెండర్ల పంపిణీ,సంక్రాంతికి పి-4 కార్యక్రమం అమలు, రాష్ట్రంలో చెత్తపన్ను రద్దు, జలజీవన్ మిషన్ ద్వారా ఇంటింటికి కుళాయి ఏర్పాటు తదితరంశాలపై చర్చించే అవకాశం ఉంది.అమరావతి రాజధాని పున:నిర్మాణం, పోలవరం ప్రాజెక్టు నిర్మాణంపై కేబినేట్‌లో ప్రస్తావించి తగిన నిర్ణయం తీసుకుంటారు.



## కాంతులీనుతున్న శ్రీవారి ఆలయం

తిరుమలేశుని వార్షిక బ్రహ్మోత్సవాలకు ఆలయాన్ని విద్యుద్దీపాలతో సుందరంగా తీర్చిదిద్దారు. విద్యుద్దీప కాంతులతో తిరుమలేశుని ఆలయం భక్తులను ఎంతగానో ఆకట్టుకుంటోంది.



డిక్లరేషన్‌పై చిన్నకుమార్తె తరఫున సంతకం చేస్తున్న డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్

# పవన్ శ్రీవారి దర్శనం

>> ఉండగా తిరుమలలో భక్తుల రద్దీ విపరీతంగా ఉండటం, వైకుంఠమ్ క్యూలైన్లలో సామాన్యభక్తులు నిరీక్షిస్తుండటంతో పవన్ కొంతసమయంలోపే వెంకన్నను దర్శించుకుని వెలుపలకు వచ్చేశారు.

**స్వామివారి చెంత వారాహిడిక్లరేషన్ బుక్:**

సనాతన ధర్మపరిరక్షణకోసం తనవంతు కృషి చేస్తానని చెప్పిన ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ ఆ బాధ్యతలను భుజాలకెత్తుకున్నారు. ఇప్పుడు దీనికి సంబంధించి వారాహిడిక్లరేషన్ బుక్‌ను శ్రీవారి పాదాలచెంత ఉంచి ప్రత్యేక పూజలు చేయించారు. ఆలయం వెలుపల ఆ పుస్తకాన్ని ఆయనచేతిలోనే పట్టుకున్నారు. ఆలయం వెలుపలకు వచ్చిన ఆయన వారాహి డిక్లరేషన్ పుస్తకాన్ని చూపారు.ఇందులోని విషయాలను గురువారం(నేడు)సాయంత్రం తిరుపతిలో జరిగే బహిరంగసభలో ఆయన వెల్లడించనున్నారు. ఇందుకు జనసేన పార్టీ నేతలు అన్ని రకాల ఏర్పాట్లు చేపట్టారు.

**ఆలయ సాంప్రదాయంతో చిన్నకుమార్తె డిక్లరేషన్:**

రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ చిన్నకుమార్తె పలీనా అంజలి కొణిదెల అన్యమతస్థురాలు కావడం,అదే సంప్రదాయాల ప్రకారం పెరగడంతో టిటిడి అధికారులు ఆమె నుండి హిందూ మతంపై విశ్వాసం, శ్రీవారిపైనమ్మకం ఉందని డిక్లరేషన్‌ను తీసుకున్నారు. ఆ పుస్తకాన్ని టిటిడి అధికారులు డిసిఎం బసచేసిన అతిథిగృహం వద్దకు తీసుకొచ్చారు. దీనిపై పలీనా సంతకం చేయడంతోబాటు ఆమె మైనర్ కావడంతో తండ్రి పవన్ సంతకం చేశారు.

**అన్నప్రసాదం స్వీకరణ:**

ప్రాయశ్చిత్తదీక్ష చేపట్టి తిరుమలేశుని దర్శనానంతరం దీక్ష విరమించిన పవన్ కుమార్తెలతో కలసి మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ అన్నప్రసాదం భవనం చేరుకున్నారు. అక్కడ సామాన్య భక్తులతో కలసి డిసిఎం అన్నప్రసాదం స్వీకరించారు. భక్తులకు వడ్డిస్తున్న అన్నప్రసాదాలను ఆయన పరిశీలించారు. నాణ్యత, రుచి బావుందని అభినందించారు. అక్కడ నుండి అతిథిగృహం చేరుకున్నారు. ఆలయం వెలుపల తన చిన్న కుమార్తెను అభిమానులకు చూపించారు.

**మీడియాపై ఆంక్షలు:**

ఉపముఖ్యమంత్రి హోదాలో తొలిసారిగా పవన్‌కల్యాణ్ తిరుమల పర్యటనలో ఈ సారి టిటిడి అధికారులు మీడియాపైఆంక్షలు విధించారు. పూర్తిగా మీడియాప్రతినిధులను పవన్‌కల్యాణ్ కార్యక్రమానికి గొల్లమండపంపైకే పరిమితం చేశారు. ఆలయం వెలుపలకు వచ్చినా కూడా మీడియాను అనుమతించలేదు. ఆ తరువాత అన్నప్రసాద భవనంలోకి కూడా మీడియాను అనుమతించక పోవడంతో మీడియాప్రతినిధులు నిరసన వ్యక్తం చేశారు. అయితే సాయంత్రం వరకు కూడా టిటిడి అధికారులు ఈ విషయంపై స్పందించలేదు. కొందరు టిటిడి అధికారులు కావాలనే మీడియాను అడ్డుకున్నారనే ఆరోపణలు వినిపించాయి.

## విజయవాడలో కుండపోత

**విజయవాడ అక్టోబరు 2 ప్రభాతవార్తప్రతినిధి:** నగరంలో బుధవారం మద్యాహ్నం కుండపోత వర్షం కురిసింది. ప్రధాన రహదారులు జలయయం కావడంతో వాహనదారులు ఇబ్బందులు పడ్డారు. కరెన్సీనగర్, కారల్‌మార్క్స్, మహాత్మాగాంధీ అనుసం ధాన రహదారులపై వాన నీరు భారీగా చేరింది. భారీ వర్షం కారణంగా ఇంద్రకీలాద్రిపై దసరా ఉత్సవాల పనులకు అంతరాయ మేర్పడింది. వన్‌టౌన్ (పాతబస్తీ), కృష్ణలంక, భాస్కరరావుపేట, చిట్టినగర్, కొత్తపేట, మోగల్రాజపురం, గుణదల పడవల రేవు ఇతర ప్రాంతాల్లోని శాక్తేయ ఆలయాలు,పందిళ్ల వద్ద నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన అలంకరణలు,లైటింగ్ తదితరలు దెబ్బతిన్నాయి. బస్‌స్టేషన్ దగ్గర రైల్వే వంతెన దిగువన దాదాపు రెండు అడుగుల నీరు చేరి వాహనాల రాకపోకలకు ఇబ్బంది కలిగించింది. ప్రధాన రహదారుల్లోని లోతట్టు ప్రాంతాల్లోకి చేరిన వర్షపునీటిని తొలగించేందుకు విజయవాడ నగర పాలక సంస్థ సిబ్బంది రంగంలోకి దిగారు.ఇటీవల వరద ముంపుకు గురైన ప్రాంతాల్లోను నీరు నిల్వకుండా చర్యలు తీసుకుంటున్నారు.

# రాష్ట్రంలో చెత్తపన్ను రద్దు

>> డ్వాక్రా సంఘాలకు ఎంఎస్‌ఎంఇల హోదా కల్పిస్తామన్నారు.బెజవాడకు అకాల వర్షాలు వచ్చాయి. బుడమేరు పెద్ద ఎత్తున వరద వచ్చింది. గత ప్రభుత్వం బుడమేరు గండ్లను పూడ్చలేదు, గొంతు వరకు నీళ్ళున్నాయి. భోజనం,నీళ్ల కుడా ఇవ్వలేక పోయామన్నారు.ప్రజలకు అందుబాటులో ఉండాలని కలెక్టరేట్‌లో ఉన్నా వరదపై యుద్ధమే చేసామన్నారు. స్వచ్ఛసేవకులు నన్ను అర్థం చేసుకున్నారు.వరద వల్ల అంటు వ్యాధులు రాకుండా అడ్డుకోగలిగామన్నారు.స్వచ్ఛ సేవకుల కృషి వల్లే ఇడి సాధ్యమైందన్నారు.బెజవాడలో వరద బాధితులకు చరిత్రలో ఎప్పుడు ఇవ్వని ప్యాకేజీ ఇచ్చామన్నారు.,వరద సాయం కింద పెద్ద ఎత్తున విరాళాలు కుడా వచ్చాయన్నారు. రూ.450కోట్లు విరాళాలు రూపంలోనే వచ్చాయి.నేను చేసిన పనికి గుర్తింపు లభించింది. అదే నాకు కిక్ అని అభివర్ణించారు.అనంతపురంలో రథం తగులబెట్టి నెపం మనమీద నెట్టే ప్రయత్నం చేసారు. రామతీర్థంలో రాముడి తల తీసేస్తే ఎంక్వైరీ లేదు,మూడు సింహాలు దొంగిలిస్తే విచారణ లేదు,ఇకపై నేరాల కట్టడికి డ్రోన్ల ఉపయోగిస్తామన్నారు. ప్రతి ఇంటికి కరెంటు,గ్యాస్ ఇస్తామన్నారు.

గతంలో దీపం పథకం మనమే పెట్టామన్నారు. మనం చేసిన పనులను అప్పటికప్పుడు మరిచిపోతున్నారు. అందుకే కష్టాలు వస్తున్నాయి. టిడిపి చేసిన పనులను మరిచిపోయినప్పుడల్లా భూతం వస్తోంది. ఇబ్బందులు వస్తున్నాయన్నారు.దీపావళి నుంచి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తాం,2027 నాటికి ఇంటింటికి కుళాయి అందిస్తామన్నారు.జల్‌జీవన్ ద్వారా కేంద్రం ఇచ్చే నిధులను గత ప్రభుత్వం వినియోగించుకోలేదన్నారు. రిజర్వాయర్లు వీటిని ప్రజలకు ఇమ్మంటే ఆ స్కీంను గత ప్రభుత్వం ఆటకెక్కించింది.పవన్ కల్యాణ్,తాను ఆలోచించాం.మూడేళ్లలో ఇంటింటికి స్వచ్ఛమైన నీరు ఇస్తాం.ఇంటింటికి చెత్తను సేకరిస్తాం.మంగినపూడి బీచ్‌ను నాశనం చేసారు. మేం మంగినపూడి బీచ్‌ను టూరిజం స్పాటుగా అభివృద్ధి చేస్తామన్నారు. డిసెంబరు 2025 నాటికి బందరు పోర్టు నిర్మాణం పూర్తి చేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. పోర్టు పనుల పురోగతిపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. పనులు వేగవంతం చేయాలని ఆదేశించారు. కృష్ణా జిల్లా మచిలీపట్నంలో పోర్టు పనులను పరిశీలించిన అనంతరం సిఎం మీడియాతో మాట్లాడారు. మచిలీపట్నంను అన్నివిధాలుగా అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. పోర్టుకు అనుసంధారంగా వచ్చే పరిశ్రమలను ఆహ్వానిస్తామన్నారు. బందరు కళాశాలకు పూర్వవైభవం తీసుకొస్తామని సిఎం తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బుధవారం కృష్ణా జిల్లా పర్యటనలో భాగంగా గుంటూరు జిల్లా తాడేపల్లి నుండి హెలికాప్టర్‌లో మచిలీపట్టణం ఏ.జె. కళాశాల ఆవరణలో ఏర్పాటుచేసిన హెలిపాడ్ కు చేరుకున్న ముఖ్యమంత్రి కి రాష్ట్ర మంత్రులు పొంగూరు నారాయణ , కొలుసు పార్థసారథి , కొల్లు రవీంద్ర ఎంపీ వల్లభనేని బాలసౌరి, ఎమ్మెల్సీ కంచుమూర్తి అనురాధ, ఎమ్మెల్యేలు వెనిగళ్ళ రాము, కాగిత కృష్ణ ప్రసాద్, వర్ల కుమార్ రాజు, మండలి బుద్ధ ప్రసాద్ , యార్లగడ్డ వెంకట్రావు , ఏలూరు రేంజ్ ఐజి అశోక్ కుమార్ జిల్లా కలెక్టర్ డి.కె. బాలాజీ జిల్లా ఎస్పీ ఆర్. గంగాధర్ రావు, ఆర్టీసీ ఛైర్మన్ కొనకళ్ళ నారాయణ మాజీ ఎమ్మెల్యే బూరగడ్డ వేదవ్యాస్ ప్రభృతులు పుష్పగుచ్ఛాలు మొక్కలు అందించి ఘనంగా స్వాగతం పలికారు.

## వారం - వర్జ్యం

తేది : 03-10-2024, గురువారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
ఆశ్వయుజమాసం, దక్షిణాయనం,
శరదృతువు, శుక్లపక్షం,
శుద్ధ పాడ్యమి, రా. 2.58,
హస్త మ. 3.31,
వర్జ్యం రా. 12.33-2.22,
దు.ఉ. 10.05-10.53, మ. 2.53-3.41
శుభసమయం : ఉ. 7.40-8.30,
సా. 5.30-6.30
రాహుకాలం - మ. 1.30-3.00

## వార్తాఫలం

**మేషం :** సహాయం కోసం ప్రత్యర్థులు మీ దగ్గరకు రావడం విశేషం. పెట్టుబడులకు తగిన లాభాలు పొందుతారు.

**వృషభం:** చిరకాల స్వప్నం నెరవేరే సమయం. సంతానం నుండి ధన, వస్తు లాభాలు పొందుతారు.

**మిథునం:** భూ వివాదాలు తీరి నూతన ఒప్పందాలు కుదురుతాయి. పోటీ పరీక్షలు ఇంటర్వ్యూలలో విజయం సాధిస్తారు.

**కర్కాటకం :** ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా వున్న అవసరాలకు డబ్బు అందుతుంది.

**సింహం :** క్రయ విక్రయాలలో లాభాలు పొందుతారు. నూతన భాగస్వామ్య వ్యాపారాలు ప్రారంభిస్తారు.

**కన్య :** గృహనిర్మాణ ఆలోచనలు కార్య రూపం దాలుస్తాయి. ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న అవకాశాలు లభిస్తాయి.

**తుల :** రాజకీయ, కళా,పారిశ్రామిక రంగాల వారికి ప్రభుత్వ రంగాల నుండి ఆహ్వానాలు అందుతాయి.

**వృశ్చికం:** ఇతరుల విషయాలలో జోక్యం తగదు. కుటుంబంలో శుభకార్యాల ప్రస్తావన వుంటుంది. శ్రమ అధికం.

**ధనుస్సు:** భూ వివాదాలు తీరి లబ్ధి పొందుతారు. భాగస్వామ్య వ్యాపారాలలో అధిక లాభాలు పొందుతారు.

**మకరం:** కాంట్రాక్టులు లాభిస్తాయి. ఉద్యోగులకు ఆర్థిక ప్రయోజనాలు అందుతాయి. సోదరుల నుండి శుభవార్తలు.

**కుంభం :** రాజకీయ, కళా, పారిశ్రామిక రంగాల వారికి అనుకోని అవకాశాలు లభిస్తాయి.

**మీనం :** నిరుద్యోగుల శుభవార్తలు వింటారు. ప్రయాణాలలో నూతన మిత్రుల పరిచయాలు పెరుగుతాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

03-10Pg3exHMNWJQETK.qxd:03-10Pg3exHMNWJQETK.qxd 1/1/02 7:28 AM Page 1





# దేవదేవుని బ్రహ్మోత్సవాలకు నేడు అంకురార్పణ

## - రేపు ధ్వజారోహణం, సిఎం చంద్రబాబురాక - పట్టువస్త్రాలు సమర్పణ

**తిరుమల,అక్టోబర్ 2ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగ వైకుంఠవాసుడు ఏడుకొండల శ్రీవేంకటేశ్వర స్వామి సాలకట్ల బ్రహ్మోత్సవాలకు తొలిఘట్టంగా వైఖానస ఆగమోక్తంగా "అంకురార్పణ"తో మొదలవుతుంది. గురువారం రాత్రి 7గంటలకు సర్వసేనాధిపతి విశ్వక్సే నులవారు ఆలయం నుండి ఊరేగింపుగా నైరుతి మూలన ఉన్న వసంతమండపంలో అర్చకులు పుణ్యాహవచనం, మృత్సంగ్రహణం, ఆస్థానం నిర్వహిస్తారు. పుట్టమన్నుసేకరించి, నవధాన్యాలను మొలకెత్తిస్తారు. అక్కడ నుండి సేనాధిపతి ఊరేగింపుగా ఆలయంలోనికి చేరుకుంటారు.

**- రేపు సాయంత్రం ధ్వజారోహణం:** తిరుమలలో కన్నులపండువగా 4వతేదీ నుండి 12వతేదీ వరకు తొమ్మిదిరోజులు పాటు జరగ నున్న గోవిందుని వార్షిక బ్రహ్మోత్స వాలకు శుక్రవారం (రేపు) సాయంత్రం ధ్వజారోహణం చేపడతారు. సాయంత్రం 5.45గంటల నుండి 6గంటల మధ్య మీనలగ్నంలో ఈ కార్యక్రమం నిర్వహిస్తారు. ఇప్పటికే ఏడుకొండలు, ఆలయం పరిసరాలు పూర్తిగా గ్యాలరీలు, ఇనుపకంచెల బందీగా మారిపోయింది. నిత్యకల్యాణం పచ్చతోరణంగా విరాజిల్లే తిరుమలకొండ సర్వాంగ సుందరంగా ముస్తాబైంది. శ్రీదేవి భూదేవితో కలసి శ్రీమలయప్పస్వామికి శుక్రవారం ఉదయం బంగారువాకిలిలో విశేష సమర్పణ చేస్తారు. యాగశాలలో సంప్రదాయ కార్యక్రమాల అనంతరం ఉత్సవర్లతో బాటు అనంత, గరుడ, చక్రత్తాళ్వార్, సేనాధిపతి ధ్వజపటం తదితరా లను తిరుచ్చిలో నాలుగుమాఢవీధుల్లో ప్రదక్షిణ గా ఆలయానికి వేంచేపుచేస్తారు. సాయంత్రం మీనలగ్నంలో ధ్వజస్తంభంపైకి గరుడపటాన్ని అధిరోహిస్తారు. ఆ తరువాత రాష్ట్రప్రభుత్వం తరపున ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పవిత్రంగా పట్టువస్త్రాలు సమర్పిస్తారు. ఈ కార్యక్రమం అనంతరం ఏడుకొండలవాని వాహన సేవలు ఆరంభమవుతాయి. తొలివాహ నంగా శుక్రవారం రాత్రి 9గంటలకు వైకుంఠ శ్రీమ హావిష్ణువు కలియుగప్రత్యక్షదైవంగా ఏడుతలల పెద్దశేషవాహనంపై మలయప్పస్వామి అధిరోహించి ఆలయమాఢవీధుల్లో ఊరేగుతారు. అక్టోబర్ 11వతేదీ రాత్రి అశ్వవాహనసేవవరకు వివిధ వాహనసేవలు ఉదయం,రాత్రి వేళల్లో ఆగమోక్తంగా జరుగుతాయి. బ్రహ్మోత్స వాలలో ఐదవరోజురాత్రి జరిగే గరుడసేవకు సిఎం పట్టువస్త్రాలు సమర్పించడం ఆనవాయితీ. ఈ ఆనవాయితీని 2004 నుంచి బ్రహ్మోత్సవాల ప్రారంభంరోజే సమర్పించడం జరుగుతుంది. అనంతరం రంగనాయకుల మండపంలో 2025కు సంబంధించిన నూతన సంవత్సర క్యాలండర్లు, డైరీలు ఆవిష్కరిస్తారు. తొమ్మిది రోజులు స్వామివారికి సుప్రభాతం మినహా మిగిలిన తోమాల, అర్చన,వారపుసేవలైన కల్యాణోత్సవం, డోలోత్సవం, ఆర్జితబ్రహ్మోత్సవం, వసంతోత్సవం, సహస్రదీపాలంకరణ సేవలు రద్దుచేశారు. బ్రహ్మోత్సవాలు జరిగే తొమ్మిదిరోజుల సమయంలో సర్వదర్శనం మాత్రమే అనుమతించనున్నారు. మిగిలిన సేవలన్నీ టిటిడి రద్దుచేసింది.

# తిరుమల సమాచారం

## చెన్నైనుండి తిరుమలకు గొడుగులు

### - గరుడసేవకు తీసుకువస్తున్న ట్రస్ట్



**తిరుమల,అక్టోబర్ 2ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామికి రేపటి నుండి జరిగే వార్షిక బ్రహ్మోత్సవాలలో ఐదవ రోజురాత్రి గరుడవాహనసేవకు వినియోగించేందుకు అవసరమైన నూతన గొడుగులు తిరుమలకు ఊరేగింపుగా బయలుదేరాయి. చెన్నై నుండి ప్రతి ఏటా సాంప్రదాయంతో కాలినడకన ట్రస్టు సభ్యులు 11గొడుగులు తీసుకువస్తారు. ఈ గొడుగులు 7వతేదీ ఉదయం తిరుమలకు చేరుకుంటాయి. 2గొడుగులను తిరుచానూరు శ్రీపద్మావతి అమ్మవారికి సమర్పిస్తారు. మిగిలిన 9 గొడుగులను తిరుమల శ్రీవారికి అందజేస్తారు. ఆనవాయితీప్రకారం గొడుగులను చెన్నైలోని హిందూధర్మార్థ సమితి ట్రస్టీ ఆర్ఆర్ గోపాల్జీ ఆధ్వర్యంలో నిర్వాహకులు ఊరేగింపుగా తీసుకువస్తారు. ఈ గొడుగులకు ప్రత్యేకపూజలు నిర్వహించారు.



## వరదబాధితులకు తెలంగాణకు సిఎం ఆర్ భూరి విరాళం

### - సిఎం రేవంత్‌రెడ్డికి 25లక్షల చెక్కును అందజేసిన మావూరి

**విశాఖపట్నం, అక్టోబర్ 2, ప్రభాతవార్త** ఆపత్కాలంలో అన్నివిధాలా ఆదుకుంటున్న సి ఎం ఆర్ సంస్థ మరో బృహత్ కార్యక్రమానికి ముందుకు వచ్చింది ఇటీవలి కాలంలో వచ్చిన ఖమ్మం జిల్లా పరిసర ప్రాంతాల వరదబాదితుల్ని ఆదుకునేందుకు రూ. 25లక్షల సాయం ప్రకటించింది. సిఎంఆర్ ఫౌండర్ చైర్మన్ మావూరి వెంకటరమణ సిఎం రిలీఫ్ ఫండ్‌కు ఆందజేశారు.

హైదరాబాద్‌లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నివాసంలో 25లక్షల రూపాయల చెక్కు అందజేసి జ్ఞాపికను కూడా అందజేశారు.

# వాడ వాడల్లో బాపూజీ జయంత్యుత్సవాలు

**శ్రీకాళహస్తి,అక్టోబర్ 2 ప్రభాతవార్త** శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలోని వాడ వాడల్లో పూజ్యబాపూజీ జయంతిని ఘనంగా నిర్వహించారు.తెలుగుదేశం,వైకాపా,బిజెపి,జనసేనలు వేర్వేరుగా కార్యక్రమలను నిర్వహించారు. అన్నదానాలు, రక్తదానాలు, బట్టల పంపిణి కార్యక్రమాలను నిర్వహించారు.తెలుగుదేశం పార్టీ శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి సారధ్యంలో బాపూజీ జయంతిని పట్టణ నడిబొడ్డులోని తేరువీధిలో,గాంధీవీధిలో, పార్టీ కార్యాలయంలో బుధవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ స్వరాజ్యం కోసం పూజ్యబాపూజీ చూపిన మార్గాన్ని తెలుగుదేశం ప్రభుత్వం అచరిస్తుందన్నారు. గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక నిధులను మంజూరు చేస్తున్నామన్నారు. నిర్లక్ష్యం నిరాదరణకు గురైన గ్రామాల అభివృద్దికి ప్రణాళికలతోముందుకు వెళుతున్నామని వివరించారు.వైకాపా సారధ్యంలో గాంధీ జయంతిని నిర్వహించారు. మాజీ ఎంఎల్ఏ బియ్యపు మధుసూధనరెడ్డి,మాజీ ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు సారధ్యంలో గాంధీ జయంతిని ఘనంగా నిర్వహించారు. మహాత్మాగాంధీ అడగుజాడలే ఆదర్శం అన్నారు. ఎంఎల్ఏ బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి పార్టీ అనుచరులతో కలసి ఎన్‌టిఆర్ భవన్ వద్ద శ్రమదానం జరిపారు. అలాగే సమాజం పచ్చగా ఉండాలని చెట్లును నాటారు. మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ కమిషనర్ బి.ఎస్ గిరి సారధ్యంలో గాంధీజి చిత్రపటాన్ని ఏర్పాటు చేసి పూజలు నిర్వహించారు. గాంధీకి నివాళులర్పించారు.ఆయన ఆదేశించిన సేవా కార్యక్రమాల్లో భాగంగా పరిసరాల పరిశుభ్రతను పాటించారు. జనసేన పార్టీ సారధ్యంలో పార్టీ కార్యాలయ ఆవరణలో నియోజకవర్గ ఇన్‌చార్జి వినూత కోట సారధ్యంలో గాంధీజి, లాల్ బహూదూరు శాస్త్రి చిత్రపటాలను ఏర్పాటు చేసి పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమాల్లో ఆయా పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.కాగా కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ ఎస్ బత్తెయ్యానాయుడు సారధ్యంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బాపూజీ చిత్రపటానికి పూజలుజరిపి నివాళులర్పించారు. పార్టీ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.



గాంధీ విగ్రహానికి నివాళి అర్పించిన ఎమ్మెల్యే వెంకటసుధీర్‌రెడ్డి

**శ్రీకాళహస్తి మండలంలో:** శ్రీకాళహస్తి మండలంలోని బాపూజీకి నివాళులర్పించారు.ఎపిబిసి సంఘం సారధ్యంలో గాంధీజీకి నివాళులర్పించారు. కాగా శ్రీకాళహస్తి ఎంపిడిఓ రఫీఖాన్ సారధ్యంలో గాంధీజయంతి వేడుకలను నిర్వహించారు.

**ఏర్పేడు మండలంలో:** ఏర్పేడు మండలంలోని పాపానాయుడుపేటలో ఎంజిఎం ట్రస్టుసారధ్యంలో అధ్యక్షుడు అర్జున్‌బాబు సారధ్యంలో పాపానాయుడుపేటలో గాంధీజయంతిని నిర్వహించారు.గాంధీజి విగ్రహానికి పాలాభిషేకం జరిపారు. పుష్పాలంకారం జరిపారు. వంద మహిళలకు పట్టు చీరలను పంపిణి చేసారు.యువనేస్తం సారధ్యంలో అధ్యక్షుడు మునిశేఖర్ సారధ్యంలో రాజుల పాళెం గిరిజన కాలనీలో గాంధీ చిత్రపటాన్ని ఏర్పాటు చేసి పూల మాలలు వేసి నివాళులర్పించారు.బత్తినయ్యకాలనీ ఎస్ఓఎస్ విలేజ్ ఇండియా సారధ్యంలో గాంధీ జయంతి సందర్భంగా శ్రమదాన్ స్వచ్ఛత అభియాన్ కార్యక్రమాలను నిర్వహించారు.పేటలో సర్పంచ్‌మేకళత్తూరు లలితాక రుణాకర్ సారధ్యంలో గాంధీ జయంతి నిర్వహించారు.

## శ్రీదేవీ నవరాత్రి ఉత్సవాలకు గవర్నర్ అబ్దుల్ నజీర్‌ను ఆహ్వానించిన దేవాదాయ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి

**విజయవాడ అక్టోబరు 2 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్‌ను రాజ్ భవన్‌లో కలిసి విజయవాడ కనకదుర్గమ్మ, శ్రీశైలం భ్రమరాంబికా దేవి దసరా నవరాత్రి మహోత్సవాలకు ఆహ్వానించారు మంత్రి ఆనం. రాజ్ భవన్‌లో దేవాదాయ కమిషనర్ శ్రీరామ్ సత్యనారాయణ శ్రీశైలం విజయవాడ దేవస్థాన ఇఓలు, వేద పండితులతో కలిసి దసరా ఉత్సవాలకు గవర్నర్‌కు ఆహ్వానపత్రికలు అందజేసి గౌరవప్రదంగా రాష్ట్ర దేవాదాయ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి. ఆహ్వానించారు.



# భారీ చోరీ ఛేదించిన పోలీసులు

## - ఇద్దరు అరెస్ట్.. రూ.13 లక్షల విలువైన బంగారు, వెండి ఆభరణాలు స్వాధీనం - రావులపాలెం రూరల్ సిఐ విద్యాసాగర్

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, అక్టోబర్ 2, ప్రభాతవార్త:** అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేటలో ఈ ఏడాది మే నెలలో జరిగిన భారీ చోరీ కేసును పోలీసులు ఛేధించారు. ఈ చోరికి పాల్పడిన ఇద్దరు నిందితులను అరెస్టు చేసి సుమారు రూ.13 లక్షల విలువైన 212 గ్రాముల బంగారం, 2 కిలోల వెండి ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారు. కొత్తపేట పోలీస్ స్టేషన్‌లో బుధవారం సాయంత్రం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో రావులపాలెం రూరల్ సిఐ సిహెచ్ విద్యాసాగర్ వివరాలు వెల్లడించారు. ఈ ఏడాది మే 5వ తేదీన కొత్తపేట గ్రామంలోని బ్యాంకు కాలనీకి చెందిన రామోజు అనురాధ తన ఇంటికి తాళాలు వేసి కుటుంబ సభ్యులతో కలిసి రాజమండ్రి వెళ్ళారు. 9వ తేదీన తిరిగి వచ్చి చూసేసరికి ఇంటి తాళాలు పగులగొట్టి ఇంట్లోని బీరువాలో ఉన్న బంగారు, వెండి ఆభరణాలతో పాటు విలువైన వాచీ తదితర వస్తువులను గుర్తు తెలియని వ్యక్తులు చోరీ చేశారు. దీనిపై బాధితుల ఫిర్యాదు మేరకు అప్పటి ఎస్సై ఎం.అశోక్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ కేసులో కొత్తపేట డిఎస్పి వై.గోవిందరావు పర్యవేక్షణలో దర్యాప్తును వేగవంతం చేసిన సిఐ విద్యాసాగర్, ఎస్సై సురేంద్ర ఈ చోరికి పాల్పడిన కొత్తపేట మండలం వాడపాలెంకు చెందిన బందారు మణికంఠ, చింతపల్లి వెంకటరాజులను బుధవారం అరెస్టు చేసి చోరీ సొత్తును స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న బంగారు, వెండి ఆభరణాలు, వాచీ విలువ సుమారు 13 లక్షలు ఉంటుందని, నిందితులను కోర్టులో హాజరు పరుస్తామని సిఐ తెలిపారు. నిందితులను అరెస్టు చేయడంలో చురుగ్గా పనిచేసిన సిసిఎస్ సిఐ డి.ప్రశాంత్, ఎస్సై జి.సురేంద్ర, ఏఎస్సై ఏ.బాలకృష్ణ, హెడ్ కానిస్టేబుళ్లు డిఎస్ స్వామి, ఎం.వీర్రాజు, కానిస్టేబుళ్లు ఆర్.సుబ్రహ్మణ్యం, జి.కృష్ణసాయి, డి.అర్జునరావు, ఎస్.బ్లేసన్ తదితర సిబ్బందిని అభినందించారు. దసరా సెలవులు నేపథ్యంలో బంధువుల ఇళ్ళకు వెళ్లే వారు ముందుగా పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. అలాగే చోరీలను అరికట్టేందుకు నేరాలు జరిగితే నిందితులను గుర్తించేందుకు వీలుగా ప్రతీ ఒక్కరూ తమ వీధుల్లో సామూహికంగా సిసి కెమెరాలను ఏర్పాటు చేసుకోవడానికి ప్రాధాన్యత ఇవ్వాలని సిఐ కోరారు.



# శ్రీకాళహస్తీశ్వరాలయ ఎఇఓ సస్పెన్షన్: ఆలయ పాలనలో సంస్కరణలు

## గత పాలనలో అవినీతి అవకతవకలపై విచారణ

**శ్రీకాళహస్తి,అక్టోబర్ 2 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వరాలయ ఎఇఓ ఎకే ధనపాల్‌ను సస్పెన్షన్ చేస్తూ ఆలయ ఇఓ తిరుపతి ఆర్‌జెసి శ్రీకాళహస్తీశ్వరాలయ దేవస్థానం తేది 02.10.2024 మేరకు ఎఇఓను సస్పెన్షన్ చేస్తూ ఉత్తర్వులు జారి చేసారు. ఆయన సస్పెన్షన్‌కు సంబంధించి 9 కారణాలను పేర్కొంటూ 21 రోజుల్లో వివరణ ఇవ్వాలని పేర్కొన్నారు. గత నెల 30న ఇఓ గోశాలను ఆకస్మికంగా తనిఖీ చేసినపుడు గుర్తించిన అంశాలతో సస్పెన్షన్ చేసినట్లు పేర్కొన్నారు.

**బాధ్యతారాహిత్యాంగా విధుల నిర్వహణ:** శ్రీకాళహస్తీశ్వరాలయానికి సంబంధించిన గోశాలలో పని చేస్తున్న గోపాలకాస్‌లు 4 గురు ఉండాల్సి ఉండగా కేవలం ఇద్దరుమాత్రమే పనిచేస్తున్నట్లు ఇలా చేయటానికి ఇక్కడ పర్యవేక్షణకు నియమించిన ఎఇఓ ధనపాల్ నిర్లక్ష్యంగా వ్యవహరించినట్లు పేర్కొన్నారు. గోశాలలో ఒక్కొక్క షెడ్డులో కేవలం 20 ఆవులుండాల్సిన చోట 92 ఆవులను గుర్తించారు.ఈ విధానాలు గోవుల ప్రాణాలకు సంకటం అని పేర్కొన్నారు. కాగా గోశాలలో పారిశుధ్యం అధ్వాన్నంగా ఉన్నట్లు ఇఓ గుర్తించినట్లు పేర్కొన్నారు.గోశాలలో సిమెంటు పేమెంట్‌తో ఆవులు గిట్టల వ్యాధితో బాధపడుతున్నట్లు వివరించారు.గోశాలలో గుంగ్రవప్పస్వామి ఆలయం ఉందని అక్కడ పారిశుద్ధ్యం చూడ టానికే అస వ్యం గా ఉన్నట్లు గుర్తిం చినట్లు సస్పె న్షన్ కు కారణాలు పేర్కొన్నారు.



ఎకె ధనపాల్

**షాపుల్లో అవకత వకలు:** ఇక ఆయన ఎఇఓగా పలు నిబం ధనలను తుంగలో తొక్కి కమిషనర్ ఆదేశాలను కూడా పక్కన పెట్టి నట్లు గుర్తించినట్లు పేర్కొన్నారు. దేవాదాయశాఖ కమిషనర్ మహేశ్వరి శివకామేశ్వరి ట్రేడర్స్‌కు విభూది, పిడకలు ధూప్ స్టిక్స్‌కు అనుమతించగా ఎఇఓ తన ఇష్టారాజ్యంగా ఈ అనుమతించిన దుకాణాల్లో కమిషనర్ అనుమతించిన వస్తువులతో పాటు దీపాలు, దూది వత్తులు చందనం,శేష వస్త్రం,పసుపు కుంకుం మరియు పూజా సామగ్రి అంతా విక్రయిస్తున్నా పట్టించుకోకుండా వ్యవహారించారన్నారు. కమిషనర్ స్పష్టంగా దేవస్థానం అనుమతించిన స్టాల్స్‌లో ఖచ్చితంగా ప్లాస్టిక్ వాడరాదని ఆదేశిస్తే కమిషనర్ ఆదేశాలను తుంగలో తొక్కి పిడకలు, ధూప్ స్టిక్స్.విభూదిలను ప్లాస్టిక్ బాక్సుల్లో అనుమతించినట్లు సస్పెన్షన్ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. దేవాదాయశాఖలో పని చేస్తున్న ఉద్యోగులు ఎలాంటి కాంట్రాక్టులు చేయరాదనే నిబంధన ఉన్నా పట్టించుకోకుండా ఆలయానికి సంబంధించిన గంగాధరం సతీమణి సుగుణ అవకాశం కల్పించారు. ఎఇఓ ధనపాల్ ఉద్దేశపూర్వకంగా నిబంధనలను అతిక్రమించినట్లు సస్పెన్షన్ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.ఈ కారణాలతో ఎఇఓ ధనపాల్‌ను విధుల నుంచి తప్పించి ఆయన నిర్వహిస్తున్న బాధ్యతలను డెప్యూటీ ఇఓ ఎన్ ఆర్ కృష్ణారెడ్డికి అదనపు బాధ్యతలు అప్పగిస్తూ ఉత్తర్వులు జారి చేసారు. సస్పెన్షన్ కాలంలో ఎఇఓ హెడ్‌క్వార్టర్స్‌లోనే ఉండాలని ఉదయం సాయంత్రం బయోమెట్రిక్ సంతకం చేయాలని ఇఓ ఆదేశించారు.

## స్వచ్ఛాంధ్ర ప్రదేశ్ లక్ష్యంగా ప్రభుత్వం: మంత్రి కొల్లు రవీంద్ర

**విజయవాడ అక్టోబరు 2 ప్రభాతవార్త ప్రతినిధి:** స్వచ్ఛాంధ్ర ప్రదేశ్ లక్ష్యంగా సీఎం చంద్రబాబునాయుడు ప్రభుత్వాన్ని ముందుకు నడిపిస్తున్నారని ఖ్ష గనులు భూగర్భ వనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు.స్వచ్ఛత హీ సేవ కార్యక్రమంలో రా పాల్గొన్నారు.గాంధీ జయంతి రోజున బందరు గడ్డపై ఇలాంటి కార్యక్రమం సంతోషంగా ఉంది. చారిత్రక నేపథ్యం కలిగిన మచిలీపట్నం కాలక్రమంలో నిర్లక్ష్యానికి గురైంది. అన్న నందమూరి తారకరామారావు చొరవతో బందరుకు తాగునీటి సమస్య తీరింది. పెరిగిన జనాభా నేపథ్యంలో మరో రెండు చెరువులు కావాలి. బందరుని వేదిస్తున్న మురుగునీటి సమస్యకు ఇప్పుడిప్పుడే శాశ్వత పరిష్కారం చూపే ప్రయత్నం కావాలి. బందరుని వేధిస్తున్న మురుగునీటి సమస్యకు ఇప్పుడిప్పుడే శాశ్వత పరిష్కారం చూపే ప్రయత్నం చేస్తున్నాం. బందరులో డంపింగ్ యార్డును వీలైనంత త్వరగా తరలించాలి. బందరు వాసుల చిరకాల కోరిక పోర్టును వీలైనంత త్వరగా పూర్తి చేయాలని కోరుతున్నాం. కేంద్ర సహకారంతో పర్యాటక అభివృద్ధికి తోడ్పాటు అందించాలి. మత్స్య కారులకు ఇబ్బంది లేకుండా కామన్ డెవెల్మెంట్ కేంద్ర ఏర్పాటు చేయాలి. గోల్డ్ కవరింగ్ పరిశ్రమకు ఎంఎస్ఎంఇ నీ జత చేసి మెరుగైన ఉపాధి కల్పించాలి. బందరులో ఉన్న మానవ వనరులు, సహజ వనరుల్ని ప్రపంచానికి పరిచయం చేయాలి.

# పద్మావతి మహిళ వర్సిటీలో ఎంబిఎ,ఎంసిఎ కోర్సులకు 5న స్పాట్ అడ్మిషన్లు

**తిరుపతి,అక్టోబర్ 2ప్రభాత వార్తప్రతి నిధి:** తిరుపతి శ్రీపద్మావతి మహిళ విశ్వవిద్యాలయంలో ఎంబిఎ, ఎంసిఎ,ఎంబిఎ మీడియా మేనేజ్ మెంట్ కోర్సులో ప్రవేశాలకు ఈనెల 5వతేదీ స్పాడ్అడ్మిషన్లు చేపడుతున్నట్లు వర్సిటీ డైరెక్టరేట్ ఆఫ్ అడ్మిషన్స్ ఆచార్య పి,సువర్ణ లతా దేవి తెలిపారు. 5వతేదీ ఉదయం 10గంటలకు ఎపి ఐసెట్-2024లో అర్హత సాధించిన, ఇప్పటివరకు అడ్మిషన్స్ పొందని విద్యార్థినులు మాత్రమే ఈ స్పాట్ అడ్మిషన్లకు అర్హులన్నారు. అర్హులైన విద్యార్థినులు తమ ఒరిజనల్ సర్టిఫికెట్స్‌తో పద్మావతి మహిళ వర్సిటీ అడ్మిషన్స్ ఆఫీసులో హాజరుకావాలని ఆమె తెలిపారు. పూర్తివివరాలకు "డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.ఎస్‌పిఎంవివి.ఎసి,ఇన్"వెబ్‌సైట్‌లో చూడవచ్చన్నారు.



# కళ్లకు నల్లరిబ్బన్లు కట్టుకుని తిరుపతిలో కాంగ్రెస్ వినూత్న నిరసన



**తిరుపతి,అక్టోబర్ 2ప్రభాతవార్తప్రతినిధి:** కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ,ప్రధాని మోదీ నాయకత్వంలో ప్రజలను విభజించి పాలిస్తోందని ఆరోపిస్తూ తిరుపతిజిల్లా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కళ్ళకునల్లరిబ్బన్లు కట్టుకుని వినూత్నరీతిలో నిరసన తెలిపారు. గాంధీజయంతి పురస్కరించుకుని బుధవారం ఉదయం తిరుపతి జిల్లాకేంద్రంలో మహాత్మాగాంధీ విగ్రహం వద్ద కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బాలగురవంబాబు, నగర పార్టీ అధ్యక్షుడు గౌడపేరచిట్టిబాబు ఆధ్వర్యంలో ఏఐసిసి బిసి సెల్‌కోఆర్డినేటర్ కంభంపాటి మురళీకృష్ణ, పిసిసి మాజీ ప్రధాన కార్యదర్శి సుప్రజా, పిసిసి ఎస్సీవిభాగం మాజీ కన్వీనర్ బోయన నరేంద్రబాబు తదితరులు కలసి గాంధీ విగ్రహం వద్ద కాంగ్రెస్ జెండాలు చేతపట్టి వినూత్న నిరసన తెలిపారు. దేశంలో బిజెపి అధికారంతో మతోన్మాద ధుశ్చర్యలకు పాల్పడుతోందన్నారు. దేశప్రజల సమస్యల పరిష్కారం కంటే అధికారంలో ఉండటమే ఆ పార్టీ లక్ష్యంగా ముందుగా సాగుతోందని విమర్శించారు. దేశంలో నేడు మహాత్మాగాంధీ కన్నకలల పరిపాలన కనుమరుగైందన్నారు. కుల,ప్రాంతీయ తత్వాలు,మతోన్మాదం చర్యలతో దేశం అతలాకుతలం అవుతోందన్నారు. బిజెపి అంతం కాంగ్రెస్ పంతం రాహుల్‌గాంధీ వెంటనడవాలన్నారు.



## రక్తదానం చేయడం సామాజిక బాధ్యత

### - శ్రీకాకుళం ఎస్పీ కెవి మహేశ్వరరెడ్డి - రక్తదానం చేసిన ఎంపి కలిశెట్టి, ఉన్నతాధికారులు

**రణస్థలం (శ్రీకాకుళం జిల్లా), అక్టోబరు 2 ప్రభాతవార్త** రక్తదానం చేయడం సామాజిక బాధ్యత అని శ్రీకాకుళం జిల్లా ఎస్పీ కేవీ మహేశ్వరరెడ్డి అన్నారు. బుధవారం జాతిపిత మహాత్మగాంధీ జయంతి సందర్భంగా శ్రీకాకుళం జిల్లా రణస్థలం మండలంలోని నడుకుదిటిపాలేంలో ఎన్ఇఆర్ క్యాంప్ కార్యాలయంలో ఎన్ఇఆర్ స్కూల్ ఆఫ్ ఎక్స్‌లెన్స్ మరియు శ్రీమహాలక్ష్మి యూత్‌క్లబ్ ఆద్వర్యంలో నిర్వహించిన ఎన్ఇఆర్ మెగా బ్లడ్ డొనేషన్ క్యాంప్‌ను ఎచ్చెర్ల ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావు ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ఎస్పీ ముఖ్యఅతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక వ్యక్తి పది మంది ప్రాణాలు కాపాడే అద్భుత అవకాశం రక్తదానం చేయడం వల్లే లభిస్తుందన్నారు. రక్తదానం వంటి బృహత్తర కార్యక్రమాలను ప్రోత్సహించాలన్నారు. రక్తదానం పట్ల ప్రజలకున్న అపోహాలను తొలగించాలని ఆయన సూచించారు. ఎన్నిసార్లు రక్తదానం చేసినా ప్రాణహాని ఉండదని ఆయన తెలిపారు. విద్యార్థులు, యువతీ యువకులు రక్తదానం చేసేందుకు ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. బ్లడ్ డొనేషన్ క్యాంప్‌ను నిర్వహించిన అభినందించారు.


## ఇండోస్టార్ హోమ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్

INDOSTAR

నమోదిత కార్యాలయం : కార్యాలయం : యూనిట్ నం.305, 3వ అంతస్తు, వింగ్ 2/E, కార్పొరేట్ ఎవెన్యూ, అంధేరి ఘట్‌కోపర్ లింక్ రోడ్, ఛాకల, అంధేరీ (ఈస్ట్), ముంబై-400093

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ చట్టం, 2002 యొక్క సెక్షన్ 13(2) క్రింద ప్రకటన

ఇండోస్టార్ హోమ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఈ క్రింది రుణగ్రహీతలకు నివాసితగృహాల యొక్క తనఖా పై గృహ రుణం/తనఖా రుణం/నిర్మాణ రుణం మంజూరు చేసింది. నేషనల్ హౌసింగ్ బ్యాంక్/RBI యొక్క మార్గదర్శకాలు మరియు ఆదేశాలను అనుసరించి సదరు రుణాలు తిరిగి చెల్లింపులు సక్రమంగా లేకపోవడంతో వారి ఖాతాలను ఫైనల్‌గా నిరర్థక ఆస్తులుగా పరిగణించడమైనది.

అందువలన ఇండోస్టార్ హోమ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్ సర్ఫాసి చట్టం 2002 యొక్క 13(2) సెక్షన్ క్రింద హక్కులను వినియోగిస్తూ వారికి చట్ట ప్రకారం నోటీస్ జారీ చేస్తూ ఆ రుణగ్రహీతలను రుణబకాయి మొత్తాలను వారికి ఎదురుగా పేర్కొన్న రుణబకాయి మొత్తం డిమాండ్ నోటీస్ తేది నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించవలసినదిగా పిలువు ఇవ్వడమైనది. ఈ క్రింద పేర్కొన్న రుణగ్రహీతలకు ఇందుమూలముగా ఈ ప్రచురణ ద్వారా పిలుపు ఇచ్చునది ఏమనగా వారికి ఎదుటగా పేర్కొన్న రుణ బకాయి మొత్తాలను తదుపరి ఛార్జీలు మరియు తిరిగి చెల్లింపు వరకు అయిన వడ్డీతో సహా సదరు డిమాండ్ నోటీస్ తేదీ నుండి 60 రోజులలోగా చెల్లించవలసినదిగా ఇందుమూలముగా పిలుపు ఇవ్వడమైనది. విఫలమైతే IHFPL చట్టప్రకారం బకాయి మొత్తం రికవరీకి ఆస్తుల స్వాధీనం, డిస్పోజ్/అమ్మకం అన్నీ లేదా ఏదైనా తదుపరి చర్యలకు ఉపక్రమించి చెల్లించవలసిన రుణ బకాయి మొత్తాన్ని రుణ ఒప్పందం యొక్క చట్ట నిబంధనల ప్రకారం తిరిగి వసూలుకు ఉపక్రమిస్తుందని ఇందుమూలముగా హెచ్చరించడమైనది.

రుణగ్రహీతలు ఆస్తుల యొక్క ఓనర్‌షిప్‌పై థర్డ్ పార్టీ ఆసక్తి సృష్టించడం లేదా పరాధీనం చేయడం వంటి చర్యలు చేపట్టవద్దని హెచ్చరిస్తూ అదుపు చేయడమైనది.

| క్ర సం. | స్థానం/ రుణ ఖాతా నంబర్ | రుణగ్రహీత పేరు/ సహ రుణగ్రహీతలు / హామీదారు | డిమాండ్ నోటీస్ పంపిన తేది | డిమాండ్ నోటీస్ ప్రకారం మొత్తం | ఆస్తి యొక్క వివరణ |
|---|---|---|---|---|---|
| 1. | వైజాగ్ LNVIZLAP-08230034588 | నవీన్ పట్నాల (రుణగ్రహీత) పట్నాల సత్యావతి (సహ-రుణగ్రహీత) | 23-సెప్టెంబరు-2024 | రూ.842074/- (రూపాయలు ఎనిమిది లక్షల నలభై రెండు వేల డెభై నాలుగు మాత్రమే) | అనకాపల్లి మునిసిపాలిటీ 531001, అనకాపల్లి SRO, అనకాపల్లి గ్రామం, మంగళవీధి వార్డ్ నం.89, Asst No.6853/11, S.No.864, ఇం.నం.9-8-24 ఆస్తి యొక్క మొత్తం అదంతా నాలుగు సరిహద్దులు ఈ విధంగా :-ఉత్తరం : రాస్తా. తూర్పు : T. సూర్యనారాయణ ఖాళీ భూమి. దక్షిణం : ములుకూరి యొక్క స్లాబ్ ఇంటి గోడ. పడమర : T. సూర్యనారాయణ ఖాళీ భూమి. |

ప్రదేశం : అనకాపల్లి, ఆంధ్రప్రదేశ్
తేదీ : 03.10.2024

సం/- అధీకృత అధికారి
ఇండోస్టార్ హోమ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్ తరపున

# పారా క్రీడల అభివృద్ధికి కృషిచేస్తాం

## - పారా ఒలింపిక్స్‌లో అద్భుత ప్రతిభ కనబరిచిన షేక్ అర్షద్‌కు అభినందన



**మంగళగిరి,అక్టోబర్ 2,ప్రభాతవార్త :** రాష్ట్రంలో పారా క్రీడల అభివృద్ధికి కృషిచేస్తామని విద్య,ఐటి శాఖల మంత్రి నారా లోకేష్ తెలిపారు. ఉండవల్లిలోని నివాసంలో ఎమ్ఎఫ్ ఫౌండర్ ఆదిత్య మెహతా నేతృత్వంలో పారా క్రీడాకారులు మంత్రి లోకేష్‌ను కలిశారు.

ఇటీవల ప్యారిస్‌లో నిర్వహించిన పారాలింపిక్ స్‌లో పాల్గొని అద్భుత ప్రతిభ కనబరిచిన షేక్ అర ్షద్‌ను ఈ సందర్భంగా మంత్రి అభినందించారు.

రాష్ట్రంలో పారా క్రీడల అభివృద్ధికి మద్దతుగా నిలుస్తామన్నారు.

# మాజీ ఎంపి నందిగం సురేష్ బెయిల్ పిటిషన్‌పై హైకోర్టులో ముగిసిన వాదనలు

**విజయవాడ,సెప్టెంబరు 28,ప్రభాతవార్త ప్రతినిధి:**టీడీపి కేంద్ర కార్యాలయంపై దాడ ఇకేసులో అరెస్ట్ అయ్యి జ్యూడీషియల్ రిమాండ్‌లో ఉన్న బాపట్ల మాజీ ఎంపీ, వైసిపీ నేత నందిగం సురేష్,మరో నిందితుడు అవుతు శ్రీనివాసరుడ్డి బెయిల్ పిటీషన్లపై హైకోర్టులో మంగళవారం విచారణ జరిగింది. పోలీసుల తరపున సీనియర్ న్యాయవాది సిద్ధార్థ లూథ్రా,పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఎం.లక్ష్మీనారాయణ వాదనలు వినిపించారు. దర్యాప్తు కీలక దశలో ఉన్న ఈ సమయంలో బెయిల్ ఇస్తే ప్రతికూల ప్రభావం చూపుతుదని,దాడి ఘటనలో సురేష్ పాత్ర ఉందని, ఘటన జరిగినపుపడు అక్కడే ఉన్నారని ప్రత్యక్ష సాక్షులు,సహ నిందితులు వాంగ్మూలం ఇచ్చారని తెలిపారు. సురేష్ సెల్‌ఫోన్‌ను అప్పగించాలని పోలీసులు కోరినా ఇవ్వలేదని చెప్పారు.సురేష్‌కు నేరచరిత్ర ఉందని, మేజిస్ట్రేట్ కోర్టులో పీటీ వారెంట్ పెండింగ్‌లో ఉందని ధర్మాసనం దృష్టికి తీసుకువచ్చారు. వారి బెయిల్ పిటీషన్‌ను కొట్టివేయాలని కోరారు. పిటీషనర్ల తరపున సీనియర్ న్యాయవాదులు సిద్ధార్థ దవే,పొన్నవోలు సుధాకర్‌రెడ్డి,పి.వీరారెడ్డి వాదనలు వినిపించారు. రాజకీయ ప్రతీకారంతో పిటీషనర్లపై కేసు పెట్టారని, ఇప్పటికే పోలీసు కస్టడీలో వారిపై విచారణ ముగిసిందన్నారు. ఇంకా జైలులో ఉండాల్సిన అవసరం లేదని, బెయిల్ మంజూరు చేయాలని కోరారు. ఇరువైపులా వాదనలు ముగియడంతో ఈ నెల 4న తీర్పు వెల్లడించనున్నట్లు న్యాయమూర్తి జస్టిస్ వీఆర్‌కె కృపాసాగర్ తెలిపారు.

# గనుల శాఖ మాజీ డైరెక్టర్ వెంకటరెడ్డి మూడు రోజుల ఎసిబి కస్టడీకి కోర్టు అనుమతి

**విజయవాడ అక్టోబరు 2 ప్రభాతవార్త ప్రతినిధి:** గనుల శాఖ మాజీ డైరెక్టర్ వెంకటరెడ్డిని కస్టడీకి ఇవ్వాలన్న పిటిషన్‌పై మంగళవారం ఏసీబీ కోర్టులో విచారణ జరిగింది. ఈ క్రమంలో వెంకటరెడ్డిని మూడు రోజుల పాటు ఏసీబీ అధికారుల కస్టడీకి కోర్టు అనుమతి నిచ్చింది. ఈ మేరకు న్యాయస్థానం ఆదేశాలు జారీ చేసింది. గనుల శాఖలో జరిగిన అవినీతి, అక్రమాలపై కేసు నమోదు చేసిన ఏసీబీ అధికారులు సెప్టెంబరు 26న హైదరాబాద్‌లో ఆయనను అరెస్టు చేశారు. అనంతరం ఆయనను విజయవాడ ఏసీబీ కోర్టులో హాజరుపర్యగా న్యాయమూర్తి ఆయనకు రెండు వారాలు పాటు రిమాండ్ విధించారు.

కాగా, వెంకటరెడ్డిని ఏడు రోజుల పాటు కస్టడీకి తీసుకుని విచారించేందుకు అనుమతి ఇవ్వాలని కోరుతూ ఏసీబీ అధికారులు కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై విచారణ చేపట్టిన ఏసీబీ కోర్టు న్యాయమూర్తి బుధవారం నుండి మూడు రోజుల పాటు ఏసీబీ కస్టడీలోకి తీసుకుని విచారించేందుకు అనుమతి నిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

# సుప్రీంకోర్టు తీర్పుపై సర్వత్రా ఉత్కంఠ!

## -లడ్డూలకు కల్తీనెయ్యి ఘటనపై నేడు ఏం జరుగుతుందో..
## -'సిట్' కొనసాగించి దర్యాప్తు ముందుకు కదిలిస్తారా?

**తిరుమల,అక్టోబర్ 2ప్రభాతవార్తప్రతినిధి:** హిందూ దేవుడు ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామి లడ్డూల తయారీలో జంతువుల కొవ్వునూనెతో కల్తీనెయ్యి వాడారనే వివాదంపై విచారణ చేయాలా!అవసరం లేదా!?అనే అంశంపై సుప్రీంకోర్టు ధర్మాసనం గురువారం(నేడు) వెలువడించనున్న తీర్పు పై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. ఈ కల్తీనెయ్యికేసులో సుప్రీంకోర్టు ఎలాంటి నిర్ణయం వెలువడిస్తుందోనని అటు శ్రీవారి భక్తులు ఇటు టిటిడి ఉద్యోగుల్లో ఆసక్తికరంగా మారింది. ఇప్పటికే ఈ కల్తీనెయ్యిఘటన అంశంపై లోతుగా అధ్యయనం చేసి, విచారణ చేయాలని 9మంది పోలీసు అధికారులతో సిట్ బృందం ఏర్పాటైంది. ఈ బృందం గత శనివారం నుండి సోమవారం వరకు వరుసగా మూడురోజులు దర్యాప్తును వేగవంతంచేసింది. "సిట్"లోని గుంటూరు రేంజి ఐజి సర్వశ్రేష్ఠత్రిపాఠి,సభ్యులుగా విశాఖపట్నం రేంజ్ డిఐజి గోపీనాథజెట్టి, కడప జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధనరాజు, తిరుపతి అదనపు ఎస్పీ వెంకట్రావు, డిఎస్పీలు జి.సీతారామారావు, జె.శివనారాయణస్వామి, టి.సూర్యనారాయణ, అన్నమయ్యజిల్లా ఎస్‌బి సిఐ సత్యనారాయణ, ఎన్టీఆర్‌జిల్లా సిఐ కె.ఉమామహేశ్వర్, చిత్తూరు జిల్లా కల్లూరు సిఐ ఎం.సూర్యనారాయణ మూడు బృందాలుగా విడిపోయి విచారణ సాగించారు. సోమవారం ఈ అంశంపై సుప్రీంకోర్టు ధర్మాసనం వ్యాఖ్యలతో సిట్ విచారణకు తాత్కాలిక బ్రేక్ పడింది. ఇప్పుడు ఇదే అంశంపై గురువారం సుప్రీంకోర్టు ఎలాంటి నిర్ణయం వెలువడించనుంది!కల్తీనెయ్యిఘటనపై దర్యాప్తుకు ముందుకు వెళ్ళమనే ఆదేశిస్తుందా,లేక కల్తీఘటనపై



ఆధారాలు సమర్పించి ఆ తరువాత బాధ్యులైన వారిని గుర్తించాలని తీర్పునిస్తుందా అనేది స్పష్టం కానుంది. ఇప్పటికే కల్తీనెయ్యి అంశంలో జంతువుల కొవ్వునూనె వాడారని, ఇతర ఆహారపదార్థాలతో తీసిన నూనె కలిపారనే ప్రధాన ఆరోపణలు. ఈ కేసు విచారణలో బిగ్‌ట్విస్ట్ నెలకొంది. కల్తీనెయ్యి సరఫరాలో కీలక సూత్ర,పాత్ర ధారులు ఎవరో తేల్చేపనిలో నిమగ్నమైన సిట్‌కు మంగళవారం ఉదయానికి బ్రేక్ పడింది. నేడు సుప్రీంకోర్టు ధర్మాసనం ఇవ్వనున్న తీర్పు ఆధారంగా కల్తీనెయ్యి ఘటనపై ఇప్పటికే రంగంలోకి దిగి విచారణ చేపట్టిన "సిట్" బృందం కొనసాగించాలా?వారితోనే దర్యాప్తు చేయాలా?స్వయంప్రతిపత్తసంస్థ(సిబిఐగానీ, సిట్టింగ్ జడ్జితో)తో విచారణ చేయించనుందా అనేది స్పష్టత రావాల్సి ఉంది. ఇప్పటికే కల్తీనెయ్యి ఘటనపై తిరుపతి,తిరుమలలో టిటిడికి సంబంధించి నెయ్యి కొనుగోళ్లకు టెండర్లు పిలవడం, టెండర్లలో పాల్గొన్న పాలడైరీ యజమానులు, కాంట్రాక్టర్లు, పాలడైరీల సామర్థ్యం, నెయ్యిట్యాంకర్లు సరఫరా, టిటిడి మార్కెటింగ్ గిడ్డంగులు తనిఖీ తదితర అంశాలపై దృష్టి సారించి వివరాలు సేకరించారు. ఇప్పుడు తిరుమలలో దేవుని లడ్డూల తయారీలో నాణ్యతతో నెయ్యి వినియోగిస్తుండటంతో 3.50లక్షల లడ్డూలు రుచిగా, నాణ్యతగా ఉన్నాయని లక్షలాదిమంది శ్రీవారి భక్తులు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. గతంలో కల్తీనెయ్యి కారణంగానే లడ్డూల నాణ్యత లేదని, రుచి తగ్గిందనే భక్తులు ఆరోపణలు,ఫిర్యాదులు లెక్కకు మించి లేకపోలేదు. ఈ దశలో సుప్రీంకోర్టు ధర్మాసనం చేసే ప్రకటనపై కేసు ముందుకు కదలనుంది.

# బావ కళ్లలో ఆనందం చూడడం కాదమ్మా.. పురందేశ్వరీ.. భక్తుల కళ్లలో ఆనందం చూసేలా పనిచేయాలి : రోజా

**నగరి, అక్టోబరు 2 ప్రభాతవార్త:** బావ కళ్ళలో ఆనందం చూడడం కాదమ్మ పురందేశ్వరి భక్తుల కళ్ళలో ఆనందం చూసేలా పని చేయాలని వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, మాజీ మంత్రి రోజా అన్నారు. కోర్టు తీర్పు నేపథ్యంలో పురంధేశ్వరి చేసిన వ్యాఖ్లపై ఆమె బుధవారం మీడియాతో ఈ మేరకు స్పందించారు. ఆమె మాటలు వింటుంటే బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు, టీడీపీ అధ్యక్షురాలు అర్థం కావడం లేదన్నారు. కూటమి ప్రభుత్వానికి చెందిన లాయరు కోర్టులో అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పకపోవడంతోనే కోర్టు ఆధారాలు లేకుండా పవిత్రమైన తిరుమల లడ్డుల్రపతిష్ట దిగజార్చేలా బహిరంగ ప్రకటనలు ఎలా చేస్తారని సీఎంను ప్రశ్నించడం జరిగిందన్నారు. ప్రెస్ మీట్లు పెట్టి పదే పదే లడ్డుల గురించి మాట్లాడిన చంద్రబాబు, లోకేష్, పవన్‌కల్యాణ్ ఎందుకు కోర్టులో మాట్లాడలేదన్నారు. తప్పు చేసిన బావను వెనకేసుకు వచ్చే ఆవిడకు 140 కోట్ల హిందువుల మనోభావాలు దెబ్బతీసిన చంద్రబాబు ప్రకటనలో నిజనిజాలు ఎంతుందో బీజేపీ పెద్దల సహకారంతో కనిపెట్టాల్సిన బాధ్యత లేదా అని



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న రోజా

ప్రశ్నించారు. తప్పు చేసిన వారిని గుర్తించి వారిని శిక్షించాలని తిరుపతికి చెందిన అమ్మాయిగా కోరుతున్నానన్నారు. సినిమా షూటింగ్‌లా రోజుకో వేషం వేసుకుని హిందూ మనోభావాలు పవన్ కల్యాణ్ దెబ్బతీస్తున్నారన్నారు. ఏ రోజు హిందువుల గురించి మాట్లాడని ఆయన నేడు చంద్రబాబు డ్రామాలో మీరు పాలు పంచుకుంటూ ఇలా ప్రవర్తిస్తున్నారన్న సందేహం వ్యక్తమవుతుందన్నారు. తప్పు చేశారు కాబట్టే దేవుడు ప్రాయశ్చిత దీక్ష ఆయనచేత చేయిస్తున్నాడన్నారు. ఆయన ఎన్నికల ముందు మాట్లాడిన మాటలకు ఇప్పటి మాటలకు పొంతన లేదన్నారు. భిన్నమైన ప్రకటనలు చేసిన టీటీడీ ఈవోను కూడా విధుల నుంచి తప్పించి విచారించాలన్నారు. అలాగే నెయ్యి కొనుగోలు కమిటీలో ఉన్న వారికి కూడా నోటీసులు ఇచ్చి విచారించాలన్నారు. ఇంత జరుగుతుంటే విజిలెన్స్ అధికారులు ఏం చేస్తున్నారని వారిని కూడా విచారించాలన్నారు. నేడు చంద్రబాబు, పవన్‌కల్యాణ్ ప్రతిపక్షంలో లేరని అధికారంలో ఉన్నారని ఆధారాలు ఆరా తీసి విచారించాల్సింది పోయి ప్రెస్ మీట్లు పెట్టి జగనన్నను అభాసుపాలు చేయాలని వారు చేసిన ప్రయత్నం రివర్స్ ఫైర్ అయిందన్నారు. ఇకనైనా ఆ గ్రామాలు ఆపి సీబీఐ విచారణకు మేము సిద్ధం అని చంద్రబాబు, పవన్‌కల్యాణ్, పురంధేశ్వరి చెప్పాల్సిన అవసరం ఉందన్నారు.

# జోగి రమేష్ బంధువులమంటూ జెసిబిని గుంజుకున్నారు

## - మంత్రి నారా లోకేష్ 39వ రోజు ప్రజాదర్బార్‌లో ప్రజల విన్నపాలు

**మంగళగిరి,అక్టోబర్ 2,ప్రభాతవార్త :** ప్రజా ప్రభుత్వం ప్రతి ఒక్కరికీ అండగా ఉంటుందని,ఎవరూ అధైర్యపడొద్దని విద్య,ఐటి శాఖల మంత్రి నారా లోకేష్ ప్రజాదర్బార్‌కు తరలి వచ్చిన ప్రజలకు భరోసా ఇచ్చారు.ఉండవల్లిలోని నివాసంలోమంత్రి నారా లోకేష్ 39వ ప్రజాదర్బార్ కు తరలివచ్చారు.ఆయా విజ్ఞప్తులను పరిశీలించిన మంత్రి పరిష్కారానికి కృషిచేస్తానని హామీ ఇచ్చారు.



--చేనేత కార్మికుడినైన తాను మగ్గంనేస్తూ జీవనం సాగిస్తున్నానని,అయితే ఇటీవల సంభవించిన వరదలకు మగ్గం దెబ్బతిని నష్టపోయానని మంగళగిరి రత్నాల చెరువుకు చెందిన ఎం.వీరాంజనేయులు మంత్రి లోకేష్‌ను కలసి ఆవేదన వ్యక్తంచేశారు.మగ్గం కోల్పోయిన కార్మికులకు ప్రభుత్వం రూ.25వేలు అందించిందని,అయితే తనది స్టాండ్ మగ్గం కావడంతో పరిహారం అందలేదని మంత్రి దృష్టికి తీసుకొచ్చారు.విచారించి తగిన పరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

--ఉద్యోగం పేరుతో లక్ష వసూలు చేసి మోసం చేసిన కురగంటి జాన్‌పై తగిన చర్యలు తీసుకోవాలని తాడేపల్లికి చెందిన జ్యోతుల మహేష్‌బాబు ఫిర్యాదు చేశారు.నగదు తిరిగి చెల్లించకపోగా భౌతిక దాడులకు పాల్పడుతున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు.విచారించి తగిన న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. --జోగి రమేష్ బంధువుల మంటూ జేసిబిని లాక్కున్నారు.

మాజీమంత్రి జోగి రమేష్ పేరు చెప్పి అద్దెప్రాతిపదికన తాను ఇచ్చిన జేసిబిని వైసీపీ నేతలు బలవంతంగా స్వాధీనం చేసుకోవడంతో పాటు అద్దె కూడా ఎగ్గొట్టారని ఎన్టీఆర్ జిల్లా ఇబ్రహీం పట ్నం మండలం,కొండపల్లికి చెందిన తలారి రంగారావు మంత్రి నారా లోకేష్‌ను కలసి ఫిర్యాదు చేశారు.వైసీపీ పాలనలో టాటా హిటాచీ ఎక్స్‌కవేటర్‌ను అప్పటి జి.కొండూరు వైసీపీ ఎంపిపి వేములకొండ తిరుపతిరావు,ఎంపిటీసి వేములకొండ సాంబశివరావుకు అద్దెకు ఇచ్చాను.కొంతకాలం బాగానే అద్దె చెల్లించిన సదరు వ్యక్తులు,..అనంతరం అప్పటి మంత్రి జోగి రమేష్ బందువులమంటూ బెదిరించడంతోపాటు కులంపేరుతో దూషించి ఎక్ ్సకవేటర్ ను మా నుంచి బలవంతంగా గుంజుకున్నారు.వీరి దురాగతాలు భరించలేక ప్రాణభయంతో ఇల్లు వదిలి పారిపోయాం,

# మహాత్ముడు మన గాంధీజీ

## - మంత్రి పార్థసారధి

**విజయవాడ అక్టోబరు 2 ప్రభాతవార్త ప్రతినిధి:::**సత్యమే ఆయుధంగా భారత దేశాన్ని దాస్యశృంఖలాలు నుండి విడిపించిన మహాత్మాగాంధీ తరతరాలకు ఆదర్శనీయం రాష్ట్ర గృహ నిర్మాణం, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థ సారధి అన్నారు. గ్రామ స్వరాజ్యంతో బంగారు భారతావనికి ఆయన వేసిన బాటలో అందరం పయనిద్దాం . దేశ ప్రగతికి స్వర్ణాంధ్ర సాధనకు ప్రతిన పూనుదాం. విశాల భారతదేశానికి విలువలతో కూడిన పునాదులు వేసిన ఆ మహనీయునికి ఇవే మా నివాళులని . రాష్ట్ర గృహ నిర్మాణం, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థ సారధి. అన్నారు.

# పెనుకొండలో ఉషాశ్రీ చరణ్‌కు ఎదురుగాలి

## - వైఎస్సార్సీ కుమ్ములాటలు - మాలగుండ్ల శంకర్‌నారాయణ, ఉషాశ్రీ చరణ్ మధ్య కోల్డ్ వార్
## - పెనుకొండ నియోజకవర్గ ఇన్‌చార్జ్ పదవి కోసం తీవ్ర పోటీ - రెండు వర్గాలైన కార్యకర్తలు

**అనంతపురం, అక్టోబర్ 2 ప్రభాతవార్త బ్యూరో** శ్రీ సత్యసాయి జిల్లా వైసీపీ జిల్లా అధ్యక్షురాలు, మాజీ మంత్రి ఉషాశ్రీ చరణ్‌కు సొంత పార్టీలో ఎదురుగాలి వీస్తోంది. పార్టీ కార్యకర్తలే రెండు వర్గాలు అయిపోయాయి. మాజీ మంత్రులు ఉషాశ్రీ చరణ్, మాలగుండ్ల శంకర్‌నారాయణ మధ్య అనుకున్న అంతర్గత విబేధాలే. మాజీ మంత్రి శంకర్‌నారాయణ, పెనుకొండ నియోజకవర్గ ఇన్‌చార్జ్ పదవి వైసీపీ తరపున ఆశిస్తున్నారు. ఇందులో భాగంగా మండల స్థాయిలో తన వర్గీయులతో సమావేశాలు పెట్టి మాజీ మంత్రి ఉషాశ్రీ చరణ్‌కు వ్యతిరేకంగా మాలగుండ్ల పావులు కదుపుతున్నట్లు తెలియవచ్చింది. పార్టీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, ఇతర పార్టీ పెద్దల వద్దకు వెళ్లి నియోకవర్గ ఇన్‌చార్జ్ పదవి శంకర్‌నారాయణకే ఇవ్వాలని పార్టీ కార్యకర్తల ద్వారా ఒత్తిడి తెప్పించాలని యత్నిస్తున్నట్లు తెలుస్తోంది. ఇందులో భాగంగా సోమందేపల్లి, గోరంట్ల తదితర మండలాల్లో శంకర్‌నారాయణ వర్గీయులు రహస్యంగా సమావేశం నిర్వహించినట్లు తెలియవచ్చింది. ఈ విషయంలో మాజీ మంత్రి ఉషాశ్రీ కూడా తనదైన శైలిలో ముందుకెళ్తున్నారు. అసమతి కార్యక్రమాలకు తెరలేపుతున్న వారిలో మండలానికి ఒకరిని అయినా పార్టీ రాష్ట్ర నాయకత్వం ద్వారా సస్పెండ్ చేయాలని ఉషాశ్రీ చరణ్ యోచిస్తున్నట్లు తెలియ వచ్చింది. ఇదే సమయంలో ఒకవైపు శంకర్‌నారాయణ, మరోవైపు ఉషాశ్రీచరణ్‌లు నియోజకవర్గంలో పట్టు పోకుండా ఉండేందుకు అవకాశం దొరికినప్పుడల్లా మండలంలో పర్యటిస్తూ కార్యకర్తలను పరామర్శిస్తున్నట్లు తెలియవచ్చింది. గత ఎన్నికల్లో పెనుకొండ నియోజకవర్గంలో వైసీపీ అభ్యర్థిగా ఉషాశ్రీచరణ్ దాదాపు 34వేల పైచిలుకు ఓట్లతో ప్రస్తుత రాష్ట్ర మంత్రి సవిత చేతిలో దారుణంగా ఓడిపోయింది. రాష్ట్రంలో మైనార్టీ స్థానాల్లో వైసీపీ ఓడిపోయింది. ఇక్కడ కూడా ఓడిపోయాం అని భావించినా ఓటమి నుంచి గుణపాఠలు నేర్చుకునే స్థితిలో వైసీపీ నేతలు ఉన్నట్లు లేదు. అందుకు పెనుకొండ నియోజకవర్గమే ఉదాహరణ, వైసీపీలో ఉన్న మాజీ మంత్రులు మాదుగుల మాల గుండ్ల శంకర్‌నారాయణ, ఉషాశ్రీ చరణ్ మధ్య అంతర్గతంగా పచ్చగడ్డి వేస్తే భగ్గు మను విధంగా అంతర్గత విభేదాలు కనిపిస్తున్నాయి. ఇద్దరు నేతలు కురువ సామాజిక వర్గం వారే. ఇద్దరూ పెనుకొండ నియోజకవర్గం వైసిపి ఇన్‌చార్జ్ కోసం గట్టిగా పోటీపడుతున్నారు. పార్టీ అధినాయకత్వం ఉషాశ్రీ చరణ్‌కు ప్రాధాన్యత ఇస్తున్నట్లు, పార్టీ అధినేత జగన్‌మోహన్‌రెడ్డితో మంచి సంబంధాలు ఉన్న చిత్తూరు జిల్లాకు చెందిన పార్టీ ముఖ్యుల అండదండలు ఉషాశ్రీ చరణ్‌కు ఉన్నట్లు ప్రచారం





సాగుతోంది. పార్టీ నాయకత్వం పెనుకొండలో గ్రూపు తగాదాలు తగ్గేందుకు, పార్టీ బలోపేతం కోసం ఎలాంటి చర్యలు తీసుకుంటుందో వేచి చూడాలి. మాలగుండ్ల శంకర్‌నారాయణ2014 ఎన్నికల్లో వైసీపీ తరుపున పెనుకొండ నుంచి పోటీ చేసి ఓడిపోయారు. 2019లో మళ్లీ అదే స్థానం నుంచి వైసీపీ తరుపున పోటీ చేసి గెలుపొంది, రాష్ట్ర క్యాబినెట్‌లో మూడేళ్లు మంత్రి అయ్యారు. 2024 ఎన్నికల్లో అనంతపురం లోక్ సభ నుంచి వైసీపీ తరుపున పోటీ చేసి ఓడిపోయారు. ప్రస్తుతం మళ్లీ పెనుకొండ నుంచి చక్రం తిప్పాలని శంకర్‌నారాయణ యోచిస్తున ఆనరు. ఉషాశ్రీచరణ్ 2019 ఎన్నికల్లో కళ్యాణదుర్గం స్థానం నుంచి వైసీపీ తరుపున గెలుపొందారు. ఈమె కూడా శంకర్‌నారాయణ తర్వాత రెండేళ్ల రాష్ట్ర క్యాబినెట్‌లో మంత్రిగా చక్రం తిప్పింది. 2024 ఎన్నికల్లో పెనుకొండ నుంచి వైసీపీ తరుపున పోటీ చేసి ఓడిపోయింది.

# దుర్గమ్మకు పట్టువస్త్రాలు సమర్పించిన సిపి రాజశేఖరబాబు

**విజయవాడ క్రైం,అక్టోబరు 2,ప్రభాతవార్త** దసరా ఉత్సవాల సందర్భంగా ఆనవాయితీ ప్రకారం అమ్మవారికి నగర పోలీస్ కమీషనర్ రాజశేఖర బాబు దంపతులు బుధవారం పట్టు వస్త్రాలను సమర్పించారు. నేటి నుండి ఈ నెల 12 వరకు ప్రతిష్టాత్మకంగా జరిగే దసరా శరన్నవరాత్రి ఉత్సవాల వేడుకలను పురస్కరించుకొని పోలీస్ వారి ఆడపడుచు అయిన అమ్మవారికి అనాదిగా వస్తున్న ఆనవాయితీ ప్రకారం సాంప్రదాయం నేపథ్యంలో చీర,సారెను సిపి దంపతులు సమర్పించారు. తొలుత కమీషనర్ దంపతులు వన్ టౌన్ పోలీస్ స్టేషన్ ఆవరణలో రావి చెట్టు వద్ద ప్రత్యేక పూజాదికాలను నిర్వహించారు. అనంతరం మేళతాళాలతో అంగరంగ వైభవంగా ఊరేగింపుతో అమ్మవారికి చీర,సారెను తీసుకొని దుర్గమ్మ గుడికి వెళ్ళారు. ఈఓ కెఎస్ రామారావు,ఆలయ వైదిక కమిటీ వారు నగర పోలీస్ కమీషనర్ దంపతులను సాదరంగా ఆహ్వానం పలికి పరివేట్టం పలికి వేద పండితుల మంత్రోఛ్చారణాల నడుమ ఆయన సతీసమేతంగా అమ్మవారికి పట్టు వస్త్రాలను సమర్పించారు. డిసిపిలు గౌతమి పాలి,ఉదయరాణి,ఉమామహేశ్వరరాజు,కృష్ణమూర్తి నాయుడు, ఏడిసిపిలు,ఏసిపిలు, సిఐలు,ఎస్ఐలు, పోలీస్ అధికారులుకుటుంబ సభ్యులు,సిబ్బంది పాల్గొన్నారు.



అమ్మవారికి పట్టు వస్త్రాలను సమర్పిస్తున్న దృశ్యం

## ఖండాంతరాలు దాటి అవార్డు తీసుకున్న కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు



మాట్లాడుతున్న అమిలినేని సురేంద్రబాబు

**అనంతపురం, అక్టోబర్ 2 ప్రభాతవార్త బ్యూరో** ప్రముఖ నిర్మాణ సంస్థ అధినేత కళ్యాణదుర్గం శాసనసభ్యులు అమిలినేని సురేంద్రబాబు ప్రతిష్టాత్మకమైన అవార్డును బుధవారం అందుకోవడం విశేషం. అక్టోబర్ 2న భారత జాతిపిత మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా ఎన్నారై వెల్ఫేర్ సొసైటీ వారు యూకెలోని ప్రపంచప్రఖ్యాతి గాంచిన ఆక్స్‌ఫర్డ్‌యూనివర్సిటీ మ్యూజియంలో అక్టోబర్ 2 బుధవారంన గ్లోబల్ ఇండియన్స్ వారికి అందించే ప్రతిష్టాత్మకమైన మహాత్మా గాంధీ లీడర్ షిప్ అవార్డును కళ్యాణదుర్గం శాసనసభ్యులు అమిలినేని సురేంద్రబాబు అందుకున్నారు. యుకెలో ప్రతి సంవత్సరం గాంధీ జయంతి రోజు మహాత్మా గాంధీ లీడర్‌షిప్ అవార్డును ప్రధానం చేస్తారు. అందులోభాగంగానే బుధవారం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబుకి ఈ అవార్డు అందజేశారు. ఎందరో మేధావుల మధ్యన మహాత్మా గాంధీ లీడర్ షిప్ అవార్డు ఎమ్మెల్యే సురేంద్రబాబు అందుకున్నారు. ఎమ్మెల్యేగా అవార్డు రావడంతో కళ్యాణదుర్గం నియోజకవర్గంలోని ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున ఆనరు. తన నిర్మాణ సంస్థ ద్వారా ఒకవైపు అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతూ మరోవైపు సేవా కార్యక్రమాలు చేస్తూ వచ్చారు. ప్రస్తుతం ఎమ్మెల్యే హోదాలో కళ్యాణదుర్గం నియోజకవర్గాన్ని ఒక ఆదర్శవంతంగా అభివృద్ధి చేసి పేరు తెచ్చుకోవాలని సురేంద్రబాబు యోచిస్తున్నారు.

# నేడు శ్రీ బాలా త్రిపుర సుందరీ దేవిగా దుర్గమ్మ



కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్‌కు దుర్గమ్మచిత్రపటం అందజేస్తున్న దృశ్యం

**విజయవాడ అక్టోబరు 2 ప్రభాతవార్త ప్రతినిది:**దసరా ఉత్సవాలకు సంబంధించిన ఏర్పాట్లన్ని పూర్తి చేసి భక్తులకు సౌకర్యాలందించడానికి సర్వం సిద్ధం చేసినట్లు శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం ఇఓ కెఎస్ రామారావు వెల్లడించారు. విజయవాడలోని ఇంద్రకీలాద్రి మహామండపంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన ప్రసంగిస్తూ సామాన్యభక్తులకు మొదటి ప్రాధాన్యతగా ఏర్పాట్లు చేశామన్నారు. మొదటిరోజు గురువారం 3వ తేదీ దుర్గమ్మవారు శ్రీ బాలా త్రిపుర సుందరీ దేవిగా దర్శనమిస్తారన్నారు. భక్తులకు ఉదయం 9 గంటలనుండి దర్శనం ప్రారంభమవుతుందన్నారు. రాత్రి 11 గంటల వరకు దర్శనం చేసుకోడానికి ఏర్పాట్లు చేశామన్నారు. రెండవరోజు శుక్రవారం 4వ తేదీన శ్రీ గాయత్రి దేవిగా, శనివారం 5వ తేదీ శ్రీ అన్నపూర్ణా దేవిగా, ఆదివారం 6వ తేదీ శ్రీ లలిత త్రిపుర సుందరీ దేవి, సోమవారం 7వ తేదీ మహాచండీదేవిగా, మంగళవారం 8వ తేదీ శ్రీ మహాలక్ష్మి దేవిగా, 9వ తేదీ బుధవారం శ్రీ సరస్వతి దేవిగా (మూలా నక్షత్రం), 10వ తేదీ గురువారం శ్రీ దుర్గాదేవిగా, 11వ తేదీ శ్రీ మహిషాసుర మర్ధని దేవిగా, 12వ తేదీ శనివారం శ్రీ రాజరాజేశ్వరి దేవిగా దుర్గమ్మవారు దర్శనమిస్తారని తెలిపారు. ఈ మేరకు దసరా ఉత్సవాల్లో దుర్గమ్మను దర్శించుకునే సామాన్యభక్తులకు ప్రథమప్రాధాన్యతగా ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు. దుర్గమ్మవారికి దసరా ఉత్సవాల్లో ఉదయం 3 గంటలకు బాలబోగం, ఉదయం 6 గంటలకు చిత్రాన్నం, ఉదయం 10.30 గంటలకు రాజభోగ నివేదన, మధ్యాహ్నం 12 గంటలకు పంచభోగ నివేదన, సాయంత్రం 4 గంటలకు విశేషభోగం, సాయంత్రం 6.30 నుండి 7.30 వరకు మహానివేదన, అనంతరం పంచహారతులు నిర్వహిస్తామని ఇఓ కెఎస్ రామారావు తెలిపారు. ఈ నివేదన సమయాల్లో భక్తులకు దర్శనం నిలిపివేస్తామని తెలిపారు. 12వ తేదీ 12 గంటలకు శ్రీ అమ్మవారికి మహానివేదిన జరుగుతాయని, గాలిగోపురం వద్ద వెలసిన శ్రీ కామధేను అమ్మవారికి, ఇంద్రకీలాద్రిపైన వున్న శ్రీశివకామసుందరి తో పాటు అన్ని ఉపాలయాల్లోనూ కూడా ఈ అలంకారములు, నివేదనలు నిర్వహిస్తామన్నారు. దుర్గమ్మవారి ఆలయంలో దసరా ఉత్సవాల్లో నిర్వహించే ఖడ్గమాల ఉభయ రుసుము రు.5,116లు చెల్లించి దంపతులు పాల్గొనవచ్చని, బంగారు వాకిలి దర్శనం చేసుకోవచ్చన్నారు. వారికి ఒక చీర, పంచె, పెద్దలడ్లూ, 'శ్రీ అమ్మవారి ఫోటో, శ్రీచక్రపీఠం, కుంకుమ ప్రసాదం ఇస్తామని మహామండపం 6వ అంతస్తులో ఈ సేవ నిర్వహిస్తామన్నారు. మహామండపం 6వ అంతస్తులో నిర్వహించే ప్రత్యేక కుంకుమార్చనలో రు.3వేల రుసుముతో దంపతులు పాల్గొనవచ్చని, బంగారు వాకిలి దర్శనం ఏర్పాటు చేస్తామన్నారు. ఈ కుంకుమార్చన మూలానక్షత్రం రోజు (9వ తేదీ) రు.5వేలు గా ధర నిర్ణయించామన్నారు. ఉభయ దాతలకు శ్రీ అమ్మవారి చిత్రపటం, ఒక చీర, పంచె, పెద్దలడ్డు, శ్రీచక్రపీఠం, కుంకుమభరిణె, శక్తికంకణములు 2, కుంకుమ ప్రసాదం, అక్షతలు అందిస్తామన్నారు. ఈనెల 4 నుండి 12 వరకు తొమ్మిదిరోజులు ఉదయం 7, మరియు 10 గంటలకు రెండు షిఫ్టులుగా కుంకుమార్చనలుంటాయన్నారు. రు.3వేలతో శ్రీచక్రనవణార్చనలో ఉభయ దాతలు పాల్గొన్నారు.ఒక చీరె, పంచె, పెద్దలడ్డు, శ్రీ అమ్మవారి చిత్రపటం, కుంకుమభరిణె, శక్తికంకణం, కుంకుమ ప్రసాదం , బంగారు వాకిలి దర్శనం వుంటాయని ప్రస్తుత లక్ష కుంకుమార్చన వేదిక వద్ద నిర్వహిస్తామన్నారు. చండీయాగశాలలో ప్రతిరోజూ రు.4వేల ఉభయంతో చండీయాగం నిర్వహిస్తామని, ఉదయం 9 నుండి 12వరకు జరుగుతుందని, 1 చీర, పంచె, పెద్దలడ్డు, కుంకుమభరిణె, శక్తికంకణం, కుంకుమప్రసాదం, విభూది ప్రసాదం అందిస్తామని, అదనంగా రు.500 టికెట్లను కొనుగోలు చేసిన ఉభయ దాతలకు బంగారు వాకిలి దర్శనం అందిస్తామన్నారు. దుర్గమ్మను బుధవారం కేంద్ర గ్రామీణాభివృద్ధి, మరియు కమ్యూనికేషన్ శాఖ సహాయ మంత్రి డా పెమ్మసాని చంద్రశేఖర్ దుర్గమ్మను బుధవారం

దుర్గమ్మను బుధవారం రాష్ట్ర హోమ్‌మంత్రి వంగలపూడి అనిత దర్శించుకున్నారు. అలాగే కార్మికశాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ దుర్గమ్మను బుధవారం దర్శించుకున్నారు. వారికి దుర్గమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలను అందించారు. వేదపండితులు వేదాశీర్వచనాలు పలికారు.



మాజీ ప్రధాని లాల్‌బహదూర్ శాస్త్రి జయంతి సందర్భంగా బుధవారం ఢిల్లీలోని విజయ్ ఘాట్ వద్ద నివాళులర్పిస్తున్న రాష్ట్రపతి ముర్ము



మాజీ ప్రధాని లాల్‌బహదూర్ శాస్త్రి జయంతి సందర్భంగా బుధవారం ఢిల్లీలోని విజయ్ ఘాట్ వద్ద నివాళులర్పిస్తున్న ప్రధాని మోడీ

# ఇజ్రాయెల్ తర్వాతి టార్గెట్ ఖమేనీ?

## నెతన్యాహు పరోక్ష హెచ్చరిక!





**జెరూసలెం, అక్టోబరు 2:** ఇజ్రాయెల్‌పై ఇరాన్ బాలిస్టిక్ క్షిపణుల వర్షాన్ని కురిపించడంతో పశ్చిమాసియా నిప్పు కణికలా మారింది. ఏ క్షణాన ఏం జరుగుతుందో చెప్పలేని స్థితి నెలకొంది. ఈ దాడికి టెహ్రాన్ ఖచ్చితంగా భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని ఇజ్రాయెల్ ప్రధాని స్వయంగా చేసిన హెచ్చరిక ఇప్పుడు సంచలనంగా మారింది. దీంతో టెల్‌అవీవ్ దేనిని టార్గెట్ చేస్తుందనే అంశం చర్చనీయాంశమైంది. ఇజ్రాయెల్ ముందున్న ఆప్షన్లలో అణుస్థావరాల ధ్వంసం ప్రధానమైంది. టెహ్రాన్‌కు పశ్చిమ దేశాలతో ఘర్షణకు ఇవే కేంద్రబిందువు. ఇప్పుడు ఇజ్రాయెల్‌పై ఇరాన్ నేరుగా క్షిపణులను ప్రయోగించింది. దీంతో ఇప్పుడు దాని అణు కేంద్రాలను లక్ష్యంగా చేసుకోవడానికి టెల్ అవీవ్‌కు అవకాశం లభించినట్లయింది. ఇజ్రాయెల్ మాజీ ప్రధాని నెఫ్తలీ బెన్నెట్ ఇదే విషయాన్ని బలంగా చెబుతూ ఎక్స్‌లో పోస్టు చేయడం గమనార్హం. మిడిల్‌ఈస్ట్ ముఖచిత్రం మార్చేందుకు ఇదే అద్భుతమైన అవకాశం. సాధారణంగా ఇరాన్ వ్యూహాల్లో దిట్ట. కానీ. ఇప్పుడు భారీ తప్పుచేసింది. మనం ఇప్పుడు ఖచ్చితంగా ఆ దేశ అణుస్థావరాల, ప్రధాన విద్యుత్తు కేంద్రాలనుధ్వంసం చేయాలి. ఉగ్ర ఆక్టోపస్ శిరస్సును లక్ష్యంగా చేసుకోవాలి. ఇప్పటికే దాని సామ్రాజ్యం తాత్కాలికంగా నిర్వీర్యం అయింది. ఇప్పుడు శిరస్సు లక్ష్యం కావాలి అని రాసుకొచ్చారు.

మొస్సాద్ కార్యకలాపాలను అనుసరించి కొన్ని ఎక్స్ హ్యాండిల్స్ కూడా ఇరాన్‌లో భారీ విద్యుత్ కేంద్రాల వీడియోలను పోస్టుచేస్తున్నాయి. అమెరికా మాజీ డిఫెన్స్ సెక్రటరీ విలియమ్ కోహెన్ కూడా టెహ్రాన్ అణుస్థావరాలను ధ్వంసం చేయవచ్చని విశ్లేషించారు. డెమొక్రటిక్ పార్టీ ప్రతినిధి జారెడ్ మాస్కోవిట్జ్ కూడా న్యూక్లియర్ కేంద్రాలను ధ్వంసం చేయడమే సరైన పని అని అభిప్రాయపడినట్లు న్యూస్‌వీక్ పేర్కొంది. మరోవైపు ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు ప్రకటనను పరిశీలిస్తే ఐడిఎఫ్ దళాల గురి ఇరాన్ టాప్ లీడర్ ఖమేనీపై ఉన్నట్లు తెలుస్తోంది. నిరంకుశ పాలనను అంతంచేస్తామంటూ మొన్న ఆయన వీడియో సందేశం విడుదల చేశారు. ఆమర్నాడే ఇరాన్ క్షిపణుల దాడిచేసింది. దీనికి స్పందగా నెతన్యాహు ఇరాన్ పాకులు మా ఆత్మరక్షణ శక్తిని, మా శత్రువులపై ప్రతిదాడి చేసే సామర్ధ్యాన్ని తక్కువగా అంచనా వేశారు. సిన్వార్, డెయిఫ్ ఇలానే అర్థం చేసుకోలేదు. నస్రల్లా, షుక్ర్ కూడా అలాగే వ్యవహరించారు. ఇప్పుడు ఇరాన్ కూడా ఇలానే చేస్తోంది. వారు అర్థం చేసుకొంటారు. మాపై ఎవరు దాడి చేశారో వారిపై మేం దాడి చేస్తాం అని నర్మగర్భ వ్యాఖ్యలు చేశారు. దీంతో ఇప్పుడు ఇరాన్ నాయకత్వం ఇజ్రాయెల్ రాడార్లోకి వచ్చిందని బలమైన సంకేతాలు వెళ్లాయి.

## హెజ్‌బొల్లా చీఫ్ హత్యకు నిరసనగా

# కాశ్మీర్‌లో ప్రదర్శనలు



**శ్రీనగర్, అక్టోబరు 2:** జమ్ముకాశ్మీర్‌లోని బుడగాం జిల్లాలో హెజ్‌బొల్లా చీఫ్ హసన్‌నస్రల్లా హత్యకు నిరసనగా ప్రదర్శనలు జరిగాయి. మధ్యకాశ్మీర్ జిల్లాలోని బుడగామ్ పట్టణంలో మాగమ్ మార్కెట్‌ప్రాంతంలో ఈనిరసనలు జరిగినట్లు పోలీసులు తెలిపారు. నస్రల్లా మృతికి సంతాపంగా నాలుగోరోజు పాటించిన నిరసనకారులు పెద్ద ఎత్తున నిరసనప్రదర్శనలు చేపట్టారు. ఈ ఆందోళనకారణంగా కొన్ని మార్కెట్‌కేంద్రాలను కూడా మూసివేసారు. గత శనివారం నస్రల్లా హత్యకు గురికాగా ఆయన భౌతికకాయానికి అంత్యక్రియలు ఆమరుసటిరోజే నిర్వహించారు. హెజ్‌బొల్లాకు మద్దతుగా మహిళలు, పురుషులు, చిన్నారులు కూడా మెయిన్‌రోడ్లపై గుమికూడారు. నల్లజెండాలు ప్రదర్శించారు. నస్రల్లా హత్యను తీవ్రంగా వ్యతిరేకిస్తూ నిరసన నినాదాలుచేసారు. ఇజ్రాయెల్, అమెరికాకు వ్యతిరేకంగా నినాదాలుచేసారు. వైమానిక దాడులు నిలిపివేయాలని డిమాండ్‌చేసారు. అయితే నిరసన ప్రదర్శనలు శాంతియుతంగానే ముగిసాయి. ఎలాంటి ఉద్రిక్తతలు చోటుచేసుకోకుండా పోలీసులు బందోబస్తు చర్యలు పటిష్టం చేసారు. బుడగామ్ పట్టణంలోని మాగమ్ మారెనకట్‌లోని షాపులన్నింటినీ మూసివేసారు. ప్రస్తుతం పరిస్థితులు ప్రశాంతంగానే ఉన్నట్లు తేలింది.

## ఇరాన్‌దాడి వేళ బంకర్‌లోకి నెతన్యాహు

**న్యూఢిల్లీ, అక్టోబర్ 2:** ఇరాన్ దాడి వేళ ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహుకు సంబంధించినదిగా చెబుతున్న ఓ వీడియో వైరల్‌గా మారింది. దీనిలో ఆయన వేగంగా ఓ గదిలోకి పరిగెడుతున్న దృశ్యాలున్నాయి. ఇరాన్ హైపర్‌సొనిక్ క్షిపణి ఇజ్రాయెల్ గగనతలంలోకి ప్రవేశించడంతో ఆయన రక్షణకోసం బంకర్‌లోకి పరుగెడుతున్నారంటూ సోషల్ మీడియాలో ఇరాన్ మద్దతుదారులు చెబుతున్నారు. వాస్తవానికి ఈ వీడియోపై కొన్ని సంస్థలు ఫ్యాక్ట్ చెకింగ్ చేయగా మూడేళ్ల క్రితం వీడియోగా తేలింది. 2021లో ఇజ్రాయల్ పార్లమెంట్ భవన్‌లోని కారిడార్లలో ఆయన హడావుడిగా పరుగెడుతున్న దృశ్యమది. నాడు సమావేశంలో హాజరయ్యేందుకు ఆయన ఆ విధంగా వెళ్లినట్లు తెలుస్తోంది. ఇరాన్ 180 క్షిపణులను ఇజ్రాయెల్‌పై ప్రయోగించింది. ఈ యేడాది టెల్‌అవీవ్‌పై జరిపిన రెండోదాడి ఇది. చాలావరకు క్షిపణులను కూల్చివేయడంతో ప్రాణనష్టం తప్పింది. భారత్‌లోని ఇజ్రాయెల్ దౌత్య ప్రతినిధి గయ్ నిర్ మాట్లాడుతూ తాము టెహ్రాన్‌కు తగిన జవాబు ఇస్తామని వెల్లడించారు. ఒకవేళ ఇరాన్ పూర్తిస్థాయి యుద్ధం కోరుకుంటే అది దాని భారీ తప్పుగా మిగులుతుందని వ్యాఖ్యానించారు.

## రైల్వే ట్రాక్ పేల్చివేత..

### ఝార్ఖండ్‌లో దుండగుల దుశ్చర్య!

**పాట్నా, అక్టోబర్ 2:** రైలు ప్రమాదాలే లక్ష్యంగా ట్రాకులపై రాళ్ళు, పేలుడు పదార్థాలు పెట్టిన ఘటనలు ఇటీవల కలకలం రేపిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే ఝార్ఖండ్‌లో కొందరు దుండగులు దుశ్చర్యకు పాల్పడ్డారు. బొగ్గు రవాణాకు వినియోగించే ట్రాక్‌లో కొంత భాగాన్ని పేల్చివేశారు. దీని వెనుక క్రిమినల్ ముఠాల హస్తం ఉందనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అయితే, ఇది భారతీయ రైల్వే నెట్‌వర్క్‌లో భాగం కాదని అధికారులు వెల్లడించారు. ఝార్ఖండ్‌లోని సాహిబ్‌గంజ్ జిల్లాలో బొగ్గు రవాణాకు వినియోగించే రైల్వే ట్రాక్‌లో కొంత భాగాన్ని పేల్చేసినట్లు పోలీసులు వెల్లడించారు. ఈ ఘటనలో 470 సెంటీమీటర్ల మేర ట్రాకు పేలిపోయినట్లు తెలిపారు. గోడ్డాలోని లాల్‌మాటియా నుంచి పశ్చిమ బెంగాల్ ఫరక్కాలోని తన పవర్ స్టేషన్‌కు బొగ్గును రవాణా చేసేందుకు ఈ ట్రాక్‌ను నిర్వహిస్తున్నట్లు ఎన్టీపిసి వెల్లడించింది

## ఇరాన్‌కు అనవసర ప్రయాణాలు వద్దు: కేంద్రం

**న్యూఢిల్లీ, అక్టోబరు 2:** ఇరాన్, ఇజ్రాయెల్‌ల మధ్య యుద్ధంతో పశ్చిమాసియా అట్టుడుకుతోంది. ఇజ్రాయెల్‌పై ఇరాన్ భీకర దాడులు చేసింది. ఈ నేపథ్యంలో బుధవారం కేంద్ర ప్రభుత్వం ఓ కీలక ప్రకటన చేసింది. ఇరాన్‌కు అనవసర ప్రయాణాలు మానుకోవాలని సూచించింది. యుద్ధ ప్రాంతాల్లోని భద్రతా పరిస్థితులను మేము నిశితంగా పరిశీలిస్తున్నాం. భారత పౌరులు ఇరాన్‌కు అనవసరమైన ప్రయాణాలకు దూరంగా ఉండాలి. ప్రస్తుతం ఇరాన్‌లో నివసిస్తున్న వారు అప్రమత్తంగా ఉండాలి. అవసరమయితే టెహ్రాన్‌లోని భారత రాయబార కార్యాలయంతో సంప్రదింపులు జరపాలి అని కేంద్రం పేర్కొంది.



## ఉక్నా మిలిటెంట్‌ను కాల్చివేసిన ఆగంతకులు

**ఇంఫాల్, అక్టోబరు 2:** తనకుతానుగానే ఇంఫాల్ పట్టణ మిలిటెంట్ కమాండర్‌గా ప్రకటించుకున్న వ్యక్తిని గుర్తుతెలీని దుండగులు కాల్చి చంపారు. యునైటెడ్ కుకీ నేషనల్ ఆర్మీ (ఉక్నా)కుచెందిన మిలిటెంట్‌గా భావిస్తున్న ఈ కమాండర్‌ను చుర్‌చాంద్‌పూర్‌జిల్లాలోని లీషాంగ్ గ్రామంలో కాల్చివేసినట్లు తేలింది. సీఖోహావ్ హోయ్‌కిప గామృతుడిని గుర్తించారు. చుర్‌చాంద్‌పూర్ జిల్లాలోని కాప్రాంగ్‌గ్రామానికి చెందినవాడుగా గుర్తించారు. పోలీసుల వివరాలప్రకారం జిల్లాలోని తోర్బుంగ్ బంగ్లాకు 1.5 కిలోమీటర్ల దూరంలో ఈ ఘాతుకం జరిగింది. హోయ్‌కిప్ మృతదేహాన్ని చుర్‌చాంద్‌పూర్ మెడికల్‌కళాశాల మార్చురీకి తరలించారు. ఈసంఘటనకు సంబంధించి మరింత లోతుగా దర్యాప్తు జరుపుతున్నట్లు పోలీసులు వెల్లడించారు.

# వాంగ్‌చుక్ అరెస్టుతో హైవేపై ట్రాఫిక్ నిలిపివేత

## లే లో సోనమ్ మద్దతుదారుల నిరవధిక ఆందోళన



**న్యూఢిల్లీ, అక్టోబరు 2:** పర్యావరణ కార్యకర్త సోనమ్ వాంగ్‌చుక్‌ను ఢిల్లీపోలీసులు అదుపులోకి తీసుకోవడంతో సింఘు సరిహద్దువద్ద ఉద్రిక్తతలు చెలరేగాయి. ఆయన మద్దతుదారులు దేశ రాజధానివైపునకు తరలివస్తున్న క్రమంలోనే ఢిల్లీపోలీసులు వాంగ్‌చుక్‌ను అదుపులోకి తీసుకోవడంలో లడక్ వాసులు తీవ్ర ఆగ్రహావేశాలు వ్యక్తంచేసారు. దీనితో ఒకటోనంబరు జాతీయ రహదారిపై ఆరుకిలోమీటర్ల పొడవునా అడ్డంకులు ఏర్పాటుచేసి ట్రాఫిక్‌కు తీవ్ర విఘాతం కలిగించారు. సుమారు రెండు డజన్లకుపైగా నిరసనకారులు కర్రలు, తారుడబ్బాలను రోడ్లపై వేసారు. స్థానిక పర్యావరణపరిరక్షణకోసం కృషిచేస్తున్న వాంగ్‌చుక్‌ను అరెస్టుచేయడంపై వారు ఒక్కసారిగా భగ్గుమన్నారు. ఫియాంగ్ పట్టణంనుంచే ఆరుకిలోమీటర్ల పొడవునా రోడ్లపై అడ్డంకులు ఏర్పాటుచేసి ట్రాఫిక్‌ను నిలిపివేసారు. దీనివల్ల పర్యాటకులకు తీవ్ర అంతరాయం కలిగింది. విదేశీ పర్యాటకులు కూడా భయాందోళనలకులోనయ్యారు. సుమారు వందకుపైగా కార్లు, 50కిపైగా ట్రక్కులు ఈ అంతరాయంలో నిలిచిపోయాయి. ఆందోళనకారులు ఎవ్వరినీ వెళ్లనీయడంలేదని దీనివల్ల తాము ఇక్కడే నిలిచిపోయామని మూడొందల మందికిపైగా పర్యాటకులు ఆందోళన వ్యక్తం చేసారు. 30మందివరకూ ఉన్న విదేశీ పర్యాటకులు ఫియాంగ్‌లోని బౌద్ధకేంద్రాన్ని సందర్శించేందుకు వచ్చారు. ట్రాఫిక్ నిలిచిపోవడంతో 15 కిలోమీటర్ల దూరంలో ఉన్న లేహ్‌పట్టణానికి వెళ్లాలని భావించారు. కార్లలోనే తమ బ్యాగేజిని భద్రంచేసుకుని వారు కాలినడకన బయలుదేరారు. ప్రస్తుతం ఇక్కడ పరిస్థితి ఉద్రిక్తంగా ఉందని విదేశీ పర్యాటకుల గైడ్ గిల్‌హ్యాండ్ చెప్పాడు. కేవలం మిలిటరీ వాహనాలను మినహాయించి మరెఇతర వాహనాన్ని కూడా వెళ్లనీయడంలేదని ఆతడుచెప్పాడు. వాంగ్‌చుక్‌తో పాటు వందమందికిపైగా మద్దతుదారులు రాజధానికి ర్యాలీగా బయలు దేరారు. రాజ్యాంగంలోని ఆరో షెడ్యూలులో లడక్‌ను చేర్చాలని దీనివల్ల కొన్ని గిరిజన ప్రాంతాలకు స్వయం ప్రతిపత్తి కలుగుతుందని, తమ వనరులను పరిరక్షించుకోగలగుతుతామని వాదిస్తున్నారు. ఢిల్లీ సరిహద్దుల్లో తనతోపాటు 150 మంది మద్దతుదారులను కూడా అదుపులోకి తీసుకున్నారని, వెయ్యిమందికిపైగా పోలీసులు తమను బలవంతంగా అదుపులోకి తీసుకున్నారని, వారిలో అందరూ వృద్ధులున్నారని, 80ఏళ్లు దాటిన మహిళలుకూడా ఉన్నారని, మరికొందరు మాజీ సైనికులు కూడా ఉన్నారన్నారు. బాపూ ఘాట్‌కు శాంతియుతంగా ర్యాలీకి వెళ్లాలనే వచ్చామని, అతిపెద్ద ప్రజాస్వామ్య వ్యవస్థలో ఇదేనా మన దుస్థితి అంటూ వ్యాఖ్యలు పోస్టు చేసారు. కాంగ్రెస్ ఎంపి రాహుల్ గాంధీ కూడా వాంగ్‌చుక్‌నుఅదుపులోకి తీసుకోవడాన్ని తీవ్రంగా వ్యతిరేకించారు. లడక్ భవిష్యత్తుకోసం కృషిచేస్తున్న పౌరులపై ఈ చక్ర వ్యూహం ఎందుకు మీ అహంకారానికి ఇదే నిదర్శనమని అన్నారు.

# రేపటి నుంచి ప్రపంచ అంతరిక్ష వారోత్సవాలు

**శ్రీహరికోట (తడ), అక్టోబరు 2 ప్రభాతవార్త:** అక్టోబర్ 4 నుంచి ప్రపంచ అంతరిక్ష వారోత్సవాలు నిర్వహించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. సతీష్‌ధవన్ స్పేస్ సెంటర్ షార్, శ్రీహరికోట, భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ ఆధ్వర్యంలోని ప్రధాన కేంద్రాలలో ఒకటైన 'స్పేస్ పోర్ట్ ఆఫ్ ఇండియా' సాంప్రదాయకంగా ప్రపంచ అంతరిక్ష వారోత్సవాలను విస్తృత ప్రజానీక కార్యక్రమాలు జరుపుకోవడం ఆనవాయితీగా వస్తోంది.

1999లో ఐక్యరాజ్య సమితి జనరల్ అసెంబ్లీ ప్రపంచ అంతరిక్ష వారోత్సవాలను ప్రతి ఏటా అక్టోబర్ 4 నుంచి 10వ తేదీ వరకు నిర్వహించాలని నిర్దేశించి 1957లో అక్టోబర్ 4న మానవుడు మొట్టమొదట తయారు చేసిన స్పుత్నిక్ అనే ఉపగ్రహాన్ని ప్రయోగించిన రోజు సందర్భంగా మరియు అక్టోబర్ 10వ తేదీ 1967లో ప్రపంచ దేశాలన్నీ అంతరిక్షాన్ని అన్వేషణకు శాంతియువమైన ప్రయోజనాలకు మాత్రమే ఉపయోగించాలని ఒక ఒప్పందాన్ని నిర్ణయించిన రోజును ఉద్దేశిస్తూ ప్రపంచ అంతరిక్ష వారోత్సవాలు నిర్వహిస్తున్నారు. ఈ ఏడాది సతీష్‌ధవన్ స్పేస్ సెంటర్ ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, ఒడిశా వంటి మూడు రాష్ట్రాలలో విస్తరించి ఉన్న ఏడు ఎంపిక చేసిన వేదికలలో అంతరిక్ష వారోత్సవాలు నిర్వహించనున్నారు. శ్రీహరికోటలో అక్టోబర్ 4న ప్రపంచ అంతరిక్ష వారోత్సవాలు ప్రారంభం కానున్నాయి. అన్ని వేదికల వద్ద ప్రజల కోసం అంతరిక్ష ప్రదర్శనలు ఏర్పాటు చేయనున్నారు.

వేడుకల్లో భాగంగా అన్ని వేదికల వద్ద విద్యార్థులకు రాత క్విజ్, డ్రాయింగ్, ఎలక్యుషన్ పోటీలు నిర్వహిస్తు న్నారు. ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థల ప్రమే యంతో ఎగ్జిబిషన్లు, వివిధ పోటీలు, వాక్ ఫర్ స్పేస్ వీక్ వంటి కార్యక్రమాలు అక్టోబర్ 4 నుంచి 10వ తేదీ వరకు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో అక్టోబర్ 4న శ్రీహరికోటలోని ఎంఆర్ కురుప్పు ఆడి టోరియంలో అంతరిక్ష వారోత్సవాలు ప్రారంభ మవుతాయి. నెల్లూరులోని నారాయణ ఇంజనీ రింగ్ కాలేజిలో 7, 9 తేదీలలో, తిరుపతిలోని శ్రీపద్మావతి మహిళా విశ్వవిద్యాలయం, వెంకటేశ్వర ఇంజనీరింగ్ కాలేజిలలో 5, 7 తేదీలలో, భీమవరంలోని విష్ణు స్కూల్లో 6, 7 తేదీలలో, నరసారావుపేటలోని నరసారావుపేట ఇంజనీరింగ్ కాలేజిలో 7, 9 తేదీలలో, కడపలోని కెఎస్‌ఆర్‌ఎం ఇంజనీరింగ్ కాలేజిలో 7, 9 తేదీలలో, దండిగల్‌లోని గాంధీగ్రం రూరల్ ఇన్‌స్టిట్యూట్‌లో 8, 9 తేదీలలో, ధర్మపురిలోని పచముత్తు వుమన్ ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజిలో 7, 9 తేదీలలో, బర్గార్లోని వికాష్ హయ్యర్ ఎడ్యుకేషన్ ఇన్‌స్టిట్యూషన్‌లో 4, 6 తేదీలలో ఉత్సవాలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు. పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు ఆయా వేదికలపై జరిగే ప్రదానోత్సవ కార్యక్రమంలో బహుమతులు అందజేస్తారు.

# వరదనీటిలో దించేసిన ఎయిర్‌ఫోర్స్ హెలికాప్టర్

## పైలట్ ముందస్తు అంచనాలపై అధికారుల ప్రశంసలు



**పాట్నా, అక్టోబరు 2:** బీహార్‌లోని వరదపీడిత ప్రాంతాలకు వరదసాయం పాకెట్లు సరఫరా చేస్తున్న వాయుసేన హెలికాప్టర్ అత్యవసరంగా ల్యాండ్ కావాల్సి వచ్చింది. అతిపెద్దప్రమాదం నుంచి చాకచక్యంగా పైలట్లు తప్పించారని ఈ సందర్భంగా వైమానికరంగ నిపుణులు పేర్కొంటున్నారు. పైలట్ ముందస్తుగానే ప్రమాదాన్ని ఊహించి నీళ్లలోకి హెలికాప్టర్‌ను దించేయడంతో అతిపెద్దప్రమాదం తప్పిందని అధికారులు ప్రశంసించారు. కాగా హెలికాప్టర్‌లో ఉన్న నలుగురు వాయుసేన సిబ్బంది సురక్షితంగా బయటకు వచ్చేసారు.

దర్భంగా ఎయిర్‌ఫోర్స్ బేస్ నుంచి బయలుదేరిన ఈ హెలికాప్టర్ ముజఫరాపూర్ సమీపంలోని నయాగాంవ్ వద్దనీళ్లలో విధిగా దిగిపోవాల్సి వచ్చింది. వరదనీటిలో హెలికాప్టర్ వెనుక సగభాగం నీటిలోనే నిండిపోయింది. ఉపద్రవ కట్టడి సంస్థ ప్రిన్సిపల్ కార్యదర్శి ప్రత్యాయఅమృత్ మాట్లా డుతూ పైలట్ వివేకం వల్లనే అతిపెద్ద ప్రమాదం నుంచి బయటపడినట్లు చెప్పారు. ఇంజన్‌లో సాంకేతికలోపం తలెత్తినట్లు గుర్తించిన పైలట్ ముందస్తుగానే రక్షణ చర్యలుప్రారంభించి కనిపిస్తున్న వరదనీటిలోకి దించేసాడు. మొత్తం నలుగురినీ సమీప ఆసుపత్రికి తరలించారు.

## ప్రశాంత్ కిశోర్ రాజకీయ పార్టీ

# 'జన్‌సురాజ్' ఆవిర్భావం



**పాట్నా, అక్టోబరు 2:** మాజీ ఎన్నికల వ్యూహకర్త ప్రశాంత్‌కిశోర్ ఎన్నికలరాజకీయాల్లోకిన ప్రవేశించారు. ఆయన పార్టీ జన్‌సురాజ్‌గ్రూప్‌ను రాజకీయ పార్టీగా ప్రారంభించారు. రానున్న బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో అన్ని స్థానాల్లోను తమ పార్టీ పోటీచేస్తుందని ప్రకటించారు. ఎన్నికల సరళిని మొత్తంమార్చేసే లక్ష్యంతోనే తాను ఎన్నికల రాజకీయాల్లోకి వస్తున్నట్లు ఆయన ప్రకటించారు. కుల ఎన్నికల రాజకీయాలను నిర్మూలించాల్సిన అవసరం ఎంతో ఉందని ఆయన చెప్పారు. గడచిన రెండేళ్లుగా ఆయన రాజకీయ పార్టీ ప్రారంభించే లక్ష్యంగా కసరత్తులుచేస్తూ వస్తున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా గడచిన రెండేళ్లుగా ఆయన పర్యటించారు.

అంతకుముందే ఈ ఏడాదిలోనే ప్రశాంత్‌కిశోర్ తాను రాజకీయ పార్టీని ప్రారంభించేందుకు సిద్ధమేనని వెల్లడించారు. తన జన్‌సురాజ్‌పార్టీని ప్రజలకు ప్రత్యామ్నాయ అస్త్రంగా మార్చాలన్న లక్ష్యంతోనే రాజకీయ పార్టీని ప్రకటించినట్లు చెప్పారు. గడచిన 25 నుంచి 30 ఏళ్లలో బీహార్ ప్రజలు ఆర్జేడి లేదా బిజెపికి ఓట్లువేస్తున్నారని, ఈ ప్రత్యామ్నాయం లేని విధానానికి తమ పార్టీ ముగింపు చెపుతుందని అన్నారు. ప్రత్యామ్నాయంగా వచ్చే తమ పార్టీ ఎలాంంటి వంశపారంపర్య పార్టీలకు చెందినది కాదని, బీహార్‌ప్రజల ఆకాంక్షలమేరకే ఆవిర్భవించిన పార్టీ అని ప్రశాంత్‌కిశోర్ వెల్లడించారు.

## 'జాట్' ఓటుబ్యాంకుపైనే ప్రధాన పార్టీల ఫోకస్!



**చండీఘుర్, అక్టోబరు 2 :** హర్యానాలోని 90 అసెంబ్లీ స్థానాల్లో ఎన్నికల పుణ్యమా అని జాట్ ఓటర్లను ఆకట్టుకునేందుకు ప్రధాన రాజకీయ పార్టీలన్నీ తాపత్రయపడుతున్నాయి. చిన్న రాష్ట్రంలో జాట్ సామాజికవర్గం అన్ని పార్టీలను ప్రభావితం చేస్తుందని నిస్సందేహంగా చెప్పవచ్చు. 1966లో పంజాబ్‌నుంచి వేరుపడి ప్రత్యేక రాష్ట్రంగా ఆవిర్భవించినప్పటినుంచి కూడా జాట్ ఓటర్లు హర్యానాలో కీలకపాత్ర పోషిస్తున్నారు. అయితే ఒబిసిలకంటే కొంతమేర తక్కువే ఉన్న ఈ సామాజికవర్గం జనతా హయాంలో మాజీ డిప్యూటిప్రధాని దేవీలాల్ హయాంనుంచి ప్రాధాన్యం పెంచుకోగలిగింది. చౌతాలాలకు ఇప్పటికీ హర్యానాలో పట్టున్న రాజకీయ కుటుంబంగా పేరుంది. ఎన్నికల ఫలితాలు వెల్లడిలో జాట్ వర్గం ఓట్లు కీలకంగా మారతాయి. ఒబిసిలు, ఎస్సీ ఓట్లకంటే ఇపుడు ప్రత్యక్ష ఎన్నికల్లో వీరి ప్రాబల్యం ఎక్కువ కనిపిస్తోంది. ఇపుడు బిజెపి ప్రతిపక్షంలోని కాంగ్రెస్ ఇతర పార్టీలకు అన్నింటికీ జాట్ ఓట్లే కీలకం అయ్యాయి. ఈ ఎన్నికల్లో జాటవర్గం, జాట్ వ్యతిరేకవర్గంగా విడిపోయి పనిచేస్తున్నాయి. కులం మతం ప్రాంతాలకు అతీతంగా అగ్నిపథ్ స్కీమ్, పాత పింఛన్‌వ్యవస్థ పునరుద్ధరణ, నిరుద్యోగం ప్రభుత్వ ఉద్యోగాలు, వృద్ధాప్య పింఛన్లు, నెలవారీ మహిళలకు ఆర్థికసాయం, శాంతిభద్రతల పర్యవేక్షణ వంటివి ఇపుడు ఈ వర్గాల్లో కీలకంగా పనిచేస్తున్నాయి. రైతులు జాతీయ స్థాయిలోనిర్వహించిన నిరవధిక ఆందోళనలో హర్యానా రైతులు కూడా కీలకపాత్రపోషించారు. అందువల్లనే ఇపుడు పదేళ్ల పాలనలో బిజెపికి ప్రభుత్వ వ్యతిరేకత సవాల్‌గా మారుతోంది.

రైతు చట్టాలను ఉపసంహరించుకున్నప్పటికీ ఆనిరసన సెగలు మాత్రం బిజెపిని వెంటాడుతూనే ఉన్నాయి. మాజీ హోంమంత్రి అంబాలా కంటోన్మెంట్ అభ్యర్థి అనిల్‌విజ్, నారాయణ్‌ఘుర్ అభ్యర్థి పవన్ సైనీ, మల్లానా అభ్యర్థి సంతోష్ శార్వాన్, నర్వాణా అభ్యర్థి క్రిషన్‌బేడీ, తోహానా అభ్యర్థి దేవేందర్ బబ్లి, ఉక్లానా అభ్యర్థి అనూక్‌ధనక్‌లకు రైతులనుంచి ఎన్నికల ప్రచారంలో తీవ్ర నిరసన కూడా ఎదురయింది. అలాగే రెజ్లర్ల నిరసన కూడా బిజెపికి సమస్యలు తెచ్చిపెడుతోంది. వినేష్ ఫొగట్; సాక్షి మాలిక్, భజరంగ్ పూనియాలు రెజ్లింగ్ సమాఖ్య చీఫ్ బ్రిజ్‌భూషణ్ శరణ్‌సింగ్‌పై నిరవధిక నిరసన తెలిపిన సంగతి తెలిసిందే. మరోపక్క ఈ చిన్న రాష్ట్రంనుంచి ఆర్మీలోకి అనేక మంది వెళుతున్నారు. కేంద్రం ప్రవేశపెట్టిన అగ్నివీర్ పథకం వీరికి గండంగా మారింది. ఇది కేవలం తాత్కాలిక పథకంగానే వారు భావిస్తున్నారు. పారామిలిటరీ, ప్రభుత్వ ఉద్యోగాల్లో ప్రాధాన్యతలుంటాయని ప్రభుత్వం వారికి నచ్చచెపుతూ వస్తోంది. ఇక బ్రాహ్మణ, ఎస్సీ ఓబిసి కూటమి, నాన్‌జాట్ ఓటుబ్యాంకు ఇపుడు ఎన్నికల్లో నిర్ణయాత్మక ఓటర్లుగా నిలిచారు. బిజెపి ఇపుడు జిటిరోడ్ బెల్ట్, దక్షణ హర్యానాపై ఫోకస్ పెంచింది. లోక్‌సభ ఎన్నికల్లో ఈప్రాంతంలో అంతగా రాణించలేదు. జెజెపి, ఎఎస్పీ, ఐఎన్‌ఎల్డీ, బిఎస్‌పిలకు ఈప్రాంతం కీలకంగా ఉంది. గురుగ్రామ్, ఫరీదాబాద్; భివాని మహేంద్రఘుర్ నియోజక వర్గాల్లో మొత్తం 27 స్థానాలున్నాయి. లోక్‌సభ ఎన్నికల్లో ఈమూడు సెగ్మెంట్లలోను బిజెపి గెలిచింది. ఇపుడుఒబిసి ఓట్లను సమీకరించు కోవడంలో బిజెపి తలమునకలవుతోంది. ఇందుకోసమే ఒబిసి నేత నాయబ్‌సింగ్‌సైనీని ముఖ్యమంత్రిని చేసింది. ఒబిసి కులాలపరంగా మద్దతు సాధించవచ్చన్న భావనతో ఉంది. మరోపక్క బిజెపి, కాంగ్రెస్‌లకు తిరుగుబాటు అభ్యర్థుల బెడద కూడా ఎక్కువగా ఉంది. సుమారు 20 అసెంబ్లీ నియోజకవర్గాల్లో రెబెల్స్ బెడద కనిపిస్తోంది.

## గాంధీ జయంతి వేడుకలు నిర్వహించిన పోర్టు స్టేడియం వాకర్స్

**-గాంధీజీ వేషధారణలో అధ్యక్షులు ప్రసాద్‌రావు**

విశాఖపట్నం, అక్టోబర్ 2, ప్రభాతవార్త



గాంధీ జయంతి సందర్భంగా అక్కయ్యపాలెం పోర్టు స్టేడియంలో పోర్టు స్టేడియం వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గాంధీ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈసందర్భంగా అసోసియేషన్ అధ్యక్షులు ఎస్ ప్రసాదరావు గాంధీజీ వేషధారణ ధరించి అందరిని ఆకట్టుకున్నారు. సత్యం అహింస అస్త్రాలుగా చేసుకుని మన దేశానికి స్వాతంత్ర్యం సాధించిపెట్టిన జాతిపిత మహాత్మాగాంధీ ని ప్రజలు ఎన్నటికీ మరవలేరని పలువురు కొనియాడారు. ఈకార్యక్రమంలో అసోసియేషన్ జనరల్ సెక్రటరీ విటల్ పలువురు వాకర్స్ పాల్గొన్నారు.

## త్వరలో ఆర్‌జెసి భ్రమరాంబ తిరిగి విధులలోకి

విశాఖపట్నం, అక్టోబర్ 2 ప్రభాతవార్త

దేవాదాయశాఖలో జాయింట్ కమిషనర్ హోదాలో ఉన్న భ్రమరాంబ త్వరలో తిరిగి విధులలో చేరనున్నారు. గత ఆరు నెలలుగా ఆమె ఎక్కడ పోస్టింగ్ తీసుకోలేదు. స్వచ్ఛంద పదవీ విరమణ చేసేందుకు ప్రయత్నాలు కొనసాగించినప్పటికీ తెలుస్తోంది. స్వచ్ఛంద పదవీ విరమణకు అనుమతి ఇవ్వడంపై ప్రభుత్వం నిరాకరించింది. ఆమె జాయింట్ కమిషనర్ హోదాలో తిరిగి ఉద్యోగం పొందేందుకు సన్నిద్ధత వ్యక్తం చేసినట్లు తెలిసింది.

## న్యాయం చేయాలంటూ వృద్ధుడు ఆవేదన

**ఆరిలోవ పోలీస్‌స్టేషన్‌లో బైండోవర్ కనబడలేదట -చీటింగ్ చేసిన వారికి అండగా ఎస్.ఐ కృష్ణ -ఎస్‌ఐపై చర్యలు తీసుకోవాలని పోలీస్ కమిషనర్‌ను కోరిన వృద్ధుడు**

ఆరిలోవ, అక్టోబర్ 2, ప్రభాతవార్త



చినగదిలి, నేతాజీనగర్‌కు చెందిన ఇజ్జాడ సత్యనారాయణ అనే 75 ఏళ్ల వృద్ధుడు ఆరిలోవ పోలీస్ స్టేషన్‌లో నాకు న్యాయం జరగలేదని, శాంతిభద్రతల ఎస్ఐ వై.కృష్ణ నాపై పోలీసు జులుం చూపించి నాకు చీటింగ్ చేసిన వారికి అండగా నిలుస్తున్నారని, నగర పోలీసు కమిషనర్ శంఖబ్రత బాగ్చి స్పందించి తగు న్యాయం చేయాలని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు మంగళవారం చినగదిలి వినాయకుని ఆలయం వద్ద ఏర్పాటు చేసిన విలేఖర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నా వృద్ధాప్యాన్ని అలుసుగా తీసుకొని శ్రీకాకుళం జిల్లాకు చెందిన విజయ లక్ష్మీ, ఆరిలోవ శ్రీకాంత్‌నగర్ లేఅవుట్‌లో ఉంటున్న ఇద్దరు లాయర్లు కలిసి మాయ మాటలు చెప్పి నా వద్ద నుండి 5 లక్షల రూపాయలు చీటింగ్ చేయడంతో ఆరిలోవ పోలీసులను ఆశ్రయించానన్నారు. దీంతో శాంతిభద్రతల ఎస్.ఐ వై.కృష్ణ లాయర్లను పోలీసు స్టేషన్‌కు పిలిపించడంతో 5 లక్షల నగదును తీసుకున్న మాట వాస్తవమేనని, మూడు నెలల వ్యవధిలో అతని సొమ్ము తిరిగి ఇచ్చేస్తానని ఎస్ఐ వై.కృష్ణ సమక్షంలో ఒప్పుకొని బైండోవర్ వ్రాసినట్లు ఇజ్జాడ సత్యనారాయణ తెలిపారు. తీర నెలలు గడుస్తున్న నేటికీ సమస్య పరిష్కారం కాకపోవడంతో పోలీస్‌స్టేషన్‌కు వెళ్ళి సమస్య న్యాయం చేయాలని కోరగా... అప్పుడు రాసిన బైండోవర్ కనబడుటలేదు, అయినా ఇది సివిల్ మేటర్ కనుక కోర్టుకి వెళ్ళి తెల్చుకో అని చెప్పడంతో, ఆ వృద్ధుడు పోలీసు కమిషనర్‌కు పిర్యాదు చేశారు. తీర అక్కడ నుండి కూడా ఎవరు స్పందించ లేదని, నాకు న్యాయం జరిగే వరకు పోరాడుతానని, నాకు చీటింగ్ చేసిన ముగ్గురు,ఎస్.ఐ. కృష్ణపై చట్టపరమైన చర్యలు పోలీసు కమిషనర్ తీసుకోవాలని ఆవేదన వ్యక్తం చేశారు.

## 12వ వార్డులో మహాత్మాగాంధీకి ఘన నివాళి



ఆరిలోవ, అక్టోబర్ 2, ప్రభాతవార్త

జాతిపిత మహాత్మాగాంధీ జయంతిని పురస్కరించుకొని మంగళవారం స్థానిక 12వ వార్డు ఆరిలోవలో వైఎస్ఆర్సీపీ నాయకులు గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్ళు ర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గాంధీజీ ఎన్నడూ సహనం కోల్పోలేదని, కోపం, ఆగ్రహం వ్యక్తం చేయకుండా తన పోరాటాన్ని శాంతియుతంగా నిర్వహించారన్నారు. తన జీవిత ప్రయాణంలో విలువలను కాపాడుకోవడం ఎంతో అవసరమని గాంధీ జీవితం మనకు తెలియజేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ నాయకులు కన్నెటి సుబ్బారెడ్డి, సత్తిమంగారెడ్డి, ఎస్. మోహన్, ఆర్. శ్రీను, అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

## కోతులగుట్ట ఆసుపత్రిని 50 పడకలు



**చింతూరు ఏరియా ఆసుపత్రిని 100 -పడకలకు అప్‌గ్రేడ్ కోసం ప్రతిపాదనలు పంపండి : డిసిహెచ్ఎస్ డాక్టర్ బి.కృష్ణారావు**

కూనవరం, అక్టోబర్ 2, ప్రభాతవార్త

అల్లూరి జిల్లా, కూనవరం మండలంలోని కోతులగుట్ట ఆసుపత్రిని 50 పడకల ఆసుపత్రి గాను, చింతూరు ఏరియా ఆసుపత్రిని 100 పడకల ఆసుపత్రి గాను అప్‌గ్రేడ్ చేసేందుకు ప్రతిపాదనలు పంపించాలని జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారి డాక్టర్ బి.కృష్ణారావు తెలిపారు. బుధవారం రోజున ఆయన కోతులగుట్ట వద్ద ఉన్న కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ ఆసుపత్రులకు వచ్చే రోగి తాకిడి ఎక్కువగా ఉన్న దృష్ట్యా పడకల సంఖ్య పెంచేందుకు ప్రతిపాదనలు పంపమని కోరడం జరిగిందని అన్నారు. ప్రస్తుతం చింతూరు ఆసుపత్రి 50 పడకల గాను, కోతులగుట్ట ఆసుపత్రి 30 పడకల గాను ఉండగా అంటూ ఇంకా ప్రజలకు మెరుగైన వైద్యం అందించే ఉద్దేశ్యంతో ఈ ప్రతిపాదనలు పంపమని కోరడం జరిగిందని అన్నారు. రోగులకు ఇబ్బందులను కలగకుండా వైద్యాధికారులు, వైద్య సిబ్బంది అందుబాటులో ఉంటూ ఉత్తమ సేవలందించాలని అన్నారు.తరువాత ఆస్పత్రి నిల్వ సక్రమంగా జీతాలు అందించేలా చూడాలని సెక్యూరిటీ సిబ్బంది ప్రసాద్, వెంకన్న ఇతర సిబ్బంది ఆయనకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ మహేష్‌బాబు, చింతూరు ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఎంవి కోటిరెడ్డి, వైద్యాధికారులు డాక్టర్ తేజ, డాక్టర్ వివేక్ నాయక్, డాక్టర్ ప్రజ్వల, హెడ్‌నర్సు బి.బొజ్జి, ఫార్మసీ ఆఫీసర్ తుషి జోగారావు, సిబ్బంది పాల్గొన్నారు.

## 9 రోజులపాటు ఆడపడుచుల ఆటపాటలతో సాగే

**'బతుకమ్మ సంబరాలు ప్రారంభం -ప్రకృతిలోని పూలను మహిళలు దేవతగా పూజించి ఆరాధించే పండుగ ఇది**

కూనవరం, అక్టోబర్ 2, ప్రభాతవార్త



మహిళలు 9 రోజుల పాటు ఆట పాటలతో జరుపుకునే 'బతుకమ్మ పండుగ' సంబరాలు విలీన మండలాలలో బుధవారం నుండి ప్రారంభమయ్యాయి. తెలంగాణా సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే ఈ బతుకమ్మ పండుగను 9 రోజుల పాటు నిర్వహిస్తారు. ప్రకృతిలోని పూలను దేవతగా పూజించే ఈ పండుగ దేవి నవరాత్రుల ముందు రోజు అమావాస్య రోజు నుండి ప్రారంభమవుతాయి. ఈ 9 రోజులలో తొలిరోజు ఎంగిలి పూల బతుకమ్మ, రెండవ రోజు అటుకుల బతుకమ్మ, మూడవ రోజు ముద్ద పప్పు బతుకమ్మ, నాల్గవరోజు నానే బియ్యం బతుకమ్మ, ఐదవరోజు అట్ల బతుకమ్మ, ఆరవరోజు అలిగిన బతుకమ్మ, ఏడవరోజు వేపకాయల బతుకమ్మ, ఎనిమిదవ రోజు వెన్నముద్దల బతుకమ్మ, తొమ్మిదవరోజు సద్దుల బతుకమ్మని దుర్గాష్టమి రోజున జరుపుకుంటారు. ప్రతీరోజూ మహిళలు చిన్నా పెద్దా తారతమ్యం లేకుండా పూలను బతుకమ్మగా పేర్చి ఆడి పాడతారు. అనంతరం నదులలో బతుకమ్మలను నిమజ్జనం చేస్తారు. తొమ్మిది రోజుల పాటు సాయంత్రం వేళల్లో ఆడ పడుచులు పూలను బతుకమ్మలుగా పేర్చి డాన్సులు చేస్తూ బతుకమ్మ పాటలు పాడతారు. ఈ తొమ్మిది రోజులు పూల జాతరతో దుర్గాదేవి మండపాల వద్ద మహిళల కోలాహలం ఆహ్లాదకరంగా ఉంటుంది. కూనవరం మండలంలోని కూనవరం, టేకులబోరు, కాచవరం, పోచవరం కాలనీ తదితర గ్రామాలలో వైభవంగా జరుగుతుంది.

**బతుకమ్మ పండుగ పాటల చిత్రీకరణ..**

బతుకమ్మ పండుగ సందర్భంగా పోచవరం గ్రామస్థులతో ప్రముఖ లిరిక రైటర్, సింగర్, కొరియో గ్రాఫర్ డైరెక్టర్ కళ్యాణ సుమిత్ర పాటల చిత్రీకరణ నిర్వహించారు. యూట్యూబ్ ఛానల్ ద్వారా విడుదల కానుంది.

## మహాత్మాగాంధీ 155వ జయంతి కార్యక్రమాలు

మధురవాడ, అక్టోబర్ 2, ప్రభాతవార్త



జోన్-3 ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పోలాకి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో మహాత్మాగాంధీకి ఘన నివాళులు అర్పించడం జరిగింది. స్వాతంత్ర ఉద్యమంలో గాంధీ కృషి అహింస మార్గంలో చేసిన పోరాటం మనకు స్ఫూర్తి కావాలన్నారు. వినియోగదారులకు పూర్తిస్థాయి సేవలు అందించడం జాతిపితకు నివాళి అన్నారు. అదే స్థాయిలో విద్యుత్ సంస్థ ప్రతిష్టాత్మకంగా ప్రతినెల రెండువ తారీఖున తీసుకున్న విద్యుత్ సంస్థలో పనిచేయాచున్న ఉద్యోగుల భద్రత నిమిత్తం సేఫ్టీ ప్లెడ్జ్ డివిజన్ ఆఫీస్ ఆవరణలో చేయించడం జరిగినది. అదేసమయంలో ఎనర్జీ అసిస్టెంట్ గ్రేడ్ 2ఉద్యోగులు నేటికి 5సంవత్సరాలు పూర్తి ఆయిన సందర్భంగా డివిజన్ ఆఫీస్ ఆవరణలో వేడుకలు జరపడం జరిగింది.

## జాతిపిత మహాత్మాగాంధీకి ఘన నివాళులు



జగదాంబ,అక్టోబర్ 2, ప్రభాతవార్త

భారత దేశానికి స్వాతంత్ర్యం సాధించిన యోధుల్లో మహాత్మాగాంధీ అగ్రగణ్యుడని యాభై ఒకటో వార్డు కార్పొరేటర్ రెయ్యివెంకటరమణ పేర్కొన్నారు. మహాత్మాగాంధీ 155వ జయంతిని పురస్కరించుకుని ఆయన కార్యాలయంలో గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.మోహన్‌దాస్ కరమ్‌చంద్ గాంధీ అక్టోబర్2న గుజరాత్‌లోని పోర్‌బందర్లో ఒక సామాన్య సాంప్రదాయక కుటుంబంలో జన్మించి దేశంకోసం ఎంతో త్యాగం చేసారని కొనియాడారు. తల్లికిచ్చిన మాట ప్రకారం మాంసానికి, మద్యానికి, స్త్రీ సాంగత్యానికి దూరంగా ఉంటానని మహాత్మా గాంధీ తన జీవితాన్ని అంకితచేసారన్నారు. ఈ కార్యక్రమంలో కరిమిరెడ్డి శ్యామ, కేతు మూర్తిరారామారావు, సింహాచలం, ఎర్నిబాబు,అప్పారావు,రాణి, అనూరధ, దుర్గమ్మ, గౌరీ, కృష్ణ, రాజు,కెవిరాజు, నాని, ఆటోస్టాండ్ డ్రైవర్లు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ ఎంపి స్వర్గీయ ఎంవివిఎస్ మూర్తి వర్ధంతి

జగదాంబ,అక్టోబర్ 2, ప్రభాతవార్త



విశాఖ జిల్లా తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో మాజీ ఎంపి స్వర్గీయ ఎంవివిఎస్ మూర్తి వర్ధంతి కార్యక్రమాన్ని పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి పార్టీ అధ్యక్షులు గండిబాబ్జి, దక్షిణ నియోజకవర్గం ఇన్‌చార్జి సీతంశెట్టి సుధాకర్‌రాజు, ప్రధానకార్యదర్శి పోలిమరశెట్టి శ్రీనివాసరావు, జిల్లా ఉపాధ్యక్షులు నరవపైడిరాజు, జిల్లాకార్యదర్శి మందలపు వాసుదేవరావు, పొడుగుకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## భీమిలి జనసేన పార్టీ ఆధ్వర్యంలో గాంధీ జయంతి కార్యక్రమాలు



మధురవాడ, అక్టోబర్ 2, ప్రభాతవార్త

సత్యం అహింసా సమానత్వం గాంధీజీ చూపించిన మార్గం మనం అందరం అనుసరించాల్సిన ధ్యేయం భీమిలి నియోజకవర్గం జనసేన పార్టీ 6వ వార్డు జనసేన నాయకులు ఆధ్వర్యంలో మహాత్మగాంధీ జయంతి వేడుకలు నిర్వహించడం జరిగింది.

## ఘనంగా జాతిపిత మహాత్మాగాంధీ జయంతి వేడుకలు

7వ పేజీ తరువాయి..

విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులుర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సత్యాగ్రహాన్ని శాంతి తత్వాన్ని సమాజానికి తెలియచేసినటువంటి మహోన్నతి వ్యక్తి మహాత్మాగాంధీ అని కొనియాడారు. అదేవిధంగా జైకిసాన్ జై జవాన్ అనే నినాదాన్ని ఏర్పరిచిన లాల్ బహుదూర్ శాస్త్రి జన్మదినాన్ని కూడా స్మరించుకోవడం జరిగింది. గాజువాక జోనల్ కమిషనర్ టిఆర్ఎస శేషాద్రి మాట్లాడుతూ మహనీయులు చూపించిన మార్గాన్ని అవలంబించి అనుసరించాలని తెలిపారు. ఈకార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎం ఆర్ ఎస్ అప్పారావు, ఏ ఎం ఓ హెచ్ డా.ఎస్ కిరణ్‌కుమార్ సూపరిండెంట్ కె రమణ, ఎన్ ఈశ్వరి శానిటరీ సూపర్వేజర్ బీవీరామారావు 65వ వార్డు కార్పొరేటర్ బి నరసింహపాత్రుడు కార్యాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయిలో విశాఖ నగరానికి..

విశాఖపట్నం, అక్టోబర్ 2, ప్రభాతవార్త

రాష్ట్రస్థాయిలో విశాఖనగరానికి స్వచ్ఛ భాగిదారిగా ప్రధమ స్థానం అవార్డు దక్కడం రాష్ట్ర ముఖ్యమంత్రి చేతుల మీదుగా అవార్డును స్వీకరించడం ఆనందాయకమని ఈస్వచ్ఛ భాగిదారీ అవార్డు విశాఖ నగర ప్రజలకు అంకితం చేయడమైనదని జీవీఎంసీ కమిషనర్ డా.పి.సంతప్‌కుమార్ విజయవాడ నుంచి పేర్కొన్నారు. బుధవారం ఆయన మచిలీపట్నంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు చేతుల మీదుగా రాష్ట్రస్థాయలో విశాఖ నగరానికి ప్రధమ స్థానంగా స్వచ్ఛ బాగిధర్ అవార్డును అందుకున్నారు. ఈసందర్భంగ జీవీఎంసీ కమిషనర్ మాట్లాడుతూ విశాఖ నగర మేయర్ ప్రజా ప్రతినిధులు నగర ప్రజలు పారిశుద్ధ్యం కార్మికుల సేవల సహకారంతోనే ఈస్వచ్ఛ భాగీధారిఅవార్డు లభించిందిని అన్నారు. స్వచ్ఛతా సంస్కారం అనే నినాదంతో చేపట్టిన కార్యక్రమంలో పరిశుభ్రత పాటించడంలో ప్రజలను భాగస్వామ్యంచేస్తూ సంపూర్ణ స్వచ్ఛత సఫాయిమిత్ర సురక్షా శిబిరాలు అనే కార్యక్రమాలను విరివిగా చేపట్టడమైనది ఈకార్యక్రమాలలో ప్రజలను భాగస్వామ్యం చేస్తూ పరిశుభ్రత స్వచ్ఛత పట్ల అవగాహన కల్పించడంలో విశాఖ నగరానికి రాష్ట్ర స్థాయిలో ప్రధమస్థానంలలభించిందని కమిషనర్ తెలిపారు. అక్టోబర్ 2 మహాత్మాగాంధీ జయంతి సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి చేతుల మీదుగా అవార్డు అందుకోవడం జరిగిందని ఈ అవార్డును ప్రజలకు అంకితం చేయడమైనదని అలాగే అందుకు పూర్తి సహాయ సహకారాలను అందించిన ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ ప్రైవేటు సంస్థలు స్వచ్ఛంద సంస్థలు మహిళా సంఘాలు ఎన్జీవోలు, నివాసిత సంక్షేమ సంఘాలు, విద్యాసంస్థలు, యువత ముఖ్యంగా పారిశుద్ధ్య కార్మికులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## నేటి నుంచి ఉపమాక బ్రహ్మోత్సవాలు ఘనంగా ఏర్పాట్లు

7వ పేజీ తరువాయి..

జరుగుతుందన్నారు. 12న వినోధత్సవంలో భాగంగా స్వామి వారికి ఉంగరం సేవ జరుగుతుందన్నారు. అదే రోజూ విజయదశమి సందర్భంగా సెమీ పూజలు జరుగుతాయన్నారు. అనంతరం పుణ్య కోటి వాహనంపై తిరువీధి సేవ దీంతో ఉత్సవాలు లాంచినాంగా ముగుస్తాయన్నారు. ఈ ఉత్సవాలకి సంబందించి తిరుమల తిరుపతి దేవస్థానం అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. దసరా పురస్కరించుకోని ఆలయం లో గోదాదేవి సన్నిధిలో 10రోజుల పాటు కుంకుమ పూజలు జరుగుతాయన్నారు.

## ఘనంగా బొజ్జన్న కొండ లైట్ అండ్ సౌండ్ షో

**ప్రారంభించిన ఎంపీ సీఎం రమేష్, ఎమ్మెల్యేలు**

అనకాపల్లి, అక్టోబర్ 2, ప్రభాతవార్త

శంకరం గ్రామపంచాయితీలో ప్రసిద్ధిగాంచిన పర్యాటక కేంద్రమైన బొజ్జన్నకొండ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన లైట్ అండ్ సౌండ్ షోను అనకాపల్లి జిల్లా పార్లమెంటు సభ్యులు సీఎం రమేష జిల్లాలోని వివిధ నియోజకవర్గం శాసనసభ్యులు జిల్లా కలెక్టర్ జాయింట్ కలెక్టర్‌తో కలిసి ప్రారంభించారు. జిల్లా కలెక్టర్ విజయక్రిష్ణన్ అక్కడ సమకూర్చిన సదుపాయాలను నాయకులకు వివరించారు. తదుపరి మొదటి అంతస్తులో బొజ్జన్న కొండ చరిత్రపై ఏర్పాటు చేసిన లైట్ అండ్ సౌండ్ లేజర్‌ప్రదర్శనను అద్యంతం తిలకించారు. ఈసందర్భంగా అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు సీఎం రమేష్ మాట్లాడుతూ లేజర్ ప్రదర్శన చాలా బాగుందని బొజ్జన్న కొండ చరిత్ర కళ్ళకు కట్టినట్టుగా వివరించారు. ఈ ప్రదర్శన ఉదయం సమయంలో పర్యాటకులు విద్యార్థులు కూడా తిలకించే విధంగా రెండవ విడత అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని దానికి అవసరమైన నిధులు సమీకరణకు కృషిచేస్తానని అన్నారు. అనకాపల్లి శాసనసభ్యులుకొణతాల రామకృష్ణ మాట్లాడుతూ ఈ లైట్ అండ్ సౌండ్ షో ప్రదర్శన ఏర్పాటుకు కృషి చేసిన అనకాపల్లి మాజీ శాసనసభ్యులు పీలా గోవింద సత్యనారాయణ అభినందించారు. ముందుగా బొజ్జన్న కొండ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన పంచాయితీ రాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో స్వచ్ఛత హీ సేవ 2024కార్యక్రమంలో భాగంగా గ్రామ స్వచ్ఛత హి సేవా పక్షోత్సవాలు ముగింపు కార్యక్రమం నిర్వహించారు. అనకాపల్లి జిల్లా స్థాయి సఫాయి మిత్ర ఘనంగా సన్మానించి అవార్డ్సు పంపిణీ చేశారు. మాడుగుల శాసనసభ్యులు బండారు సత్యనారాయణ, ఎలమంచిలి ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ ఏపీ రాష్ట్ర అర్బన్ ఫైనాన్స్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ చైర్మన్ పీలా గోవింద సత్యనారాయణ జాయింట్ కలెక్టర్ ఎం జాహ్నవి, అనకాపల్లి రెవిన్యూ డివిజన్ అధికారి చిన్ని కృష్ణ ఎస్ డిసికె వి ఎస్ సుబ్బలక్ష్మి డిపిఓ శిరీషరాణి, ఈపీఆర్డి నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## పండుగ సందర్భంగా అమెజాన్ డాట్ ఇన్‌లో నవరాత్రి స్టోర్

విశాఖపట్నం, అక్టోబర్ 2, ప్రభాతవార్త

పండుగ సీజన్ సందర్భంగా ఆమెజాన్ డాట్ ఇన్‌లో నవరాత్రి స్టోర్ లో దుస్తులు ఎలక్ట్రానిక్ ఐటమ్స్ గాడ్జెట్లు బహుమతుల సెలక్షన్లతో పండుగకు సిద్ధంగా ఉన్న వివిధ ఉత్పత్తులు కస్టమర్లకు మునుపెన్నడూలేఇ విధంగా మంచి రాయితీతో అందిస్తున్నట్లు ఆసంస్థ ప్రతినిధి చెప్పారు. సాంప్రదాయ దుస్తులు అప్లయెన్సులు గృహాలంకరణ ఫ్యాషన్ సందర్యౌ ఉత్పత్తులు ఇంకా మరెన్నో రకాల నిత్యావసరాల విష్తాత్త సెలక్షన్ నుంచి ఎంచుకునేటప్పుడు అమోజాన్ సాటిలేని సౌలభ్యాన్ని మెంబర్లు పొందవచ్చునన్నారు. 12 అక్టోబర్ 2024 వరకు స్టోర్ లైవ్ గా ఉంటుందని కాషియో బాడీషాప్, రియల్మిబోట్, సామ్సంగ్ అమెజాన్ ఈకోడాట్ ఎల్జి టాటా, కాడ్బరీ, టైటన్ ఇంకా మరెన్నో రకాల కస్టమర్లు మెచ్చిన బ్రాండ్ల పై పండుగ షాపింగ్ అనుభవాన్ని సరళతరం చేసే విధంగా సోటర్‌ను అందుబాటులో కి తీసుకువచ్చామన్నారు. అత్యుత్తమమైన సాఫింగ్ సేవింగ్స్ వినోదాన్ని ఒక్క అమెజాన్ ప్రైమ్ మెంబర్షిప్ తో పొందవచ్చు అని చెప్పారు.

## విభజించి పాలించే బ్రిటీష్ విధానాలలో బిజేపి అవలంభిస్తుంది



**ఏపీ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు వైఎస్ షర్మిలా**

విశాఖపట్నం, అక్టోబర్ 2 ప్రభాతవార్త

దేశంలో విభజించుపాలాంచు బ్రిటీష్ సిద్ధంతాలను కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అమలు చేస్తోందని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు వైఎస్ షర్మిలా రెడ్డి అన్నారు. బుధవారం జీవిఎంసీ ఎదురుగా ఉన్న గాంధీ విగ్రహం వద్ద ఆమె స్టీల్‌ప్లాంట్ ఉద్యోగులకు మద్దతుగా నినాదాలు చేశారు. ముందుగా ఆమె గాంధీ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళ్ళు అర్పించారు. మహాత్మగాంధీ అహింసా వాదిగా పోరాటం చేసి ఆనాడు స్వాతంత్ర్యం సాధించారని ఆమె ఈసందర్భంగా గుర్తు చేసుకున్నారు. మహాత్మగాంధీ క్విట్‌ఇండియా స్వదేశీ వస్తువులను ఆయుధాలుగా చేసుకున్నారని ఇప్పుడు పాలకులు గాఢ్సే ను అవలంభిస్తూన్నారని ఆమె ఆరోపించారు. మతం కులం పేరుతో విభజింజి మత విద్వేషాలను కేంద్రం ప్రదర్శిస్తూందని ఆమె చెప్పారు. కాంగ్రెస్ జాతీయ నాయకులు కాశ్మీరు నుండి కన్యాకుమారి వరకూ పాదయాత్ర చేసారని టీడీపీ, జనసేన కూటమి పేరుతో బీజేపీ కి మద్దతు ఇవ్వడాన్ని ఆమె అభ్యంతరం వ్యక్తం చేసారు. లడ్డూ వివాదం పై సీబిఐ దర్యాప్తు జరగాలని కేంద్రానికి ఇప్పటికే తమ పార్టీ తరుపున లేఖ వ్రాసామని సిట్‌పై నమ్మకం లేకే సిబిఐ దర్యాప్తు కావాలని చెప్పినట్లు తెలిపారు. లడ్డూని అడ్డు పెట్టుకొని చంద్రబాబు, పవన్, జగన్ రాజకీయాలు చేస్తూన్నారని ,రాజశేఖర్ రెడ్డి ఉండి ఉంటే అసలు స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ జరిగేదికాదని ఆమె తెలిపారు. చంద్రబాబు వందరోజుల పాలనలో సూపర్ సిక్స్ అమలు చేయ్యాలేదని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో ఆమె తోపాటు కాంగ్రెస్‌పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా గాంధీ జయంతి వేడుకలు



అగనంపూడి, అక్టోబర్ 2, ప్రభాతవార్త

గాంధీ జయింతి సందర్భంగా 85 వవార్డులో ఉన్నటువంటి తెలుగుదేశ పార్టీ కార్యాలయంలో వార్డు అధ్యక్షులు కర్రి దశేంద్ర ఆద్వర్యంలో మహాత్మగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్బంగా దశేంద్ర మాట్లాడుతూ భారతరదేశానికి బాపూజీ చేసిన సేవలు చరిత్రలో ఎప్పుడు కూడా మరవలేనివని ఆడవారు ఈ సమాజంలో స్వేచ్ఛగా ధైర్యంగా బ్రతికిన నాడే నిజమైన స్వతంత్రం వచ్చినట్టని దేశానికి ఆయన తెలిపారని అలాంటిది నేటి సమాజంలో ఆడవాళ్ళకి రక్షణ కరువైందని ప్రతి ఒక్కరు కూడా ఎవరికి వారు ఈ సమాజం పట్ల మంచి ఆలోచనలతో ముందుకు వెళ్లాలని అన్నారు. సీనియర్ నాయకులు కరణం సత్యారావు, వార్డు ప్రధాన కార్యదర్శి విందుల రాజు శీరంశెట్టి బాబ్జి కడవల రమణ, డొక్కా రమేష్ ఈగల పోలినాయుడు గీతా అన్నపూర్ణ శిరీష పాల్గొన్నారు.

## అలరించిన రాగమయి సినీ సంగీత విభావరి



జగదాంబ,అక్టోబర్ 2, ప్రభాతవార్త

రాగమయి సాంస్కృతిక సినీ సంగీత సంస్థ ఆధ్వర్యంలో బుధవారం సాయంత్రం డాబాగార్డెన్స్ అల్లూరి విజ్ఞానకేంద్ర ఆడిటోరియంలో 'ఎటో వెళ్ళిపోయింది మనసు' పేరిటనిర్వహించిన సినీ సంగీత విభావరి ఆద్యంతం అలరించింది. కార్యక్రమాన్ని సంస్థ గౌరవాధ్యక్షులు ఫణిస్వామి, సోషల్ మీడియా స్టేట్ చైర్మన్ సన్‌మూర్తి, జెఎంఆర్ నెహ్రూ, విశాఖ కళాకారులు సంక్షేమ సంఘం అధ్యక్షుడు భయ్యాశ్రీనివాస్, మహమ్మద్‌ఖాన్, వెంకటేష్ మాస్టర్,యోగభాస్కర్‌లు జ్యోతి వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు.సంస్థ వ్యవస్థాపకురాలు కందర్పరాద ప్రార్థనా గీతంలో సినీ సంగీత విభావరి ప్రారంభించారు.నీ తీయని పెదవులు అందకపోతే నదురే రాధమ్మ...యాకూబ్ లక్తేహో...సీమ్మ అందాలు రామయ్యచ...చాలు చాలు శ్రీవారు...సరసాలు చాలు శ్రీవారు...సువ్వి సువ్వి సువ్వాలమ్మ వంటి అనేక గీతాలతో గాయనీమణులు రంజిత, రమణి, పావని, శైలజమిరాజ్,గాయకులు అభిప్రసాద్, ఎమ్మెస్ మాధవ్,ప్రభాకర్, అప్పారావు తదితరులు పాల్గొని హుషారైన గీతాలు ఆలపించారు.

## ఓంకార్ ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం

కూనవరం, అక్టోబర్ 2, ప్రభాతవార్త



అల్లూరి జిల్లా కూనవరం మండలంలోని శబరి కొత్తగూడెం గ్రామంలో బుధవారం ఓంకార్ ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో సుమారు వందమంది రోగులకు వివిధ పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. స్థానిక పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ రాజీవ్, హెల్త్ సూపర్‌వైజర్ శ్రీనివాసరావు, వైద్య ఆరోగ్య సిబ్బంది మరియు ట్రస్టు సభ్యులు బిచ్చిడి రాజేష్, మహేంద్ర, సలీం తదితరులు పాల్గొన్నారు.

## వరదబాధితులకు తెలంగాణకు సిఎంఆర్ భూరి విరాళం

విశాఖపట్నం, అక్టోబర్ 2, ప్రభాతవార్త

ఆపత్కాలంలో అన్నివిధాలా ఆదుకుంటున్న సిఎంఆర్ సంస్థ మరో బృహత్ కార్యక్రమానికి ముందుకు వచ్చింది ఇటీవలి కాలంలో వచ్చిన ఖమ్మం జిల్లా పరిసర ప్రాంతాల వరదబాదితులి న్న ఆదుకునేందుకు రూ. 25లక్షల సాయం ప్రకటించింది. సిఎంఆర్ ఫౌండర్ చైర్మన్ మావూరి వెంకటరమణ సిఎం రిలీఫ్ ఫండ్‌కు ఆందజేశారు. హైదరాబాద్‌లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నివాసంలో 25లక్షల రూపాయల చెక్కు అందజేసి జ్ఞాపికను కూడా అందజేశారు.

## చిరస్మరణీయులు మహాత్మాగాంధీ, లాల్ బహాదూర్‌శాస్త్రిలు

విశాఖపట్నం, అక్టోబర్ 2, ప్రభాతవార్త

చిరస్మరణీయులు మహాత్మాగాంధీ, లాల్ బహుదూర్ శాస్త్రి అని మహాత్మాగాంధీ జయంతి సందర్భంగా టీడిపి అధ్యక్షులు గండి బాబ్జి అన్నారు. బుధవారం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయం లో జరిగిన కార్యక్రమంలో వారి చిత్రపటానికి గండి బాబ్జి, శాసనమండలి సభ్యులు వేపాడ చిరంజీవి రావు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన అద్యక్షులు గండీ బాబ్జి మాట్లాడుతూ అహింసా మార్గంలో ఈ దేశానికి కృషిని దేవ ప్రజలు మర్చిపోలేరని ప్రజల హృదయాల లో చిరస్థాయిగా నిలిచిపోయారు అని అన్నారు.ఈ కార్యక్రమంలో విశాఖ దక్షిణ నియోజకవర్గం ఇంచార్జి సీతంరాజు, సుధాకర్, ఉత్తర నియోజకవర్గం నాయకులు వెల్లంకి భరత్ విశాఖ పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి పోలమర శెట్టి శ్రీనివాసరావు రాష్ట్ర అధికార ప్రతినిది గొంప కృష్ణ తోటరత్నం కార్పొరేటర్లు గొలగనివీరారావు, ఊరుకుటి నారాయణ, విల్లూరి భాస్కరరావు, దక్షిణ నియోజకవర్గం తెలుగు మహిళ ప్రధాన కార్యదర్శి గనగళ్ల సత్య జిల్లా నాయకులు బొడ్డేటి మోహన్ విల్లూరి భాస్కరరావు దక్షిణ నియోజకవర్గం తెలుగు మహిళాఅధ్యక్షురాలు కెదారి లక్ష్మి, జిల్లా నాయకులు బొడ్డేటి మోహన్ విల్లూరి చక్రవర్తి ఎర్నాగుల జగదీష్ పులి రమణారెడ్డి మందవరపు వాసుదేవరావు, నరవ పైడ్రాజు ఈతలపాక సుజాత బుచ్చరామిరెడ్డి బంటుమిల్లి సూర్యనారాయణ పోడుగు కుమార్ తదితరులు నాయకులు పాల్గొన్నారు. టీడీపీ పార్టీ సీనియర్ నాయకులు పార్లమెంట్ మాజీ సభ్యులు ఎంవివిఎస్ మూర్తి వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.

## చెత్తపన్ను రద్దుపై హర్షం వ్యక్తం

7వ పేజీ తరువాయి..

కాలంలో చెత్త పనన్ను పై మాట్లాడిన నాయకులపై అక్రమంగా కేసులు కూడా పెట్టారు మాటకు కట్టుబడి నాయకుడు కాబట్టి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రజల సమక్షంలో చెత్త పన్ను రద్దు చేస్తున్నట్లు తెలిపారు. ప్రజలకు ఇచ్చిన హామీ ని ఈరోజు చెత్త పన్ను రద్దు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నాను. కూటమి ప్రభుత్వం ప్రజల ప్రభుత్వం ప్రజల కోసమే ఆలోచిస్తుంది. ప్రజల కోసమే పనిచేస్తుంది ప్రజల ఇబ్బందులను అర్థం చేసుకునే వ్యక్తులు ముఖ్యమంత్రి ఉపముఖ్యమంత్రి అవ్వడం ఆంధ్రప్రదేశ్ ప్రజల అదృష్టం ప్రజల సమక్షంలో చెత్తపన్ను రద్దు చేస్తున న్నట్లు ప్రకటించిన సందర్భంగా ఆనందం వ్యక్తం చేస్తూ ప్రజలు కూటమి నాయకులు కార్యకర్తల తరుపున ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి హృదయపూర్వకంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

## బీజేపీ ఆధ్వర్యంలో మహాత్మాగాంధీ..

అనకాపల్లి, అక్టోబర్ 2, ప్రభాతవార్త



జాతిపిత మహాత్మాగాంధీ, లాల్ బహుదూర్ శాస్త్రి జయంతి సందర్భంగా బుధవారం బీజేపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఖాదీ సంతలో అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్, బీజేపి రాష్ట్ర ఉపాధ్యక్షులు పివిఎన్ మాధవ్ మహాత్ముల విగ్రహాలకు నివాళులు అర్పించారు. బుధవారం గాంధీ జయంతి, సేవాపక్షోత్సవాలను పురస్కరించుకొని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు పివిఎన్ మాధవ్ ఆధ్వర్యంలో బిజేపీ విశాఖ పార్లమెంట్ జిల్లా అధ్యక్షులు రవీంద్ర మేడపాటి అధ్యక్షతన ఏర్పాటు సభ్యులు సీఎం రమేష్ హాజరయ్యారు. ముందుగా కూటమి నాయకులతో కలిసి మహాత్మాగాంధీ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈసందర్భంగా సీఎం రమేష్ మాట్లాడుతూ భారతస్వాతంత్ర్య ఉద్యమంలో అత్యంత ప్రముఖుడైన మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా బాపు జీవితం, సత్యం సమారస్యం, సమానత్వంపై ఆధారపడిని ఆదర్శాలు దేశ ప్రజలకు ఎల్లప్పుడూ సూర్తిగా నిలుస్తాయి అని మహాతామగాంధీ మనకు అందించిన బాటలో పయనిస్తూ ఆయనని స్మరించుకుందామని జాతిపితగా కీర్తించబడిన మహాత్మాగాంధీ మనకు అందించిన బాటలో పయనిస్తూ ఆయనని స్మరించుకుందామని జాతిపితగా కీర్తించడిన మహాత్మా గాంధీ సత్యం అహింస సూత్రాలను దృఢంగా అనుసరించారని పేర్కొన్నారు. ఆదేవిధంగా 11ఏళ్ల నుంచి బీజేపి కార్యా లయంలో ఖాదీసంత ఘనంగా నిర్వహిస్తున్నారని ప్రతి ఒక్కరూ చేనేత కార్మికులకు అండగా నిలబ డాలని పిలుపునిచ్చారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన నేతన్నలు ఖాదీ వర్తకులతో ముచ్చటించారు. రెండవ ప్రధాన మంత్రి లాల్ బహుదూర్ శాస్త్రికి కూడా నివాళులర్పించారు. దేశ సైనికులు రైతులు ప్రజల కోసం అంకితం చేశారని జైజవాన్, జై కిసాన్ నినాదాన్ని లేవనెత్తిన మహోన్నత వ్యక్తి అని తెలిపారు. అనంతరం సంతో ఏర్పాటు చేసిన వివిధ రకాల స్టాల్స్ వద్దకు వెళ్లి ఖాదీ వస్త్రాలను కొనుగోలు చేశారు ఈకార్యక్రమంలో చోడవరం ఎమ్మెల్యే కె ఎస్ఎన్ రాజు బిజెపి రాష్ట్ర కార్యదర్శి కేతినేని సురేంద్రమోహన్ బీజేపీ రాష్ట్ర కోశాధికారి ఎం నాగేంద్ర బీజేపీ పార్వతిపురం జిల్లా ఇంచార్జి ఎస్‌విఎస్ ప్రకాష్‌రెడ్డి బీజేపీ శ్రీకాకుళం జిల్లా ఇంచార్జి ఎన్ విజయానందరెడ్డి, బీజేపీ ఏలూరు జిల్లా ఇంచార్జి బి నరేంద్రప్రకాష్, బీజేపి జిల్లా ప్రధాన కార్యదర్శి జె దామోదర్ యాదవ్‌పొలిమేర శ్రీనివాస్ రావు నాయకులు కార్యకర్తలు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా మహాత్మాగాంధీ జయంతి ఘనంగా మహాత్మాగాంధీ జయంతి

విశాఖపట్నం, అక్టోబర్ 2, ప్రభాతవార్త

మహాత్మాగాంధీ జయంతి సందర్భంగా జనసేన పార్టీ శాఖ నగర అధ్యక్షులు సౌత్ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ బుధవారం పలు జయంతి కార్యక్రమాలో పాల్గొన్నారు. అస్సాం గార్డెన్స్ లో జీకే ఫౌండేషన్ ఆధ్వర్యంలో గాంధీ జయంతి సందర్భంగా రక్తదాన శిబిరం కార్యక్రమంలో ఆయన పాల్గొని రక్తదాన శిబిరంలో పాల్గొన్న రక్త దాతలకు సర్టిఫికేట్లు అందజేశారు. కార్యక్రమంలో నార్త్ ఇన్చార్జి ఉషాకిరణ్ స్థానిక కార్పొరేటర్ జివిఎంసి ఫ్లోర్ లీడర్ వసంత లక్ష్మీ, జేకే స్థానిక పెద్దలు నాయకులు పాల్గొన్నారు. అనంతరం కేఎన్‌ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వృద్ధులకు కళ్ళద్దాలు పంపిణీ కార్యక్రమం వంశీకృష్ణ నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూప్రజా సేవలో స్థానిక పెద్దలు, కార్పొరేటర్ కందుల నాగరాజు సేవలు ప్రశంసనీయమని అన్నారు. గాంధీ ఆదర్శంతో మరిన్ని సేవలు ప్రజలకు చేయాలని అన్నారు. ఈనేపథ్యంలో జిల్లా బిజేపీ కార్యాలయంలో మహాత్మాగాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా బీజేపీ పెద్దలతో కలిసి గాంధీకి నివాళు లు అర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన ఖాదీ సంతలో స్టాల్ లను సందర్శించారు. రకరకాల స్టాల్స్ ను బిజెపీ నాయకులు ఏర్పాటు చేయడం విశేషయమైన విషయం అని అన్నారు. నేత నేసీ చరక యంత్రం ద్వారా కాసేపు నూలు వనికారు. కార్యక్రమంలో బిజెపీ నాయులు కార్యకర్తలు జిల్లా నాయులు పాల్గొన్నారు. అనంతరం జనసేన పార్ట వెస్ట్ నియోజకవర్గం ఇన్చార్జి అంగా ప్రశాంతి అర్బన్ డెవల్మెంట్ రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్ నియమితులైన సందర్భంగా విశాఖ నగర జనసేన పార్టీ నగర అధ్యక్షులు సౌత్ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ శాలువా వేసి సన్మానించారు మరిన్ని ఉన్నత పదవులు పొందాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో జనసేన పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## తిరుమల లడ్డూను రాజకీయం చేయకండి

7వ పేజీ తరువాయి..

అన్నారు. బుధవారం విశాఖలో మీడియాతో ఆమె మాట్లాడుతూ లడ్డూలో కల్తీ జరిగిన విషయంపై మొదటగా స్పందించింది. కాంగ్రెస్ పార్టీయేనని అన్నారు. తాము డిమాండ్ చేసిన విధంగానే సుప్రీం కోర్టు కూడా ఉన్నత స్థాయి విచారణ జరిపించాలని చెప్పింది అన్నారు. లడ్డూ కల్తీ వ్యవహారం నిగ్గు తేల్చాలంటూ గవర్నర్‌ను కోరామని సమోటోగా స్వీకరించాలని సుప్రీంకోర్టుకు లేఖ కూడా రాశామని తెలిపారు. లడ్డూ విష యంలో ఒక్కొక్క పార్టీ శాంతి పూజలు ప్రక్షాళన కార్య క్రమాలు చేపడుతూ రాజకీయం చేయడం తగదని అన్నారు. మత విద్వేషాలను రెచ్చగొట్టే కార్యక్రమాలకు కొందరు శ్రీకారం చుడుతున్నారని, ఇది సరికాదని అన్నారు.

## మాజీ సీఎం జగన్‌మోహ్మాన్‌రెడ్డి ఆధ్వర్యంలో

విశాఖపట్నం. అక్టోబర్ 2, ప్రభాతవార్త

తాడేపల్లిలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్‌రెడ్డి నివాసంలో బుధ వారం రాష్ట్ర అనుబంధ సంఘాల అధ్యక్షులతో జరిగిన సమావేశం అనంతరం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ క్రిస్టియన్ సెల్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ బొల్లవరపు జాన్‌వెస్లీ, జగన్మోహన్‌రెడ్డిని కలిసి పార్టీని బలోపేతం చేసే విధంగా కార్యక్రమాలు చేపట్టి రాబోయే రోజుల్లో మరల వైయస్సార్ కా ంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చే విధంగా అన్ని వర్గాల వారిని కలుపుకొని ముందుకు వెళతానని వివరించడం జరిగింది.

## పరిశుభ్రత జీవితంలో భాగం కావాలి

మధురవాడ, అక్టోబర్ 2, ప్రభాతవార్త

జీవితంలో పరిశుభ్రత ఒకభాగం కావాలని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. స్వచ్ఛ భారత్ దివస్ సందర్భంగా కాపులుప్పాడ డంపింగ్ యార్డ్ దగ్గర ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పరిసరాల పరిశుభ్రతపై విదా ర్థులకు చిన్నతనం నుంచి అవగాహన కల్పించాలని వారానికి కనీసం 3క్లాసులు బోధించేలా చూడాలిన సూచించారు. నగరాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో పారిశుధ్య కార్మికుల సేవలు ప్రశంసనీయమన్నారు. ఆరోగ్యాన్ని సైతం లెక్క చేయకుండా విజయవాడ వరదల్లో పని చేసిన జీవీఎంసీ సిబ్బందిని రియల్ హీరోలుగా అభివర్ణించారు. ప్రధాని మోధీ పుట్టినరోజు నుంచి మహాత్మగాంధీ జయంతి వరకూ 15రోజుల పాటు విజయవంతంగా స్వచ్ఛత హీ సేవా కార్యక్రమాన్ని నిర్వహించిన జీవీఎంసీ అధికారులను అభినందించారు. చెత్త పన్ను వసూలు చేయాలని వైసీపీ ప్రభుత్వం తీసుకున్న చెత్త నిర్ణయాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు రద్దు చేయడం పట్ల హర్షం వ్యక్త చేశారు. డంపింగ్ యార్డ్ పరిసరాల్లో ని ప్రజలను ఒప్పించి రాష్ట్రంలో మొదటిసారిగా వేస్ట్ టూ వెల్త్ ప్రాజెక్టును విశాఖలో ఏర్పాటు చేశామని వివరించారు. విశాఖ డంపింగ్ యార్డులో ఇంకా చెత్తవాసన వస్తోందని ఈ సమస్యను అధిగమించడానికి అభివృద్ధి చెందిన దేశాలు అనుసరిస్తున్న విధానాన్ని ఇక్కడా అమలు చేయాలని జిందాల్ యాజమాన్యాన్ని కోరారు. డంపింగ్ యార్డు నిర్వహణను కేవలం లాభాపేక్షతోనే కాకుండా సామాజిక బాధ్యతగా చూడాలన్నారు. కాలుష్యాన్ని తగ్గించడానికి 2వేల మొక్కలు నాటితే సరిపోదని ఈప్రాంతంలో 2లక్షల మొక్కలను పెంచాలని చెప్పారు. విశాఖస్టీల్‌ప్లాంట్‌కాలుష్యాన్ని తగ్గించేలా భారీగా చేపట్టిన మొక్కల పెంపకం వల్ల నగరం కంటే అక్కడ 2నుంఇచ 3 డిగ్రీల ఉష్ణోగ్రత తక్కువగా ఉంటుందని గుర్తు చేశారు. విశాఖకు వలస వస్తున్న వారిలో 80శాతం మంది భీమిలి నియోజకవర్గం పరిధిలోనే అవాసం ఏర్పాటు చేసుకుంటున్నారని చెప్పారు. మాస్టర్ ప్లాన్ ప్రకారం ముందుకు వెళ్లకపోతే ఈ ప్రాంతం ముంబయిలోని ధారావిలా మారే ప్రమాదముందని హెచ్చరించారు భీమిలి సమగ్ర అభివృద్ధి కి జిల్లా కలెక్టర్ నేతృత్వంలో తొందర్లోనే సమావేశం కానున్నట్లు తెలిపారు. స్వచ్ఛ సర్వేక్షణ్ లో విశాఖ మొదటి స్థానాన్ని సాదించాలన్నారు. అనంతరం పలువురు పారిశుద్ధ్యం కార్మికులకు అవార్డులు అందించారు. ఈకార్యక్రమంలో జిల్లా కలెక్టర్ హరేంధ్రిర ప్రసాద్, మేయర్ గొలగాని హరివెంకటకుమారి, జోనల్ కమిషనర్ సింహాచలం నాయుడు, ఫ్లోర్ లీడర్ పీలా శ్రీనివాసరాఉ, మొల్లి హేమలత, గంటా నూకరాజు కందుల నాగరాజు, గోపీ, అప్పారావు, సోంబాబు అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు
26
వార్త
గురువారం, 3 అక్టోబరు, 2024




## వరద బాధితుల సహాయార్థం తెలంగాణకు సిఎంఆర్ భూరి విరాళం

సీఎం రేవంత్‌రెడ్డికి 25లక్షల చెక్కును అందజేసిన మావూరి





6లో

### ఉక్కు కార్మికులకు అండగా..

# నిరాహార దీక్షకు దిగుతా




తొలగించిన ఉక్కు కాంట్రాక్ట్ కార్మికుల్ని విధుల్లోకి తీసుకుంటాం

6లో

**ప్రైవేటకరణ చేస్తుంటే చూస్తూ ఊరుకోం -రోడ్డుపై బైఠాయించి ఆందోళన చేపట్టిన షర్మిల -ఉక్కు ఉద్యమాన్ని నీరుగార్చేందుకు కేంద్రంతో చంద్రబాబు, పవన్ కుమ్మక్కు -తొందర పాటు చర్యలను వెనక్కి తీసుకోవాలి : ఏపీ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షురాలు వైఎస్ షర్మిల**

గాజువాక, అక్టోబర్ 2 ప్రభాతవార్త

తొలగించిన విశాఖ స్టీల్‌ప్లాంట్ కాంట్రాక్టు కార్మికులను తక్షణమే విధుల్లోకి తీసుకోవాలని , లేదంటే నిరాహార దీక్ష చేపడతామని ఏపీ పిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిలా హెచ్చరించారు. బుధవారం గాంధీ జయంతి సందర్భంగా విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ ఆధ్వర్యంలో కూర్మన్నపాలెం వద్ద నిర్వహించిన నిరసనలో ఆమె పాల్గొని రోడ్డుపై బైఠాయించారు. ఈ సందర్భంగా వారు కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాధాలు చేసారు. అనంతరం ఆమె మాట్లాడుతూ మిగతా 11లో

## తిరుమల లడ్డూను రాజకీయం చేయకండి

**సీబీఐ ఎంక్వైరీ వేయాలని ముందుగా కాంగ్రెస్ పార్టీ డిమాండ్ -పీసీసీ అధ్యక్షురాలు షర్మిళ**

విశాఖపట్నం, అక్టోబర్ 2, ప్రభాతవార్త

తిరుమల లడ్డూ ప్రసాదాల విషయం రాజకీయం చేయరాదని కోట్లాది భక్తుల మనోభావాలకు సంబంధించిన విషయమని పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల మిగతా 6లో

### రాష్ట్ర స్థాయిలో విశాఖ నగరానికి

## స్వచ్ఛ భాగీదారి అవార్డు



6లో

రాష్ట్ర ముఖ్యమంత్రి చేతుల మీదుగా నేడు స్వీకరణ -స్వచ్ఛ భాగిధారి అవార్డు విశాఖనగర ప్రజలకు అంకితం : జీవీఎంసీ కమిషనర్ డాక్టర్ పి.సంపత్‌కుమార్

## ప్రణాళికాయుతంగా పనులను చేయండి..

ప్రజా ప్రతినిధులు, అధికారులు సమిష్టి కృషితో పని చేద్దాం.. -విశాఖ పార్లమెంటు సభ్యులు ఎం.శ్రీభరత్



11లో

## చిరస్మరణీయులు మహాత్మాగాంధీ, లాల్ బహదూర్‌శాస్త్రిలు

టీడీపీ అధ్యక్షులు గండి బాబ్జి వెల్లడి



6లో

### బీజేపీ ఆధ్వర్యంలో మహాత్మాగాంధీ,

## లాల్ బహుదూర్ శాస్త్రి జయంతి కార్యక్రమాలు

మహాత్ముల విగ్రహాలకు నివాళులర్పించిన ఎంపీ సీఎం రమేష్, పివిఎన్ మాధవ్



6లో

## ఘనంగా మహాత్మాగాంధీ జయంతి

పాల్గొన్న ఎమ్మెల్యే వంశీకృష్ణ



6లో

## చెత్తపన్ను రద్దుపై హర్షం

**టీడీపీ పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి క(రిసాయికృష్ణ**

విశాఖపట్నం, అక్టోబర్ 2, ప్రభాతవార్త



గత వైకాపా ప్రభుత్వంలో అడ్డగోలుగా చెత్త పై పన్ను వేసి జగన్మోహన్‌రెడ్డి ప్రజను అధిక భారానికి గురి చేశారు. ఆ చెత్త ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రద్దు చేస్తానని చంద్రబాబు నాయుడు ఎన్నికల ముందు హామీ ఇచ్చారు.ఈ బుధవారం మచిలీపటనంలో స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమ వేదికగా చెత్త పన్ను రద్దు చేస్తున్నట్లు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రకటించారు. ఈసందర్భంగా చెత్త పన్ను రద్దు పట్ల ప్రజలకు భారం తగ్గింది గత 5సంవత్సరాల మిగతా 6లో

## పరిశుభ్రత జీవితంలో భాగం కావాలి

పారిశుద్ధ్యం కార్మికులకు అవార్డులు అందజేత : ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు



6లో

## ఘనంగా జాతిపిత మహాత్మాగాంధీ జయంతి వేడుకలు



గాజువాక, అక్టోబర్ 2, ప్రభాతవార్త

గాజువాక జోనల్ కార్యాలయం వద్ద సిబ్బంది ఆధ్వర్యంలో మహాత్మాగాంధీ 155వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆవరణలోని గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. బుధవారం జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఏపీ టీడీపీ అధ్యక్షులు గాజువాక శాసనసభ్యులు పల్లా శ్రీనివాసరావు, పాల్గొని మహాత్మాగాంధీ మిగతా 6లో

## ఘనంగా బొజ్జన్న కొండ లైట్ అండ్ సౌండ్ షో

ప్రారంభించిన ఎంపీ సీఎం రమేష్, ఎమ్మెల్యేలు



6లో

### మాజీ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో

## రాష్ట్ర అనుబంధ సంఘాల సమావేశం



6లో

## నేటి నుంచి ఉపమాక బ్రహ్మోత్సవాలకు ఘనంగా ఏర్పాట్లు



నక్కపల్లి, అక్టోబర్ 2, ప్రభాతవార్త

ప్రాచీనా పుణ్యక్షేత్రం ఉపమాక వెంకన్న ఆలయంలో బ్రహోత్సవాలు గురువారం నుంచి ప్రారంభం కానున్నాయి. ఉదయం ఉత్సవ కావిడ ఊరేగిస్తారు. రాత్రి అంకురార్పణ పుట్టామన్ను తెచ్చే కార్యక్రమం జరుగుతుందన్నారు. ప్రధానర్చకులు గొట్టుముక్కల వరప్రసాద్ తెలిపారు. ఈనెల 3నుంచి 12వ తేదీ వరకు ఉత్సవాలు జరుగుతాయన్నారు. 4న ద్వాజరోహనం 9న వాసంతోత్సవం జరుగుతుందన్నారు. 10న రధోత్సవం పుణ్యకోటి వాహనంపై స్వామి వారికీ తిరువీధి సేవ జరుగుతుందన్నారు. 11న మృగావేట గజవాహనంపై స్వామి వారి తిరువీధి సేవ మిగతా 6లో

## డల్లాస్‌లో గాంధీ విగ్రహానికి నివాళులర్పించిన అయ్యన్న




10లో

## వరదలకు ధ్వంసమైన త్రీఫేస్ విద్యుత్‌లైన్‌ను పునరుద్ధరించాలి



వి.ఆర్.పురం, అక్టోబర్, 02, ప్రభాతవార్త

గోదావరి నది వరదలకు ధ్వంసమైన త్రీఫేస్ విద్యుత్ లైన్ ను వెంటనే పునరుద్ధరించి, వ్యవసాయ పంపుసెట్లకు విద్యుత్ సౌకర్యం కల్పించాలని, చిన్నమట్టపల్లి గ్రామ పంచాయతీ సర్పంచ్ పిట్టా రామారావు విజ్ఞప్తి చేశారు. బుధవారం సర్పంచ్ రామారావు రైతులతో కలిసి చింతరేవుపల్లి, గుండుగూడెం, పత్తిపాక గ్రామాల వెంబడి వ్యవసాయ పొలాల్లో వరదలకు ధ్వంసమైన విద్యుత్ స్థంభాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా రామారావు మాట్లాడారు. ఇప్పటికే రైతులు వ్యవసాయ పనులు ప్రారంభించి, పంటలు సాగు చేపట్టారన్నారు. విద్యుత్ సరఫరా లేని కారణంగా, రైతులు పంటలకు నీరు అందించే మార్గం లేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. తక్షణమే విద్యుత్ శాఖ అధికారులు స్పందించి,విద్యుత్ లైన్ పునరుద్ధరించి రైతుల సమస్యలను పరిష్కరించాలన్నారు. విద్యుత్ లైన్ పరిశీలించిన వారిలో కోటం జయరాజు, మడివి దుర్గారావు, బాలరాజు, నాగరాజు, శంకర్, లక్ష్మణరావు, రమేష్,హరీష్, రైతులు పాల్గొన్నారు.

## గాంధీ కన్న కలలను సాకారం చేద్దాం : జడ్‌పిటిసి వాళ్ళ రంగారెడ్డి

వి.ఆర్.పురం, అక్టోబర్, 02, ప్రభాతవార్త



భావి భారతదేశం కోసం జాతి పితామహుడు మహాత్మా గాంధీజీ కన్న కలలను సహకారం చేద్దామని, జడ్.పిటిసి వాళ్ళ రంగారెడ్డి పిలుపు నిచ్చారు. బుధవారం మండల కేంద్రం రేఖపల్లిలో గాంధీ జీ 154.వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. గాంధీజీ చిత్ర పటానికి స్థానిక సర్పంచ్ పూనెం సరోజిని,జడ్.పిటిసి రంగారెడ్డిలు పూల మాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం పారిశుద్ధ్య కార్మికులకు శాలువాలు కప్పి, సత్కరించారు. స్వచ్ఛ భారత్ కోసం పారిశుద్ధ కార్మికులు చేస్తున్న సేవలను సిపిఎం జిల్లా నాయకులు పూనెం సత్యనారాయణ, గ్రామ పంచాయతీ కార్యాదర్శి శివప్రసాద్ లు కొనియాడారు. కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు బీరకా సూర్యప్రకాష్ రావు, ముత్యాల చంద్రశేఖర్, సవలం రాజేంద్రప్రసాద్, పారిశుద్ధ్య కార్మికులు, పాల్గొన్నారు.

## ఘనంగా అమ్మవారి పూజా కార్యక్రమం.. తరలి వచ్చిన భవానీ భక్తులు...



నక్కపల్లి, అక్టోబర్, 02, ప్రభాతవార్త

దుర్గమ్మ వారి మాలధారణ చేసిన భక్తులు స్థానిక సుబ్బరామిరెడ్డి కల్యాణ మండపంలో ఏర్పాటు చేసిన పూజా కార్యక్రమానికి తరలివచ్చారు. ఈ పూజా కార్యక్రమానంతరం ఏర్పాటుచేసిన బిక్షకు వందలాది మంది భక్తులు పాల్గొని స్వీకరించారు. ఈ పూజా కార్యక్రమంలో రాష్ట్ర కాపు కార్పొరేషన్ మాజీ డైరెక్టర్, వైఎస్ఆర్సిపి రాష్ట్ర నాయకులు వీసం రామకృష్ణ, మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ, గౌడుగుల బంగార్రాజు, దుర్గమ్మ వారి జాతీయ మండలి సభ్యులు దవరసింగు రాంబాబు తో పాటు పలువురు దాతలు పాల్గొన్నారు.

## మహాత్మునికి ఘన నివాళులు



నక్కపల్లి, అక్టోబర్, 02, ప్రభాతవార్త

మహాత్మా గాంధీ 155 వ జయంతి సందర్భంగా మండలంలోని నక్కపల్లి పంచాయతీ చెత్త సంపద కేంద్రం వద్ద ఉన్న మహాత్మా గాంధీ విగ్రహానికి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాపు కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ వీసం రామకృష్ణ మాట్లాడుతూ మహాత్మా ఆశయాల కోసం ప్రతి ఒక్కరు సమాజంలో పని చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో గోసల కాసులమ్మ ఎంపీపీ ఏనుగుపల్లి రత్నం, మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ, సర్పంచ్ ఏనుగుపల్లి రత్నం, ఉప సర్పంచ్ వీసం రాజు, ఎండిఓ దెందుకూరి సీతారామరాజు ,పిఓపిఆర్డి సత్యనారాయణ, ఈవో పివిపి రాజశేఖర్ ,వార్డు సభ్యులు కొలనాటి నానాజీ, దేశెట్టి గంగా నాగేశ్వరరావు, ఏపీవో భాగ్యలక్ష్మి కుమారస్వామి తదితరులు ఉన్నారు .

## శ్రమదానం నిర్వహించిన టోల్- ప్లాజా సిబ్బంది..



నక్కపల్లి, అక్టోబర్, 02, ప్రభాతవార్త

స్థానిక వేంపాడు కాగిత టోల్ ప్లాజా సిబ్బంది స్వచ్ఛత హే సేవ కార్యక్రమంలో భాగంగా ప్రతి ఎత్తున శ్రమదానం నిర్వహించారు. బుధవారం టోల్ ప్లాజా చుట్టుపక్కల ఉన్న చెత్తాచెదారాన్ని పూడ్చి శుభ్రం చేశారు టోల్ ప్లాజా చుట్టూ ఉన్న వ్యాపారస్తులకు క్లీన్ అండ్ గ్రీన్ కోసం పలు సూచనలు చేశారు. ముందుగా మహాత్మా గాంధీ 15వ జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్ డబ్ల్యూ సి ఏజీఎం శ్రీనివాస్, టోల్ ప్లాజా మేనేజర్ కృష్ణ, ఐ ఎమ్ టి మేనేజర్ సత్యనారాయణ, ప్రేమ్ శ్రీకాంత్ పారామెడికల్ సిబ్బంది టోల్ ప్లాజా సిబ్బంది పాల్గొన్నారు.

## జాతిపిత మహాత్మా గాంధీకి ఘన నివాళులు అర్పించిన పాడేరు ఎమ్మెల్యే విశ్వేశ్వర రాజు

పాడేరు, అక్టోబర్, 02, ప్రభాతవార్త



గాంధీ జయంతి సందర్భంగా పాడేరు వైసీపీ క్యాంప్ కార్యాలయంలో పాడేరు శాసన సభ్యులు, అల్లూరి జిల్లా అధ్యక్షులు మత్స్యరాస విశ్వేశ్వర రాజు జాతిపిత మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు, శాసన సభ్యులు విశ్వేశ్వర రాజు మాట్లాడుతూ జాతిపిత మహాత్మాగాంధీ అహింసా శాంతియుత పోరాటం ద్వారా మన హక్కులను పొందే మార్గాన్ని చూపించి గాంధీజీ కలలుగన్న శుభిక్షమైన భారతదేశ సాధనలో కుల,మతాలకు అతీతంగా ముందుకు సాగించి, సత్యాగ్రహమే ఆయుధంగా అహింస మార్గంలో పోరాడి కోట్లాది మంది భారతీయులకు స్వేచ్ఛ స్వాతంత్రం అందించినా మహనియుడికి నివాళులు అర్పిస్తూ అల్లూరి జిల్లా ప్రజలకుగాంధీజయంతి శుభాకాంక్షలు తెలియజేశారు, ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు సీదరి రాంబాబు, ఎస్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మోదకొండమ్మ ఆలయకమిటి ప్రధాన కార్యదర్శి కిల్లు కోటి బాబు, ఎస్టీ సెల్ కార్యదర్శి కూడ సురేష్ కుమార్, మాజీ సర్పంచ్ శరభ సూర్యనారాయణ, కించూరు సర్పంచ్ వంతాల రాంబాబు, సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు,

## పాడేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతిపిత మహాత్మా గాంధీ ఘన నివాళి



పాడేరు, అక్టోబర్, 02, ప్రభాతవార్త

జాతీయ సేవా పథకం ఎన్ఎస్ఎస్ ఐక్యూ ఏసి మరియు రాజనీతి శాస్త్రము-చరిత్ర విభాగం వారి ఆధ్వర్యంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వనము చిట్టి అబ్బాయి ఆదేశాల మేరకు కళాశాలలో నూట యాభై ఐదవ జాతిపిత మహాత్మా గాంధీ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఒకరు భారత స్వతంత్రానికి కారణమైన నాయకుల్లో ముఖ్యులు మహాత్మా గాంధీ . మరొకరు స్వతంత్ర భారతావనిలో ముఖ్య నాయకులు లాల్ బహదూర్ శాస్త్రి గారు వారి ఇరువురి జయంతి సందర్భంగా మహనీయులు ఇద్దరికీ ముందుగా కళాశాల సిబ్బంది విద్యార్థినీ విద్యార్థులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. దీనిలో భాగంగా ఐక్యూఏసి కోఆర్డినేటర్ ఓ. కోటేశ్వరావు మాట్లాడుతూ పల్లెలే పట్టణాలు గ్రామాలు బాగుంటేనే దేశము అభివృద్ధి చెందుతుందని తరుచూ యువత శ్రమదానము-స్వచ్ఛభారత్ లో పాల్గొనాలని సూచించారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్ వి. రమేష్ బాబు, డాక్టర్ డి .గణేష్ జి. గౌరీ శంకర్రావు మాట్లాడుతూ మహాత్మా గాంధీ శత జయంతి ఉత్సవాల సందర్భంగా కళాశాలలో సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వరకు స్వచ్ఛత ఈ సేవలో వివిధ కార్యక్రమాలు నిర్వహించామని. ఈ సందర్భంగా కళాశాల సిబ్బంది విద్యార్థినీ విద్యార్థులు అవకాశంలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో చరిత్ర విభాగాధిపతి ఇ.వి. జయలక్ష్మి అచ్యుత్ జి. భాస్కరరావు బి. మణికుమార్ కే. అప్పలనాయుడు ఎం.గణేష్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## గాంధీ జయంతి ఖైదీల సంక్షేమ దినోత్సవం....

అహింసావాదం ప్రతి ఒక్కరూ ఎంచుకోవాలి. సీనియర్ సివిల్ జడ్జ్ పి విజయ..

ఎలమంచిలి, అక్టోబర్, 02, ప్రభాతవార్త



గాంధీ జయంతి సందర్భంగా పట్టణంలోని సబ్ జైలును సందర్శించిన సీనియర్ సివిల్ జడ్జి పి విజయ. ఈ సందర్భంగా సీనియర్ సివిల్ జడ్జి పి విజయ గాంధీ విగ్రహానికి పూలమాలవేసి నివాళి లర్పించారు అనంతరం ఖైదీలను ఉద్దేశించి జడ్జి మాట్లాడుతూ జాతిపిత మహాత్మా గాంధీ అహింస శాంతియుత పోరాటం ద్వారా మన హక్కులను పొందే మార్గాన్ని చూపించిన గాంధీజీ కలలుగన్న సుభిక్షమైన భారతదేశం సాధనలో కుల మతాలు అతీతంగా ముందుకు సాగించి సత్యాగ్రహమే ఆయుధంగా అహింస మార్గంలో పోరాడి కోట్లాది భారతీయులకు స్వేచ్ఛ స్వతంత్రాన్ని అందించిన మహనీయుడు అని అహింసావాదంతోటే ముందుకు వెళ్లాలని ప్రతి ఒక్కరు గాంధీజీ బాటలోనే నడవాలని తెలిపారు. ఒక్క నిమిషం ఆలోచించి ఏ నిర్ణయం తీసుకున్న అది మంచి నిర్ణయమూ మారుతుందని క్షణంలో నిర్ణయం తీసుకోవడం సరైన నిర్ణయం కాదని తెలిపారు మీరు ఒక తప్పు చేసి వేయడం వల్లే ఈరోజు ఈ పరిస్థితి నెలకొందని ఆ తప్పు చేసే ముందు ఒక క్షణం ఆలోచిస్తే ఆ తప్పు జరిగేది కాదని ఇలా శిక్ష అనుభవించేవారు కాదని ప్రతి ఒక్కరూ నిజం మాట్లాడాలని ఏమాత్రం సంకోచించకుండా మంచి ప్రవర్తనతో ఉండాలని సూచించారు . అనంతరం ఖైదీలకు పండ్లు పంచారు.ఈ కార్యక్రమంలో జైలర్ ప్రసాద్ సీనియర్ న్యాయవాదులు డి వెంకటరావు పివి రమణ ప్యానెల్ న్యాయవాది హరికిశోరరావు .జైలు సిబ్బంది పాల్గొన్నారు.

## భారీ గాలులకు నేల కొరిగిన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు..



ఎలమంచిలి, అక్టోబర్, 02, ప్రభాతవార్త

పట్టణంలోని ఒక్కసారిగా వాతావరణం మారడంతో భారీ గాలులతో భారీ వర్షం పడటంతో పలుచోట్ల చెట్లు విద్యుత్ వైర్లపై పడటం కొన్నిచోట్ల ట్రాన్స్‌ఫార్మర్లు నేలకొరవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు గురయ్యారు. బుధవారం మధ్యాహ్నం ఒక్కసారిగా వాతావరణంలో భారీ మార్పు వచ్చి ఒకపక్క భయంకరమైన గాలులు మరొకపక్క వర్షంతో ప్రజలు భయాందోళన గురయ్యారు ఒక్కసారి వచ్చిన ఉధృత తుఫాను గుర్తు చేసుకున్నారు మున్సిపాలిటీ పరిధిలో కొన్ని ప్రాంతాలలో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మరు నేలకొరిగాయి. విద్యుత్ శాఖ అధికారులు సిబ్బంది విద్యుత్ పనులు చేపట్టి పునరుద్ధరించారు.

## ఆదిత్య పాఠశాలలో ఘనంగా బతుకమ్మ వేడుకలు...

ఏటపాక,అక్టోబర్, 02 ప్రభాతవార్త



మండల పరిధిలోని తోట పల్లి గ్రామం లో గల శ్రీ ఆదిత్య పాఠశాల లో బుధవారం బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు బతుకమ్మ లను చేసి ఆటపాటలతో అలరించారు.ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ వెంకట్ మాట్లాడుతూ.. బతుకమ్మ సాంప్రదాయాల ప్రాముఖ్యత ను విద్యార్థులకు వివరించారు.అలాగే భవిష్యత్ లో కూడా విద్యార్థులు అందరూ ఈ సాంప్రదాయాన్ని పాటించాలని కోరారు.ఈ కార్యక్రమం లో విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## గాంధీజీ చిత్రపటానికి నివాళులర్పించిన మున్సిపల్ చైర్ పర్సన్ రమాకుమారి కమిషనర్ ప్రసాద్ రాజు..

ఎలమంచిలి, అక్టోబర్, 02, ప్రభాతవార్త



పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన గాంధీ జయంతి సందర్భంగా మున్సిపల్ కమిషనర్ ప్రసాద్ రాజు మున్సిపల్ చైర్మన్ కుమారి గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ రమకుమారి మాట్లాడుతూ జాతిపిత మహాత్మా గాంధీ బాటలోనే ప్రతి ఒక్కరూ అహింస నినాదంతో ముందుకు వెళ్లాలని సూచించారు. ప్రస్తుతం మనం ఇలా జీవిస్తున్నామంటే అది గాంధీజీ భారతదేశానికి తెచ్చిన స్వతంత్రమైన అని అన్నారు ఈ కార్యక్రమంలో డి ఈ వీరయ్య టౌన్ ప్లానింగ్ అధికారి శ్రీలక్ష్మి ఏఈ గణపతి సుబ్బారావు ప్రజా ఆరోగ్య అధికారి పల్లా శ్రీనివాసరావు, మేనేజర్ మున్సిపల్ సిబ్బంది సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు

## జాతిపిత మహాత్మా గాంధీ ప్రపంచ మానవాళికే ఆదర్శనీయుడు



మాకవరపాలెం అక్టోబర్, 02, ప్రభాతవార్త

జాతిపిత మహాత్మా గాంధీ భారతీయ పౌరులకే కాకుండా ప్రపంచ దేశాలకే ఆదర్శనీయుడుగా నిలుస్తారని తాసిల్దార్ ప్రసాద్ రావు కొనియాడారు. ఈ మేరకు మండల రెవెన్యూ కార్యాలయ సముదాయములో ఉన్న గాంధీజీ విగ్రహానికి పూలమాలవేసి మహాత్మునికి ఘన నివాళి అర్పించారు. తాసిల్దార్ మాట్లాడుతూ ప్రతి ఏటా అక్టోబర్ రెండో తేదీన మహాత్ముని జన్మదిన వేడుక జరుపుకోవడం భారతీయుల అదృష్టంగా భావించాలన్నారు. స్వాతంత్ర్య సముపార్జనకు శాంతియుత వాతావరణంలో బ్రిటిష్ వారితో పోరాటానికి పిలుపునిచ్చిన మహనీయుడు గాంధీజీ అన్నారు. బ్రిటిష్ వారి దాస్య శుంఖాలు భారతీయులను విముక్తులను చేసేందుకు గాంధీజీ శాంతి అనే ఆయుధం తోనే స్వాతంత్రం సాధించిన మహనీయుడని అభివర్ణించారు. కార్యక్రమంలో మాకవరపాలెం ఉపసర్పంచ్ లాలం రాము మాట్లాడుతూ జాతిపిత మహాత్మా గాంధీ అందించిన ఆశయాలు నేటి యువతకు ఎంతో మార్గదర్శకాలుగా ఉంటాయన్నారు. కార్యక్రమంలో మాకవరపాలెం పంచాయతీ కార్యదర్శి బాలదొర ఆర్ ఐ జట్టి వీఆర్వో సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మా గాంధీ గొప్ప దార్శనికుడు..



నక్కపల్లి, అక్టోబర్, 02, ప్రభాతవార్త

స్వాతంత్ర్య సమరయోధులు, జాతిపిత మహాత్మాగాంధీ 155 వ జయంతి సందర్భంగా నక్కపల్లి మండలం, రాజయ్య పేట లో ప్రాథమిక పాఠశాల ఆవరణలో గల మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం. అప్పలరాజు మాట్లాడుతూ భారతదేశ స్వాతంత్ర్య పోరాటంలో మహాత్మా గాంధీ పాత్ర అత్యంత కీలకమైనదని అహింసా మార్గంలో దేశానికి స్వాతంత్ర్యం తీసుకురావడంలో విశేషమైన కృషి చేసారాని తెలిపారు,మహాత్ముడు జీవితం, నిరాడంబరంగా ఉండటం నేటి యువతకు ఆదర్శం అని తెలిపారు.సమసమాజం స్థాపనకు, పేదరికం లేని సమాజం కోసం కృషి చేయడమే ఆయన కు మనం ఇచ్చే ఘనమైన నివాళులు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం ఎం.రాజేష్, ఎం.మహేష్ బాబు,కె.కాశీరావు,సిహెచ్ సోమేష్,పి.శ్రీను, ఎం.జాన్,పి.రాజు,సిహెచ్ రాజు,కె.కాశీ తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య కార్మికులకు బట్టలు పంపిణీ



నక్కపల్లి, అక్టోబర్, 02, ప్రభాతవార్త

చిన్నదొడ్డిగల్లు హైస్కూల్లో 1995-96 పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో మహాత్మగాంధీ జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయుడు లక్ష్మీనారాయణ పారిశుధ్య కార్మికులకు బట్టలు పంపిణీ చేశారు. లక్ష్మీనారాయణ మాట్లాడుతూ గాంధీజీ ఆశయాలే దేశానికి దిక్సూచి అని ఆయన చూపిన మార్గంలో మనమంతా నడవాలని తెలియజేశారు.ఈకార్యక్రమంలో మండల పరిషత్ అదనపు ఉపాధ్యక్షులు వెలగా ఈశ్వరరావు ,గ్రామ సర్పంచ్ బొల్లం చంద్ర రావు, ఎంపీటీసీ తోట సత్తిబాబు, మాజీ సర్పంచ్ వెలగా శ్రీను, ఆ బ్యాచ్ పూర్వ విద్యార్థులు చందక శ్రీనువాసు, కొమిరెడ్డి రమణ,రౌతు లక్ష్మణరావు ,తోట బాబ్జి,దమ్ముఅప్పారావు,గారా సూరి శేఖర్ గ్రామస్తులు పాల్గొన్నారు.

## సత్యం, అహింస అస్త్రాలుగా స్వాతంత్ర ఉద్యమం చేసిన మహనీయుడు జాతిపిత

### - జిల్లా కలెక్టర్ ఏ ఎస్ దినేష్ కుమార్:

పాడేరు, అక్టోబర్, 02, ప్రభాతవార్త



సత్యం, అహింస అస్త్రాలుగా చేసుకుని దేశానికి స్వాతంత్ర్యం సాధించడంలో ప్రముఖ పాత్ర పోషించిన గొప్ప మహనీయుడు జాతిపిత మహాత్మాగాంధీ అని జిల్లా కలెక్టర్ ఏ ఎస్ దినేష్ కుమార్ కొనియాడారు. బుధవారం స్వాతంత్ర జాతిపిత మహాత్మాగాంధీ, దేశ రెండవ ప్రధాని లాల్ బహుదూర్ శాస్త్రి జయంతిలను పురస్కరించుకుని కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో మహాత్మ గాంధీ, లాల్ బహుదూర్ శాస్త్రి చిత్రపటాలకు జిల్లా కలెక్టర్ పూలమాలువేసి, పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భారతదేశానికి స్వాతంత్ర్యం తీసుకురావడంలో గాంధీజీ ఎన్నో పోరాటాలు సాగించారని, ప్రధానంగా సత్యం, అహింస అస్త్రాలుగా చేసుకుని దేశానికి స్వాతంత్ర్యం సాధించడంలో ప్రముఖ పాత్ర వహించారని కొనియాడారు. మహాత్మా గాంధీ జన్మదినాన్ని పురస్కరించుకొని జిల్లాలోని ప్రతి పౌరుడు తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకునేందుకు కృషి చేయాలని కలెక్టర్ ఈ సందర్భంగా జిల్లా వాసులకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో డి ఆర్ ఓ బి పద్మావతి, ఎఓ, కలెక్టరేట్లోని వివిధ విభాగాల అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఇక నుండి ప్రతి శుక్రవారమూ శ్రమదానం : జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్



పాడేరు, అక్టోబర్, 02, ప్రభాతవార్త

ఇకనుండి ప్రతి శుక్రవారం శ్రమదానం చేయాలని, తద్వారా కార్యాలయాలు కార్యాలయాల పరిసరాలు పరిశుభ్రం చేయాలని జిల్లా కలెక్టర్ ఎస్ దినేష్ కుమార్ పేర్కొన్నారు. బుధవారం స్వచ్ఛత హై సేవ ముగింపు కార్యక్రమంలో భాగంగా కలెక్టరేట్ ఆవరణలో వెనుక వైపు ఉన్న పొదలను, తుప్పలను, ప్లాస్టిక్ వ్యర్థాలను కలెక్టర్ స్వయంగా తొలగించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఇకనుండి ప్రతి శుక్రవారం రెండు గంటల పాటు శ్రమదానం చేయాలని, కార్యాలయాల లోపల బయట పరిసరాలను పరిశుభ్రం చేయాలని సూచించారు. అనంతరం కలెక్టరేట్ కాంపౌండ్ వాల్ పరిశీలించి కలెక్టరేట్కు వచ్చిన సందర్శకుల వాహనాల పార్కింగ్కు అనువైన స్థలాన్ని పరిశీలించారు. అదేవిధంగా కలెక్టరేట్ రహదారిని పరిశీలించి త్వరలో సిసి రోడ్డు ఏర్పాటు చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంయుక్త కలెక్టర్ డాక్టర్ అభిషేక్ గౌడ్, డిఆర్ఓ బి పద్మావతి, ఏఓ, డి పి ఆర్ ఓ గోవిందరాజులు, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రామ పరిశుభ్రతకు అత్యంత ప్రాధాన్యత

### స్వచ్ఛత హి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్, ఎమ్మెల్యే కొణతాల

అనకాపల్లి, అక్టోబర్, 02, ప్రభాతవార్త



గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి జయంతి సందర్భంగా నిర్వహించిన స్వచ్ఛత హి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్, జాయింట్ కలెక్టర్ జాహ్నవి, ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ పాల్గొన్నారు. అలాగే బెల్లం మార్కెట్ వద్ద గాంధీ విగ్రహానికి పూల మాలలతో నివాళి అర్పించారు. ఈ సందర్భంగా కొణతాల రామకృష్ణ మాట్లాడుతూ గాంధీ, లాల్ బహుధర్ శాస్త్రి మనకు స్వాతంత్ర్యం తీసుకురావడంలో ముఖ్య పాత్ర పోషించారని, వారి మార్గదర్శకాలు భారతదేశానికి కాకుండా ప్రపంచానికే ఆదర్శంగా నిలిచాయి అని కొనియాడారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పౌరులు వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు గ్రామ పరిశుభ్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. అనంతరం స్వచ్ఛత హి సేవ కార్యక్రమాన్ని అనకాపల్లి రైల్వే బ్రిడ్జి మీద మరియు కలెక్టరేట్లో నిర్వహించారు. తదుపరి కలెక్టరేట్ సమావేశ మందిరం లో గాంధీ, లాల్ బహుదూర్ శాస్త్రి చిత్ర పటాలకి జిల్లా రెవిన్యూ అధికారి దయానిధి, జిల్లా అధికారులు పూల మాలాలు సమర్పించారు.

### పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత

## మన ఊరు బాగుకు మనమే ముందుకు రావాలి



### -జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్

పాడేరు, అక్టోబర్, 02, ప్రభాతవార్త

: మన ఊరు బాగు చేసుకోవడానికి మనమే ముందుకు రావాలని, పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని జిల్లా కలెక్టర్ ఏ ఎస్ దినేష్ కుమార్ పేర్కొన్నారు. బుధవారం పాడేరు మండలం వంజంగి గ్రామంలో పంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన ప్రత్యేక గ్రామసభలో పాల్గొన్న కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు దేశంలో 750 గ్రామాలలో ప్రత్యేక గ్రామసభలు నిర్వహించడం జరుగుతోందని, అల్లూరి సీతారామరాజు జిల్లాలో ఆరు గ్రామాలలో ప్రత్యేక గ్రామసభలు నిర్వహిస్తున్నామని కలెక్టర్ తెలిపారు. దేశంలో చట్ట ప్రకారం స్థానిక స్వపరిపాలనకు శ్రీకారం చుట్టినప్పటి నుండి గ్రామాలు ఒక యూనిట్ గా స్థానిక స్వపరిపాలన సాగుతుందని, గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం కోసం అనేక పథకాలు అమలు చేస్తున్నప్పటికీ ఇంకా కొన్ని సమస్యలు ఉన్నాయని వాటిని గుర్తించి మరింత అభివృద్ధి చేయడానికి వీలుగా ఈ ప్రత్యేక గ్రామసభను నిర్వహిస్తున్నామని కలెక్టర్ వివరించారు. గ్రామానికి, గ్రామానికి, సంఘంలోని ప్రజలకు, ప్రజలకు కొన్ని వ్యత్యాసాలు ఉన్నాయని వాటిని సవరించి గ్రామస్తుల అవసరాల తెలుసుకొని అవసరాలు తీర్చే దిశగా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా 70 సంవత్సరాలు నిండిన వృద్ధులను ఆహ్వానించి అప్పటికి ఇప్పటికి జరిగిన అభివృద్ధి గూర్చి వారి అనుభవాలను పంచుకున్నారు. ముందుగా మహాత్మా గాంధీ జన్మదిన సందర్భంగా కార్యక్రమానికి జ్యోతి ప్రజ్వలన గావించిన కలెక్టర్ గిరిజన వృద్ధ మహిళలతో గాంధీ మహాత్ముని చిత్రపటానికి పూలమాలలు వేయించి ఘన నివాళులుఅర్పించారు.అక్కడ ఏర్పాటు చేసిన బిగ్ టీవీ ద్వారా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రసంగాలను వినిపించారు. 70 సంవత్సరములు నిండిన సుమారు 16 మంది సీనియర్ సిటిజనులకు ఘనంగా సన్మానించారు. మరో 20 మంది క్లాఫ్ మిత్రలకు సన్మానించారు.అనంతరం గ్రామంలో శ్రమదానంచేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి టి. కొండలరావు, డివిజనల్ పంచాయతీ అధికారి పిఎస్ఎస్వి కుమార్, కేంద్ర పంచాయతీరాజ్ శాఖ తరపున ఆశీష్ యాదవ్, ఎన్ఐఆర్డీ ప్రతినిధి నాగరాజు, పిరమిల్ సంస్థ తరపున నారాయణ రెడ్డి, రేష్మ, జిల్లా పరిషత్ మాజీ చైర్పర్సన్ వంజన్య కాంతమ్మ, ఎంపీటీసీ పాత్రుడు, సర్పంచ్ బొంజుబాబు, తహసీల్దార్, ఎంపీడీవో తదితరులు పాల్గొన్నారు



## గాంధీ ఆశయాలను కొనసాగించాలి

అనకాపల్లి, అక్టోబర్, 02, ప్రభాతవార్త

గ్రామ స్వరాజ్యం కోసం కలలు కన్న గాంధీ ఆశయాలను భావితరాలు కొనసాగించాలని మండల బీజేపీ అధ్యక్షుడు యల్లపు రాజేశ్వరరావు అన్నారు. స్థానిక పీఏసీఎస్ వద్ద నిర్వహించిన గాంధీ జయంతి కార్యాలయంలో కూటమి నాయకులు పాల్గొని నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బద్దెం సూర్యనారాయణ, మొల్లేటి సత్యనారాయణ, దాడి ముసలి నాయుడు, కన్నప్పరావు, దేవర శివ, వేగి అప్పలనాయుడు, సూర్య అప్పారావు, గోపి, బొడ్డేడ భాస్కరరావు, మల్ల కాళేశ్వరరావు, దొడ్డి సత్యనారాయణ, ఎస్ భార్గవ్ తదితరులు పాల్గొన్నారు.

## చాలా సంతృప్తిగా ఉంది : అయినంపూడి మణి రాజు

అనకాపల్లి, అక్టోబర్, 02, ప్రభాతవార్త



భారతదేశానికి స్వాతంత్రం తెచ్చిన మహాత్ముని జయంతి సందర్భంగా పారిశుద్ధ్య కార్మికులను గౌరవించుకోవడం ఎంతో సంతృప్తిగా ఉందని మాజీ పిఎసిఎస్ అధ్యక్షులు అయినంపూడి మణిరాజు అన్నారు. మహాత్మా గాంధీ 155 వ జయంతి సందర్భంగా వేంపాడు పంచాయతీ పరిధిలో స్వచ్ఛత హే సేవ కార్యక్రమంలో భాగంగా పారిశుద్ధ్య కార్మికులను ఘనంగా సత్కరించారు. ముందుగా పంచాయతీ కార్యదర్శి మజ్జి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో గ్రామంలో శ్రమదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఏడిద నూకరత్నం, ఉపసర్పంచ్ అయినంపూడి అప్పలరాజు, వార్డు సభ్యులు ఏడిద సూర్యనారాయణ తదితరులు ఉన్నారు.



## పారిశుద్ధ్య కార్మికులకు సత్కారం..

నక్కపల్లి, అక్టోబర్, 02, ప్రభాతవార్త

మండలంలోని చిన్న దొడ్డుగల్లు పంచాయతీ పరిధిలో మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా స్వచ్ఛత హే సేవ కార్యక్రమంలో భాగంగా శ్రమదానం నిర్వహించి కార్యదర్శి పివిపి రాజశేఖర్ ఆధ్వర్యంలో పారిశుధ్య కార్మికులను ఎండిఓ దెందుకూరు సీతారామరాజు చేతుల మీదుగా ఘనంగా సత్కరించి బట్టలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అదనపు ఉపాధ్యక్షులు వెలగా ఈశ్వరరావు, ఎంపీటీసీ తోట సత్తిబాబు, సర్పంచ్ చంద్ర రావు గ్రామ పెద్దలు ఉన్నారు.

## రాష్ట్రస్థాయి టైక్వాండో పోటీలకు ఇద్దరు క్రీడాకారుల ఎంపిక..

ఎలమంచిలి, అక్టోబర్, 02, ప్రభాతవార్త



రాష్ట్రస్థాయి అండర్ 17 స్కూల్ గేమ్స్ టైక్వాండో పోటీలకు ఇద్దరు క్రీడాకారులు ఎంపికయ్యారని టైక్వాండో కోచ్ నాగిరెడ్డి సత్యనారాయణ బుధవారం తెలిపారు. ఎలమంచిలి సత్య స్పోర్ట్స్ అకాడమీ క్రీడాకారులు నగి రెడ్డి మోహిత్, పోలవరపు సుస్మిత విశాఖపట్నం ఆంధ్ర యూనివర్సిటీ ఉన్నత పాఠశాలలో మంగళవారం జరిగిన జిల్లా స్థాయి టైక్వాండో పోటీల్లో ఉషోదయ జూనియర్ కళాశాల నుంచి పాల్గొన్న వీరు బంగారు పతకాలు సాధించి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారని తెలిపారు. ఈనెల 6వ తేదీ నుంచి 8వ తేదీ వరకు తిరుపతి శ్రీనివాసా స్పోర్ట్స్ కాంప్లెక్స్ లో జరిగే పోటీల్లో ఉమ్మడి విశాఖ జిల్లా తరపున పాల్గొంటారని కోచ్ సత్యనారాయణ తెలిపారు.

## ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా కాలేజీ నిర్వహణ




ఎలమంచిలి, అక్టోబర్, 02, ప్రభాతవార్త

పట్టణంలో గల ఉషోదయ కాలేజ్(ప్రైవేట్ కాలేజ్) ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా బుధవారం గాంధీ జయంతి రోజు కాలేజీ నిర్వహిస్తున్నారు. దీనిపై ఎస్ఎఫ్ఐ నాయకులు కాలేజీకి వెళ్లి అక్కడ ఉన్నటువంటి మేనేజ్మెంట్ ఎస్ఎఫ్ఐ నాయకులను కాలేజీలోకి రాకుండా అడ్డుకున్నారు. అదేవిధంగా ఎస్ఎఫ్ఐ నాయకులు ఉషోదయ కాలేజీపై ఉన్నత అధికారులకు పలుమార్లు కంప్లైంట్ చేసినప్పటికీ కూడా ఉన్నదా అధికారులు ఆ యొక్క కాలేజీపై ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదు అక్కడ ఉన్నటువంటి విద్యార్థులు చాలా తీవ్రమైన ఒత్తిడికి గురవుతున్నారని ఎన్నిసార్లు చెప్పినప్పటికీ కూడా అధికారులు కొంచెం కూడా స్పందన లేదు అధికారుల యొక్క నిర్లక్ష్యం వల్ల ఈరోజు ఇటువంటి కాలేజీలు విద్యార్థులను ఇబ్బంది పెట్టే విధంగా తయారవుతున్నారని ఇలా ఇబ్బంది పెట్టడం ద్వారా విద్యార్థులు ఆత్మహత్య చేసుకునేందుకు ప్రయత్నం చేస్తారని ఇప్పటికైనా అధికారులు స్పందించి ఆ యొక్క కాలేజీ పై తగు చర్యలు తీసుకుని విద్యార్థులకు న్యాయం చేస్తారని ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేస్తున్నాం లేనియెడల ఆర్ఐఓ ఆఫీస్ ముందట అదేవిధంగా కలెక్టర్ కార్యాలయము ఎదుట పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం చేస్తామని అన్నారుఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు ఎం బాలాజీ డివిజన్ సెక్రెటరీ మణికంఠ డివిజన్ ప్రెసిడెంట్ కేశవ శ్రీను అభి రవి బాలు తదితరులు పాల్గొన్నారు. విషయం తెలుసుకున్న పట్టణ ఎస్ఐ సావిత్రి కాలేజీ దగ్గరికి వెళ్లి ఎస్ఎఫ్ఐ నాయకులతో మీకు ఏదైనా సమస్య ఉంటే ఫిర్యాదు చేయాలని ఇలా కాలేజీ ముందు ధర్నా చేయరాదని తెలియజేశారు.

## భారతదేశానికి మణిరత్నం మహాత్మా గాంధీ- స్వచ్ఛత హే సేవ కి స్పందన...

నక్కపల్లి, అక్టోబర్, 02, ప్రభాతవార్త



భారతదేశానికి మణి రత్నం లాంటి వారిని మహాత్మా గాంధీని కొనియాడారు. మహాత్మా గాంధీ 155 జయంతి సందర్భంగా మండల పరిషత్ అభివృద్ధి అధికారి దెందుకూరు సీతారామరాజు ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా మండల పరిషత్ కార్యాలయం వద్ద ఉన్న మహాత్ముడి విగ్రహానికి జడ్పిటిసి గోశల కాసులమ్మ, మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ ,అదనపు ఉపాధ్యక్షులు వెలగ ఈశ్వరరావు ,రాష్ట్ర వైఎస్ఆర్సిపి నేత వీసం రామకృష్ణ, టిడిపి మండల శాఖ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ లు కలసి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వీసం రామకృష్ణ కొప్పిశెట్టి వెంకటేష్, కొప్పిశెట్టి బుజ్జి తదితరులు మాట్లాడుతూ నేటి సమాజానికి మహాత్మా గాంధీ కన్న కలలు ఎంతో అవసరమని ఆయన మార్గదర్శక ఏ ఒక్కరు అయితే తీసుకుంటారో ఆ సమాజం శాంతి సమాధానంతో నింపబడి ఉంటాదని అన్నారు. అనంతరం మండల పరిషత్ కార్యాలయం జాతీయ రహదారి నుండి ఉప్మాకు వరకు ఉన్న రహదారి మార్గం లో ప్రజా ప్రతినిధులు అధికారులతో కలిసి శ్రమదానం నిర్వహించారు. రోడ్డు వైపుల ఉన్న చెత్త మొక్కలను తొలగించి క్లోరినేషన్ చేశారు. ప్రజలందరూ ఆరోగ్యం మహాభాగ్యం అని అది భావించి ఎక్కడికక్కడ చెత్త వేయకుండా సహకరించాలని గ్రామస్తులు కోరారు. అనంతరం పారిశుధ్య కార్మికులను ఈవో పీవీపీ రాజశేఖర్ ఆధ్వర్యంలో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఈవో పి ఆర్ డి సత్యనారాయణ, ఎంపిటిసి కో-ఆప్షన్ సభ్యులు లోడగల చంద్రరావు, ఆర్ ఐ కన్నబాబు, సీనియర్ అసిస్టెంట్ జ్యోతి, మూర్తి, టిడిపి నాయకులు మీగడ సత్యనారాయణ మూర్తి, వార్డు సభ్యులు గొడుగుల బంగార్రాజు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో ఆరు గ్రామాలలో ప్రత్యేక గ్రామసభలు

పాడేరు, అక్టోబర్, 02, ప్రభాతవార్త

పాడేరు మండలం వనజంగిలో జిల్లా కలెక్టర్ ఎస్ దినేష్ కుమార్ ఆధ్వర్యంలో ప్రత్యేక గ్రామ సభ జరిగింది. గౌందేలి గ్రామంలో సబ్ కలెక్టర్ సౌర్యమాన్ పటేల్ ఆధ్వర్యంలో ప్రత్యేక గ్రామ సభ బుధవారం నిర్వహించారు. గుత్తులవుట్టు గ్రామంలో డిఆర్డిఏ పిడి వి. మురళి ఆధ్వర్యంలో బడిమెల గ్రామంలో ఐ సి డి ఎస్ పి డి ఎన్. సూర్య లక్ష్మి ఆధ్వర్యంలో ప్రత్యేక గ్రామసభలు జరిగాయి. అదేవిధంగా హుకుంపేట మండలంలో జీకే మండ గ్రామంలో సంయుక్త కలెక్టర్ డాక్టర్ అభిషేక్ గౌడ్ ఆధ్వర్యంలో, మొట్టు జోరు గ్రామంలో డ్వామా పిడి శివయ్య ఆధ్వర్యంలో ప్రత్యేక గ్రామసభలు జరిగాయి.

## మహాత్మునికి నివాళులు అర్పించిన బుద్ధ



అనకాపల్లి, అక్టోబర్, 02, ప్రభాతవార్త

84 వ వార్డు గాంధీ బొమ్మ జంక్షన్ వద్ద ఉన్న గాంధీ విగ్రహం కి మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా మాజీ శాసనమండలి సభ్యులు బుద్ధ నాగ జగదీశ్వరరావు పూలమాల వేసి ఘనమైన నివాళులు అర్పించారు. భారతదేశ స్వతంత్ర పోరాటంలో మహాత్మా గాంధీ చేసిన పోరాటాలు నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని, సమాజంలో జరుగుచున్న అన్యాయమైన విషయాలపై అహింసా మార్గంలో సమస్యలు పరిష్కారానికి కృషి చేయాలని అప్పుడే మహాత్మునికి నిజమైన నివాళులర్పించినట్లు అవుతుందని నాగ జగదీష్ అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కరణం శ్రీనివాసరావు, కోట్ని రామకృష్ణ, కోట్ని రాంబాబు, కాండ్రేగుల సత్యనారాయణ, కోట్ని కొండలరావు, సరిసా ధర్మ, పొలిమేర భరణి, కర్రీ తాతాజీ, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

## ఉమ్మడివరంలో మహాత్మా గాంధీ జన్మదిన వేడుకలు

వి.ఆర్.పురం, అక్టోబర్, 02, ప్రభాతవార్త



మండలంలోని ఉమ్మడివరం గ్రామంలో బుధవారం జాతి పితామహుడు మహాత్మా గాంధీజీ 155.వ జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఎస్టి సేల్ రాష్ట్ర నాయకులు, సవలం రాజేంద్రప్రసాద్, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు బీరకా సూర్య ప్రకాష్ రావు లు గాంధీజీ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాలి అర్పించారు. ఈ సందర్భంగా వారు మహాత్మా గాంధీ దేశ స్వాతంత్రం కోసం చేసిన సేవలను వారు గుర్తు చేసుకుని, నెమరు వేసుకున్నారు.కార్యక్రమంలో టిడిపి నాయకులు, స్ధానిక యువకులు తదితరులు పాల్గొన్నారు.

# 4న విద్యుత్ అంతరాయం: ఈ ఈ అప్పారావు:

పాడేరు, అక్టోబర్, 02, ప్రభాతవార్త

ఈ నెల 4వ తేదీ శుక్రవారం ఉదయం 9 గంటలు నుండి మధ్యాహ్నం 2 గంటలు వరకు సబ్ స్టేషన్లో ఫీడర్ మరమ్మతులు నిమిత్తం పలు మండలాలలో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని పాడేరు విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎ వి యస్ ఎం అప్పారావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జి కె వీధి సబ్ స్టేషన్ లో 11 కేవీ జి కె వీధి మండల హెడ్ క్వార్టర్ ఫీడర్ పరిధి గ్రామాలు అయినా జి.కె వీధి, గూడెం,సాత వీధి, గుమ్మిరేగుల గ్రామాలలో విద్యుత్ అంతరాయం ఉంటుందని,. పెదబయలు సబ్ స్టేషన్ లో 11కేవీ రుడకోట ఫీడర్ పరిధి గ్రామాలు అయినా అడుగులపుట్టు,లక్ష్మి పేట, రుడకోట, బుసిపుట్టు గ్రామాలలో విద్యుత్ అంతరాయం ఉంటుందని కావున . వినియోగదారులు గమనించి సహకరించవలసిందిగా పాడేరు విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ అప్పారావు కోరారు.

## తుంపాడలో గ్రామ సభ, గాంధీ జయంతి వేడుకల్లో పాల్గొన్న ఏపీ పర్యాటక అభివృద్ధి శాఖ



కార్పొరేషన్ డైరెక్టర్ కిల్లు వెంకట రమేష్ నాయుడు:

పాడేరు, అక్టోబర్, 02, ప్రభాతవార్త

అల్లూరి జిల్లా పాడేరు మండలం తుంపాడ గ్రామంలో గిరిజన ప్రాంత ప్రజల గ్రామ దైవం శంకు దేవుడిని గ్రామ పెద్దలతో దర్శించుకొని గ్రామ సభను ప్రభించారు. జాతి పిత మహాత్మా గాంధీజీ జన్మ దినం సందర్భంగా ఆయనఫోటోకు పూల మాల వేసి,నమస్కరించుకున్న తరువాత గ్రామ సభ సమావేశం ఏర్పాటు చేసారు. ఏపీ పర్యాటక అభివృద్ధి శాఖ కార్పొరేషన్ డైరెక్టర్ కిల్లు వెంకట రమేష్ నాయుడు ముఖ్య అతిథిగా హాజరై డైరెక్టర్ కిల్లు వెంకట రమేష్ నాయుడు మాట్లాడుతూ గ్రామ సభకు హాజరైన గ్రామ పెద్దలకు అధికారులకు, నాయకులకు గాంధీ జయంతి శుభాకాంక్షలు తెలిపారు. భారత దేశానికి స్వాతంత్య్రం రావటానికి కృషి చేసిన గాంధీజీ యొక్క పోరాటాలను గుర్తు చేశారు. రాష్ట్రంలో 243 ఆర్టికల్ ద్వారా,73 సవరణ చేసి గ్రామ సభలు నిర్వహించ%% జరుగుతుందన్నారు. పంచాయతీరాజ్ వ్యవస్థలో గ్రామ సభలో కీలకమైనవిగా తెలిపారు. గ్రామ సభల ద్వారా పంచాయతీ అభివృద్ధి చెందుతుందని, 18 సం, నిండిన ప్రతి ఒక్కరు గ్రామ సభలకు హాజరవ్వలన్నారు. ఈ గ్రామ సభలు గ్రామాల్లో ఉన్న సమస్యలను చెప్పటానికి మంచి వేదిక గా ఉంటుందని పంచాయతీలో గల ప్రజలు వినియోగించుకోవాలని ఆయన సూచించారు. అలాగే పర్యాటక రంగంలో గిరిజన ప్రాంతంలో గిరిజనులకు దక్కేలాగా కృషి చేస్తానన్నారు. కూటమి ప్రభుత్వం ఇప్పటికే గ్రామ పంచాయతీలకు ఆర్థిక వనరులు సమకూరుస్తుందనీ , కూటమి ప్రభుత్వం రాష్ట్రాన్ని అభివృద్ధి చెందిస్తుందని, కూటమి ప్రభుత్వం ప్రజల పట్ల బాధ్యతతో పనిచేస్తుందని రమేష్ నాయుడు అన్నారు.

## హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఆధ్వర్యంలో ఘనంగా గాంధీ జయంతి

అరకులోయ, అక్టోబర్, 02 ప్రభాతవార్త



అరకులోయ లో బుధవారం హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఆధ్వర్యంలో జాతిపిత మహాత్మా గాంధీ జయంతి వేడుక ఘనంగా జరిగింది. గాంధీ జయంతి సందర్భంగా హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ రాష్ట్ర అధ్యక్షులు శ్యామ్ ప్రసాద్ తలపెట్టిన సేవా కార్యక్రమంలో భాగంగా అరకులోయలో అల్లూరిసీతారామరాజు జిల్లా హ్యూమన్ రైట్స్ సభ్యులు అయిన జె.కె.రత్నారాజు అధ్యక్షతన కమిటీ సభ్యులు పంచాది రాజేష్, యల్.బి.కళావతి, ద్రౌపతి, సెట్టినలక్ష్మి, రత్నప్రియ, పి.సరస్వతి, బురిడి లీలారాణి తదితరులు తో పాటు ఏరియా ఆసుపత్రి ఇంచార్జీ వైద్యాధికారి రాము, హెడ్ నర్సు స్వర్ణలత, ఆసుపత్రి సిబ్బంది, రోగులకు పళ్ళు, రొట్టెలు ను అందజేశారు. ఈ సందర్భంగా రత్నారాజు మాట్లాడుతూ అల్లూరిసీతారామరాజు జిల్లా హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ కమిటీ ఎప్పుడూ ప్రజలకు అందుబాటులో వుండి పనిచేస్తుందని, అవసరమైన సేవా కార్యక్రమాలు చేపడుతుందని తెలియజేశారు.

## మహాత్మా గాంధీజీ కన్న కలలను సహకారం చేద్దాం



వి.ఆర్.పురం, అక్టోబర్, 02, ప్రభాతవార్త

జాతిపిత మహాత్మా గాంధీజీ కన్న కలలను సాకారం చేద్దామని, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అండిమేలి లీలాకృష్ణ నాగేంద్రప్రసాద్ యువతకు పిలుపు నిచ్చారు. బుధవారం మండలంలోని మొద్దులగూడెం గ్రామంలో కాంగ్రెస్ నాయకులు మహాత్మా గాంధీజీ 155.వ జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. లీలాకృష్ణ నాగేంద్రప్రసాద్ గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళి అర్పించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి కుంజా రమేష్, ఆ పార్టీ మండల నాయకులు కదుపు సత్యనారాయణ,తెల్లం సాయిబాబు, కుంజ శ్యామల, కుంజా బుల్లెమ్మ తదితరులు పాల్గొన్నారు.

## సోవ్వా లో ఘనంగా గాంధీ జయంతి

పంచాయతీ సెక్రెటరీ సద్గుసు సన్మానించిన ప్రజాప్రతినిధులు

మాకవరపాలెం లో బదిలీపైవెళుతున్నకార్యదర్శి కి వీడుకోలు పలికిన ప్రజా ప్రతినిధులు, సిబ్బంది, ప్రజలు

ముంచంగిపుట్టు, డుంబ్రిగుడ రూరల్ అక్టోబర్, 02, ప్రభాతవార్త



మండలంలోని 18 పంచాయితీలు రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు గాంధీ జయంతి వేడుకలను సోమ, తదితర పంచాయతీ లో బుధవారం గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సోవ్వా పంచాయతీలో గ్రామసభ నిర్వహించి మహాత్మ గాంధీజీ చిత్రపటానికి పూలమాలవేసి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు సింహచలం, అశోక్ కుమార్, నరసింగరావు చిత్రపటానికి పూలమాల లేసి నివాళులర్పించారు. అనంతరం పంచాయతీ కార్యదర్శి వంతల సద్గు మైదాన ప్రాంతం మాకవరపాలెం మండలంలో బదిలీపై వెళ్తున్న సద్గును, ప్రజా ప్రతినిధులు, గ్రామ సచివాలయ ఉద్యోగులు, వాలంటీర్లు, దూసలతో సత్కరించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సచివాలయ ఉద్యోగులు సంజీవ్, రాములమ్మ, రత్నకుమారి, నందు, రవి, బలరాం, సంజిత, గోపాలకృష్ణ, ఇతరులు పాల్గొన్నారు.

## గాంధీ జయంతి సందర్భంగా.. స్వచ్ఛత హీ సేవా.. గ్రామాల పరిశుభ్రతే లక్ష్యంగా



గొలుగొండ అక్టోబర్, 02 ప్రభాతవార్త

జాతిపిత మహాత్మా గాంధీ జయంతి వేడుకలు సందర్భంగా స్వచ్ఛత హీ సేవ కార్యక్రమం మండల పరిషత్ లో నిర్వహించారు. ముందుగా మండల పరిషత్, తహశీల్దార్ తోపాటు అన్ని కార్యాలయాల్లో గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి స్మరించారు. అనంతరం మండల పరిషత్ ఆవరణ మొత్తం అపారశు ద్యాన్ని తొలగించే కార్యక్రమం ఎంపీపీ గజ్జలపు మణికుమారి, తహశీల్దార్ శ్రీనివాసరావు, ఈ ఓ పి ఆర్ డి జి రమణి తో పాటు కార్యదర్శులు, వీఆర్వోలు పాల్గొని స్వచ్ఛత హీ సేవ చేపట్టారు. మండల పరిషత్, తహశీల్దార్ కార్యాలయం ఆవరణ మొత్తం శుభ్రం చేశారు. అలాగే దారమఠం అలయానికి వెళ్లే రోడ్డు మొత్తం గొలుగొండ వద్ద డోజర్ తో శుభ్రం చేయించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గాంధీ గారి కలలు స్వచ్ఛ గ్రామాలు పరిశుభ్రంగా ఉంచడమే ఈ యొక్క కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని అన్నారు. అన్ని గ్రామ పంచాయతీల్లో స్వచ్ఛత హీ సేవా ద్వారా గ్రామాలను పరిశుభ్రంగా ఉంచాలన్నారు. కార్యక్రమంలో ఆర్ ఐ లు నాగరాజు కొండబాబు తో పాటు ఐ కె పి ఏపీఎం మంగ రఘురాం టీవీ రమణ సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీలో గాంధీజీ జయంతి వేడుకలు

గొలుగొండ అక్టోబర్, 02 ప్రభాతవార్త



మహాత్ముడు అలలుగన్న గ్రామ స్వరాజ్యం సిద్ధించేలా ప్రతి గ్రామపంచాయతీలో గాంధీజీ జయంతి వేడుకలు నిర్వహించి స్వచ్ఛత హీ సేవ కార్యక్రమాలు చేపట్టారు. పాత మల్లంపేటలో సర్పంచ్ మామిడి ఆదిలక్ష్మి ఆధ్వర్యంలో గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పంచాయతీ కార్యాలయం ఆవరణలో మొక్కలు నాటారు. ఏ ఎల్ పురం లో సర్పంచ్ లోచుల సుజాత ఆధ్వర్యంలో జయంతి వేడుకలు నిర్వహించి పలు కార్యక్రమాలు చేపట్టారు. పుత్తడిగైరంపేటలో సర్పంచ్ పత్తి రమణ ఆధ్వర్యంలో గాంధీజీ జయంతి వేడుకలు నిర్వహించి పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించారు. అన్ని గ్రామాల్లో కూడా గాంధీజీ జయంతి వేడుకలు నిర్వహించి స్వచ్ఛత హీ సేవ కార్యక్రమాలు చేపట్టారు. కార్యక్రమంలో కార్యదర్శులు రమణమ్మ, శ్రీనివాసు, కృష్ణ తోపాటు సచివాలయాల సిబ్బంది స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## నగదు జమాకాని వరద బాధితులు ఆధార్ లింకు చేయించుకోండి



- తహసీల్దార్ సుబ్బారావు

వి.ఆర్.పురం, అక్టోబర్, 02, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం వరద బాధితులకు చెల్లించిన నష్టపరిహారం నగదు, తమ ఖాతాల్లో జమకాని వరద బాధితులు, బ్యాంకు పాసు పుస్తకం ఖాతాకు ఆధార్ నెంబర్ లింకు చేయించుకోవాలనిని తహసీల్దార్ సుబ్బారావు వరద బాధితులకు సూచించారు. మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన వరద బాధితులు బుధవారం ప్రభుత్వం అందించే నష్టపరిహారం నగదు, తమ ఖాతాల్లో జమ కాలేదని, తాసీల్దార్ కార్యాలయాన్ని ఆశ్రయించారు. దీని పై స్పందించిన తహసీల్దార్ సుబ్బారావు, బ్యాంకు ఖాతాకు ఆధార్ లింక్ చేయించుకోకపోవటంతే, నగదు తమ ఖాతాల్లో జమ అయ్యే అవకాశం ఉండదన్నారు. అటువంటి వారందరు తక్షణమే బ్యాంకులకు వెళ్ళి, ఆధార్ నెంబర్ లింక్ చేయించుకోవాలని చెప్పారు. బ్యాంక్ పాసు పుస్తకానికి ఆధార్ లింకు చేయించుకున్న వెంటనే నగదు తమ ఖాతాల్లో పడతాయని, ఇప్పటి వరకు నగదు జమా కానివారు ఆందోళన చెందనవసరం లేదని తహసీల్దార్ స్పష్టం చేశారు.

## మద్యం షాపులకు దరఖాస్తులకు ఈనెల 9 చివరి తేదీ.

చింతూరు, అక్టోబర్, 02 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ మద్యం షాపుల టెండర్లకు నోటిఫికేషన్ జారీ చేసింది. ఈ నేపథ్యంలోనే చింతూరు ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని మద్యం షాపులకు దరఖాస్తు చేసుకునే వాళ్ళు చింతూరు ఎక్సైజ్ స్టేషన్ వద్ద, లేదా ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవచ్చని చింతూరు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ సిఐ ఇంద్రజిత్ ఒక ప్రకటనలో కోరారు.చేసుకునే వాళ్ళు శాఖ నూతన మద్యం విధానం 2024 -26 ప్రకటించిన నేపథ్యంలో చింతూరు ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో గల అన్ని ప్రాంతాల మద్యం దుకాణాల ఎంపిక ప్రక్రియకు దరఖాస్తులను అక్టోబర్ 1 నుండి 9వ తారీకు సాయంత్రం వరకు దరఖాస్తులను స్వీకరించనున్నారు. దరఖాస్తు చేసుకొని వారు ఆన్లైన్ పద్ధతిలో యు ఆర్ ఎల్ https://hpfsproject.com నందు ఎంటర్ అయ్యి వారి యొక్క మొబైల్ నెంబర్ ద్వారా ఎన్రోల్మెంట్ చేసుకొని,వారి మొబైల్ నెంబర్ యూజర్ ఐడి గా మారుతుందని,. పాస్వర్డ్ ను స్వయంగా నచ్చినది పెట్టుకొని సంబంధిత గెజిట్ నెంబర్ గల దుకాణమునకు అప్లికేషన్ వివరములను పూరించి అప్లికేషన్ ఫీజు రెండు లక్షలు రూపాయలను బ్యాంకు చలానా, నెట్ బ్యాంకింగ్, డెబిట్ కార్డ్, డిడి రూపంలో చెల్లించాలని,ఒకవేళ డిడి తీవారు in favour of డిస్ట్రిక్ట్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఆఫీసర్ పాడేరు అల్లూరి సీతారామరాజు జిల్లా పేరు మీద తీయాలని, ST ప్రాంతంలో దరఖాస్తు చేయువారు కుల ధృవీకరణ పత్రం, నివాస ధ్రువీకరణ పత్రం, ఏదైనా గుర్తింపు కార్డు, రెండు పాస్పోర్ట్ సైజు ఫోటోలతో అప్లికేషన్ వేయవలెను. దరఖాస్తుదారులు అందరూ ది 11.10.2024 వ తేదీ ఉదయం 8.00 గంటలకు జరుగు లాటరీ ప్రక్రియలో పాల్గొనుటకు, VR ఫంక్షన్ హాల్, SP ఆఫీస్ దగ్గర, పాడేరు, విశాఖపట్నం రోడ్డు వద్ద ఎంట్రీ పాసులతో హాజరు కాగలరు. దరఖాస్తుదారులకు ఏదైనా సమాచారం కావాల్సిన ఎడల చింతూరు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ సంప్రదించాలని సిఐ ఒక ప్రకటనలో కోరారు

## మాకు న్యాయం చేయకపోతే జెన్ కొ ఆఫీసు ముందు ధర్నాకు సిద్ధం !!



మోతూగూడెం,అక్టోబర్, 02, ప్రభాతవార్త

సీలేరు కాంప్లెక్స్ ఏపి జెన్ కో మోతుగూడెం జలవిద్యుత్ కేంద్రపరిదిలో ఆదివాసి తెగలకు చెందిన ఒరియా వాసులు మైన తమకు అన్యాయం చేస్తూ ఏపి జెన్ కొ ద్వంద్వవైఖరి అవలంబిస్తు మాకు అన్యాయం చేస్తుందని పోరుబాయి ఇంతులూరు వాగు ఒడియాక్యాంప్ యం.సి.డి క్యాంప్ నకు చెందిన పలువురు బుధవారం నాడు పత్రికముఖంగా తెలియచేసారు.ఇందుకు సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి!కాంట్రాక్ట్ కార్మికులుగా సుమారు 5 సంవత్సరాల పాటు అనగా 2010 నుండి 2015 వరకు (సమతా ఎస్టి లేబర్ కాంట్రాక్ట్) మిస్ట్ వల్ ఎయిడెడ్ కోపరేటివ్ సోసైటి గ్రూప్ పేరుమీదా పోరుబాయి కెనాల్ పై పదిమందికి పైగా జంగిల్ క్లిరెన్స్ తదితర మెయింటెనన్స్ పనులను నిర్వహించినట్లు వంతల ప్రసాదు తెలిపారు. అయితే ఇటివలే 5 గురుకి కాంట్రాక్ట్ కార్మికులు గా తీసుకునుటకు సంస్థ ఆమోదం తెలిపినట్లు వీరు వాపోతున్నారు. ఎలాంటి సినియారిటి లేనివారికి కేవలం సంవత్సర కాలం కూడా పనిచేయని వారిని రాజకియ నాయకుల అండదండలు ఒత్తుడులతో డబ్బులకు లొబడి జెన్ కొ సంస్థలో ఇతర వ్యక్తులను జాయన్ చేసుకుని మాకు అన్యాయం చేసారని అధికారులను అడిగి తే మి పని మీరు చూసుకొండి అని ఏపి జెన్కొ అదికారులు సమాధానం చెప్పినట్లు వాపోయారు.! సమతా గ్రూప్లొ 5 సంవత్సరాల పాటు (ఈ పి.ఎఫ్) నెంబరు కల్గి ఉన్న మమ్మల్ని కూడా కాంట్రాక్ట్ లేబర్ గా గుర్తించి మాకు జీవన ఉపాది కల్పించాలని కోరారు. గత 9 సంవత్సరాలుగా మోతుగూడెం చీఫ్ ఇంజనీర్లకు కు పలుదపాలుగా వినతి పత్రాలు అందించామన్నరు.అనేక ధపాలుగా మొరపెట్టుకుని వేడుకుంటన్నా జేన్ కొ యాజమాన్యం దృష్టి లొ పెట్టి నాయ్యం చేస్తామని అంటున్నారే తప్పా! నేటికి 9 సంవత్సరాలు కావస్తున్న మాకు న్యాయం చెయ్యడం లేదని వాపోయారు. మాకు న్యాయం జరిగే వరకు అసరమైతే చీఫ్ ఇంజనిర్ కార్యలయం ముందు ధర్నా చేయటానికి సిద్దంగా ఉన్నమని వి.ప్రసాదు కోరా జగబందు కిలొ కృపా కొసల గురుబందు డొంగ్రి.రవి కొర్రాభీమా సొగ్రియా రాము కసల సరస్వతి కిల్లొ విష్ణు వంతల.సోమనాద్ తెలిపారు.

## మహాత్మా గాంధికిమాజీ మంత్రి మంత్రికిడారి శ్రావణ్ కుమార్ ఘన నివాళి:

చెత్త పన్ను విధానం రద్దుపై హర్షం: మాజీ మంత్రికిడారి శ్రావణ్ కుమార్:

అనంతగిరి, అక్టోబర్, 02, ప్రభాతవార్త



అల్లూరి జిల్లా అనంతగిరి మండలం కొత్తూరు గ్రామంలో మాజీ మంత్రి అరకు పార్లమెంట్ అధ్యక్షులు కిడారి శ్రావణ్ కుమార్ జాతి పిత మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా గాంధీ చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం మాజీ మంత్రి అరకు పార్లమెంట్ అధ్యక్షులు కిడారి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ సత్యం, అహింస ఆయుధాలుగా భారత దేశపు స్వేచ్ఛా స్వాతంత్ర్య సమరాన్ని ముందుండి నడిపిన జాతిపిత గాంధీజీ జయంతి సందర్భంగా నివాళులర్పిస్తున్నాను. స్వరాజ్యం సాధించిన బాపూజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం సాకారం చేయడమే మన కర్తవ్యం కావాలి. సమాజ హితమే అభిమతంగా తన జీవితాన్నే త్యాగం చేసిన మహాత్ముడు నడిచిన మార్గం మనకు స్ఫూర్తి అని అన్నారు. గాంధీ జయంతి రోజున గత ప్రభుత్వం చేపట్టిన చెత్త పన్ను విధానం నీ రద్దు చేస్తున్నట్టు తెలుగు దేశం పార్టీ అధినేత రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు ప్రజలకు ఇచ్చిన మరో హామీ శుభసూచకం అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి అరకు పార్లమెంట్ అధ్యక్షులు కిడారి శ్రావణ్ కుమార్ తో పాటు మండల అధ్యక్షులు ఆంటీపర్తి బుజ్జి బాబు, మండల ప్రధాన కార్యదర్శి ఆనందరావు, మాజీ జడ్పీటీసీ సాగర సుబ్బారావు, హుకుంపేట మండల జనసేనా అధ్యక్షుడు కోటేశ్వరరావు పడాల్ కొత్తూరు సర్పంచ్ సీతయ్య వైస్ సర్పంచ్ నరేంద్ర పార్లమెంట్ కార్యదర్శి సుందరారావు క్లస్టర్ ఇంచార్జీ జోగులు యూనిట్ ఇంచార్జీ లు లక్ష్మణ్, హరి టీడీపీ నాయకులు వీరమల్ల శివ, అప్పలస్వామి, తిరుపతి సన్నీ బాబు గన్నారావు నాగేశ్వరావు మహేష్ రవి దేముడు భీమ రాజు జగన్ శ్యామ్ సునీత లక్ష్మి రవీంద్ర ప్రసాద్ శాంతి రాజ్ తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా మహాత్మా గాంధీ జయంతి వేడుకలు



కశింకోట అక్టోబర్, 02, ప్రభాతవార్త

జాతిపిత మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా మేజర్ పంచాయతీ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శి నల్లానా రమేష్ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా మాత్మ గాంధీ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వివి రవికుమార్, తాహసిల్దార్ అడబాల శ్రీనివాసరావు, సర్పంచ్ మంత్రి జయరజని గాంధీ మహాత్ముని విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం స్వచ్ఛతాహి కార్యక్రమంలో భాగంగా ఎనర్జీ ఎస్ సిబ్బందితో కలిసి స్థానిక సిల్వర్సిటి వారి వీధిలో రోడ్లను శుభ్రం చేశారు. అనంతరం మానవహారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో ఎనర్జీఎస్ ఏపీవో శ్రీనివాస్, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వ పరిశ్రమలు పరిరక్షించాలి.. ,రాష్ట్రాన్ని కేంద్ర ప్రభుత్వం ఆదుకోవాలి

సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి మాకిరెడ్డి రామునాయుడు డిమాండ్

గొలుగొండ అక్టోబర్, 02 ప్రభాతవార్త



గాంధీ జయంతి సందర్భంగా నల్ల బ్యాడ్జీలతో మండల పరిషత్ ఆవరణలో ఉన్న గాంధీజీ విగ్రహానికి పూలమాల వేసి జోహార్లు అర్పించి నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి మాకిరెడ్డి రామునాయుడు మాట్లాడుతూ స్వతంత్రసమరయోధులు గాంధీ జయంతి సందర్భంగా విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ ఆపాలి, లేబర్ బిల్లు కోడ్ రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్ రైతాంగాన్ని కాపాడి గత ప్రభుత్వం కన్నా ఈ ప్రభుత్వం మెరుగైన ప్రభుత్వంగా ప్రజల దగ్గర అనిపించుకోవాలన్నారు. పెరిగిన నిత్యవసర వస్తువు ధరలు నియంత్రించాలని కోరారు. ప్రస్తుతం కురుస్తున్నటువంటి భారీ వర్షాలు కారణంగా నష్టపోయిన రైతులకు నష్టపరిహారం. కేంద్ర .రాష్ట్ర ప్రభుత్వాలు అందించాలన్నారు. పేద ప్రజలను ఆదుకోవాలని అర్హులైన వారికి రేషన్ కార్డులు మంజూరు చేయాలని, అలాగే 14 రకాల నిత్యవసర వస్తువులు. నాణ్యమైన సరుకులను రేషన్ షాపుల ద్వారా అందజేయాలన్నారు. నిరుపేదలు ఇల్లు కట్టుకోవడానికి చాలా ఇబ్బంది పడుతున్నారు. భవన నిర్మాణ కార్మికులంతా రోజు కూలి లేని పరిస్థితి. తక్షణమే ఇసుక విడుదల చేయాలి.... గత ప్రభుత్వం ఇసుక లేకుండా చేసి కార్మికులు చాలా ఇబ్బంది పెట్టింది ఆత్మహత్యలు చేసుకున్నారు ప్రస్తుత ప్రభుత్వం పునరాలసిచేయాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి మేకా భాస్కరరావు జి.రాధాకృష్ణ గిరిజన సమాఖ్య నాయకులు కూడాదొరబాబు బాబులు ,సత్యనారాయణ, రాంబాబు, సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు

## కోయత్తోర్ బాట- సమత సంస్థ ల ఆధ్వర్యం లో కోయబాల సాహిత్య కార్యశాల

చింతూరు, అక్టోబర్, 02 ప్రభాతవార్త

చింతూరు మండలంలోని రామన్న పాలెం ..కోయత్తోర్ బాట ప్రాంగణంలో కోయబాల సాహిత్య కార్యశాల నిర్వహిస్తామని నిర్వాహకులు యాదయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ప్రపంచ వ్యాప్తంగా ఎన్నో బాష లు కనుమరగు అవుతూ వస్తున్నాయి. ఆదివాసీ బాష లు మరీ అంతరించే దశకు చేసుకుంటున్నాయి. గత ఇరవై ఏళ్లుగా కోయ భాషలో బాల సాహిత్యం అభివృద్ధికి" కోయత్తర్ బాట విశేష కృషి చేస్తున్నదని . ఇందులో బాగంగా కోయత్తోర్ బాట మరియు సమత ఆధ్వర్యంలో "కోయ భాషలో బాల సాహిత్యం, పూర్వ ప్రాథమిక సాహిత్య సృజన పై 5 రోజుల కార్య శాల ఈనెల 5 నుండి 9 వరకు నిర్వహిస్తామని తెలిపారు. అల్లూరి సీతారామరాజు జిల్లా చింతూరు మండలం రామన్నపాలెం గ్రామంలోని కోయత్తోర్ బాట క్యాంపస్ లో నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్య శాలలో పాల్గొని సాహిత్యంలో తమ సృజనాత్మక పెంపొందించుకోవాలనీ, ఉత్సాహం గల యువతీ యువకులు , ఈ కార్యశాల లో కోయత్తోర్ బాట పూర్వ విద్యార్థులూ, ఉపాధ్యాయులూ, వివిధ స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులూ , కోయ సాహిత్య అభిమానులూ,పాల్గొనవలసినదిగా కోయబాల సాహిత్య కార్యశాల సమన్వయకర్తలు.జి.యాదయ్య,కె.పాండు దుమ్మిరి భీమమ్మ,జల్లి మల్లయ్య, మడివి వీరయ్య, తెల్లం క్రిష్ణ, మోసం సత్యనారాయణ తదితరులు ఒక సంయుక్త ప్రకటనలో కోరారు.

## వన్యప్రాణుల సంరక్షణ వారోత్సవాల ర్యాలీ

రాజవొమ్మంగి అక్టోబర్, 02, ప్రభాతవార్త



బుధవారం రాజవొమ్మంగి రేంజర్ కార్యాలయంలో వన్య ప్రాణుల సంరక్షణ వారోత్సవ ర్యాలీని చేశారు. ముందుగా గాంధీ జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. గాంధీజీ చిత్రపటానికి అటవీశాఖాధికారి అబ్బాయిదొర పూలమాలను వేసి నివాళులు అర్పించారు. అనంతరం అడవీ సంరక్షణ వారోత్సవాల ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో అడవిని అటవీ జంతువులను కాపాడు కుందాం, మన భావితరాలకు చక్కటి పర్యావరణాన్ని అందిద్దాం అంటూ కార్యాలయం నుండి గాంధీ బొమ్మ సెంటర్ మీదుగా అల్లూరి జంక్షన్ వరకూ ర్యాలీ సాగింది. ఈకార్యక్రమంలో అటవీశాఖాధికారి మడకం అబ్బాయిదొర, సెక్షన్ ఆఫీసర్స్ సుబ్బయ్యమ్మ, రాము, బీట్ ఆఫీసర్స్ నరేష్ బాబు, అప్పారావు, నాగేశ్వరరావు, ఆనంద్ బాబు, లక్ష్మి, సూర్య ప్రసాద్, రైటర్ మధు, రాజేష్, అసిస్టెంట్ బీట్ ఆఫీసర్స్, బేస్ క్యాంప్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఉర్లాకులపాడు గ్రామంవద్ద రోడ్డుపై పడ్డ చెట్టు...



రాజవొమ్మంగి అక్టోబర్, 02, ప్రభాతవార్త

బుధవారం ఉదయం ఉర్లాకులపాడు గ్రామ సమీపంలో ఆర్.అండ్.బి.రోడ్డు పై చెట్టు పడటంతో ఏలేశ్వరం.. నర్సీపట్నం మధ్య రాకపోకలు గంట పాటు స్తంభించాయి. స్థానికులు చెట్టును తొలగించడంతో కాకినాడ, అల్లూరిజిల్లా, అనకాపల్లి జిల్లాలు మధ్య రాకపోకలు ప్రారంభమైనాయి.

## నేడు అన్న క్యాంటీన్ ప్రారంభోత్సవం...

ఎలమంచిలి, అక్టోబర్, 02, ప్రభాతవార్త



పట్టణంలోనే మెయిన్ రోడ్ కొమ్ బాయి గుండం పార్కు వద్ద అన్న క్యాంటీన్ ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ ప్రారంభించనున్నారు కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అన్న గంటలను తిరిగి ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు ఈ హామీల్లో భాగంగా నేడు ఎలమంచిలి పట్టణ పరిసర ప్రాంత ప్రజలకు అందుబాటులోకి అన్న క్యాంటీన్ రానున్నది. ఈ క్యాంటీన్ వల్ల పేద ప్రజలకు ఐదు రూపాయలకే రుచికరమైన భోజనం అందుబాటులోకి రానున్నది.

తెలుగు తమ్ముళ్లు అలక , కొందరు తెలుగు తమ్ముళ్లు నిరాశ...

ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రారంభించనున్న అన్న క్యాంటీన్ శిలాఫలకంపై తమ అధినేత పేర్లు లేకపోవడంతో నిరాశకు లోనైనట్లు కనిపిస్తున్నారు దీనిపై గత కొద్ది రోజులుగా మున్సిపల్ అధికారులు దృష్టికి తీసుకెళ్లిన ప్రయోజనం లేకపోవడంతో తీవ్ర నిరాశలో తెలుగు తమ్ముళ్లు.,

## స్వచ్ఛతహే సేవా కార్యక్రమ ర్యాలీ



రాజవొమ్మంగి అక్టోబర్, 02, ప్రభాతవార్త

బడనాంపల్లి గ్రామంలో స్వచ్ఛతహే సేవా కార్యక్రమ ర్యాలీ సర్పంచ్ గొల్లపూడి లక్ష్మీ దుర్గ అధ్యక్షతన జరిగింది. ఎంపీడీఓ లోకుల యాదగిరేశ్వరరావు పర్యవేక్షణలో ప్రజాప్రతినిధులు, సచివాలయ ఉద్యోగులు, ప్రజలతో కలిసి జరిగిన ర్యాలీ లో గ్రామాల్లో చెత్త వేయవద్దు..చెత్త చేయవద్దంటూ నినాదాలు చేశారు. ముందుగా జరిగిన గాంధీ జయంతి కార్యక్రమంలో సర్పంచ్ గొల్లపూడి లక్ష్మీ దుర్గ, ఎంపీడీఓ యాదగిరేశ్వరరావు, ప్రజాప్రతినిధులు గాంధీజీ చిత్రపటానికి పూలమాలలను వేసి నివాళులను అర్పించారు. ఉపాధిహామీ పథక గ్రామసభ సర్పంచ్ లక్ష్మీ దుర్గ అధ్యక్షతన నిర్వహించారు. ఈసందర్భంగా ఎంపీడీఓ. యాదగిరేశ్వరరావు మాట్లాడుతూ ఉపాధిహామీ లో కావాల్సిన పనులు పై అర్జీలను ఇవ్వాలన్నారు. ప్రభుత్వ పథకంలో ఇళ్ళు కావాల్సిన వారు కూడా అర్జీ చేసుకోవచ్చునని తెలిపారు. ఈకార్యక్రమంలో ఎంపీడీవో యాదగిరేశ్వరరావు, సర్పంచ్ గొల్లపూడి లక్ష్మీదుర్గ, వైస్ సర్పంచ్ యర్రంశెట్టి సుబ్రమణ్యం, వార్డ్ మెంబర్ దొడ్డంరెడ్డి చిన్నతల్లి, స్కూల్ చైర్మన్ ఉల్లి బాబురావు, జి.సి.సి. సేల్స్ఉమెన్ సంకురు సుభాషిణి, ఉపాధి హామీ టి. ఎ తులసి తేజస్విని, ఫీల్డ్ అసిస్టెంట్ లింగన్నపడాల్, పంచాయతీ సెక్రటరీ ఎ.కోటేశ్వరరావు, సచివాలయ ఉద్యోగులు రవికుమార్, కుశరాజు, . ఏసుబాబు, , అమరేష్, శివకుమార్, ఎ.ఎన్.యం బాలమ్మ, రైతులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## గిరిజనులకు దోమ తెరలు పంపిణీ

పాడేరు, అక్టోబర్, 02, ప్రభాతవార్త



జాతీపిత మహాత్మాగాంధీ మరియు లాల్ బహదూర్ శాస్త్రి జయంతిని పురస్కరించుకొని అల్లూరి జిల్లా కలెక్టర్ గిరిజన ప్రాంతంలో మలేరియా వ్యాప్తిని అరికట్టేందుకు తగు చర్యలుగా ప్రత్యేక చొరవతో టొయోటాస్ రేర్ ఎర్త్ స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ కార్పొరేట్ సహకారంతో సుమారు 7 లక్షల రూపాయలు వెచ్చించి సమకూర్చిన 20 వేల దోమతెరలను గిరిజన గ్రామ ప్రజలకు బుధవారం అందజేశారు. ముందస్తుగా ఇటీవల అధికంగా నమోదైన మలేరియా కేసులు గల గ్రామాలకు దోమతెరలను ఉచితంగా పంపిణి చేయడం జరుగుచున్నదనియూ మినుములూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని చింతగున్నాలు, వరంకుర, చీడిపాలెం మూడు పి.వి.టి.జి గ్రామాల ప్రజలకు ఉచితంగా దోమతెరలను పంపిణీ చేసినట్లు అల్లూరి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. జమాల్ భాషా తెలిపారు. దోమతెరలను ఎండలో ఆరబెట్ట రాదన్నారు. గ్రామంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించి అనారోగ్యతో బాధపడుతున్న రోగులకు చికిత్సలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేసారు. ఈ కార్యాక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. సి జమాల్ భాషా, ఆరోగ్య విస్తరణ అధికారి గుల్లేలి సింహాద్రి, ఆరోగ్య పర్యవేక్షకులు యల్.వి. వరలక్ష్మి పాత్రో, కె ఝాన్సీ ఆరోగ్య సిబ్బంది బి.ఎలీషా రావు, యస్ నాగరాజు, కె లక్ష్మణ రావు, కె భీమన్న దొర, కె.వి.వి.ఆర్.కె మూర్తి, వి స్వర్ణలత, కె నాగరాజు, జె. వెంకట చలం, వి శంఖర్ రావు, యస్.పి పడాల్, వై వెంకట రమణ మరియు ఆశా కార్యకర్తలు అధిక సంఖ్యలో గ్రామ ప్రజను పాల్గున్నారు.

## మానవ సేవయే మాధవ సేవ..!

బలభద్రం అడవిబిడ్డలకు 'దుమంతి' అన్నదానం



కొయ్యూరు, అక్టోబర్, 02, ప్రభాతవార్త

'మానవసేవయే మాధవ సేవ ' అని ఆ దాత, సమాజ సేవకుడు కొయ్యూరు వాసి దుమంతి సత్యనారాయణ మరోసారి నిరూపించారు. గత ఐదేళ్ల గా పేద గిరిజనులకు అన్నదానం, విద్యాదానం వంటి వివిధ రూపాలలో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న దుమంత సత్యనారాయణ తాజాగా బుధవారం "మహాత్మా గాంధీ జయంతి " పురస్కరించుకొని మండలంలోని మర్రివాడ గ్రామ పంచాయతీ, 'బలభద్రం ' గ్రామంలో సుమారు 100మంది అతినిరుపేద ఆదివాసీ గిరిజనులకు అయన తన సొంత నిధులతో 'అన్నదాన ' కార్యక్రమం ఏర్పాటు చేసారు. ప్రతి ఆయనే స్వయంగా అన్నం వడ్డించారు. ఇదేకాక ఇప్పటికే ఈ గ్రామంలో విద్య కోసం బుక్స్, పెన్నులు, ఇతర విద్యా పరమైన వస్తువులు తన సొంత నిధులతో అందిస్తూ ఆదుకున్నారు. ఎప్పుడూ ఏదో రూపంలో, ఏదోచోట సేవా కార్యక్రమాలు నిర్వహించే దుమంతి సత్యనారాయణ సేవా తత్పరతను స్థానికులు కొనియాడుతున్నారు. ఈ కార్యక్రమం లో దుమంతి రామకృష్ణ, పొగడాల అరవింద్, ఓంకార్, ప్రమోద్ వాల్మీకి, పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

## నూతన మద్యం విధానంలో షాపులు కేటాయింపుకు... దరఖాస్తుల ఆహ్వానం

గొలుగొండ అక్టోబర్, 02 ప్రభాతవార్త



ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన మద్యం విధానంలో మండలాల వారీగా షాపులు కేటాయింపుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు గొలుగొండ ఎక్సైజ్ శాఖ ఎస్సై రహీం తెలిపారు. ఈనెల ఒకటో తేదీ నుండి తొమ్మిదో తేదీ వరకు దరఖాస్తులను గొలుగొండ కేంద్రంగా ఏర్పాటుచేసిన ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ కార్యాలయంలో అందజేయవచ్చు అన్నారు. గొలుగొండ తో పాటు నాతవరం మండలం లో ఏర్పాటు చేసే మద్యం షాపులకు గొలుగొండ కార్యాలయంలోనే దరఖాస్తు తో పాటు ప్రభుత్వం నిర్ణయించిన డిడిని అందజేయాలన్నారు గొలుగొండ మండలం లో నాలుగు,నాతవరం మండలంలో నాలుగు షాపులు కేటాయించారని ఎస్ ఐ అన్నారు. దరఖాస్తులను తొమ్మిదో తేదీ వరకు ఉదయం పది గంటల నుండి సాయంత్రం ఐదు గంటల మధ్య స్వీకరిస్తామన్నారు. ఈనెల 11వ తేదీన అనకాపల్లిలో లాటరీ పద్ధతిలో కేటాయింపు జరుగుతుందన్నారు.

## గాంధీజీ అహింసా పోరాటం భావితరాలకు స్ఫూర్తి..



రాజవొమ్మంగి అక్టోబర్, 02, ప్రభాతవార్త

స్వాతంత్ర్య పోరాటంలో మహాత్మాగాంధీ చేసిన అహింసా పోరాటం భావితరాలకు స్ఫూర్తి అని రాజవొమ్మంగి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి.వి.గోపాలకృష్ణ అన్నారు. గాంధీజయంతి సందర్భంగా బుధవారం రాజవొమ్మంగి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు డి.వి గోపాల కృష్ణ ,పాఠశాల చైర్మన్ మరిచర్ల శ్రీనివాస్ గాంధీజీ చిత్రపటానికి పూలమాలలను వేశారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ శ్రీనివాస్ మాట్లాడుతూ మహాత్మ గాంధీ చేసిన పోరాటాలు, ఆయన ఆచరించిన పద్ధతులు, ఉప్పు సత్యగ్రహం, వంటి కార్యక్రమాలు చిరస్మరణీయమని అన్నారు. భారత దేశాన్ని ఆంగ్లేయుల పరిపాలన నుండి విముక్తిని కలిగే వరకూ పోరాటం చేశారన్నారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు నానాజీ , పాల్ బాబు, పోసిబాబు రాజమ్మ, చప్పా సత్యన్నారాయణ మూర్తి , నాగరాజు ఆశాప్రిస్కిల్లా పాల్గొన్నారు.

## రాష్ట్ర కల్చరల్ ఫెస్ట్కు కొయ్యూరు ఏకలవ్య విద్యార్థులు

కొయ్యూరు, అక్టోబర్, 02, ప్రభాతవార్త



అరకులోయలోని ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలలో ఈనెల 3వ తేదీన జరిగే రాష్ట్ర స్థాయి మోడల్ ఏకలవ్య రెసిడెన్సియల్ స్కూల్ 5వ కల్చరల్ ఫెస్ట్ 2024-25 కార్యక్రమానికి కొయ్యూరు ఏకలవ్య మోడల్ స్కూల్ విద్యార్థులు పాల్గొననున్నారు. ఈమేరకు చింతపల్లి వైటీసీలో నడుస్తున్న కొయ్యూరు ఏకలవ్య మోడల్ రెషిడెన్సియల్ పాఠశాల నుంచి పలువురు విద్యార్థులు బుధవారం బయలుదేరి వెళ్లారు. పాఠశాల నుంచి 16 మంది బాలికలు, 12 మంది బాలురు మొత్తం 28 మంది విద్యార్థిని విద్యార్థులు బయలుదేరి వెళ్లారని పాఠశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సతీష్ కుమార్ తెలిపారు. విద్యార్థుల కోసం బస్సు సౌకర్యం ఏర్పాటు చేశామని చెప్పారు. విద్యార్థుల పర్యవేక్షణకు శ్యామ్ కుమార్, తమ్మారావు, కొండతల్లి ముగ్గురు ఉపాధ్యాయులు ఉంటారని ఆయన వివరించారు.

## నాలుగు లీటర్ల నాటు సారా పట్టివేత

కశింకోట అక్టోబర్, 02, ప్రభాతవార్త

మండలంలోని పేరంటాలపాలెం గ్రామంలో ఎస్సై మనోజ్ కుమార్ తెలిపారు. అదే గ్రామానికి చెందిన పువ్వల సీతారామ అనే వ్యక్తి నాటు సారా గ్రామంలో విక్రయిస్తున్నట్లు సమాచారం అందంతో అతనిని పట్టుకున్నట్లు ఎస్సై మనోజ్ కుమార్ తెలిపారు. అతని నుండి నాలుగు లీటర్ల నాటు సారా స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. సీతారామను అరెస్ట్ చేసినట్లు తెలిపారు

## పోలవరం ప్రాజెక్ట్ ముంపులో సున్నంవారిగూడెం గ్రామాన్ని చేర్చాలి

వి.ఆర్.పురం, అక్టోబర్, 02, ప్రభాతవార్త



పోలవరం ప్రాజెక్టు ముంపు జాబితాలో సున్నంవారిగూడెం గ్రామాన్ని చేర్చాలని, సిపిఎం మండల కార్యదర్శి సోయం చిన్న బాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం సున్నంవారిగూడెం గ్రామంలో పూనెం ప్రదీప్ కుమార్ అధ్యక్షతన సిపిఎం శాఖ మహాసభ జరిగింది. మహాసభలో గత మూడేళ్లుగా పార్టీ నిర్వహించిన కార్యక్రమాలను ప్రస్తావించి, భవిష్యత్ కార్యాచరణను రూపొందించారు. ఈ సందర్భంగా చిన్నబాబు మాట్లాడుతూ, గడిచిన 5 నెలలుగా త్రీ ఫేస్ కరెంటు సరఫరా లేక చిన్నమట్టపల్లి, రామవరం గ్రామ పంచాయితీ పరిధిలోని గ్రామాలల్లో మోటార్లు పని చేయక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. తక్షణమే విద్యుత్ శాఖ వారు విద్యుత్ లైన్లను పునరుద్ధరించాలన్నారు. అనంతరం పార్టీ శాఖ నూతన కార్యవర్గాన్ని ఎంచుకున్నారు. చింతలగొంపల్లి శాఖ కార్యదర్శిగా ముత్యాల.శివశంకర్, సున్నంవారిగూడెం శాఖ కార్యదర్శులుగా దానికోటయ్య.అచ్యుత్ రావు, సున్నం.పార్వతి లను ఎన్నికయ్యారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు పులి.సంతోష్ కుమార్, పంకు.సత్తిబాబు, వల్లాని.రమేష్, దీపు తాతబాబు, పార్టీ సభ్యులు పాల్గొన్నారు.

## శ్రీ దుర్గా నవరాత్రి మహోత్సవాల ప్రచార ఆవిష్కరణ

పాడేరు, అక్టోబర్, 02, ప్రభాతవార్త



పాడేరులో కొలువైన శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి దేవాలయం వద్ద 3-10-2024 నుంచి 12 10-24 వరకు దుర్గా నవరాత్రులు కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహించనున్నామనీ ఆలయ ధర్మకర్త కొట్టగుల్లి సింహాచలం నాయుడు వెల్లడించారు.నవరాత్రులు ఉత్సవాలు సందర్భంగా శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారికి ప్రతిరోజు వివిధ అలంకరణములతో అత్యంత వైభవంగా పూజలు అర్చనలు నిర్వహించనున్నామనీ, . తొమ్మిది రోజులపాటు అనేక ఆధ్యాత్మిక సేవా కార్యక్రమాలు ఆలయం వద్ద జరగనున్నాయన్నారు. పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు రామన్ పంతులు, ప్రధాన కార్యదర్శి ఉప్పల వెంకటరత్నం, ఆధ్యాత్మిక ముఖ్య కార్యవర్గ సభ్యులు :సిధానతి కొండలరావు,దేశిది బాబురావు,కొట్టగుల్లి రామారావు, వంతిన్న రాజబాబు,యాదగిరి శ్రీనివాసరావు, కొట్టగుల్లి పోతురాజు, వెయ్యకుల సత్యనారాయణ, ఉడా త్రినాధ్, సత్యవరపు,సోమిరాజు, కిముడు ప్రభాకర్ శ్రీనాగు పలాస బాలన్న, పొట్నూరి రవిశంకర్, కోనే శివ, దిలీప్, శివాలయం మహిళలు ఆధ్యాత్మిక సేవా బృంద సభ్యులుజ్యోతి, పద్మావతి, పద్మా,పాల్గొన్నారు.

## రూ. 40 కోట్లతో నిర్మించిన ఈఎమ్ఆర్ పాఠశాలలను ఉత్సవ విధానంలో ప్రారంభించిన ప్రధానమంత్రి

పాడేరు, అక్టోబర్, 02, ప్రభాతవార్త



40 కోట్ల రూపాయలతో నిర్మించిన రెండు ఏకలవ్య రెసిడెన్షియల్ మోడల్ పాఠశాలలను దేశ ప్రధాని జార?ండ్ రాష్ట్రంలో రాంచీ నుండి గిరిజన విద్యార్థులకోసం వర్చువల్ పద్ధతిలో బుధవారం మధ్యాహ్నం రెండుగంటలకు ప్రారంభించారు. అదే సమయంలో పెదబయలు మండల కేంద్రం సీతగుంట పంచాయతీలో బుధవారం లకేపుట్టు గ్రామంలో జిల్లా పరిషత్ చైర్పర్సన్ జె.సుభద్ర, జిల్లా కలెక్టర్ ఎస్ దినేష్ కుమార్ సంయుక్తంగా రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జడ్పీ చైర్ పర్సన్ మాట్లాడుతూ గిరిజనులకు నాణ్యమైన విద్యను అందించటానికి ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా కేంద్ర ప్రభుత్వం గిరిజన బాలబాలికల కోసం గురుకులలతో పాటు ఏకలవ్య మోడల్ పాఠశాలలు కూడా ప్రారంభించిందని, పాడేరు డివిజన్లోని 11 మండలాల్లో కూడా మోడల్ స్కూల్స్ ప్రవేశ పెట్టి దేశ సంపద ను సృష్టిస్తున్నారన్నారు. విద్యార్థులు ప్రధానంగా మాతృభాషతో పాటు రాష్ట్ర భాష హిందీ అంతర్జాతీయ భాష అంగ్లంపై పట్టుసాదించాలని, అప్పుడే విద్యార్థులకు చక్కటి భవిష్యత్తు ఉంటుందన్నారు.జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ మాట్లాడుతూ. అక్టోబర్ 2 జాతిపిత మహాత్మా గాంధీ జయంతి, స్వచ్ఛభారత్ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు తీరు వాటిని వినియోగించుకునే విధానం వివరించారు. ఈకార్యక్రమంలో భాగంగా విద్యార్థులు, తల్లిదండ్రులకు అతిదు లకు బోజనాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచి పి.మాధవరావు ఎంపీటీసీ కె, బొంజుబాబు. జడ్పీ టీసీ, కె ,బాంజుబాబు వైస్ ఎంపీపీ కెరాజా బాబు, అగ్రో డైరెక్టర్ కూడా కృష్ణారావు బిజెపి రాష్ట్ర నాయకులు పొంగి రాజారావు, ఎంపిడిఓ విగ్నేష్ తహశీల్దర్ జి రంగారావు నోడల్ ప్రిన్సిపాల్ మూర్తి ఈ ఏం ఆర్ ఎస్ ముంచింగిపుట్టు ప్రిన్సిపాల్ కేశవరావు వైఎస్ఆర్సీపీ నాయకులు గంప రాయి సూరయ్య, సంబంధిత ఇంజినీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వరద బాధిత కుటుంబాలకు నిత్యావసర సరుకుల వితరణ

చింతూరు, అక్టోబర్, 02 ప్రభాతవార్త



కాశీ విశ్వేశ్వర నిత్య అన్నదాన సేవా సమితి రాజమండ్రి వారి ఆధ్వర్యంలో, బుధవారం చింతూరులోని సంతపాకలు శబరి ఒడ్డు, వీఆర్ పురం మండలం ఒడ్డుగూడెం గ్రామాల్లో వరద బాధిత కుటుంబాలకు నిత్యవసర సరుకులు, దుస్తులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాలేపు రామచంద్రరావు, నల్ల ఆనందకుమార్, ముఖలు సత్య కుమారి, ముఖలు ఆనంద్,అల్లం నాగేశ్వరరావు, అంకం శంకర్రావు, వేమన సురేష్, కొండ రాధాకృష్ణ, గోను వీరభద్రరావు, మొలకల అశోక్ కుమార్,వర్మ సూర్య ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు

## చింతూరు టిడిపి కార్యాలయంలో ఘనంగా గాంధీ జయంతి

చింతూరు, అక్టోబర్, 02 ప్రభాతవార్త



చింతూరు మండల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో బుధవారం మహాత్మా గాంధీ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చింతూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఇల్లా చిన్నారెడ్డి తెలుగు యువత అధ్యక్షులు గద్దం సురేష్ కుమార్ బీసీ సెల్ అధ్యక్షులు ఆకోజ్ మూక చారి మండల ఉపాధ్యక్షులు పాదిరి రామారావు మండల కార్యదర్శి ముత్యాల శ్రీరామ్ క్లస్టర్ ఓబులేని నరసింహారావు మండల సీనియర్ నాయకులు పసుపులేటి సత్యనా రాజు యూత్ నాయకులు శ్యామల వినోద్ కుమార్ కుంజ నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు

## గాంధీజీ కలలుగన్న స్వరాజ్యం... గ్రామసభలతోనే సాధ్యం

### మండలంలో కూడళ్లలో, సచివాలయాల్లో ' గాంధీ జయంతి'

కొయ్యూరు, అక్టోబర్, 02, ప్రభాతవార్త



గాంధీజీ కలలుగన్న స్వరాజ్యం, ఒక్క గ్రామసభలతోనే సాధ్యమని పలువురు అధికారులు నేతలు ప్రజాప్రతినిధులు అభిప్రాయపడ్డారు. బుధవారం గాంధీ జయంతి సందర్భంగా మండలంలోని పలు ప్రభుత్వ కార్యాలయాల్లోనూ, గ్రామ సచివాలయాల్లోనూ, అలాగే గాంధీ విగ్రహాలు ఉన్న కూడళ్లలోనూ గాంధీ జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు అధికారులు మాట్లాడుతూ - గ్రామసభలతోనే గ్రామాలలోని సమస్యలను అధిగమించడంతోపాటు, అభివృద్ధిని సాధించవచ్చునన్నారు. ప్రతి ఒక్కరూ గ్రామసభలను సద్వినియోగపరుచుకోవాలని కోరారు. గ్రామాలలో నెలకొన్న దీర్ఘకాలిక సామాజిక, వ్యక్తిగత సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువెళ్లే వీలుపడుతుందన్నారు. అలాగే గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా గాంధీజీ కల అని వారన్నారు. పలు గ్రామ సచివాలయాలలో స్థానిక సర్పంచులు, ఎంపీటీసీలు, ఇతర ప్రజా ప్రతినిధులతో కలిసి సచివాలయ అధికారులు గ్రామసభలు నిర్వహించారు. ప్రజల నుండి వినతులు స్వీకరించారు. కొయ్యూరు లోని గాంధీజీ విగ్రహం వద్ద టిడిపి మండల ప్రధాన కార్యదర్శి తోట దొరబాబు, మాకాడ బాలరాజు, బిజెపి నేత మేడిబోయిన వర్మ రాజు తదితరులు పంచాయితీ కార్యదర్శి నాయుడు, సిబ్బందితో కలిసి గాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. రాజేంద్రపాలెం సచివాలయంలో సర్పంచ్ వీటీ సింహాచలం, సర్పంచ్ ఎంపీటీసీ అంబటి నూకాలమ్మ, జనసేన నేత సాగిన బుజ్జిబాబులతో కలిసి వెల్ఫేర్ అసిస్టెంట్ రాజుబాబు, డి ఎ కుమార్, వీఆర్వో బల్ల ప్రసాద్, గుమ్మ చిన్న గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా గాంధీజీ దేశానికి చేసిన సేవలను కొనియాడారు.

## ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘించిన ప్రైవేట్ పాఠశాల, ప్రైవేట్ కళాశాలపై చర్యలు తీసుకోవాలి

నర్సీపట్నం అక్టోబర్, 02 ప్రభాతవార్త



ప్రభుత్వ సెలవులు, అదే విధంగా గాంధీ జయంతిని సెలవు ప్రకటించినప్పటికీ ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘించి ప్రైవేటు పాఠశాలలు, కళాశాలలు నడపటం పై ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ ల నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రైవేట్ పాఠశాలలైన వివేకానంద పాఠశాల, ప్రైవేట్ కళాశాలలు శ్రీచైతన్య కళాశాల, శ్రీవిద్య కళాశాల, ఆదిత్య కళాశాల, వివేకానంద కళాశాల ఇలా ఇతర కళాశాలలు ఈరోజు ప్రభుత్వ సెలవు అయినా ప్రభుత్వం నిబంధనలు ఉల్లంఘించి విద్యార్థులకు ఒత్తిడి గురిచేసి, విద్యార్థులను సెలవు దినం లేకుండా ఏడు రోజులు పాటూగా క్లాసులు నడిపి ఆత్మహత్యలకు గురయ్యేలాగా చేస్తున్నారని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయా కళాశాలలకు వెళ్లి విద్యార్థులను బయటకు పంపించేశారు. అనంతరం ఆర్డీవో కార్యాలయం వద్ద నిరసన వ్యక్తం చేసి ఆర్డీవో వి.రమణకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ డివిజన్ ప్రెసిడెంట్ అర్జున్, రాజు, డివైఎఫ్ఐ జిల్లా ప్రెసిడెంట్ గౌతమ్ మాట్లాడుతూ విద్యార్థులను ఇబ్బంది పెట్టి చదివించడం చాలా దారుణమన్నారు. మన స్వాతంత్ర్యం కోసం పోరాడిన వ్యక్తుల ప్రముఖమైన వ్యక్తి గాంధీజీ అని అట్లాంటి ఆ రోజుల్లో అలాంటి వ్యక్తికి కూడా నివాళి అర్పకుండా ఇలా చేయడం సరికాదని ఆరోపించారు. నిబంధనలు ఉల్లంఘించిన ప్రైవేటు పాఠశాలలు, కళాశాలలు యాజమాన్యాలకు నోటీసులు జారీ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ డివిజన్ సభ్యులు చూషన్, కెక్కిష్ల దుర్గ, రాజు, ధర్మ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధిహామీ పథకంలో పనులను వినియోగించుకోవాలి



రాజవొమ్మంగి అక్టోబర్, 02, ప్రభాతవార్త

ఉపాధిహామీ పథకం లో రాబోయే 2025 – 26 సం. లో 78 రకాల పనులు చేసుకొనే వెసులుబాటు ఉందని వాటిని వినియోగించు కోవాలని ఏ. పి.ఓ సురేష్ కుమార్ ప్రజలకు తెలిపారు. బుధవారం లాగరాయి గ్రామంలో సర్పంచ్ మిరియాల గణ లక్ష్మి అధ్యక్షతన ఉపాధి హామీ గ్రామసభ జరిగింది. ముందుగా గాంధీ జయంతి సందర్భంగా గాంధీజీ చిత్రపటానికి సర్పంచ్, ఏ. పి.ఓ పూలమాలలను వేశారు. అనంతరం జరిగిన సభలో సర్పంచ్ మాట్లాడుతూ రెండో గ్రామసభ నాటికి కావాల్సిన పనులపై ప్రతిపాదనలను ఇవ్వాలన్నారు. లబ్బర్తి లో సర్పంచ్ మిరియాల సత్యవతి అధ్యక్షతన గ్రామసభను నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో గాంధీ జయంతి సందర్భంగా లాగరాయి గ్రామ పంచాయతీ నందు మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో భాగంగా గ్రామ సభ నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచులు మిరియాల గణలక్ష్మి,.మిరియాల సత్యవతి, ఉపాధిహామీ ఏపీఓ సురేష్ కుమార్, మండల మహిళా సమైఖ్య అధ్యక్షురాలు బాలమ్మ, లాగరాయి వైస్. ప్రెసిడెంట్ పండా నరేష్ , ఉపాధిహామీ టి.ఏ. రామలక్ష్మి, ఫీల్డ్ అసిస్టెంట్స్ వంతు శ్రీనివాస్, ఈకా సత్యనారాయణ, ప్రజాప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు

## జీకేవీధిలో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు

### అహింస,శాంతితో ఉద్యమ బాట పట్టిన మహాత్ముడు గాంధీ : సర్పంచ్ సుభద్ర

గూడెం కొత్తవీధి, అక్టోబర్, 02, ప్రభాతవార్త



అహింసా,శాంతి అనే నినాదాలను ఆయుధాలుగా మలిచి స్వాతంత్ర్య పోరాట ఉద్యమ దూతగా చరిత్రలో నిలిచిన ఘనత జాతిపిత మహాత్మా గాంధీకు దక్కుతుందని జీకేవీది పంచాయితీ సర్పంచ్ సుభద్ర అన్నారు.బుధవారం పంచాయితీ కార్యాలయం కేంద్రంగా స్థానిక కూటమి నాయకులతో గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. జాతిపిత మహాత్మా గాంధీ, పోరాట సమరయోధుడు లాల్ బహుదూర్ శాస్త్రి చిత్రపటాలకు పూలమాలవేసి నివాళులర్పించారు. భారతీయులుగా స్వాతంత్రంగా మనం బ్రతకడానికి ఎందరో మహాత్ములు పోరాటయోధులు తమ ప్రాణాలను అర్పించారని వారి త్యాగఫలమే భారతదేశ స్వాతంత్ర్యమని ఆమె అన్నారు.కూటమి నాయకులు జనసేన పార్టీ పార్లమెంట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ గొర్లె వీర వెంకట్, జనసేన మండల ఉపాధ్యక్షులు సిద్ధార్థ మార్క్ మాట్లాడుతూ స్వాతంత్ర పోరాట యోధులను స్ఫూర్తిగా తీసుకొని ప్రతి ఒక్కరు బాధ్యతతో స్వాతంత్ర్య సమరయోధులను స్మరించాలన్నారు.దేశంలో ఉన్నటువంటి విలువలను కాపాడుతూ దేశ అభివృద్ధిని కాపాడుకుంటూ ప్రేమ, ఆప్యాయత,శాంతిని భావితరాలకు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ సర్పంచ్ రాంబాబు, జనసేన పార్టీ బూత్ కన్వీనర్ గడుతూరి పరమేశ్వరరావు, టిఎన్ఎస్ఎఫ్ మహిళ విభాగ నాయకురాలు ముక్కలి కళ్యాణి, జనసేన నాయకులు నాడేలి సత్యారావు, లకే రామచంద్రరావు, కూటమి నాయకులు పాల్గొన్నారు.



## ఘనంగా గాంధీ జయంతి వేడుకలు

ఎలమంచిలి, అక్టోబర్, 02, ప్రభాతవార్త

ఎలమంచిలి పట్టణంలోని ఎండిఓ కార్యాలయంలో మహాత్మా గాంధీజీ జయంతి వేడుకలు ఎంపీపీ బోదుపు గోవింద్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు గాంధీజీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు అనంతరం ఎంపీపీ బోదుపు గోవిందు మాట్లాడుతూ మహాత్మా గాంధీజీ అనుసరించిన అహింస మార్గాన్ని అందరూ ఆచరించాలని అన్నారు అన్ని ఆయుధాలు కంటే అహింస అనే ఆయుధాన్ని పట్టుకొని బ్రిటిష్ వారిని భారతదేశం నుండి వెళ్లగొట్టారు అన్నారు శత్రువులు ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెటింగ్ కమిటీ చైర్మన్ దొర మున్సిపల్ వైస్ చైర్మన్ బెజవాడ నాగేశ్వరరావు గుప్త వైసిపి నాయకులు దాసరి కుమార్ , శేఖర్ మున్సిపల్ కో ఆప్షన్ నెంబర్ దూది నరసింహమూర్తి కౌన్సిలర్లు వెంకట్ సంతోష్ తదితరులు పాల్గొన్నారు

## వాసవీ క్లబ్ ఆధ్వర్యంలో జాతి పిత గాంధీజీకి ఘన నివాళి పదివేల విత్తన పంపిణీ

పాడేరు, అక్టోబర్, 02, ప్రభాతవార్త



మహాత్మ గాంధీ జయంతి సందర్భంగా పాడేరు పట్టణం గుడివాడలో ఉన్న జాతిపిత గాంధీజీ విగ్రహానికి క్షీరాభిషేకం చేసి పూల దండలు వేసి ఘనంగా వాసవీ క్లబ్,వనిత ప్రతినిధులు బిజెపి నాయకులు ఘనంగా నివాళులు అర్పించారు.అనంతరం వాసవీ క్లబ్ ఇంటర్నేషనల్ అధ్యక్షులు ఆదేశాలు మేరకు కోటి విత్తన పంపిణీ లో భాగంగా పది వేల విత్తనాలను పెదబయలు ఏకలవ్య మోడల్ స్కూల్ వారికి.ఆయా గ్రామాలకు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో వాసవీ క్లబ్ ఇంటర్నేషనల్ వైస్ ప్రెసిడెంట్ వుడా త్రినాథరావు,వైస్ గవర్నర్ సత్యవరపు సోమరాజు,ఇంటర్నేషనల్ ko – ఆర్డినేటర్ దోకుపర్తిఅప్పలరాజు(మూర్తి), వి. వి.రత్నం,అధ్యక్షులు టి.వీర్రాజు, రాజేష్, సతీష్, అశోక్, బిజెపి నాయకులు పాంగి రాజారావు, సల్లా రామకృష్ణ, రాఘవేంద్ర, కుడుములు వెంకట రమణ,వాసవీ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ కార్యాలయాల్లో గాంధీ జయంతి వేడుకలు

### మహాత్ముల పోరాట ఫలితమే నేటి మన స్వాతంత్రం :తహసిల్దార్ కుమారస్వామి

గూడెం కొత్తవీధి, అక్టోబర్, 02, ప్రభాతవార్త



ఎందరో మహానుభావుల పోరాట ఫలితమే నేటి మన స్వాతంత్ర్యమని తహసిల్దార్ కుమారస్వామి అన్నారు. బుధవారం జీకేవీధి తహసిల్దార్ కార్యాలయంలో గాంధీ జయంతి వేడుకలను నిర్వహించారు.స్వాతంత్ర సమరయోధులకు పూలమాలవేసి నివాళులర్పించారు.బ్రిటిష్ పాలకుల చెర నుండి బానిస సంకెళ్ల నుండి భారతీయులను విడిపించడానికి ఎందరో మహనీయులు పోరాటాలు చేసి ప్రాణాలను అర్పించి స్వాతంత్ర్యంతో విముక్తిని కలిగించారన్నారు.పోరాట సమరయోధులను స్మరిస్తూ వారి ఆశయ సాధనలు దిశగా ప్రతి ఒక్కరు మెలగాలని భారతదేశ గౌరవాన్ని ప్రపంచ నలుమూలల చాటి చెప్పాలన్నారు. దేశానికి భంగం కలగకుండా శాంతి సమాధానం ప్రేమతో ప్రతి ఒక్కరు మెలగాలని కోరారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ మహాదేవ్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## సామూహిక కుంకుమ పూజలకు సాంప్రదాయ దుస్తులతో రండి... చలుమర్తి విశ్వనాద్ రెడ్డి

రాజవొమ్మంగి అక్టోబర్, 02, ప్రభాతవార్త



నాలుగో తేదీన నెల్లిమెట్ల గ్రామ రామాలయం వద్ద దసరా ఉత్సవాలల్లో భాగంగా నిర్వహించే సామూహిక కుంకుమ పూజకు భక్తులు అందరూ మన సంప్రదాయ దుస్తులతో పూజకు రావాలని సమరసత సేవా ఫౌండేషన్ డివిజన్ ధర్మ ప్రచారక్ చలుమర్తి విశ్వనాద్ రెడ్డి భక్తులను కోరుతున్నారు. పూజ ఉదయం 10 గంటలకు ప్రారంభమవుతున్న కారణంగా ముందుగా పూజా ప్రాంతానికి చేరుకోవాలని అన్నారు. పూజ సామాగ్రి ని భక్తులకు ఉచితంగా, పసుపు, కుంకుమ, గాజులు, వస్త్రంతో బాటు అమ్మవారి ఫోటోను ఇస్తారన్నారు. భక్తులు పూజకు అవసరమైన పళ్ళాలు కంచు.లేక స్టీల్, కలశంకు ఒక కంచు చెంబు, ఆచమనంకు ఒక గ్లాసు, రెండు కొబ్బరికాయలు, పువ్వులు తీసుకొని రావాలన్నారు. పూజ అయిన తదుపరి పెద్దల యొక్క ఉపన్యాసం, భక్తులకు తీర్థప్రసాధం, అన్న సమారాధన కార్యక్రమాలు ఉన్నాయని మండల బిజెపి అధ్యక్షులు తాము సూరిబాబు అన్నారు. భజన. కోలాటం, సాంస్కృతిక కార్యక్రమాలన్నీ నెల్లిమెట్ల గ్రామపెద్దలు, కార్యకర్తలు పర్యవేక్షణ జరుగుతాయని, పర్యవేక్షణ కమిటీలో సమరసత సేవాఫౌండేషన్ వారు ఉంటామని చోడి శివకృష్ణ అన్నారు. మండలంలో గల అన్ని గ్రామాల్లో కుంకుమ పూజపై ప్రజలకు తెలుపామని విశ్వనాద్ రెడ్డి వెల్లడించారు.

## ముగిసిన గ్రామ స్వచ్ఛత సేవా కార్యక్రమం





ఎలమంచిలి, అక్టోబర్, 02, ప్రభాతవార్త

భారత ప్రభుత్వం పర్యాటక మంత్రిత్వ శాఖ ద్వారా స్వదేశ దర్శన్ స్కీం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ అనకాపల్లి జిల్లా స్థాయి సఫై మిత్ర అవార్డ్స్ బుధవారం నాడు చేశారు గ్రామ స్వచ్ఛత సేవా కార్యక్రమం 17 సెప్టెంబర్ నుండి అక్టోబర్ రెండో తారీకు వరకు నిర్వహించారు ఈ కార్యక్రమంలో అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్ ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ ఎలమంచిలి ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ కలెక్టర్ పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో ఎలమంచిలి పురపాలక సంఘం నుండి పబ్లిక్ హెల్త్ వర్కర్లకు ముగ్గురికి సన్మానం కార్యక్రమం నిర్వహించారు వీరిలో ఒక్కొక్కరికి 1116 చొప్పున ఇవ్వడం జరిగింది అని ఎలమంచిలి ప్రజా ఆరోగ్య శాఖ అధికారి పల్లా శ్రీనివాసరావు తెలియజేశారు

## పాడేరు మద్యం షాపులకు దరఖాస్తుల ఆహ్వానం

పాడేరు, అక్టోబర్, 02, ప్రభాతవార్త

అల్లూరి సీతా రామరాజు జిల్లా పాడేరు ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో మద్యం దుకాణాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని పాడేరు ఎక్సైజ్ సబ్ ఇన్స్పెక్టర్ ఎం.శేఖరం బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన మద్యం విధానం ప్రకారం అల్లూరి సీతా రామరాజు జిల్లా పాడేరు ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో మొత్తం 10 మద్యం దుకాణాలు ఏర్పాటు చేసేందుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామన్నారు. ఉత్సాహం కలిగిన వారు ఆన్లైన్ లేదా ఆఫ్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చునీ దరఖాసుదారుడు రూ. 2 లక్షల రుసుము చెల్లించాలనీ అయన తెలిపారు. ఈనెల 11న జిల్లా కేంద్రంలో లాటరీ విధానంలో మద్యం షాపులు కేటాయించనున్నట్టు ఎస్ఐ శేఖరం తెలిపారు.

## గీత కార్మికుల సమస్యలు పరిష్కరించాలని మహాత్మగాంధీ విగ్రహానికి వినతి

నర్సీపట్నం అక్టోబర్, 02 ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ కల్లుగీత కార్మికుల సంఘం ఆధ్వర్యంలో బుధవారం తమ సమస్యలు పరిష్కరించాలంటూ గీత కార్మికులు నర్సీపట్నం ఎన్టీఆర్ స్టేడియంలో గల గాంధీ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కల్లు గీత కార్మికులకు కార్పొరేషన్ ద్వారా 5000 కోట్లు నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. కొత్త జిల్లాల ఏర్పడడం వల్ల గుర్తింపు కార్డులు లేవని, కావున గుర్తింపు కార్డులు ఇవ్వాలన్నారు. కేరళ తరహా మాదిరిగా కల్లు నిల్వ ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. వృత్తి పనిలో ప్రమాదం జరిగితే పది లక్షలు ప్రభుత్వం ఆర్థిక సాయం చేయాలని కోరారు. తాటి, ఈత చెట్లు నరికేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని, దీని కోసం కొత్త చట్టం చేయాలన్నారు. కల్లుగీత కార్మికులకు కార్పొరేషన్ ద్వారా రుణాలు మంజూరు చేయాలని, కల్లుగీత కార్మికులకు వృత్తిలో ఉన్న వారికి వయసుతో సంబంధం లేకుండా పెన్షన్ ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో తాతబ్బాయి, నూకరాజు, అప్పారావు రమణ పాల్గొన్నారు.

## గిరిజన విలేకరుల రేకుల షెడ్లను ధ్వంసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి.

ముంచంగిపుట్టు, అక్టోబర్, 02 ప్రభాతవార్త



అల్లూరి జిల్లా పాడేరు మండలం లగిసపల్లి గ్రామ సమీపంలో గిరిజన విలేకరులకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం కేటాయించిన స్థలంలో నిర్మించుకున్న రేకుల షెడ్లను ధ్వంసం చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ముంచంగిపుట్టు ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. దీనికి నిరసనగా మండల పరిషత్ కార్యాలయ ప్రాంగణంలో గల మహాత్మా గాంధీ విగ్రహం వద్ద ముంచంగిపుట్టు ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టి గాంధీ విగ్రహానికి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ ప్రతినిధులు మాట్లాడుతూ.. 2016 సంవత్సరంలో అప్పటి ప్రభుత్వ అధికారులు పాడేరు గిరిజన విలేకరులకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం 10మందికి పాడేరు మండలం లగిసపల్లి గ్రామ సమీపంలో మూడు సెంట్లు చొప్పున స్థలం ప్రభుత్వం కేటాయించిందని, ఆ స్థలాలలో చిన్నపాటి రేకుల షెడ్లను నిర్మించుకొని ఉన్నారని, వాటిపై స్థానిక సర్పంచ్ ప్రోద్భలంతో ఎనిమిది మంది అనుచరులతో గిరిజన విలేకరులు నిర్మించుకున్న రేకుల షెడ్లను ధ్వంసం చేయడం దారుణం అని అన్నారు. ధ్వంసం చేయడమే కాకుండా సుమారు 5 లక్షల విలువచేసే సామాగ్రిని అపహరించుకుపోయారని అన్నారు. గిరిజన విలేకరుల గృహాలు నేలమట్టం చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుని నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. తదనంతరం ఉమ్మడి విశాఖ జిల్లా చైర్ పర్సన్ జల్లిపల్లి సుభద్ర కు, మండల పరిషత్ అభివృద్ధి అధికారి కే కిరణ్ కుమార్ కు ముంచంగిపుట్టు మండల ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ముంచంగిపుట్టు మండల ప్రెస్ క్లబ్ ప్రతినిధులు ఎస్ సురేష్, కాంతారు మోహన్, పి విజయ వెంకట్, బి ప్రసాద్, బి శ్రీనివాస్, కే మోహన్ ఆర్ నాగభూషణ్, ఎస్ శంకర్రావు, కే అనిల్ కుమార్, కే ఈశ్వరరావు, కే రాంబాబు, జి కోటేశ్వరరావు, పీ పులిరాజు, ఈ భాస్కరరావు, ఎస్ ఆనందరావు, ఉదయ్ కుమార్ పాల్గొన్నారు.

## బదిలీపై వెళుతున్న ఎంపీడీవో కిరణ్ కుమార్‌కు ఘనంగా వీడ్కోలు

ముంచంగిపుట్టు, అక్టోబర్, 02 ప్రభాతవార్త



బదిలీపై వెళుతున్న ముంచంగిపుట్టు ఎంపీడీవో కిరణ్ కుమార్ కు ఉమ్మడి విశాఖ జిల్లా పరిషత్ చైర్ పర్సన్ జల్లిపల్లి .సుభద్ర ఇతర మండల ప్రజా ప్రతినిధులు, అధికారులు బుధవారం ఘనంగా వీడ్కోలు పలికారు. ఆయన సొంత జిల్లా పశ్చిమగోదావరి బదిలీ అయినా నేపథ్యంలో కిరణ్ కుమార్ ను ఘనంగా సత్కరించి వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా ఆయన గిరిజన ప్రజలకు అందించిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో సుభద్ర మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగి తరహాలో కాకుండా మానవత దృక్పథంతో గిరిజనులకు సేవ చేయాలనేటువంటి ఆలోచన ఉన్న వ్యక్తి ముంచంగిపుట్టుకు ఎంపీడీవోగా రావడం అనేది తాము చేసుకున్న అదృష్టం అన్నారు. కిరణ్ కుమార్ లాంటి సేవా దృక్పథం ఉన్న వ్యక్తులు తక్కువ మంది ఉంటారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన ఎక్కడ ఉన్నా నిత్యం ప్రజా సేవకు అంకితమవుతూ ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆమె ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అరిసెల సీతమ్మ, భాగ్యవతి, అరబీరు జగబంధు, వైఎస్ఆర్సిపి నాయకులు, మండలపాల్గొన్నారు

## డల్లాస్‌లో గాంధీ విగ్రహానికి నివాళ్లు అర్పించిన స్పీకర్ అయ్యన్నపాత్రుడు

నర్సీపట్నం అక్టోబర్, 02 ప్రభాతవార్త

రాష్ట్ర శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు బుధవారం డల్లాస్ లో మహాత్మా గాంధీ విగ్రహాన్ని సందర్శించి నివాళ్లు అర్పించారు. ఆయనతో పాటు రాష్ట్ర మంత్రి కొండపల్లి శ్రీనివాస్ కూడా ఈ పర్యటనలో పాల్గన్నారు. మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకుని జరిగిన ఈ కార్యక్రమంలో వీరు ప్రత్యేకంగా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. గత వారం రోజులుగా అమెరికాలో పర్యటిస్తున్న స్పీకర్ ఈ సందర్భంగా మాట్లాడుతూ మహాత్మా గాంధీ అహింసా మార్గంలో దేశానికి అందించిన సేవలు ప్రపంచవ్యాప్తంగా ప్రశంసలు పొందాయని, ఆయన పోరాటం భవిష్యత్ తరాలకు స్ఫూర్తిదాయకమని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో ఎస్ఆర టీడీపీ కోఆర్డినేటర్ కోమటి జయరాం, ఎన్నారై ఇన్వెస్టర్స్ కోఆర్డినేటర్ రామకృష్ణ, గుళ్లపల్లి, ఇతర ప్రవాస భారతీయులు పాల్గొన్నారు.

## సత్యం, అహింసలే గాంధీజీ సిద్ధాంతం ప్రజలందరూ ఆ మార్గంలోనే నడుచుకోవాలి

### ఎంజిఎన్ఆర్జిఎస్ పథకాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలి

### బిబిధారెల సర్పంచ్ పాంగీ పాండు రంగ స్వామి

ముంచంగిపుట్టు, అక్టోబర్, 02 ప్రభాతవార్త



జాతిపిత మహాత్మా గాంధీ జయంతిని అల్లూరి సీతారామరాజు మండలం దారెల పంచాయతీ కార్యాలయంలో బుధవారం గ్రామ సర్పంచ్ పాండురంగ స్వామి ఆధ్వర్యంలో సచివాల సిబ్బంది, వార్డు మెంబర్లు గ్రామ ప్రజలు ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గాంధీజీ సత్యం, అహింస సిద్ధాంతాలను పాటించారని అందుకే అతను జాతికే మహాత్ముడు జాతిపిత అయ్యారని , అహింస, సత్యాగ్రహం తో స్వాతంత్ర సంగ్రామాన్ని ముందుకు నడిపారని మన జాతి కోసం మన స్వాతంత్రం కోసం పోరాడిన ఆయనను భారత ప్రజలందరూ ఆయన జయంతి నాడు ఆయనని స్మరించుకోవాలని అని తెలిపారు. అనంతరం గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో జరిగిన గ్రామసభలో సర్పంచ్ పాండురంగ స్వామి మాట్లాడుతూ ఎంజిఎన్ఆర్జిఎస్ పనులను ఎప్పటికప్పుడు ఎనర్జీఎస్ సిబ్బంది గుర్తించి ఆ పనులకు గాను ఎస్టిమేట్లు తయారుచేసి విధిగా ప్రజలకు పనులు కల్పించాలని మరియు పంచాయతీలో పనిచేసే టెక్నికల్ అసిస్టెంట్ వీఆర్పీలకు ఆ గ్రామాల మెట్లు సహకరించాలని ఆయన తెలిపారు, మరియు ఎవరైతే ఎంజిఎన్ఆర్జిఎస్ కార్డు కొత్తగా అప్లై చేసుకుంటారు వాళ్లు వాళ్ల గ్రామ వీఆర్పీ కి గాని టెక్నికల్ అసిస్టెంట్ కి గాని అప్లికేషన్ ఇచ్చినట్లయితే వాటిని పూల పరిశీలించి కొత్త జాబ్ కార్డును చేయిస్తారని ఈ సందర్భంగా సర్పంచ్ పాండురంగ స్వామి తెలియజేశారు ఈ కార్యక్రమంలో దారెల సిగ్మెంట్ ఎంపీటీసీ పాంగి మల్లికార్జున , పంచాయతీ కార్యదర్శి జి అచ్చయ్య, ఇంజనీరింగ్ అసిస్టెంట్ ఎస్ గిరీష్ దొర, సచివాలయ సిబ్బంది, వార్డు మెంబర్లు ,ఎనర్జీఎస్ సిబ్బంది గ్రామపంచాయతీ ప్రజలు తదితరులు ఈ గ్రామ సభలో పాల్గొన్నారు.

## అంబేద్కర్ నేషనల్ సేవరత్న అవార్డు అందుకున్న తేడబరికి సురేష్ కుమార్

పాడేరు, అక్టోబర్, 02, ప్రభాతవార్త



చేయూత నేషనల్ సర్వీస్ ఆర్గనైజేషన్ డేస్ప్రింగ్ ఇంటర్నేషనల్ యూనివర్సిటీ–యూఎస్ఏ / ఇండియా ఆర్గనైజేషన్ డాక్టర్"వై.ఎస్.ఆర్.టి.ఎస్.ఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ తేడబరికి సురేష్ కుమార్ అవార్డును అందజేశారు. అల్లూరి జిల్లా అరకువేలీ గోష్టి లో జరిగిన అవార్డులు ఫ%శీ%క్షన్ కార్యక్రమం జరిగింది. తెడబరికి సురేష్ కుమార్ గిరిజన ప్రాంతంలో ట్రస్ట్ ద్వారా అనేకమైనటువంటి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు అలాగే కోవిడ్ టైం లో గిరిజన ప్రాంతంలో అనేకమైనటువంటి గ్రామాలను సందర్శించి విశిష్టమైనటువంటి సేవా కార్యక్రమాలు నిర్వహించారు. డా.బి అర్ అంబేద్కర్ ఆశయ సాధన కోసం అంబేద్కర్ విగ్రహాలను ఏర్పాటు చేస్తూ అంబేద్కర్ ఆశయాల కోసం నిరంతరం కృషి చేస్తున్నటువంటి సురేష్ కుమార్ కృషి సేవలను గుర్తుగా చేయూత నేషనల్ సర్వీస్ ఆర్గనైజేషన్ వాళ్లు సురేష్ కుమార్ కి అంబేద్కర్ నేషనల్ సేవరత్న అవార్డుతో సత్కరించి అభినందనలు తెలియజేసారు.

## అంతర్జాతీయ స్థాయి ఆటల పోటీల్లో పతకాలు పంట పండించిన తల్లీ కుమార్తె నాగజ్యోతి, సాహితీ

నర్సీపట్నం అక్టోబర్, 02 ప్రభాతవార్త




సింగపూర్, మలేరియాలో గత నెల సెప్టెంబరు 22వ తేదీ నుంచి 30వ తేదీ వరకు సంయుక్త భారతీయ ఖేల్ ఫౌండేషన్ వారు నిర్వహించిన అంతర్జాతీయ స్థాయి ఆటల పోటీలలో రోలుగుంట పాఠశాల ఉ పాధ్యాయుని పివిఎం.నాగజ్యోతి, ఆమె కుమార్తె కలగర్ల సాహితి పాల్గొని మొత్తం ఏడు పథకాలు సాధించడం జరిగింది. దీనిలో స్విమ్మింగ్లో 50 మీటర్స్ బ్యాక్ స్ట్రోక్ 100 మీటర్స్ బ్యాక్ స్ట్రోక్ లో, 50మీటర్ ఫ్రీ స్టయిల్ విభాగాలలో సాహితి ప్రథమ స్థానంలో నిలిచి మూడు బంగారు పతకాలు సాధించారు. నాగజ్యోతి రెండు ఈవెంట్లలో పవర్ లిఫ్టింగ్ విభాగంలో ప్రథమ స్థానంలో నిలిచి గోల్డ్ మెడల్, అథ్లెటిక్స్ విభాగంలోని డిస్కస్ త్రో, జావలిన్ త్రోలలో ప్రథమ స్థానంలో నిలిచి రెండు బంగారు పతకాలు, 100 మీటర్స్ రన్నింగ్ ద్వితీయ స్థానంలో నిలిచి ఒక వెండి పతకం మొత్తం నాలుగు పతకాలు మూడు బంగారు, ఒక వెండి పతకం) సాధించారు. వీరు ఇద్దరు కలిసి ఇది వరకే ఎన్నో అంతర్జాతీయ, జాతీయ, రాష్ట్ర స్థాయిలో ఎన్నో పతకాలు సాధించారు. ఆ క్రమంలో భాగంగా ఇప్పుడు సింగపూర్, మలేషియాల్లో కూడా పతకాల పంట పండించి భారతదేశం తిరిగి రావడం చాలా గర్వకారణం. ఈ సందర్భంగా నాగజ్యోతి, కుమార్తె సాహితీని పలువురు అభినందించడం జరిగింది. ముఖ్యంగా నాగజ్యోతి పనిచేస్తున్న పాఠశాలలోని ప్రధానోపాధ్యాయులు, సహ ఉపాధ్యాయులు, విద్యార్థులు తన కృషిని ఎంతగానో అభినందించి సత్కారం చేయడం జరిగింది. ఖండాంతరాలలో మన దేశ ఖ్యాతిని వ్యాపింప చేస్తున్నందుకు అఖండ ప్రశంసలు అందించారు. ఈ సందర్భంగా నర్సీపట్నంలో ఈరోజు జరిగిన మీడియా సమావేశంకు పిఆర్టీయు అధ్యక్షులు గోపీనాథ్, ప్రముఖ వ్యాపారవేత్త వెలగ నారాయణరావు అధ్యక్షత వహించి కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో నాగజ్యోతి, సాహితీలకు ఘన సన్మానం చేయడం జరిగింది.

## చెట్టుపల్లి జెడ్పీహెచ్ పాఠశాలలో గాంధీ జయంతి



నర్సీపట్నం అక్టోబర్, 02 ప్రభాతవార్త

నర్సీపట్నం మండలం చెట్టుపల్లి జెడ్పీహెచ్ పాఠశాలలో గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం పాఠశాల ఆవరణలో స్వచ్ఛతాహీ సేవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిప ఈ. రత్నం, రమణ, జనసేన పార్టీ ఉమ్మడి విశాఖ జిల్లా ఉ పాధ్యక్షులు ఊడి చక్రవర్తి, రెల్లి హక్కుల రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు యర్రంశెట్టి పాపారావు, ట్రేడ్ యూనియన్ నాయకులు మోపాడ సత్యప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## నర్సీపట్నం మున్సిపాలిటీని స్వచ్ఛతలో అగ్రగామిగా నిలపాలి

### నర్సీపట్నం ఆర్డీవో వివి.రమణ

నర్సీపట్నం అక్టోబర్, 02 ప్రభాతవార్త



నర్సీపట్నం మున్సిపాలిటీని స్వచ్ఛతలో అగ్రగామిగా నిలపాలని నర్సీపట్నం ఆర్డీవో వివి.రమణ అన్నారు. బుధవారం నర్సీపట్నంలో స్వచ్ఛతాహీ ముగింపు కార్యక్రమం నిర్వహించారు. నర్సీపట్నం మున్సిపల్ అధికారులు, సిబ్బంది ర్యాలీ, మానవహారం నిర్వహించారు. ఈ కార్యక్రమంకు హాజరైన ఆర్డీవో మాట్లాడుతూ ప్రతీ ఒక్కరు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, మంచి వాతావరణం, పరిశుభ్రత ఉంటే ప్రతీ ఒక్కరు ఆరోగ్యంగా ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సురేంద్ర, చైర్ పర్సన్ సుబ్బలక్ష్మీ, మున్సిపల్ ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.



## భారీ గాలులకు నేలకొరిగిన చెట్లు విద్యుత్ స్తంభాలు
### స్పందించిన మున్సిపల్ చైర్‌పర్సన్ రమాకుమారి, మున్సిపల్ అధికారులు

ఎలమంచిలి, అక్టోబర్ 2, ప్రభాతవార్త

పట్టణములోని బుధవారం ఒక్కసారిగా వాతావరణంలో మార్పు భారీ ఈదురు గాలులు వర్షంతో రామ్ నగర్ పరమేశ్వరి థియేటర్ స్టేషన్ రోడ్ కాకాని వీధి ఇలా పలు ప్రాంతాల్లో చెట్లు విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయి. అటుగా వెళ్లడానికి కూడా రోడ్లు మీదే చెట్లు నేలకొరవడంతో రాకపోకలు స్తంభించిపోయాయి విషయం తెలుసుకున్న మున్సిపల్ చైర్ పర్సన్ రమాకుమారి మున్సిపల్ కమిషనర్ ప్రసాద్ రాజు తమ సిబ్బందితో నేలకొరిగిన చెట్లను తీయించే పనిలో అయినారు మున్సిపల్ డిఈ వీరయ్య ఏఈ గణపతి సుబ్బారావు పర్యవేక్షణలో నేలకొరిగిన చెట్లను వెంటనే తొలగించే పని చేపట్టారు పట్టణములో ఎన్నడూ లేని విధంగా చెట్లు నేల కరగడంతో ట్రాన్స్ఫారంలో నేలమట్టమవడంతో ఒక్కసారిగా అధికారులు భయభ్రాం తులకు గురయ్యారు. ఎటువంటి ప్రాణ నష్టం జరగకపోవడంతో ఊపిరి పీల్చుకున్నారు. రామ్మూర్తి నగర్ వీధిలో చెట్టు కారు మీద పడటంతో కారు బాగా దెబ్బతింది వెంటనే స్పందించిన స్థానికులు కొందరు సహకారంతో చెట్టును తొలగించి కారును అక్కడ నుంచి తీసివేశారు ఇలా ఎలమంచిలి పట్టణంలోనే చాలా వరకు చెట్లు, విద్యుత్ స్తంభాలు ట్రాన్స్ఫారాలు నేల పెరగడంతో అటు మున్సిపల్ అధికారులు ఇటు విద్యుత్ శాఖ అధికారులు తమ పనిలో నిమగ్నమయ్యారు.

## మహాత్మా గాంధీ జయంతిని ఉల్లంఘించిన మాంసం దుకాణాలకు జరిమానా

మాధవధార,అక్టోబర్ 2, ప్రభాతవార్త



మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా బుధవారం మహా విశాఖ పట్నం నగర పాలక సంస్థ పరిధిలోని మాంసం, చేపలు విక్రయించకూడదని జీవీఎంసీ కమిషనర్ సంపత్ కుమార్ ఆదేశాలు ప్రకారం జీవీఎంసీ 50వ వార్డులో శానిటరీ ఇన్స్పెక్టర్ సుధాకర్ ఆధ్వర్యంలో మాంసం, చేపలు దుకాణలపై విస్తృత తనిఖీలు చేపట్టారు. ఇందులో భాగంగా నిబంధనలకు విరుద్ధంగా మాంసం, చేపలు విక్రయించిన దుకాణాలపై శానిటరీ ఇన్స్పెక్టర్ సుధాకర్ నేతృత్వంలో అపరాధ రుసుము విధించి తక్షణమే దుకాణలను మూసి వేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా జంతువుల వధను నిషేధిస్తూ జీవీఎంసీ కమీషనర్ ఉత్తర్వులను ఉల్లంఘించిన మాంసం, చేపలు దుకాణలుపై అపరాధ రుసుము విధించి తక్షణమే దుకాణలను మూసి వేయించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో శానిటరీ సూపర్వైజర్లు చిరంజీవి,సింహాచలం,గణేష్ పాల్గొన్నారు.

## గ్రామాభివృద్ధిలో ఉపాధి హామీ పథకం పాత్ర ఎంతో కీలకం : జడ్పీ సీఈవో సత్యనారాయణ



ఆనందపురం అక్టోబర్ 2, ప్రభాతవార్త

గ్రామాలలో వివిధ రకాల అభివృద్ధి పనులకు మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం కీలకంగా మారిందని జిల్లా పరిషత్ సీఈవో సత్యనారాయణ చెప్పారు. మండలంలోని గొట్టిపల్లిలో బుధవారం నిర్వహించిన గాంధీ జయంతి, స్వచ్ఛత హీ సేవా కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఈవో సత్యనారాయణ మాట్లాడుతూ పేదలకు ఉపాధి కల్పిస్తూ గ్రామాలలో రోడ్లు, కాలువలు, భవనాల నిర్మాణానికి ఎంతో ఊతమిస్తోందని పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. చెత్త నుంచి సంపద కేంద్రాల వలన గ్రామాలు ఎంతో పరిశుభ్రంగా ఉంటాయన్నారు. ప్రజలు తడి- పొడి చెత్తలను వేర్వేరుగా క్లాప్ మిత్రలకు అందించాలన్నారు. వాటిని సంపద కేంద్రాలకు తరలించి ఎరువులు తయారు చేస్తారని తద్వారా పంచాయతీలకు ఆదాయం లభిస్తుందనీ వివరించారు. పరిసరాలను అందరూ పరిశుభ్రంగా ఉంచి పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా చెత్త నుంచి సంపద కేంద్రాన్ని సందర్శించి అక్కడ గల ఎరువుల తయారీ తొట్టెలలో వానపాములను వేసి ప్రాంగణంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా క్లాప్ మిత్రలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డిపిఓ శ్రీనివాస్, ఏపీడి ఆంజనేయులు, ఎంపీడీవో వి.జానకి, ఎంపీపీ ఎం.శారద ప్రియాంక, ఈవోపిఆర్డి కె.రామారావు, సర్పంచ్ జి.జగదీశ్వరరావు, ఎంపిటిసి కనకరాజు, కార్యదర్శి సురేష్ బాబు, నాయకులు ఎర్ర బంగారు నాయుడు, కోరాడ తమ్ము నాయుడు, కృష్ణ, శివ తదితరులు పాల్గొన్నారు.

## తాళ్లవలస పంచాయతీలో గ్రామసభ కార్యక్రమం

భీమునిపట్నం, అక్టోబర్ 2, ప్రభాతవార్త



భీమునిపట్నం మండలం తాళ్లవలస పంచాయతీలో బుధ వారం కూటమి ప్రభుత్వం వారిచే గ్రామసభ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు తీర్మానం చేశారు. ఈ గ్రామ సభ అనంతరం అదే రోజున తాళ్లవలస ఎంపీటీసీ కోరాడ రమణ జన్మ దినోత్సవం సందర్భంగా కూటమి అందరూ కలిసి కేక్ కటింగ్ చేపించి సాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందించారు. తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు డి.ఏ.ఎన్.రాజు, తాళ్లవలస గ్రామపంచాయతీ ఉపసర్పంచ్ బి.ఎస్.ఎన్.రాజు (సింగపూర్ బుజ్జి రాజు), ఎంపీటీసీ కోరాడ రమణ, జనసేన పార్టీ మండల ఉపాధ్యక్షులు ఎరుసు సూరి రెడ్డి, జనసేన పార్టీ సీనియర్ నాయకులు జి.రామసూరి, వనము ప్రసాద్, రీసు రాజు, సచివాలయం సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.



## ఘనంగా గాంధీ జయంతి వేడుకలు

భీమునిపట్నం, అక్టోబర్ 2, ప్రభాతవార్త

మహాత్మ గాంధీ జయంతి సందర్భంగా మహా విశాఖపట్నం నగరపాలకసంస్థ జోన్ 1 భీమిలి జోనల్ కమిషనర్ పి.ప్రేమ ప్రసన్న వాణి, జోనల్ కార్యాలయం వద్దగల మహాత్ముని విగ్రహానికి పూలమాల సమర్పించి నివాళులు సమర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్వాతంత్ర్య ఉద్యమంలో గాంధీ కృషి గురించి ప్రస్తావించారు. స్వచ్ఛ భారత్ సాధనలో మహాత్ముని మార్గ నిర్దేశనం ప్రాకారం అందరూ వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణ కోసం కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా అక్కడకు విచ్చేసిన జెబిఓ విద్యార్థులు, పీపుల్ పవర్ సభ్యులు, జోనల్ సిబ్బంది తో కలసి స్వచ్ఛత హీ సేవ నిర్వహించారు.

## సర్పంచ్‌ల సొంత నిధులతో క్లాప్ మిత్రలకు బీమా సౌకర్యం

ఆనందపురం అక్టోబర్ 2, ప్రభాతవార్త

గాంధీ జయంతి సందర్భంగా పలువురు సర్పంచ్‌లు క్లాప్ మిత్రలు, గ్రీన్ అంబాసిడర్లకు సొంత నిధులతో బీమా సౌకర్యం కల్పించారు. మండలంలోని తర్లువాడ సర్పంచ్ బి ఆర్ బి నాయుడు 10 మందికి, గంభీరం సర్పంచ్ వానపల్లి లక్ష్మి 14 మందికి సొంత నిధులతో ప్రీమియం చెల్లించి బీమా సౌకర్యం కల్పించి తమ ఔదార్యాన్ని చాటు కొన్నారు. ఆయా పంచాయతీల నాయకులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరంలో 200 మందికి పరీక్షలు

ఆనందపురం అక్టోబర్ 2, ప్రభాతవార్త



మండలంలోని గిడిజాలలో బుధవారం గాంధీ జయంతి సందర్భంగా ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. పాస్టర్ జాన్ మోజెస్, ఉత్తరాంధ్ర గ్రామీణ వైద్యుల సంఘం సంయుక్తంగా ఇండస్ ఆస్పత్రి సహకారంతో నిర్వహించిన శిబిరంలో 200 మందికి రక్త పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను అందజేశారు. వైద్యులు డాక్టర్ సిహెచ్. నితీష్ (జనరల్ ఫిజీషియన్), దేదీప్య (స్త్రీల వైద్య నిపుణులు) రోగులకు సేవలు అందించారు. ఉత్తరాంధ్ర సామాజిక గ్రామీణ వైద్యుల సంఘం అధ్యక్షుడు జంగం జోషి, వైస్ ఎంపీపీ పాండ్రంకి శ్రీను, మాజీ సర్పంచ్ కోరాడ రాము, టి.లక్ష్మిజ, ఇండస్ ఆసుపత్రి మేనేజర్, ప్రధాన్, శంకర్ పాల్గొన్నారు.



## పేదలకు పండ్లు రొట్టెల పంపిణీ

ఆనందపురం అక్టోబర్ 2, ప్రభాతవార్త

ఆనందపురం మండల పాస్టర్స్ ఫెలోషిప్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గాంధీ జయంతి సందర్భంగా బుధవారం పేదలకు, రోగులకు పండ్లు రొట్టెలు పంపిణీ చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, వేములవలస పరిసర ప్రాంతాలలో ఉన్న ఆస్పత్రిలో గల రోగులకు, పేదలకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేసారు. ఫెలోషిప్ ప్రెసిడెంట్ ప్రధాన్, సెక్రటరీ ఆనందరావు, వైస్ ప్రెసిడెంట్ శాంతిరాజు, జాయింట్ సెక్రెటరీ డేవిడ్ రాజ్, పీటర్, ఉత్తరాంధ్ర గ్రామీణ వైద్య అసోసియేషన్ అధ్యక్షుడు జంగం జోషి పాల్గొన్నారు.

## జాతిపిత మహాత్మాకి ఘన నివాళులర్పించిన జివిఎంసి అధికారులు

(విశాఖపట్నం - ప్రభాతవార్త)



సత్యం అహింస మార్గాలతోనే దేశ స్వాతంత్ర్యాన్ని సాధించవచ్చునని నమ్మి భారత దేశ స్వతంత్ర్యాన్ని సాధించి పెట్టిన మహోన్నత వ్యక్తి జాతిపిత బాపూజీ మహా త్యాగాంధీని జివిఎంసి అదనపు కమిషనర్ డి.వి.రమణ మూర్తి పేర్కొన్నారు. బుధవారం మహాత్మ గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి జయంతి సందర్భంగా జివిఎంసి సమీపంలో సెంట్రల్ పార్కు వద్ద ఉన్న వారి విగ్రహాలకు జివిఎంసి కార్పొరేటర్లు బిపిన్ జైన్, భీశెట్టి వసంత లక్ష్మి అధికారులతో కలిసి పూలమాలలతో ఘనంగా నివాళులర్పించారు. అదనపు కమిషనర్లు ఎస్.ఎస్.వర్మ, ఆర్.సోమన్నా రాయణ, ప్రధాన ఇంజనీర్ విజయ్ కుమార్, ప్రధాన వైద్యాధికారి డాక్టర్ నరేష్ కుమార్, పి.డి. యుసిడి ఎం.వి.డి. ఫణిరామ్, కార్యదర్శి బి.వెంకట రమణ, పర్యవేక్షక ఇంజనీర్ కృష్ణా రావు, జోనల్ కమిషనర్లు పి.సింహాచలం, కె.శివ ప్రసాద్, మల్లయ్య నాయుడు, బి.రాము, కార్య నిర్వాహక ఇంజనీర్లు తదితరులు పాల్గొన్నారు.

## పాత నేరస్తులు అరెస్ట్

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

బ్యాంకుల్లో మోసం చేస్తూ, లాటరీకి పాల్పడుతున్న పాత నేరస్తులను బుధవారం పీఎం పోలీసులు అరెస్ట్ చేశారు...పోలీసులు తెలిపిన వివరాలు...అరుణకుమార్, దేవేంద్ర ఢిల్లీలు ఏటీఎం కు వెళ్లి మెషిన్ ద్వారా డబ్బులు తీసి డబ్బులు వచ్చే డిస్పెన్సర్ కవర్ బటన్ ను నొక్కి వుంచడం నగదు డ్రా చేసిన ఏటీఏం నగదు రానట్టు చూపిస్తుంది. ఇదే తరుణంలో సెప్టెంబర్ 30న ఏటీఏం లో ఈ రకమైన నేరం చేసి తిరిగి బ్యాంక్ బ్రాంచికి వచ్చి రూ.19500లు నగదు పోయినట్లు నిందితులు ఫిర్యాదులో పేర్కొన్నారు....కాని బ్యాంక్ ఏటీఎమ్ సీసీ కెమెరాలను పరిశీలిస్తే నిందితులు వీళ్ళే అని గుర్తించిన పీఎం పోలీసులు మంగళవారం రాత్రి మిగిలిన ఏ3, ఏ4 నిందితులని అరెస్ట్ చేసి రిమాండ్‌కి తరలించారు.



## వీఎంఆర్డీఏ ప్రత్యేక డ్రైవ్ సక్సెస్.. రూ.73 లక్షలు వసూలు

(విశాఖపట్నం - ప్రభాతవార్త)

వీఎంఆర్డీఏ ప్రత్యేక డ్రైవ్ సక్సెస్ అయింది. తద్వారా రికార్డ్ స్థాయిలో రూ.73 లక్షలు వసూలు చేశామని వీఎంఆర్డీఏ కమీషనర్ కే.ఎస్.విశ్వనాథన్ తెలిపారు. విశాఖపట్నం మహానగర ప్రాంత అభివృద్ధి సంస్థకు చెందిన వాణిజ్య సముదాయములలో అద్దెకు ఉన్న దుకాణదారులు, లీజ్ హోల్డర్లు బకాయి ఉన్న నెలసరి అద్దెలను మొత్తం చెల్లించి సంస్థ చేపడుతున్న పలు అభివృద్ధి పనులకు తోడ్పాటును అందించవలసిందిగా మెట్రోపాలిటన్ కమీషనర్ కేఎస్ విశ్వనాథన్ తెలిపారు. అదే విధముగా మంగళవారం నిర్వహించిన ప్రత్యేక డ్రైవ్ సందర్భంగా బకాయి ఉన్న 75 దుకాణాలకు తాళాలు వేయగా సుమారు రూ.73 లక్షలు వసూలు అయినదని కమీషనర్ తెలిపారు. ఐతే సదుపాయలు కల్పించకుండా అద్దెలు మాత్రం ముక్కు పిండి వ్యాపారస్థుల వద్ద నుండి వసూలు చేస్తున్నారని వాణిజ్య సముదాయల నిర్వాహకులు గగ్గోలు పెడుతున్నారు.

## సొంత నిధులతో రోడ్డుకు మరమ్మతులు



ఆనందపురం అక్టోబర్ 2, ప్రభాతవార్త

మరమ్మతులకు గురైన మండలంలోని మామిడిలోవ రోడ్డుకు ఓ యువకుడు సొంత నిధులతో మరమ్మతులు చేయించారు. జాతీయ రహదారి జంక్షన్ నుంచి ఊర్లో వరకు రోడ్డు పాడైంది. ఈ మేరకు ముచ్చర్ల ప్రకాష్ అనే యువకుడు రూ.2 లక్షల వెచ్చించి రోడ్డు పై ఏర్పడిన గోతులను పూడ్చి వేశారు. దీంతో గ్రామస్తులకు ఎంతో వెసులు బాటుగా మారింది.

## జాతిపిత మహాత్మాగాంధీ, లాల్ బహదూర్ శాస్త్రిలకు నివాళులర్పించిన మెట్రోపాలిటన్ కమీషనర్ విశ్వనాథన్



(విశాఖపట్నం - ప్రభాతవార్త)

జాతిపిత మహాత్మాగాంధీ, లాల్ బహదూర్ శాస్త్రిల జయంతి సందర్భంగా వారి చిత్రపటాలను పుష్పమాలాంకృతులను చేసి మెట్రోపాలిటన్ కమీషనర్ విశ్వనాథన్ నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్రిటిష్ వారిపై అహింసా మార్గంలో ఆయన చేపట్టిన స్వాతంత్ర్య ఉద్యమం భావితరాలకు ఎంతో ఆదర్శమని, మహాత్మ అన్న పేరుకు తగ్గట్టుగానే ఆయన చేసిన కృషి అచంచలమైనదని కొనియాడారు. ఆయన తీసుకొనివచ్చిన గ్రామస్వరాజ్యం అనే నినాదం భారతావనిలో గ్రామాల అభివృద్ధికి క్రొత్తదారులు వేసిందన్నారు. ఆ స్ఫూర్తితో విఎంఆర్డిఏ పరిధిలో ఉన్న పంచాయతీలను అభివృద్ధి చేసిన నాడు మనం ఆయనకు అర్పించే నిజమైన నివాళి అన్నారు. అలాగే లాల్ బహదూర్ శాస్త్రి ఆహార్యంలో పొట్టివారైన ఆయన సాధించిన విజయాలు చాలా గట్టివన్నారు. ఆయన హయాంలో పాకిస్థాన్ పై మనం సాధించిన విజయం చిరస్మరణీయం అని అన్నారు. ఆయన జై జవాన్, జై కిసాన్ నినాదం ఎంతో ప్రాచుర్యం పొందింది. జాయింట్ కమీషనర్, కార్యదర్శి రమేష్ మాట్లాడుతూ గాంధీజీ, శాస్త్రిజీలను ఆదర్శంగా తీసుకుని మనమంతా ఒక్కటై ముందుకు సాగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్టేట్ అధికారి లక్ష్మారెడ్డి, డిఎఫ్.ఓ శాంతి స్వరూప్, ఎస్.ఈ బలరామరాజు, కార్యనిర్వాహక ఇంజినీర్లు ఎస్.వి.ఎస్.ఎన్ రాజు, మధు, రామరాజు, రాంబాబు, అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 54 మాంసం దుకాణాలు సీజ్ : జీవీఎంసీ వెటర్నరి అధికారి డాక్టర్ కిషోర్

(విశాఖపట్నం - ప్రభాతవార్త)



మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా జీవీఎంసీ పరిధిలో నిబంధనలకు విరుద్ధంగా తెరిచిన 54 మాంసం దుకాణాలను సీజ్ చేయడమైనదని జీవీఎంసీ వెటర్నరీ అధికారి డాక్టర్ కిషోర్ తెలిపారు. బుధవారం జీవీఎంసీ కమిషనర్ డాక్టర్ పి.సంపత్ కుమార్ ఆదేశాల మేరకు జీవీఎంసీ పరిధిలో మహాత్మ గాంధీ జయంతి సందర్భంగా నిబంధనలకు విరుద్ధంగా తెరిచిన చికెన్, మటన్, చేపలు దుకాణాలపై జీవీఎంసీ వెటర్ని అధికారులు దాడులు నిర్వ హించడమైనదన్నారు. వెటర్ని డాక్టర్ కిషోర్ కుమార్ మాట్లాడుతూ మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా నగరంలో చేపలు, చికెన్, మటన్ దుకాణాలకు సెలవు ఉన్నప్పటికీ నిబంధనలకు విరుద్ధంగా తెరిచిన 54 దుకాణాలను సీజ్ చేయడమైనదని, అలాగే పలు దుకాణదారుల నుండి రూ.68 వేలు అపరాధ రుసుము వసూలు చేశామని, 180 కేజీల చికెన్, 110 కేజీల మటన్, 30 కేజీల చేపలు, 23 కేజీలు రొయ్యలను దుకాణాల నుండి సీజ్ చేసి డంపింగ్ యార్డ్‌లో పూడ్చడమైనదని ఆయన తెలిపారు.

## ఎగుమతుల తనిఖీ మండలి ఆధ్వర్యంలో స్వచ్ఛత హీ సేవా కార్యక్రమం



ఆనందపురం అక్టోబర్ 2, ప్రభాతవార్త

మండలంలోని గంభీరం పారిశ్రామికవాడలో ఉన్న ఎగుమతుల తనిఖీ మండలి ఆవరణలో బుధవారం స్వచ్ఛత హీ సేవా కార్యక్రమం నిర్వహించారు. కార్యాలయం పరిసరాల్లో ఉన్న చెత్తా చెదారాలను తొలగించి శుభ్రపరిచారు. మొక్కలు నాటి ఉద్యానవనం సుందరీకరణ పనులు చేపట్టారు. డిప్యూటీ డైరెక్టర్ ఇన్‌ఛార్జ్ జి.జయపాలన్, అసిస్టెంట్ డైరెక్టర్ ఇంచార్జ్ సుధాన్స్ శేఖర్ దాస్ సిబ్బంది పాల్గొన్నారు.

## సత్య డిగ్రీ, పీజీ కళాశాలలో గాంధీ జయంతి వేడుకలు



మాధవధార, అక్టోబర్ 2, ప్రభాతవార్త

సత్య డిగ్రీ కళాశాలలో గాంధీ జయంతి వేడుకలను 2న ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల సంచాలకులు డా.ఎం.శశి భూషణ రావు, ప్రిన్సిపల్ డా.ఎంవి సాయి దేవమణి, ఎన్‌సిసి ఆఫీసర్ కెప్టెన్ ఎం.సత్య వేణి, అధ్యాపకులు, విద్యార్థులు మహాత్మ గాంధీకి ఘన నివాళి అర్పించారు. మహాత్మా గాంధీ ఆశయాలు, సత్యం, అహింసా సిద్ధాంతాలపై విద్యార్థులు ప్రసంగించారు. కళాశాల విద్యార్థులు, అధ్యాపకులు గాంధీ జీవిత చరిత్రను స్మరించుకుంటూ, ఆయన చూపిన మార్గంలో నడవాలని సంకల్పించారు. విద్యార్థులు గాంధీ స్ఫూర్తితో సామాజిక సేవా కార్యక్రమాల్లో పాల్గొనేలా ప్రోత్సహించబడ్డారు. అందులో భాగంగా ఎన్‌సిసి కాడేట్లు స్వచ్ఛ హై సేవ కార్యక్రమంలో భాగంగా విజయనగరం పట్టణంలో వివిధ ప్రదేశాలను శుభ్రం చేసి, పరిశుభ్రత, హైజీన్‌పై ప్రజలలో ర్యాలీ ద్వారా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల సంచాలకులు డా.ఎం.శశి భూషణ రావు మాట్లాడుతూ విద్యార్థులు గాంధీ భావాలను అలవర్చుకొని సమాజంలో మంచి పౌరులుగా రాణించాలని అన్నారు. కళాశాల చరిత్రోపాన్యాసకులు బి.సూరపు నాయుడు గాంధీ జీవితం ఏ విధంగా కొనసాగించారో వివరించారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థులు గాంధీ వలె నిజాయితీ, మంచి తనము అనే విలువలను పాటిస్తూ మంచి వ్యక్తులుగా తయారు కావాలి అన్నారు. గాంధీ జయంతి సందర్భంగా విద్యార్థులకు క్విజ్, వ్యక్తిత్వ పోటీలను నిర్వహించి విజేతలకు గాంధీ రచించిన పుస్తకాలను బహుమతులుగా అందచేసారు.

## దుర్గా గాయత్రి సహిత శ్రీ కనక మహాలక్ష్మి అమ్మవారి ఆలయంలో ప్రతిష్టాత్మకంగా దసరా నవరాత్రి ఉత్సవాలకు ఏర్పాట్లు

మాధవధార- ప్రభాతవార్త



మాధవధార సీతన్న గార్డెన్స్‌లో కొలువై ఉన్న దుర్గా గాయత్రీ సహిత శ్రీ కనక మహాలక్ష్మి అమ్మవారి ఆలయంలో దసరా ఉత్సవాలకు ఎంతో ప్రతిష్టాత్మంగా ఏర్పాట్లు చేస్తున్నారు. ఆలయ ధర్మకర్త సనపల కీర్తి, 3 నుండి 12 వరకు జరిగే దసరా నవరాత్రి ఉత్సవాలకు వేలాది సంఖ్యలో భక్తులు తరలి వస్తారు. అన్న అంచనాల మధ్య ఏర్పాట్లు చురుగ్గా సాగుతున్నాయి, ప్రతీ రోజు అమ్మవారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు, తిరువీధి ఉత్సవాలతో పాటు, భక్తులకు ప్రసాద వితరణ జరుగుతుంది. 10న గురువారం మధ్యాహ్నం భారీ అన్నసమారాధన జరుగుతుంది. ఎంతో మంది రాజకీయ సామాజిక ప్రముఖులు అమ్మవారి ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. ప్రతిరోజూ వివిధ రూపాల్లో అమ్మవారి అలంకరణ ఎంతో ఆకర్షణగా నిలుస్తుంది, మహిళలకు సామూహిక కుంకుమ పూజలకు చేసుకోవడానికి అనువుగా అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నారు. అమ్మవారు దర్శనం కోసం వచ్చే భక్తులకు ఏటువంటి అసౌకర్యం కలుగకుండా ఉండేందుకు నిర్వాహకులు ఏర్పాట్లు చేస్తున్నారు. మాధవధార గ్రామంలో అంగరంగ వైభవంగా లోకకల్యాణం కోసం జరుగుతున్న ఈ దసర నవరాత్రి ఉత్సవాల్లో భక్తులు అంతా పాల్గొని అమ్మవారి అనుగ్రహం పొందాలని ఆలయ ధర్మకర్త కోరారు.

## ఎగుమతుల తనిఖీ మండలి ఆధ్వర్యంలో స్వచ్ఛత హీ సేవా కార్యక్రమం

ఆనందపురం అక్టోబర్ 2, ప్రభాతవార్త



మండలంలోని గంభీరం పారిశ్రామికవాడలో ఉన్న ఎగుమతుల తనిఖీ మండలి ఆవరణలో బుధవారం స్వచ్ఛత హీ సేవా కార్యక్రమం నిర్వహించారు. కార్యాలయం పరిసరాల్లో ఉన్న చెత్తా చెదారాలను తొలగించి శుభ్రపరిచారు. ఈ సందర్భంగా మొక్కలు నాటి ఉద్యానవనం సుందరీకరణ పనులు చేపట్టారు. డిప్యూటీ డైరెక్టర్ ఇన్‌ఛార్జ్ జి.జయపాలన్, అసిస్టెంట్ డైరెక్టర్ ఇంచార్జ్ సుధాన్స్ శేఖర్ దాస్ సిబ్బంది పాల్గొన్నారు.

## పారిశుధ్య కార్మికురాలు దుర్గకు ఘన సత్కారం

గాజువాక, అక్టోబర్ 2, ప్రభాతవార్త



విధులలో అంకితభావం చూపిస్తూ, కరోనాలో సైతం నిత్యం విధులలో ఉంటూ తనపరిధిలో పరిసరాలను శుభ్రం చేస్తూ కొన్నేళ్లుగా ప్రజల మన్నలను పొందుతున్న జీవీఎంసీ పారిశుధ్య కార్మికురాలు ఎ.దుర్గను జాతి పిత మహాత్మా గాంధి జయంతి సందర్భంగా జీవీఎంసీ 61వ వార్డ్ గణపతి నగర్, శాంతిశ్వరూప కాలనీ వాసులు ఘనంగా సత్కరించారు. బుధవారం ఆమెకు పుష్పగుచ్ఛనిచ్చి శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ పారిశుధ్య మహిళా కార్మికురాలు ఎ.దుర్గ కొన్ని ఏళ్లుగా గణపతి నగర్ శాంతి స్వరూప కాలనీ, ఎక్స్ సర్వీస్ మెన్ కాలనీలో రోడ్లు, కాలువలు, చుట్టుపక్క ప్రదేశంలో ఎక్కడ చెత్త లేకుండా తన సొంత ఇల్లు లాగా శుభ్రం చేస్తూ, ఆరోగ్యాన్ని లెక్కచేయకుండా శుభ్రం చేస్తూ స్థానికులకు మన్నలను పొందడం అభినందనీయం అని కొనియాడారు. తనను గుర్తించి తనకు సత్కారం చేసిన ప్రతీ ఒక్కరికి ధన్యవాదాలనీ పారిశుధ్య కార్మికురాలు దుర్గ అన్నారు. సన్మానించిన వారిలో శాంతి స్వరూప సేవా సంఘం,గణపతి నగర్ ఎక్ససర్వీస్ మెన్ కాలనీ వాసులు రాజు, చిన్నమనాయుడు, పైడినాయుడు, తవుడు, మహేష్ తదితరులు ఉన్నారు.

## ప్రణాళికాయుతంగా పనులను చేయండి

(విశాఖపట్నం - ప్రభాతవార్త)

మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ చేపడుతున్న ప్రాజెక్ట్ లు, అభివృద్ధి పనులు శాశ్వత పద్ధతిన ప్రణాలికా యుతంగా వుండాలని, ప్రజా ప్రతినిధులు అధికారులు సమిష్టిగా పనిచేయాలని విశాఖ పార్లమెంటు సభ్యులు ఎం.శ్రీభరత్ పేర్కొన్నారు. మంగళవారం ఆయన ప్రభుత్వ అతిధి గృహంలో జివిఎంసి అభివృద్ధి పనులపై విశాఖ శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు, పి.జి.వి.ఆర్. నాయుడు (గణబాబు), సి.హెచ్.వంశీకృష్ణ శ్రీనివాస్, విష్ణు కుమార్ రాజు, పల్లా శ్రీనివాస రావు, పంచకర్ల రమేష్ బాబు, శాసన మండలి సభ్యులు దువ్వారపు రామారావు, వేపాడ చిరంజీవి రావు, ఎపిఎఫ్ఐడిసి చైర్మన్ పీలా గోవింద సత్యనారాయణ, జివిఎంసి టిడిపి ఫ్లోర్ లీడర్ పీలా శ్రీనివాస రావు, టిడిపి జిల్లా అధ్యక్షులు గండి బాబ్జి, జివిఎంసి కమిషనర్ డాక్టర్ పి.సంపత్ కుమార్ ఇతర అధికారులతో సమీక్షించారునగరంలో మురుగునీరు సముద్రంలో కలగకుండా చర్యలు చేపట్టి అందుకు కావలసిన ట్రీట్మెంట్ ప్లాంట్లను అభివృద్ధి చేసుకోవాలని, దోమల నియంత్రణ చర్యలు చేపట్టి ప్రజల ఆరోగ్య రక్షణ చర్యలు చేపట్టాలని అన్నారు. వీధి వ్యాపారస్తులను ట్రాఫిక్‌కి అంతరాయం కలగకుండా వారిని నియంత్రించాలని, ఫుడ్ కోర్ట్‌పై వస్తున్న ఆరోపణను సమగ్ర విచారణ చేపట్టాలని, దువ్వాడలో ఐటి హిల్స్, ఆర్కే బీచ్ తదితర ప్రాంతాలలో 24గంటలు ఫుడ్ స్టాల్స్ ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని, నగరంలో పారిశుధ్య కార్మికుల కొరత ఉన్నందున పొరుగు సేవల ద్వారా ఉద్యోగ నియమాకాలను చేపట్టేందుకు ప్రభుత్వానికి నివేదించాలని, గ్రామ కంఠాలలో ఉన్న గృహాలకు ఆస్తి పన్ను విధింపు మార్గాలను అన్వేషించాలని, నగరంలో ట్రాఫిక్‌కు అంతరాయమున్న ఆక్రమణ బడ్డీలను తొలగించాలని, నిర్ణీత సమయంలో బిల్డింగ్ ప్లానుల మంజూరుకు చర్యలు చేపట్టాలన్నారు. నగరంలో జివిఎంసి స్థలాలు అన్యాక్రాంతం కాకుండా కాపాడాలని పేదలకు గృహ సముదాయం నిర్మించి ఇచ్చేందుకు ఉపయోగపడతాయన్నారు. నగరంలో రూఫ్ టాప్ సోలార్ వ్యవస్థను ఏర్పాటు చేసుకునేలా చర్యలు చేపట్టాలని అలాగే ఒక లక్ష ఇళ్లకు ప్రభుత్వ సబ్సిడీతో సోలార్ వ్యవస్థను ఏర్పాటు చేసుకునేలా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఇది మంచి ప్రభుత్వమని ఈ ఐదు సంవత్సరాల్లో సమిష్టిగా కృషి చేసి విశాఖ నగర అభివృద్ధికి తోడ్పడుదామని, జివిఎంసి ముఖ్యమైన అత్యవసరమైన ప్రాజెక్ట్ పనులపై నివేదికను సిద్ధం చేసినట్లయితే సిఎస్ఆర్ నిధులు సమకూరుస్తామని కమీషనర్ కు పార్లమెంటు సభ్యులు తెలిపారు. అనంతరం పలువురు శాసనసభ్యులు, శాసన మండలి సభ్యులు జివిఎంసి అభివృద్ధి పనులపై చర్చించి పరిష్కార మార్గ దిశగా చర్యలను చేపట్టాలని కమీషనర్‌కు వివరించారు. ఈ కార్యక్రమంలో జివిఎంసి అదనపు కమీషనర్‌లు, ఇంజనీర్లు, ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు.

## విశిష్ట సేవలు అందించిన అధికారులకు ప్రశంసా పత్రాలు



ఆనందపురం అక్టోబర్ 2, ప్రభాతవార్త

స్వచ్ఛత హీ సేవ 2024 కార్యక్రమంలో భాగంగా పారిశుద్ధ్య కార్యక్రమాలు అమలులో విశిష్ట సేవలు అందించినందుకు గాను పలువురు అధికారులకు బుధవారం కలెక్టర్ హరిందిర్ ప్రసాద్, భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు కాపులుప్పాడ డంపింగ్ యార్డు వద్ద ప్రశంసా పత్రాలను అందజేశారు. ఆనందపురం మండలం ఈవోపిఆర్డి కెల్ల రామారావుతో పాటు, గొట్టిపల్లి, గండిగుండం పంచాయితీల కార్యదర్శులు సురేష్ బాబు, మౌలాలి లు ప్రశంసా పత్రాలను అందుకున్నారు.

## తొలగించిన ఉక్కు కాంట్రాక్ట్ కార్మికుల్ని విధుల్లోకి తీసుకుంటాం

గాజువాక,అక్టోబర్ 2,ప్రభాతవార్త

తొలగించిన కాంట్రాక్ట్ కార్మికులను విధుల్లో చేర్చుకునేందుకు స్టీల్ ప్లాంట్ యాజమాన్యం అంగీకారం తెలిపింది. ఈ మేరకు బుధవారం రీజినల్ లేబర్ కమిషనర్ కె జె మొహంతి,ఉక్కు యాజమాన్యం,ఉక్కు కాంట్రాక్ట్ కార్మిక అఖిల పక్ష కార్మిక సంఘ నాయకులతో జరిగిన చర్చల్లో ఒప్పందం కుదిరింది. విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ యాజమాన్యం సుమారు 4200 మంది కాంట్రాక్ట్ కార్మికుల గేట్ పాస్లను గత నెల 27న రద్దు చేసి,వారందరినీ తొలగించడంతోసమస్య ఏర్పడింది. మంగళవారం కాంట్రాక్ట్ కార్మికులు వేలాది మంది ఉక్కు ఈడీ(వర్క్స్)కార్యాలయాన్ని ముట్టడించడంతో తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడ్డాయి.చివరకు ఈ సమస్య రీజినల్ లేబర్ కమిషనర్ వద్దకు చేరుకుంది. కుదిరిన ఒప్పందం ప్రకారం ఉక్కు యాజమాన్యం దాదాపు 3700 మంది కాంట్రాక్ట్ లేబర్ పాస్‌లను ఆన్లైన్ పాస్ విధానంలో వీలైనంత త్వరగా పునరుద్ధరించనున్నట్లు తెలిపింది. సిస్టమ్‌లో బయోమెట్రిక్ డేటా బేస్ కూడా పునరుద్ధరించబడుతుందని చెప్పారు. ఆయా కాంట్రాక్టు కార్మికులందరూ ఆర్ఐఎన్ఎల్‌లో వివిధ కాంట్రాక్టర్ల క్రింద ఎటువంటి అడ్డంకులు లేకుండా పనిచేయవచ్చని తెలిపారు. చర్చల సందర్భంగా, అన్ని పార్టీలు అన్ని సౌకర్యాలతో పాటు గేట్ పాస్ విధానాన్ని ప్రస్తుత పద్ధతిని కొనసాగించడానికి అంగీకరించాయి. నేటి నుంచి ఏడు రోజుల్లో ఆన్లైన్ పాస్ విధానాన్ని పునరుద్ధరించాలని, కార్మిక చట్టాలను కూడా ఖచ్చితంగా పాటించాలని ఆర్‌జెసి యాజమాన్యానికి సూచించారు.ఉక్కు అధికారులు, కాంట్రాక్ట్ లేబర్ యూనియన్స్ నాయకులు పాల్గొన్నారు. కాగా ఇది కార్మిక విజయమని ఐక్యంగా ఉంటే కార్మిక హక్కులను సాధించుకోవచ్చునని కాంట్రాక్టు కార్మిక యూనియన్ నాయకులు హర్షం వ్యక్తం చేసారు.

## గ్రామ స్వరాజ్యం గాంధీజీ కల



గాజువాక,అక్టోబర్ 2,ప్రభాతవార్త

గ్రామ స్వరాజ్యాన్ని గాంధీజీ ఆశించారని, స్వచ్ఛభారత్ నిర్మాణం ఆయన ధ్యేయమని ఆంధ్ర విశ్వవిద్యాలయ జాతీయ సేవా పథకం ప్రొగ్రాం కో- ఆర్డినేటర్ డాక్టర్ సర్వసిద్ధి హరినాథ్ అన్నారు. మల్కాపురం సెయింట్ ఆన్స్ కళాశాలలో గాంధీ జయంతి సందర్భంగా బుధవారం జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో నిర్వహించిన స్వచ్ఛత హి సేవ,గాంధీజీ కల అనే కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ సెయింట్ ఆన్స్ జాతీయ సేవా పథకం వాలంటీర్లు స్వచ్ఛత కార్యక్రమాల్లో ముందున్నారని ప్రశంసించారు. గాంధీజీ కలలను నిజం చేయడానికి అంతా ప్రయత్నించాలని ఆయన అన్నారు. సమావేశానికి అధ్యక్షత వహించిన జాతీయ సేవా పథకం జిల్లా ప్రొగ్రాం అధికారి ఇ.పి.ఎస్. భాగ్యలక్ష్మి మాట్లాడుతూ - జాతీయ ఉద్యమాన్ని ప్రజా ఉద్యమంగా మార్చిన గాంధీజీ ఆదర్శనీయులని అన్నారు. తోలుత గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో జాతీయ సేవా పథకం సీనియర్ ప్రొగ్రాం అధికారి వై.అనసూయా దేవి, జాతీయ సేవా పథకం వాలంటీర్లు, యాజమాన్యం ప్రతినిధులు పాల్గొన్నారు.

## గాంధీ మార్గం అనుసరణీయం



గాజువాక,అక్టోబర్ 02,ప్రభాతవార

జీవీఎంసీ 76వ వార్డు నడుపురులో పైడిమాంబ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో బుధవారం మహాత్మా గాంధీ జయం తి వేడుకలు ఘనంగా నిర్వహించారు. గాంధీ విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. గాంధీ మార్గం అనుసరణీయమని, మహాత్మా గాంధీ మార్గంలో నడవాలని ఇంటక్ జాతీయ నాయకుడు మంత్రి రాజశేఖర్,76వ వార్డు కార్పొరేటర్ గంధం శ్రీనివాసరావు అన్నారు. ఈ కార్యక్రమములో చైర్మన్ ములగపాక అచ్చెన్నాయుడు. తాటికొండ కాశీవిశ్వేశ్వరరావు, కులుకూరి మంగరాజు బొడ్డు కృష్ణరావు, వై.ఆదినారాయణ. గెడ్డం రమణ,కులుకూరి శ్రీనివాసరావు,తలారి నాగేశ్వరరావు,కాదులూరి కనకారావు,శీర చిన్నారావు,ఇందల దేముడు,ఎం బాబూరావు,గొంప రామారావు పాల్గొన్నారు.

## ఉక్కు కార్మికులకు అండగా..

7వ పేజీ తరువాయి

ఉక్కులో 4 వేల మంది కాంట్రాక్టు కార్మికులను తొలగించడం అన్యాయమని అన్నారు. నాలుగు నెలల నుంచి జీతాలు కూడా ఇవ్వకుండా ఎటువంటి నోటీసు ఇవ్వకుండా తొలగించడం దుర్మార్గం అని అన్నారు. విశాఖ స్టీల్ ఆంధ్రులకు తలమానికమని,కాంగ్రెస్ హయంలో ప్లాంట్ లాభాల్లో ఉందని, రాష్ట్రంలో,దేశంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో లేకపోయే సరికి ప్లాంట్ ను నీరుగార్చి,అంచెలంచెలుగా ప్లాంట్ ను దెబ్బ తీశారని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై తీరుపై ఆందోళన వ్యక్తం చేసారు. 32 మంది బలిదానాలు తో ప్లాంట్ ఏర్పడిందని ఎంతో మంది భూములు స్వచ్ఛందంగా ఇచ్చారని అన్నారు. విశాఖ కు సొంత మైన్ లేదు,ప్లాంట్ కి ఇచ్చే ముడిపదార్థాలు ధరలు పెంచి పాలకులు సిక్ ఇండస్ట్రీ గా మార్చారని మండి పడ్డారు. అవిటి ప్రాజెక్టు, కుంటి ప్రాజెక్టు గా చిత్రీకరిస్తు,నష్టాల సాకు చూపి అమ్మాలని చూస్తున్నారని ఆరోపించారు. ఆదుకొనే చిత్తశుద్ధి ఎవరికి లేదని,కాంగ్రెస్ హయంలో వైఎస్ఆర్ ముఖ్యమంత్రిగా ఈ ప్లాంట్ విస్తరణ చేశారని 3 మిలియన్ టన్నుల సామర్థ్యం నుంచి 7 మిలియన్ టన్నులు పెంచారని 20 మిలియన్ టన్స్‌కి పెంచేలా బ్లూ ప్రింట్ రెడీ చేశారన్నారు. ఒకప్పుడు 7 మిలియన్ టన్స్ ఉత్పత్తిచేసే ప్లాంట్‌నీ 1 మిలియన్ టన్స్‌కి దిగజార్చారని, ఉత్పత్తి తగ్గడానికి ఈ పాలకులే కారణమని అన్నారు. గత 10 ఏళ్లుగా రాష్ట్రంలో ముఖ్యమంత్రులు కూడా పట్టించుకోలేదని,జగన్ కి నష్టాల్లో ఉన్నట్లు తెలియదట,బాబు హామీ ఇచ్చాడట కానీ అమలు కలేదు. విశాఖ భూముల మీద మోడీ కన్ను పడింది,కార్మికులు గత 13 వందల రోజులుగా చేస్తున్న దీక్ష ప్రభుత్వాలకు కనిపించడం లేదా అని ప్రశ్నించారు. కేంద్రంతో పొత్తు పెట్టుకున్న చంద్రబాబు కి ఎందుకు సంబంధం ఉండదు ?భరోసా ఇవ్వాల్సిన భాధ్యత ముఖ్యమంత్రిగా చంద్రబాబు కి లేదా అని ప్రశ్నించారు. వైఎస్ఆర్ హయంలో విశాఖ ప్లాంట్ కోసం అనంతపురం లో ఒక మైన్ కూడా ప్లాన్ చేశారు. వైఎస్ఆర్ మరణం తర్వాత సొంత మైన్ ఇచ్చే భాధ్యత ను కేంద్రం మరిచిందని, వైఎస్ఆర్ మరణం తర్వాత ఎవరికి ప్లాంట్ కష్టాలు పట్టలేదని అన్నారు. విశాఖ సెంటిమెంట్‌తో కూడిన ప్లాంట్ అన్నారు. సెంటిమెంట్ అయితే 4 వేల మందిని ఎలా తీసేశారు అని ఆగ్రహం వ్యక్తం చేసారు. 30 ఏళ్ల నుంచి పని చేస్తున్న వాళ్ళు సెంటిమెంట్ కాదా ?విశాఖ స్టీల్ కష్టాలు పట్టని కేంద్రంతో చంద్రబాబు ఎందుకు పొత్తు పెట్టుకున్నారు. బాబు,పవన్ సమాధానం చెప్పాలని డిమాండ్ చేసారు.

## వైట్ కాలర్ నేరస్థులు అరెస్ట్

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

ఒపెన్ సోర్స్ ఇంటెలిజెన్స్ ద్వారా కోర్టులో పెండింగ్ కేసులో వున్న వ్యక్తులకు ఫోన్ చేసి విచారణ పేరుతో కోట్లు కొల్లగొడుతున్నా ఆరుగురు వ్యక్తుల్లో నలుగురు నిందితులను బుధవారం విశాఖపట్నం సిటీ పోలీసులు అరెస్ట్ చేశారు. దీనికి సంబంధించి పోలీసులు తెలిపిన వివరాలు ఇలా వున్నాయి.ఓపెన్ సోర్స్ ఇంటిలిజెన్స్ పరికరాళ్ళు తో భాదితుడు వివరాలు కలెక్ట్ చేసి, మీరు మనీ లాండరింగ్ కేసు లో ఇన్వాల్వ్ అయ్యారు అని, సుప్రీంకోర్టు అరెస్ట్ వారెంట్ జారీ చేసిందని బయపెట్టి ఇలా నమ్మించి బయభ్రంతులకు గురిచేసి వారి దగ్గర అధిక మొత్తంలో డబ్బులు కాజేస్తున్న వారికి అకౌంట్స్ సప్లై చేస్తున్న, అకౌంట్స్ అమ్ముతున్న ముద్దాయిలు ఏ3) బల్ల ఉదయ్ కిరణ్(38), ఏ4 మామిడాల రామి రెడ్డి(50), ఏ5 అడమోని మల్లికార్జున్(51), ఏ6 పూల చెంగల రాయుడు(49) లను అరెస్ట్ చేశారు, వీరందరూ తెలంగాణలోని హైదరాబాదు కి చెందిన వ్యక్తులుగా పోలీసులు గుర్తించారు. వీరిపై హర్యానా, జమ్ము కాశ్మీర్, మహారాష్ట్ర, వెస్ట్ బెంగాల్, కేరళ, కర్ణాటకలలో 8 కేసులున్నట్టు పోలీసులు గుర్తించారు. తదుపరి విచారణ చేసి నిందితుల వద్ద నుండి రికవరి ప్రయత్నం చేస్తామని పోలీసులు వెళ్ళడించారు.

## గాంధీజీ అడుగుజాడల్లో నడవాలి : ఎమ్మెల్యే కోళ్ల



శృంగవరపుకోట, అక్టోబర్ 2 ప్రభాతవార్త : ప్రతి ఒక్కరూ గాంధీజీ అడుగుజాడల్లోనే నడవాలని హింస మార్గానికి దూరంగా ఉండాలని ఎమ్మెల్యే కోళ్ళ లలితకుమారి తెలిపారు. బుధ వారం గాంధీ జయంతి సందర్భంగా ఎస్.కోటలోని బాపూజీ సేవా సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో వేడుకల్లో ఎమ్మెల్యే కోళ్ళ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె ముందుగా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కోళ్ళ మాట్లాడుతూ సత్యం అహింసలే ఆయుధాలుగా గాంధీజీ భారతదేశానికి స్వాతంత్ర్యం సాధించిపెట్టారని తెలిపారు. ఎస్.కోట జనసేన పార్టీ ఇన్‌చార్జి వబ్బిన సత్యనారాయణ మాట్లాడుతూ దేశం కోసం పోరాడిన మహాత్ములు చెదరిపోరని మన హృదయాల్లో ఎప్పటికి నిలిచి ఉంటా రని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ పార్టీ అద్యక్షుడు జి.ఎస్.నాయుడు, మాజీ ఎంపిపి రెడ్డి వెంకన్న, టిడిపి నాయకులు ఐ.శ్రీనురాజు, కాపుగంటి వాసు, బీశెట్టి అరుణ, ఐటిడిపి రాష్ట్ర కార్యదర్శి సి.హెచ్.కిరణ్ టిడి, జనసేన, బిజెపి పార్టీల శ్రేణులు పాల్గొన్నారు.

## అహింసా వాది మహాత్మగాంధీకి ఘన నివాళులు



చీపురుపల్లి, అక్టోబర్ 2 ప్రభాతవార్త : అహింస వాది, సత్యగ్రహం ఆయుధంగా చేసుకుని పోరాటం సాగించిన జాతిపిత మహాత్మ గాంధీ జయంతి సందర్భంగా చీపురుపల్లి నియో జకవర్గ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆ పార్టీ నేతలు ఘన నివాళులు అర్పించారు. మహాత్మగాంధీ జయంతి సందర్భంగా బుధవారం చీపురుపల్లి గాంధీ బొమ్మ జంక్షన్ వద్ద గల మహాత్మగాంధీ విగ్రహానికి వైఎస్సార్‌కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇప్పిలి అనంతరం, బెల్లాన వంశీ, మీసాల వరహాలనాయుడు, వలిరెడ్డి శ్రీనివాసనాయుడు తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశ స్వాతంత్ర్యానికి ఆయన చేసిన కృషి ఎనలేనిదన్నారు. అహింస సత్యగ్రహాలనే ఆయుధంగా చేసుకుని అఖండ భారతవనికి స్వేచ్ఛ స్వాతంత్ర్యా లను తెచ్చి పెట్టారన్నారు. ఎంపిడివో కార్యాలయం వద్ద ఎంపిపి వెంకటనరసమ్మ ఆధ్వర్యంలో గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఆ మహానీయుడుకి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి ఇప్పిలి వెంకట నర్సమ్మ జడ్పీటీసీ వలిరెడ్డి శిరీష, ఎంపిడివో కె.కృష్ణంరాజు, చీపురుపల్లి మేజర్ పంచాయతీ సర్పంచ్ మంగళగిరి సుధారాణి వైఎస్సార్‌సిపి మండల పార్టీ అద్యక్షుడు ఇప్పిలి అనంతం, వైఎస్సార్ సిపి జిల్లా కార్యదర్శి వలిరెడ్డి శ్రీనివాసనాయుడు, వైఎస్సార్‌సిపి జిల్లా యువజన విభాగం ఉపాధ్యఉడు బెల్లాన వంశీకృష్ణ, మాజీ జడ్పీటీసీ మీసాల వరహలనాయుడు, పతివాడ రాజారావు, స్థానిక ఎంపిటిసిలు వార్డు మెంబర్లు వైఎస్సార్‌సిపి నాయకులు పాల్గొన్నారు.

## మహాత్ముని ఆశయాలు కొనసాగిద్దాం



మెరకముడిదాం, అక్టోబర్ 2 ప్రభాతవార్త : మహాత్మగాంధీ ఆశయాలు నెరవేర్చే బాధ్యత ప్రతి ఒక్కరిపైన ఉందని రాష్ట్ర పిఆర్టియు అసోయే షట్ అధ్యక్షుడు ఆల్తి రాంబాబు అన్నారు. గాంధీ జయంతి సందర్భంగా గర్భాం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆల్తి రాంబాబు మాట్లాడుతూ గాంధీజీ ఆశయాలను సర్వ మానవళి అనుసరిస్తున్నదని, ఆయన చెప్పిన బోధనలను అహింసావిధానం, సత్యం ధర్మం పాటించడం ఎవరి పని వారే చేసుకోవడం పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం, వంటివి అందరూ ఆచరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పిఆర్‌టియు మండల అధ్యక్షుడు ఆర్.సింహాద్రి, గౌరవాధ్యక్షుడు ఆల్తి శ్రీమరి, రామారావు, రమణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన రైతులను మోసం చేసినవారిపై చర్యలు తీసుకోవాలి



మక్కువ, అక్టోబర్ 2 ప్రభాతవార్త : మండలంలోని నంద గ్రామంలో 15 మంది గిరిజన రైతుల నకిలీ విత్తనాలను వేసి మోస పోయిన రైతుల పంటను వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కొల్లి గంగునాయుడు ఆదివాసీ సంఘం కార్యదర్శి తాడంగి ప్రభాకర్ బుధవారం పరిశీలించారు. కొల్లి గంగునాయుడు మాట్లాడుతూ 15 మంది గిరిజన రైతులు మండల కేంద్రంలో ఉన్నటువంటి గ్రంధి గున్నరాజు కొంచాడ శ్రీనివాసరావు షాపుల వద్ద అడ్వాంట 9293 రకాలను కొనుగోలు చేశారని గిరిజనులకు వాటికి సంబం దించి ఎటువంటి రశీదులు ఇవ్వలేదని ఆయన తెలిపారు. పంటకు వేయాల్సిన ఎరువులు అన్ని వేసినప్పటికీ ఎటువంటి ఫలితం రాకపోవడంతో రైతులు బారీ నష్టానికి గురయ్యారని ఆయన అన్నారు. నకిలీ విత్తనాలకు గురయ్యే వ్యవసాయాధికారులకు తెలియజేసిన వారు, పట్టించుకోకుండా అమాయక చదువు లేని గిరిజన రైతులను రశీదు అడగడం, యజమానులు దగ్గరకు వెళితే బిఉల్ల ఇచ్చే పరిస్థితి ఉందా అని ఆయన అన్నారు. ఎకరానికి 75 వేల రూపాయల నష్టపరిహారం ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దీనిపై ఉన్నతాధికారులు చర్యలు చేపట్టకుంటే గిరిజనులతో పాటు వ్యవసాయశాఖ కార్యాలయం ఎరువులు దుకాణాల ఎదుట ఆందోళన చేపడుతామని ఈ సందర్భంగా హెచ్చరించారు.

## గాంధీజీ ఆశయాలు పాటిద్దాం.. పలువురు ఘన నివాళి



గరుగుబిల్లి, అక్టోబర్ 2 ప్రభాతవార్త : తోటపల్లి నూతన జట్టు ట్రస్టు కార్యాల యంలో బుధవారం గాంధీ జయంతి సందర్భంగా గాంధీ విగ్రహానికి జట్టు వ్యవస్థాపకులు డాక్టర్ డి.పారినాయుడు, హైదరా బాద్‌కు చెందిన హైగ్రో సీడ్స్ అదినేత చంద్ర మోహన్‌రెడ్డి పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గాంధీజీ ఆశయాలు నేటి తరం, నవయువ సమాజం తప్పనిసరిగా ఆదరించాలని, గ్రామాలలో గ్రామ స్వరాజ్యం స్థాపించే దిశంగా అందరూ అడుగులు వేయా లని జూదం, మత్తు పదార్థాలకు దురాలవాట్లకు దూరంగా ఉండాలని డాక్టర పారినాయుడు యువతకు సూచించారు. విద్యతోనే సమాజం వికిసిల్లుతుందని అందువల్ల ప్రతి ఒక్కఊ విద్యావంతులై సమాజాన్ని నడిపించాలని కోరారు. కార్యక్రమంలో జట్టు ట్రస్టు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర ఎస్.ప్రహారాజ్, జట్టు సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

## పరిసరాల స్వచ్ఛత మన బాధ్యత



పార్వతీపురం, అక్టోబర్ 2 ప్రభాతవార్త : పరిసరాలు శుభ్రంగా ఉంటే మన ఆలోచనలు కూడా మంచిగా ఉంటాయని గాంధీజీ సిద్ధాంతాలను మనం ఆదరణలో చూపించాలని ఎమ్మెల్యే బోనెల విజయ్‌చంద్ర, కలెక్టర్ అన్నారు. అందరూ కలిసికట్టుగా శ్రమిస్తేనే సాధ్యం కానిది ఏది ఉండదని అన్నారు. స్థానిక పార్కుల్లో పరిస రాలను కలెక్టర, మున్సిపల్ అధికారులతో కలిసి శుభ్రం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్వచ్ఛ పరిసరాలు అందరూ బాధ్యతని అందుకోసం ప్రతి ఒక్కరూ శ్రద్ధ చూపాలని అన్నారు. ప్రజలలో మార్పు తీసుకొచ్చేందుకు చేపడుతున్న అవగాహన కార్యక్రమాలు మరింత విస్తృత పరచాలన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇక నుంచి పార్కు అభివృద్ధికి పూర్తిస్థాయిలో దృష్టి సారిస్తామని ఎమ్మెల్యే అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ స్వచ్ఛభారత్ సంకల్పా నికి నడుము కట్టారని పరిసరాల బాగుంటే అందరికీ ఆరోగ్యం బాగుటుందని సదాశయంతో చేస్తూ ఈ కార్యక్రమం విజయవంతం అవుతుందని అన్నారు. చెత్త పేరకుపోతే అనేక సమ్యలకు కారణం అవుతుందని ముఖ్యంగా ప్రజల జీవనంపై ఆరోగ్యంపై ప్రభావం చూపుతుందని అన్నారు. చెత్త పేరుకుపోవడం వల్ల అంటు రోగాలు కూడా ప్రబలే అవకాశం ఉందని కాబట్టి ఎప్పటికప్పుడు చెత్తను రీ సైక్లింగ్ చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ స్వచ్ఛత కార్యక్రమం ముగింపు కాదని ఆరంభం మాత్రమేనని ప్రతి ఒక్కరూ గుర్తించాలన్నారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ శ్రీనివాసరావు, టీడీపీ, జనసేన, బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా జాతిపిత జయంతి వేడుకలు



గరివిడి, అక్టోబర్ 2 ప్రభాతవార్త : జాతిపిత మహాత్మగాంధీ జయంతి వేడుకలు బుధ వారం గరివిడి మండలంలో ఘనంగా జరిగాయి. స్థానిక ప్రగతి నగర్‌లో యుటిఎఫ్ ఆధ్వర్యంలో గాంధీ జయంతి వేడుకలు నిర్వహించారు. గాంధీ విగ్రహానికి యుటిఎఫ్ నాయకులు ఎ.సత్యశ్రీనివాస్, మీసాల అప్పలనాయుడు, సూరిశ్రీను, బంగార్రాజు, సత్యనారాయణ తదితరులు పూలమాలలు వేసి జయంతి నివాళులు అర్పించారు. గాంధీ సేవలను వక్తలు వివరించారు. స్థానిక పెన్షనర్ల భవన ప్రాంగణంలో గల జాతిపిత విగ్రహానికి రిటైర్డ్ ఉద్యోగుల సంఘ ప్రతినిధులు యజ్జిపురపు సత్యం, డెంకాడ రామచంద్రరావు, జమ్ము మహలక్ష్మినాయుడు, తదితరులు పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. శేరిపేట గ్రామంలో మాజీ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రదాన కార్యదర్శి జమ్ము ఆదినారాయణ, మహిళా కాంగ్రెస్ మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు జమ్ము రాజేశ్వరి, మహాత్ముని విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఆదినారాయణ మాట్లాడుతూ జాతిపిత మహాత్మగాంధీ భారత జాతి గుండె చప్పుడు అన్నారు. మహానీయులు బాటలో ప్రతి ఒక్కరూ నడిచి వారి ఆశయ సాధనకు కృషి చేయాలన్నారు.

## ఘనంగా గాంధీ జయంతి వేడుకలు



కురుపాం, అక్టోబర్ 2 ప్రభాతవార్త : మహాత్మగాంధీ జయంతి వేడుకలను కురుపాంలో ఘనంగా నిర్వహించారు. బుధవారం కురుపాం తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ ఎం.రమణమ్మ జాతిపిత మహాత్మ గాంధీ పటంనకు పూలమాల వేసి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ పి.కరుణాకర్ సీనియర్ అసిస్టెంట్ భూది, విఆర్‌ఒలు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. అలాగే సరస్వతి విద్యానికేతన్ ఆధ్వర్యంలో స్థానిక సామాజిక ఆరోగ్య కేంద్రంలో గాంధీ జయంతి వేడుకలు గాంధీ విగ్రహానికి పూలంకరణ చేసి ఆయన జీవిత ఆశయాలు సాధనకు విద్యార్థులు కృషి చేయాలని సూచించారు. అనంతరం రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. డాక్టర్ ఆశలత, డాక్టర్ సుకృత, వైద్య సిబ్బంది కరస్పాండెంట్ శ్రీనివాస్, ప్రిన్సిపాల్ శ్రీరామూర్తినాయుడు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. కురుపాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల తెలుగుదేశం పార్టీ నాయకులు గాంధీ విగ్రహానికి పూలమాల వేసి జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ కె.వి. కొండయ్య, రామకృష్ణ, రమణమూర్తి, వెంకటరావు, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు. అలాగే మొండెం ఖల్, ఉదయపురం గ్రామాల్లో మహాత్మగాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.

## బొబ్బిలిలో ఘనంగా మహాత్మాగాంధీ జయంతి



బొబ్బిలి, అక్టోబర్ 2 ప్రభాతవార్త : భారతజాతిపిత మహాత్మాగాంధీ జయంతి వేడుకులు ఘనంగా బొబ్బిలిలో నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే శంబంగి వెంకటచిన అప్పల నాయుడు వెలమ వీధిలో ఉన్న గాంధీ విగ్రహానికి పూలమాలవేసి అంజిలి ఘటించారు. 155వ జంతిని పురస్కరించుకొని స్వాతంత్ర్యసమర యోధుడు జాతిపిత దేశానికి చేసిన సేవలు స్మరించుకొంటూ ప్రపంచానికి ఆహింస సత్యగ్రహాన్ని సిద్ధాంతాలు అందించిన మహినాయుడు అన్నారు. స్వాతంత్ర్య సమరయోధుడుఅని కొని యాడారు. సత్యం ఆహింసఅనే ఆయుదంతో భారతదేశానికి స్వాతంత్ర్యం కొనితెచ్చారని అన్నారు. ఈకార్యక్రమంలో మున్సిపల్‌చైర్మన్ సావు వెంకటమురళీకృష్ణారావు, పార్టీఅద్యక్షులు చోడిగంజిరమేస్‌నాయుడు, వైసిపినాయకులు ఇంటి గోపాలరావు, వార్డు కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

**సబ్‌జైలు ఆవరణలో :** సబ్జఐలు ఆవరణలో గాందిజయంతి పురస్కరించుకొని సీనియర్ సివిల్ జడ్జిఎస్‌అరుణశ్రీ, జూనియర్ సివిల్ జడ్జి ఎం.రోహిణీరావు, బార్ ప్రెసిడెంట్ పి.మోహనకుమార్‌లుతో లాల్ భహుదూర్‌శాస్త్రిజయంతి కూడా ఘనంగా నిర్వహించారు. ఈసందర్బంగా ఖైధీలకు స్వీట్లు పండ్లు పంపిణీ చేసారు. వీరితోపాటు న్యాయవ్యాదులు పాల్గొన్నారు.

## పద్మశాలి కార్పొరేషన్ చైర్మన్ అబద్దయ్యను కలిసిన జిల్లా నాయకులు



నెల్లిమర్ల, అక్టోబరు 2 ప్రభాతవార్త : రాష్ట్ర పద్మశాలి కార్పొరేషన్ చైర్మన్ నందం అబద్దయ్యను పద్మశాలి సాధికార సమితి విజయ నగరం జిల్లా కన్వీనర్ వానపల్లి వీరభద్రరావు, సంఘం నాయకులు మంగళగిరిలో కలిశారు. రాష్ట్రంలో పద్మశాలి కుటుంబీకుల సమస్యల పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. పద్మశాలి కుటుంబాల వారికి సబ్సిడీ రుణాలతో పాటు ఆర్థిక పరిపుష్టికి కార్పొరేషన్ దోహద పడేలా చర్యలు చేపట్టాలని వీరభద్రరావు కోరారు. అబద్దయ్యను కలిసిన వారిలో వీరభద్రరావుతో పాటు టిడిపి రాష్ట్ర బిసి సెల్ అధికార ప్రతినిధి వానపల్లి నాగరాజు, అల్లం పూర్ణచంద్రరావు, రేకల చిన్నారావు, గిడుతూరి వాసు, మల్లూరి సత్తిబాబు, రేకల చిట్టిబాబు తదితరులు ఉన్నారు.

## ఆధ్యాత్మిక అభివృద్ధితోనే సంతోషకరమైన సమాజం



రామభద్రపురం, అక్టోబర్ 2 ప్రభాతవార్త : ఆరోగ్యం ఆనందంతో నిండిన సమాజం ఆద్యాత్మికత అభివృద్ధితోనే సాధ్యమని దాని కోసం మీడియా పాత్ర కీలకమని ఇంటర్నేషనల్ యునైటెడ్ కలాం పౌండేషన్ ఏపి అధ్యక్షుడు మమ్ముల తిరుపతిరావు అన్నారు. ఆదివారం సాయంత్రం రాజస్థాన్ అబూ నగరంలో బ్రహ్మకుమారీస్ మీడియా విభాగం ఆధ్వర్యంలో జరగిన జాతీయ మీడియా సదస్సులో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డెలిగెట్‌గా ఆయన మాట్లాడారు. సమాజంలో అనేక రుగ్మతలు పేరకుపోయి అవినీతి అక్రమాలతో అశాంతికి గురవుతున్నారన్నారు. మంచి ఆహారం, యోగా, వ్యాయామం మంచి నడవడికతో మానవ జీవితంలో మార్పులు తేవాలని అప్పుడే అశాంతిప ఓయి ఆరోగ్యం ఆనందంతో మానవ జీవితం శాంతిమయం అవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కేంద్ర ఐటి, సమాచార, బ్రాడ్‌కాస్టింగ్ సహాయ మంత్రి డాక్టర్ ఎల్.మురుగన్, బాపట్ల పార్లమెంటు సభ్యుడు తెన్నేటి కృష్ణప్రసాద్, వివిధ రాష్ట్రాల పత్రికా ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన మద్యం దుకాణాలకు దరఖాస్తులు ప్రారంభం



బొబ్బిలి, అక్టోబర్ 2 ప్రభాతవార్త : పూతనంగా మద్యం దుఖాణాలకు ధరఖాస్తు చేసుకొవాలని బొబ్బిలి ఎక్సైజ్ సిఐ పి.చిన్నంనాయుడు వెల్లడించారు. బుదవారం తన కార్యాలయంలో మాట్లాడుతూ బొబ్బిలి సర్కిల్ పరిదిలో 23 వైన్‌షాపులు ప్రరంబంచబడతాయని వాటికి రెండులక్షల ధఖాస్తు ఫీజు కట్టాలాని అన్నారు. ధరఖాస్తు మాఆఫీసులో అందజేస్తామని అన్నారు. ఉదయం 10 నుంచి సాయంత్రం 5వరకు అందజేయవచ్చు అని అన్నారు. ఈ నెల 1 నుంచి 9వ తారీకు వరకు ధరఖాస్తు చేసుకొవచ్చు అన్నారు. 12న ధరఖస్తులు ఓపిన్ చేస్తామన్నారు. లాటరీ పద్ధతిన షాపులు అందజేయబడతాయని అన్నారు. సంవత్సరానికి 6లక్షల షాపు బ్యాంకు గ్యారంటా 3విడతలగా చేసుకొవచ్చు అన్నారు. బొబ్బిలి అర్బన్‌లో 7 షాపులు, బొబ్బిలి రూరల్‌లో 3 షాపులు మంజూరి అయ్యాని అన్నారు. మొత్త 23 షాపులు మంజూరి అయ్యియని అన్నారు. వందమీటర్లు నిభందన పాటించాని అన్నారు. 65 లక్షల వరకు సంవత్సర టార్గెట్ ఉంటుందన్నారు.

## ఘనంగా ఫర్ ద పీపుల్ చారిటబుల్ ట్రస్టు వార్షికోత్సవం



కొత్తవలస, అక్టోబర్ 2 ప్రభాతవార్త : మండల కేంద్రంలో తుమ్మికాపల్లి గ్రామంలో వినాయకనగర్ వద్ద ఫర్‌ద పీపుల్ చారిటబుల్ ట్రస్టు 12వ వార్షికోత్సవం వేడు కలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆరిలోవ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఈ గోవిందరావు విచ్చేశారు. ట్రస్టు చైర్మన్ వి.హరికుమార్ మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి పెందుర్తి వెంకట్రాది వాకర్స్ క్లబ్ వారి సహకారంతో 42 మంది ఒంటరి వృదద్దులకు 12 రకాల నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. గుహిక శ్రీ ఆద్య పుట్టినరోజు సందర్భంగా కార్పొరేట్ లాయర్ రెడ్డి పవన్, రిటైర్డ్ రైల్వే ఎంప్లాయిస్ రమణ, రైల్వే ఎంప్లాయి గోకాడ శ్రీను, అద్దూరి బంగారమ్మ, ట్రస్టు సభ్యులు సహకారంతో ఐదు మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ సంతోష్‌కుమార్, ట్రస్టు జాయింట్ సెక్రటరీ డాక్టర్ రవి, ట్రెజరర్ శ్రవన్‌కుమార్, రైల్వే రిటైర్డ్ ఎంప్లాయి రమణ, గోకాడ శ్రీను, సభ్యులు నగేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఈ-పంటల నమోదు రైతులకు తప్పనిసరి



పాచిపెంట, అక్టోబర్ 2 ప్రభాతవార్త : రైతుల ఈకెవైసి 96శాతం పూర్తయిందని రానున్న రెండు, మూడు రోజుల్లో వంద శాతం పూర్తవుతుందని వ్యవసాయ అధికారి కె.తిరుపతిరావు అన్నారు. మండలం లో బుధవారం మాతమూరు, గురివినాయుడు పేట, తాడూరు గ్రామాలలో ఈ పంట నమోదు సరిగా జరిగిందా లేదాని పరిశీలించారు. అనంతరం ఆయన రైతులతో మాట్లాడుతూ మిగిలిపోయిన రైతులందరూ ఈకెవైసి చేసుకోవాలన్నారు. ఎక్కడైనా ఏమైనా తప్పులు దొర్లితే వ్యవసాయశాఖ దృష్టికి తీసుకుని వస్తే ఏడో తేదీలోగా వాటిని సరి చేయడం జరుగుతుందని తెలిపారు. రైతుల చరవాణి సెంటర్లకు సంక్షిపత సమాచారాలు పంపించడమే కాకుండా రైతు సేవా కేంద్రా ద్వారా ఈ పంట రశీదులు కూడా ఇవ్వబడతాయని పంటల కొనుగోళ్ళకు పంటల బీమా పరిహారాలకు పంట నష్టపరిహారాలకు కౌలు రైతులకు పంట రునాలకు వంటి వాటికి ఈ పంట నమోదు ఎంతగానో ఉపకరిస్తుందని రైతులు కూడా సహకిస్తు తొందరగా పూర్తవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహయకులు దినేష్‌కుమార్, గణేష్ పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య కార్మికులకు ఘన సత్కారం

నెల్లిమర్ల, అక్టోబరు 1 ప్రభాతవార్త : స్వచ్ఛతా హే సేవా 2024 కార్యక్రమంలో భాగంగా పారిశుద్య విభాగంలో ఉత్తమ సేవలు అందించినటు వంటి పారిశుద్య కార్మికులకు నెల్లిమర్ల నగర పంచాయితీ కార్యాలయంలో చైర్‌పర్సన్ బంగారు సరోజిని, కమీషనర్ కె.అప్పలరాజు చేతుల మీదుగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జ్ మేనేజర్ ఎం.వి రమణ, శానిటరీ ఇనస్పెక్టర్ ఉమాభాస్కర్, నగరపంచాయితీ సిబ్బంది, శానిటేషన్ కార్యదర్శులు పాల్గొన్నారు.

విజయనగరం
పార్వతీపురం మన్యం
25 Glorious years
వార్త

## గాంధీ విగ్రహాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే లోకం మాధవి



భోగాపురం, (పూసపాటిరేగ), అక్టోబర్ 2 ప్రభాతవార్త : పూసపాటిరేగ గ్రామంలోని సూర్యదయ జూనియర్ కళాశాలలో మహాత్మగాంధీ విగ్రహాన్ని ఎమ్మెల్యే లోకం నాగ మాధవి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గాంధీ ప్రాముఖ్యతను స్మరించుకున్నారు. గాంధీ సిద్ధాంతాలు, అహింసా మార్గం ద్వారా దేశానికి సేవ చేయాలనే సంకల్పంతో యువత ముందుకు రావాలని ఆమె పిలుపునిచ్చారు. దేశాభిమానంతో నిండిన ఈ వేడుకలలో ఆమె చేసిన సందేశం ప్రతి ఒక్కరినీ ప్రభావితం చేసింది. ఈ కార్యక్రమంలో కళాశాల ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## గాంధీజీ జీవితం ప్రతీ ఒక్కరికీ స్ఫూర్తిదాయకం

### - మాజీ జెడ్‌పిటిసి మక్కువ శ్రీధర్



గజపతినగరం, అక్టోబరు 2 ప్రభాతవార్త : జాతిపిత మహాత్మాగాంధీ జీవితం ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకమని మాజీ జెడ్‌పిటి మక్కువ శ్రీధర్ అన్నారు. బుధవారం స్థానిక టిడిపి పార్టీ కార్యాలయంలో గాంధీజీ జయంతి ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆయన గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అహింస అనే ఆయుధంతో బ్రిటిష్ సామ్రాజ్యాన్ని గడగడ లాడించాలని అన్నారు. దేశం కోసం తన ప్రాణాలను అర్పించిన మహానీయుడు అన్నారు. అలాగే గజపతినగరం సచివాలయం వద్దగల గాంధీ విగ్రహానికి సర్పంచ్ నరవ కొండమ్మ, టిడిపి రాష్ట్ర కార్యదర్శి పివివి గోపాలరాజు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. బిజెపి ఆధ్వర్యంలో జరిగిన మరో కార్యక్రమంలో ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి రెడ్డి పావని, నియోజక వర్గ కన్వీనర్ సరిధి దుర్గాప్రసాద్, మండల పార్టీ అధ్యక్షుడు ఏడుకొండలు విగ్రహానికి పూలమాలలతో నివాళులు అర్పించారు. గజపతినగరం ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో అధ్యక్షులు బొంతలకోటి శంకరరావు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో గాంధీజిచిత్రపటానికి పూలమాలలతో నివాళులు అర్పించారు.

## ఒకరి రక్తదానం మరొకరికి ప్రాణదానం



పార్వతీపురం, అక్టోబర్ 2 ప్రభాతవార్త : జీవితంలో రెండు దానాలు గొప్పవని మొదటిది అన్నదానం, రెండోది రక్తదానం, మొదటిది సాటి మనిషి కడుపు నింపితే రెండోది సాటి మనిషి ప్రాణాన్ని కాపాడుతుందని డాక్టర్ రామ్మోహనరావు అన్నారు. నియోజకవర్గంలోని ప్రముఖ డాక్టర అయిన ద్వారపురెడ్డి రామ్మోహనరావు పుట్టిన రోజు సందర్భంగా కర్షక మహర్షి హాస్పటల్ ఆవరణలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని దానాల్లో గొప్పది రక్తదానం అని, రక్తదానంపై ఎటువంటి అపోహాలు పడవద్దని అన్నారు. ఆరోగ్యవంతుడైన ప్రతి మనిషి రక్తం ఇవ్వచ్చని దానివల్ల అతని ఒంటిలో రక్తం తగ్గిపోవటం అంటూ ఉండదని, రక్తదానం వల్ల ఆ మనిషిలో కొత్త రక్తం మళ్ళీ ఏర్పడుతుందని అన్నారు. రక్తదానం అనేది ప్రాణపాయ స్థితిలో ఉన్న మనిషికి సంజీవిని వంటిదని అన్నారు. రక్తం ఎక్కడ తయారు చేయలేమని అది స్వచ్ఛందంగా మనషి దానం చేయాల్సిన ఉంటుందన్నారు. ఒక మనిషి చేసిన దరక్తదానం వల్ల నలుగురు రోగులు వరకు కాపాడవచ్చునని అన్నారు. తన పుట్టిన రోజు సందర్భంగా తన మీద ఉన్న అభిమానంతో స్వచ్ఛందంగా రక్తదానం చేసిన అందరికీ దన్యవాదాలు తెలిపారు. ప్రజలకు తనపై ఉన్న ఈ అభిమానం చూసి వారికి ఇంకా ఏదో చేయాలని తపన ఎలప్పుడూ ఉంటుందని అన్నారు. దాదాపు 30 మంది వరకు ఈ రక్తదాన శిబిరంలో పాల్గొని స్వచ్ఛందంగా రక్తం దానమిచ్చినట్లు బొబ్బిలిలోని బ్లడ్ బ్యాంకు వైద్య సిబ్బంది తెలిపారు. ఈ కార్యక్రమంలో కర్షకమహర్షి హాస్పటల్ డైరెక్టర్ పృధ్వీమోహన్, వైద్యులు డాక్టర్ ప్రతిమాదేవి, డాక్టర శకుంతుల హాస్పటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సోషల్ మీడియా చాంపియన్‌లకు ప్రశంసాపత్రాలు



కురుపాం, అక్టోబర్ 2 ప్రభాతవార్త : కురుపాం నియోజకవర్గంలో సోషల్ మీడియాలో మన టీడీపీ యాప్‌లో అత్యున్నత స్థానంలో నిలిచిన అయిదుగురు చాంపియన్ లకు నారా లోకేష్ గుర్తించి ఇచ్చిన ప్రశంసా పత్రాలను కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి బుధవారం అందజేశారు. ఈ ప్రశంసా పత్రాలను సురేష్‌చంద్ర పండా కురుపాం మండలం ముంజ్ హరీష్, కొమరాడ అధికారి సంతోషికుమారి కొమరాడ, మరడాన రామారావు, పట్టాసింగి అనిల్ మండలాల సభ్యులకు ఆమె క్యాంప్ కార్యాలయంలో అందుకున్నారు. అలాగే ముమ్ముందు ఇంకా చాలా బాగా పారీ కార్యక్రమాలను ప్రజల్లోకి సోషల్ మీడియా ద్వారా తీసుకెళ్ళాలని ఎమ్మెల్యే తోయక రాజేశ్వరి కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కోలా రంజిత్‌కుమార్ పాల్గొన్నారు.

## స్వచ్ఛత హే సేవా కార్యక్రమం




విజయనగరం, అక్టోబర్ 2 ప్రభాతవార్త : గాంధీ జయంతి పురస్కరించుకుని బుధవారం బీమిలి బీచ్‌లో ఎంవిజిఆర్ కళాశాలాఫ్ ఇంజనీరింగ్ ఎన్ఎస్ఎస్ యూనిట్ భారీ ఎత్తున కోస్టల్ క్లినప్ డ్రైవ్ నిర్వహించారు. యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో కొనసాగుతున్న స్వచ్ఛతాహే ఏవా ప్రచారంలో భాగంగా సింగల్ యాజ్ ప్లాస్టిక్ వ్యర్థాలను సేకరించడంపై ఈ చొరవ దృష్టి సారించింది. ఎన్ఎస్ఎస్ ౖఒగారం ఆఫీసర్ ఎస్ షన్ముఖరావు నేతృత్వంలో ఎన్ఎస్ఎ వాలంటీర్లు, ఎన్‌సిసి క్యాడెట్లు ప్రత్యక బృందం కలిసి పరిశుభ్రతపై అవగాహన పరిచారు. ఈ కార్యక్రమంలో అద్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ సర్కార్‌లో తాగండి ఊగండి : మాజీ డీసీఎం



సాలూరు, అక్టోబర్ 2 ప్రభాతవార్త : తెలుగుదేశంపార్టీ కూటమి ప్రభుత్వంలో మద్యం రేట్లు తగ్గించే నెపంతో తాగండి ఊగండి జోగండి అని ప్రజలను మభ్యపెడుతున్నారని మాజీ డిప్యూటీ సీఎం పీడిక రాజన్నదొర ప్రభుత్వాన్ని విమర్శించారు. బుధ వారం ఉదయం 155వ గాంధీ జయంతి సందర్భంగా పట్టణ తహశీల్దార్ కార్యాలయంలో బాపూజీ బొమ్మకు నివాళులు అర్పించారు. మహాత్మ మన్నించు కూటమి ప్రభుత్వానికి బుద్ధి ప్రసాదించు అని రాజన్నదొర కోరారు. ఆయన మాట్లాడుతూ గాంధీ పేరుతో ఉన్న ఉపాధి హామీ చట్టాన్ని గౌఐరవించారని అలాగే గ్రామ సచివాలయాలను నిర్వీర్యం చేస్తున్నారని ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. అంతేకాకుండా గ్రామ స్వరాజ్యంతోనే రామరాజ్యం వస్తుందని గాంధీజీ అన్నారని కానీ ఈ ప్రభుత్వంలో పాలకులకు స్వాతంత్ర్యం వచ్చిందని ఆరపించారు. అలాగే డాక్టర్ అంబేడ్కర్ రాజ్యాంగం పక్కనపెట్టి రాష్ట్రంలో రెడ్‌బుక్ రాజ్యాంగం నడుస్తుందనిర రాష్ట్రాన్ని కాపాడాలంటే బాపూజీ మళ్ళీ పుట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో అప్పలనాయుడు, పిరిడి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## మహాత్ములసేవలు స్ఫూర్తిగా తీసుకోవాలి



గుర్ల, అక్టోబర్ 2 ప్రభాతవార్త : భారతస్వాతంత్ర్యం పోరాటంలో ఎంతో మంది మహాత్ములు అందించిన సేవలు మహానీయమని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఆర్.సురేష్‌కుమార్ తెలిపారు. బుధవారం కళాశాలలో గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహిం చారు. మహాత్మగాంధీ చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఎంతో మంది త్యాగ మూర్తుల పోరాటం వల్లే నేడు మనకు స్వాంత్ర్య ఫలాలు సిద్ధించాయ న్నారు. స్వాతంత్ర్య సమయంలో చుకుకైన పాత్రను పోషించి సత్యం, అహింస మార్గాలతో దేశానికి స్వాతం త్ర్యం సాధించిన మహోన్నత వ్యక్తి జాతిపిత బాపూజీ అని కొనియాడారు. ఇటువంటి మహాఉపరుసులని పుడమి ఉన్నంతవరకు ప్రజలు గుండెల్లో పెట్టుకుంటారని తెలిపారు. స్ఫూర్తితో విద్యార్థులంతా నడుచ కోవాలని తమ తమ వృత్తుల్లో అభివృద్ధి చెందాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది జాతీయ సేవా పథకం ప్రోగ్రాం అధికారులు టి.ప్రసాద్, గంగరాజు, వాలంటీర్లు పాల్గొన్నారు.

# వీరఘట్టంలో నేటి నుంచి దసరా ఉత్సవాలు

**ముస్తాబైన శ్రీకోటదుర్గమ్మ ఆలయం - 'యాజీ' ఆధ్వర్యంలో పూర్తయిన ఏర్పాట్లు**




**వీరఘట్టం, అక్టోబర్ 2 ప్రభాతవార్త :**

మండల కేంద్రం వీరఘట్టంలో వెలసిన శ్రీకోట దుర్గమ్మ తల్లి ఆలయంలో ప్రముఖ యజ్ఞకర్త ఎస్.వి.ఎల్.ఎన్ శర్మయాజీ ఆధ్వర్యంలో ఈ నెల 3వ తేదీ నుంచి 12వ తేదీ వరకు దసరా ఉత్సవాలను నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ఏడాది క్రితం నూతనంగా కోటి రూపాయలు వ్యయంతో దుర్గమ్మ ఆలయాన్ని ఎంతో సుందరంగా యాజీ ఆధ్వర్యంలో పునః నిర్మాణం చేశారు. ఆలయంలో ఏకశిలాయుత మకర తోరణ సింహ వాహన పీఠ స్థిత దుర్గా భవాని విగ్రహాన్ని ఆలయంలో ప్రతిష్టించారు. జిల్లాకే ఎంతో తలమానికంగా తీర్చిదిద్దిన ఈ ఆలయాన్ని చూసేందుకు భక్తులో తండోపతండాలుగా వస్తున్నారు. కోరిన కోర్కెలు తీర్చే కొంగు బంగారం, భక్తుల పాలిట కల్పవల్లి శ్రీకోటదుర్గమ్మ తల్లిని శరన్నవరాత్రి రోజుల్లో దర్శించుకుంటే ఎంతో శుభ సూచకమని భక్తుల ప్రగాఢ విశ్వాసం.

**ప్రతిరోజు కుంకుమ పూజలు :** ఈ నెల 3వ తేదీ నుంచి 11వ తేదీ వరకు ఉదయం 6 నుంచి 11 గంటల వరకు అలాగే సాయంత్రం 4 నుంచి 5 గంటల వరకు బ్యాచ్‌లుగా విడదీసి బాలికలు, కన్యలు, యువతులు, ముత్తైదవులతో సామూహికంగా కుంకుమ పూజలు నిర్వహించేందుకు యాజీ ఇప్పటికే అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. అంతే కాకుండా భక్తులు భక్తి భావాలతో దర్శించుకునేందుకు వీలుగా ఎటువంటి ఇబ్బందులు లేకుండా కట్టుదిట్టమైన క్యూలైన్లను ఏర్పాటు చేశారు. అలాగే ఆలయం నుంచి మెయిన్ రోడ్డు వరకు రంగు రంగుల విద్యుత్ అలంకరణలతో ఎంతగానో చూడముచ్చటగా ముస్తాబు చేశారు. ఈ నెల 12వ తేదీన విజయదశమి సందర్భంగా భక్తులు కోటదుర్గమ్మ తల్లిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. అదే రోజు సాయంత్రం అమ్మవారు ఉత్సవ విగ్రహాన్ని తిరువీధి నిర్వహిస్తారు. అలాగే దసరా నవరాత్రుల్లో భాగంగా శర్మయాజీ ఆధ్వర్యంలో వందలాది మంది భక్తులు భవాని మాలలు ధరించనున్నారు. ఇందుకు ఇప్పటికే అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు.

# గాంధీజీ ఆశయాలను కొనసాగిద్దాం

**కంచిలి, అక్టోబర్ 2 ప్రభాతవార్త :**



గాంధీజీ ఆశయాలు కొనసాగిద్దామని స్థానిక సర్పంచ్ లండ లక్ష్మీ అన్నారు. బుధవారం కంచిలి సచివాలయం ప్రాంగణంలో గాంధీజీ జయంతి సందర్భంగా గాంధీజీ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ దేశానికి స్వాతంత్రం కోసం గాంధీజీ ఎంతో పాటుపడ్డారని బ్రిటీష్ వాళ్లతో పోరాడి స్వాతంత్రం సాధించారని అహింస మార్గంలో నడిచారని ఆయన దేశానికి మార్గదర్శకులని అన్నారు. ఈ కార్యక్రమంలో బంగారు కురయ్య మద్దిల కేశవరావు, జగదీష్ పట్నాయక్, బుడ్డెపు కామేష్‌రెడ్డి, లండ లోకనాథం, లండ కృష్ణ, మురళీ మోహన్ పట్నాయక్, సచివాలయం సిబ్బంది, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# మండలంలో గాంధీ జయంతి వేడుకలు



**సంతకవిటి, అక్టోబర్ 2 ప్రభాతవార్త :**

మండలంలో చుట్టుప్రక్కల ఉన్న పాఠశాలల్లో గాంధీ జయంతి వేడుకలు బుధవారం నాడు జరుపుకోవడం జరిగింది. శ్రీహరినాయుడుపేట పాఠశాలలో గాంధీ జయంతి వేడుకలు జరిగాయి. పాఠశాల ఉపాధ్యాయులు గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి దీపారాధన చేయడం జరిగింది. అలాగే మందరాడ హైస్కూల్‌లో గాంధీ విగ్రహానికి పూలమాలలు వేశారు. ఎంపీడీఓ కార్యాలయంలో జిల్లా వైస్‌చైర్మన్ సిరిపురం జగన్మోహనరావు గాంధీ విగ్రహానికి పూలమాల వేయడం జరిగింది. మరియు స్వచ్ఛత హే సేవ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో రఘునాధాచారి మండల సిబ్బంది పాల్గొన్నారు.

# రెండో రోజు ప్రశాంతంగా కొత్తమ్మతల్లి జాతర

**కోటబొమ్మాళి, అక్టోబర్ 2 ప్రభాతవార్త :**



జిల్లాలో ప్రసిద్ధి గాంచిన కోటబొమ్మాళి శ్రీకొత్తమ్మ తల్లి ఉత్సవాలు రెండోరోజు బుధవారం ప్రశాంతంగా జరిగాయి. జిల్లా నలుమూలల నుంచి భక్తులు తల్లిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా టెక్కలి సీఐ కె.శ్రీనివాసరావు, స్థానిక ఎస్సై సత్యనారాయణలు ఆధ్వర్యంలో ఆలయ సమీపంలో ఏర్పాటు చేసిన పోలీస్ కంట్రోల్ రూం నుంచి ఎప్పటికప్పుడు పరిస్థితి సమీక్షిస్తున్నారు. కోటబొమ్మాళికి చెందిన పలు సేవా మిత్రులు ఉచితంగా భక్తులకు మంచినీరు, మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేస్తున్నారు. కొత్తపల్లి పిహెచ్‌సి వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం ఏర్పాటు చేశారు. బ్రహ్మకుమారిలు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆధ్యాత్మిక శిబిరం పలువురుకు ఆకట్టుకున్నాయి. విజయనగరంకు చెందిన కోయి డాన్సులు, పగటి వేషాలు ప్రేక్షకులకు ఆకట్టుకున్నాయి. ముఖ్యంగా జాతర సందర్భంగా ఏర్పాటు చేసిన విద్యుల్ అలంకరణలు చూపరులకు ఆకట్టుకుంటుంది. అలాగే కొత్తమ్మతల్లిని బుధవారం జిల్లా జనసేన అధ్యక్షుడు పిసిని చంద్రమోహన్, టెక్కలి జనసేన ఇన్‌చార్జ్ కణితి కిరణ్‌కుమార్, జనసేన జిల్లా కార్యదర్శి పల్లి కోటేశ్వరరావులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వీరితో పాటు మండల జనసేన అధ్యక్షుడు పాగోటి అనిల్‌కుమార్, ఉపాధ్యక్షులు తెలగ వలస ప్రసాద్, జనసేన నాయకులు చందు, వినోద్, ప్రసాద్, రాజేష్, పవన్ పాల్గొన్నారు.

# మహాత్ముని ఆశయాలకు తూట్లు..!

**విచ్చలవిడిగా మద్యం, మాంసం విక్రయాలు - చోద్యం చూస్తున్న అధికారులు**

**ఆమదాలవలస, అక్టోబర్ 2 ప్రభాతవార్త :**

జాతిపిత మహాత్మాగాంధీ జయంతి సందర్భంగా నాయకులతో పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తుంటే మరోపక్క రెస్టారెంట్ నిర్వాహకులు, దాబా నిర్వాహకులు మద్యం విపరీతంగా విక్రయాలు చేపట్టారు. దాబా నిర్వాహకులు ముందు రోజు మద్యం నిల్వలు చేసుకుని దాబాకు వచ్చే వారికి విక్రయాలు అధిక రేట్లుకు అమ్ముచూపారు. బార్ అండ్ రెస్టారెంట్ నిర్వాహకులు వెనుక నుంచి మద్యం విక్రయాలు జోరుగా సాగించారు. రైల్వేస్టేషన్ ఆవరణలో ఉన్న బార్ అండ్ రెస్టారెంట్ నిర్వాహకులు మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్‌లో ముందురోజు నిల్వలు చేసుకుని అధిక రేట్లుకు అమ్ముకుని సొమ్ము చేసుకున్నారు. ఆ మహాత్ముని జయంతి రోజు అధికారులు తూట్లు పొడిచారని పట్టణ ప్రజలు ఆరోపిస్తున్నారు. ఆ మహాత్ముని జయంతి రోజు కూడా అక్రమంగా ఈ మద్యం అమ్మకాలు ఏమిటని పలువురు ఆందోళన వ్యక్తం చేశారు. అలాగే చేపల విక్రయాలు, చికెన్ షాపులు, మటన్‌షాపులు ఎక్కడ మూసివేయలేదు. మూసి వేయడంలో మున్సిపల్ అధికారులు పూర్తిగా విఫలమయ్యారని పుర ప్రజలు ఆరోపిస్తున్నారు. ముందురోజే వ్యాపారస్తులతో అధికారులు కుమ్మక్కై చూసి చూడనట్లు వ్యవహరించారని పలువురు ఆరోపిస్తున్నారు. ఇటు ఎక్సైజ్ అధికారులు, అటు మున్సిపల్ అధికారులు మద్యం విక్రయాలపై అటు దాబాల్లో విక్రయించే మద్యంపై, చేపలు, చికెన్, మటన్ షాపులపై కన్నెత్తి చూడకపోవడంపై పలు విమర్శలకు తావిస్తోంది.

**బాపూజీ సేవా సంస్థ (బ్రెడ్స్) కార్యాలయంలో**

# ఘనంగా గాంధీ జయంతి వేడుకలు



**కొత్తూరు, అక్టోబర్ 2 ప్రభాతవార్త :**

అక్టోబర్ 2 గాంధీజీ జన్మదిన వేడుకల సందర్భంగా బుధవారం స్థానిక బ్రెడ్స్ (బాపూజీ సేవా సంస్థ) కార్యాలయంలో ఘనంగా బాపూజీ వేడుకలు జరిపారు. ఈ వేడుకల్లో సంస్థ ప్రెసిడెంట్ వేమకోటి సాంబమూర్తి, అజీమ్ ప్రేమ్‌జీ ఫౌండేషన్ (ఏపీఎఫ్) ప్రాజెక్ట్ పీడీ కోదండపాణి, సిబ్బంది బ్రెడ్స్ సీనియర్ సిబ్బంది వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బ్రెడ్స్ సంస్థ ప్రెసిడెంట్, ఏపీఎఫ్ ప్రాజెక్ట్ డైరెక్టర్ కోదండపాణిలు మాట్లాడుతూ అక్టోబర్ 2 దేశం గర్వంగా జరుపుకునే దినంగా అభివర్ణించారు. దేశంలోని ప్రతి పౌరుడు గాంధేయ సిద్ధాంతాన్ని అవలంభించాలని సూచించారు. అలాగే పల్లెలే పట్టుగొమ్మలని, ఏ దేశంలో అయితే పల్లెలు అభివృద్ధి చెందుతాయో ఆ దేశం అన్ని రంగాల్లో వేగంగా అభివృద్ధి చెందుతుందన్నారు. బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బ్రెడ్స్ సిబ్బంది జె.వి.రమణ, రామచంద్రరావు, రామకృష్ణ, జనార్ధనరావు, ధర్మారావు, యోగేశ్వర రావు, ప్రసాద్, మహేష్, పోలయ్య, మహేష్, లవకిషోర్, శ్యాం, కృష్ణ, సంజీవరావు పాల్గొన్నారు.

# సామ్‌సంగ్ 'ఫ్యాబ్ గ్రాబ్ ఫెస్ట్' ఫెస్టివల్ ప్రారంభం

**టెక్కలి, అక్టోబర్ 2, ప్రభాత వార్త :**

భారతదేశంలో అతిపెద్ద కస్టమర్ ఎలక్ట్రానిక్స్ బ్రాండ్ అయిన సామ్ సంగ్ సెప్టెంబర్ 26 నుండి తన అతిపెద్ద ఫెస్టివ్ సేల్ 'ఫ్యాబ్ గ్రాబ్ ఫెస్ట్'ని ప్రకటించింది. గెలాక్సీ స్మార్ట్‌ఫోన్లు, టా బ్లెట్స్, ల్యాప్‌టాప్‌లు, ఉపకరణాలు, ధరించగలిగిన వస్తువులు, స్మార్ట్ టీవీలు, డిజిటల్ ఉపకరణాలు, స్మార్ట్ మానిటర్లు వంటి వాటిపై అద్భుతమైన డీల్స్, క్యాష్‌బ్యాక్‌ను అందజేస్తోంది. ఆఫర్లు సాంసంగ్ డాట్ కామ్, సామ్ సంగ్ షాప్ యాప్, సామ్ సంగ్ ఎక్స్‌క్లూజివ్ స్టోర్‌లలో అందుబాటులో ఉంటాయి. ఎక్కువ కొనండి ఎక్కువ ఆదా చేయండి. ఈ ఫెస్టివ్ సేల్ ప్రధాన అంశం ఎక్కువ కొనండి ఎక్కువ ఆదా చేయండి. దీంట్లో కొనుగోలుదారులు రెండు లేదా అంతకంటే ఎక్కువ ఉత్పత్తులను కొనుగోలు చేసేటప్పుడు అదనంగా 5% వరకు తగ్గింపును పొందవచ్చు.

# రక్తదానానికి యువత ముందుకు రావాలి

**- శ్రీకాకుళం ఎస్పీ కేవీ మహేశ్వరరెడ్డి**

**- రక్తదానం చేసిన ఎంపీ కలిశెట్టి, ఉన్నతాధికారులు**

**- ఎన్ఇఆర్ మెగా బ్లడ్ డొనేషన్ క్యాంప్‌నకు విశేష స్పందన**






**రణస్థలం, అక్టోబరు 2 ప్రభాతవార్త :**

యువతీ యువకులు రక్తదానం చేసేందుకు ముందుకు రావాలని జిల్లా ఎస్పీ కేవీ మహేశ్వరరెడ్డి అన్నారు. బుధవారం జాతిపిత మహాత్మగాంధీ జయంతి సందర్భంగా మండలంలోని నడుకుదిటిపాలేంలో ఎన్ఇఆర్ క్యాంప్ కార్యాలయంలో ఎన్ఇఆర్ స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ మరియు శ్రీమహాలక్ష్మి యూత్‌క్లబ్ ఆద్వర్యంలో నిర్వహించిన ఎన్ఇఆర్ మెగా బ్లడ్ డొనేషన్ క్యాంప్‌ను ఎచ్చెర్ల ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావు ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ఎస్పీ ముఖ్యఅతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక వ్యక్తి పది మంది ప్రాణాలు కాపాడే అద్భుత అవకాశం రక్తదానం చేయడం వల్లే లభిస్తుందన్నారు. రక్తదానం వంటి బృహత్తర కార్యక్రమాలను ప్రోత్సహించాలన్నారు. రక్తదానం పట్ల ప్రజలకున్న అపోహాలను తొలగించాలని ఆయన సూచించారు. ఎన్నిసార్లు రక్తదానం చేసినా ప్రాణహాని ఉండదని ఆయన తెలిపారు. విద్యార్థులు, యువతీ యువకులు రక్తదానం చేసేందుకు ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. బ్లడ్ డొనేషన్ క్యాంప్‌ను నిర్వహించిన వారిని ఆయన అభినందించారు. రక్తదానం చేసిన ఎంపీ కలిశెట్టి, అధికారులు ఎన్ఇఆర్ మెగా బ్లడ్ డొనేషన్ క్యాంప్‌కు విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు హాజరై రక్తదానం దానం చేసి పలువురికి ఆదర్శంగా నిలిచారు.

**ఎన్ఇఆర్ మెగా బ్లడ్ డొనేషన్ క్యాంప్‌కు విశేష స్పందన :** ఎన్ఇఆర్ మెగా బ్లడ్ డొనేషన్ క్యాంప్‌కు విశేష స్పందన లభించింది. ఈ కార్యక్రమానికి అధిక సంఖ్యలో యువత, అధికారులు, ప్రజాప్రతినిధులు స్వచ్ఛంధంగా పాల్గొని రక్తదానం చేశారు. సుమారు 612 మంది రక్తదానం చేశారు. సేకరించిన రక్తాన్ని శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం రెడ్‌క్రాస్, ఎన్‌టీఆర్ బ్లడ్ బ్యాంక్‌లకు అందజేశారు. రక్తదాతలకు ప్రశంసా పత్రాలను అందజేసిన ఎమ్మెల్యే ఎన్ఇఆర్ ఎన్ఇఆర్ మెగా బ్లడ్ డొనేషన్ క్యాంప్‌లో పాల్గొని రక్తదానం చేసిన వారిని ఎచ్చెర్ల ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావు అభినందించి వారికి ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్యోగశాఖాధికారి బొడ్డేపల్లి మీనాక్షి, జెఆర్‌పురం సీఐ అవతారం, శ్రీకాకుళం రెడ్‌క్రాస్ చైర్మన్ పి.జగన్మోహనరావు, పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

# సంతబొమ్మాళిలో ఘనంగా గాంధీజీ జయంతి

**సంతబొమ్మాళి, అక్టోబర్ 2 ప్రభాతవార్త :**



జాతిపిత మహాత్మాగాంధీ 155వ జన్మదిన వేడుకలు సంతబొమ్మాళి మండలంలో ఘనంగా జరిగాయి. స్థానిక ఆదర్శ ప్రాథమిక పాఠశాలలో గాంధీజీ చిత్రపటానికి ఉపాధ్యాయులు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అలాగే స్థానిక శాఖ గ్రంథాలయంలో ఖాదీ బండారు, చెత్తనుంచి సంపద సృష్టి కేంద్రం, సీతానగరం పాఠశాలలో గాంధీ జయంతి వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ భారతదేశానికి స్వాతంత్ర్యం తేవడంలో మహాత్మాగాంధీ ఎనలేని కృషి చేశారని కొనియాడారు. పాఠశాల హెచ్ఎం డాక్టర్ అంగూరు రామారావు, సర్పంచ్ ప్రతినిధి కళింగపట్నం అప్పారావు, కుచెట్టి కాంతారావు, సీతానగరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు బొడ్డేపల్లి పాపారావు, పలువురు ఉపాధ్యాయులు లఖినాన వెంకటరమణ, నరసింహ మూర్తి, హరిప్రసాద్, ఆనందరావు, సిమ్మన్న, రజిని, రోజా, రమణి, మయూరి, భవాని, పావని పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే అశోక్‌కు ఘన సన్మానం



**ఇచ్ఛాపురం, అక్టోబర్ 2 ప్రభాతవార్త :**

లొద్దపుట్టి గ్రామంలో ఎమ్మెల్యే బెందాళం అశోక్‌కు ఘనంగా పౌర సన్మానం నిర్వహించారు. గాంధీ జయంతి సందర్భంగా ముందుగా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. 3వ సారి ఎమ్మెల్యేగా ఎన్నిక కావడంతో లొద్దపుట్టి అభివృద్ధి కృషి చేయాలని గ్రామస్తులు కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి, జనసేన, కూటమి నాయకులు పాల్గొన్నారు.

# శ్రీముఖలింగంలో ఘనంగా గాంధీ జయంతి

**జలుమూరు, అక్టోబర్ 2 ప్రభాతవార్త :**



జాతిపిత మహాత్మాగాంధీ చిత్రపటానికి ఎంపీడీఓ కె.అప్పలనాయుడు పూలమాలలతో నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాత్మాగాంధీ గొప్పతనం తెలియని వ్యక్తులు ఈ ప్రపంచంలో ఎవరు ఉండరని, తరాలు మారిన గాంధీజీ సిద్ధాంతాలు ఆయన చేసిన పోరాటాలు చిరస్థాయిగా ప్రజల హృదయాలకు నిలిచి ఉంటాయని పేర్కొన్నారు. గాంధీ జయంతిని పురస్కరించుకుని స్వచ్ఛత హి సేవ ముగింపు కార్యక్రమంను నిర్వహించడం గొప్ప పరిణామం అన్నారు. ఈ సేవా కార్యక్రమం గ్రామ సర్పంచ్ తమన్నగారి సతీష్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో పిఓపిఆర్‌డి ఉమామహేశ్వరరావు, ఎంపీటీసీ కె.ప్రసాదరావు, మాజీ సర్పంచ్‌లు తర్ర బలరాం, దాలయ్య, సచివాలయ సిబ్బంది, అంగన్వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు

**మౌళిక వసతుల కల్పనకు ప్రాధాన్యత : మంత్రి అచ్చెన్నాయుడు**



**కోటబొమ్మాళి, అక్టోబర్ 2 ప్రభాతవార్త :**

గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటామని గ్రామాల్లో మౌళిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇస్తున్నామని రాష్ట్ర వ్యవసాయ శాఖామంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. బుధవారం మండలంలో గల సౌడాం గ్రామంలో నిర్వహించిన గ్రామ సభలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన గ్రామాన్ని సందర్శించి గ్రామ ప్రజలతో, స్థానికులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఐదు సంవత్సరాల్లో మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి 12 లక్షల కోట్లు అప్పులు చేశారని మూడు లక్షల కోట్లు బటన్ నొక్కి డబ్బులు పంచానని చెప్పారని మిగిలిన 9 లక్షల కోట్లు ఎవరి జేబుల్లోకి వెళ్లాయో చెప్పాలని ప్రశ్నించారు. అన్ని శాఖలతో సమీక్షలు జరిపిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రతి శాఖలో 20వేల కోట్లు అప్పులు ఉన్నాయని ఇది గల పాలకులు చేసిన పాపమని అన్నారు. ఒక లక్ష 40వేల కోట్ల రూపాయలు విద్యుత్‌పై అప్పులు తెచ్చారని వారి పాపమే ఇప్పుడు విద్యుత్ చార్జీల భారం ప్రజలపై పడిందన్నారు. పంచాయతీ వ్యవస్థను జగన్మోహన్‌రెడ్డి సర్వనాశనం చేశారని ధ్వజమెత్తారు. గ్రామాల్లో టీడీపీ హయాంలో వేసిన రోడ్లు, డ్రైనేజీలు తప్ప వైసీపీ ప్రభుత్వం ఎటువంటి అభివృద్ధి పనులు గ్రామాల్లో చేపట్టలేదని అన్ని వ్యవస్థలను సర్వనాశనం చేసిందని ధ్వజమెత్తారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీటీసీ పట్ట సింహాచలం, తదితరులు పాల్గొన్నారు.

# గాంధీ జయంతి వేడుకల్లో నియోజకవర్గ ఎమ్మెల్యే కూన

**సరుబుజ్జిలి, అక్టోబర్ 2 ప్రభాతవార్త :**



మండలంలో గల చిగురువలస గ్రామంలో గాంధీ జయంతి వేడుకల్లో భాగంగా నియోజకవర్గ ఎమ్మెల్యే కూన రవికుమార్ హాజరై నూతనంగా నిర్మించిన బాపు విగ్రహావిష్కరణ చేసి పూల మాలతో అలంకరించి, నివాళులు అర్పించారు. గాంధీ జయంతి వేడుకలలో భాగంగా ఆయన మాట్లాడుతూ అహింస అనే మార్గం ద్వారా స్వతంత్ర భారతదేశాన్ని భావి పౌరులకు అందించిన మహానీయుడు మహాత్మాగాంధీ అని గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసినంత మాత్రాన సరిపోదని ఆయన సిద్ధాంతాల అడుగుజాడల్లో మనం నడవడి కొనసాగించాలని శాంతియుతంగాను, స్వచ్ఛందంగాను మరెన్నో మంచి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని తెలియజేశారు. తదానంతరం స్వచ్ఛత హి సేవా కార్యక్రమం గ్రామంలో నిర్వహించి మౌళిక వసతుల మరుగుదొడ్ల నిర్మాణం గూర్చి తెలియజేశారు. పచ్చదనం ప్రగతికి మెట్లు అని గ్రామంలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో విగ్రహ నిర్మాణదాత తోట అప్పన్న దొర కుటుంబ సభ్యులు, టీడీపీ మండల అధ్యక్షులు అంబాల రాంబాబు, జెడ్పీటీసీ ఇవ్వాల సూర్యనారాయణ, మండల సీనియర్ నాయకులు కొర్ను సూర్య నారాయణ, లావేటి పూర్ణారావు, తాడేల వెంకటరమణ, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# స్వర్ణాంధ్రప్రదేశ్ పోటీల్లో స్వర్ణభారతి విద్యార్థుల ప్రతిభ



**ఇచ్ఛాపురం, అక్టోబర్ 2 ప్రభాతవార్త :**

స్వర్ణాంధ్ర ప్రదేశ్ 2047 మండల స్థాయి పోటీల్లో స్వర్ణభారతి ఇంగ్లీష్‌మీడియం స్కూల్ విద్యార్థి ప్రతిభ కనబరిచారు. వక్తృత్వ పోటీల్లో 10వ తరగతి విద్యార్థి రంగాల సిరి ప్రథమ బహుమతి గెలుచుకున్నారు. మొత్తం 15 పాఠశాలలు ఈ పోటీల్లో పాల్గొన్నాయి. ఎంఈఓ అప్పారావు స్వర్ణభారతి విద్యాసంస్థల చైర్మన్ చాట్ల తులసీదాస్‌రెడ్డి విద్యార్థిని అభినందించారు.

శ్రీకాకుళం వార్త



# విద్యకు అధిక ప్రాధాన్యతనిస్తున్న కేంద్ర, రాష్ట్ర మంత్రులు

**రూ.2.30 కోట్ల వ్యయంతో కోదూరులో ప్రధానమంత్రి జన్మాన్ వసతి గృహ నిర్మాణం**

**- గిరిజనుల విద్యాభివృద్ధికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తోంది**




**శ్రీకాకుళం/పాతపట్నం, అక్టోబర్ 2 ప్రభాతవార్త :**



విద్యకి అధిక ప్రాధాన్యతనిస్తున్నామని, విద్యాభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికతో ముందుకు సాగుతున్నామని కేంద్ర, రాష్ట్ర మంత్రులు కింజరాపు రామ్మోహన్‌నాయుడు, కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. తొలుత పాతపట్నంలో భారీ ప్రదర్శన నిర్వహించారు. బుధవారం శ్రీకాకుళం జిల్లా పాతపట్నం ప్రభుత్వ డిగ్రీ కళాశాల బాలుర వసతి గృహం సమీపంలో ప్రధానమంత్రి జన్మాన్ వసతి గృహ శంకుస్థాపన కార్యక్రమంలో విమానయాన శాఖామంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు, రాష్ట్ర వ్యవసాయ శాఖమంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, శ్రీకాకుళం జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్, పాతపట్నం నియోజకవర్గం శాసనసభ్యులు మామిడి గోవిందరావుతో కలిసి పాల్గొన్నారు. ప్రధానమంత్రి జన్మాన్ వసతి గృహ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. తొలుత అతిథులకు పూర్ణ కుంభం, వేద మంత్రాలతో స్వాగతం పలికారు. కార్యక్రమంలో విమానయాన శాఖామంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు మాట్లాడుతూ గిరిజనులకు అండగా ఈ కూటమి ప్రభుత్వం ఉంటుందని గిరిజనుల విద్యాభివృద్ధికి శ్రీకాకుళం జిల్లా పాతపట్నం మండలం కోదూరు గ్రామంలో 6038 ఎస్ఎఫ్‌టిలో రెండు అంతస్థులు 13 గదులు, 16 మరుగుదొడ్లు, భోజనాలు గది, రీడింగ్ రూంలతో 50 మంది విద్యార్థులకు అన్ని సదుపాయాలతో జన్మాన్ వసతి గృహం నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. ఈ భవన నిర్మాణంకు రూ.230 లక్షలు వ్యయం చేయనున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ శాఖమంత్రి కింజరాపు అచ్చె న్నాయుడు మాట్లాడుతూ విద్యతోనే సమాజం అభివృద్ధి చెందుతుందన్న ఆశయంతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విద్యకు అధిక ప్రాధాన్యత నిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో స్థాని ఎమ్మెల్యే మామిడి గోవిందరావు, కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు, రెవెన్యూ డివిజనల్ అధికారి దొర, జిల్లా విద్యాశాఖాధికారి తిరుమల చైతన్య, సర్వశిక్షా అభియాన్ ఈఈ మూర్తి, మండల ప్రత్యేకాధి కారి, పశుసంవర్ధక శాఖ సహాయ కరుణకరరావు, ఎంపీడీఓ జయంతి ప్రసాద్, తహశీల్దార్ కిరణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మహాత్ముని అడుగుజాడల్లో ప్రయాణిద్దాం



**ఎమ్మెల్యే కూన రవికుమార్**

**ఆమదాలవలస, అక్టోబర్ 2 ప్రభాతవార్త :**

మహాత్మాగాంధీ అడుగుజాడల్లో మనమందరం ప్రయాణించి ఆయన ఆశయాలను కొనసాగిద్దామని ఎమ్మెల్యే కూన రవికుమార్ అన్నారు. బుధవారం వన్‌వే జంక్షన్‌లో మున్సిపల్ కార్యాలయ ఆవరనలో ఉన్న మహాత్ముని విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. మహాత్ముని 155వ జయంతిని పురస్కరించుకుని ఇలాంటి కార్యక్రమాలు చేయడం మన అదృష్టంగా భావించాలని అన్నారు. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ గాంధీ ఆశయాలను ఆదర్శంగా తీసుకుని రాష్ట్ర ప్రజలందరికీ సంక్షేమమే లక్ష్యంగా టీడీపీ ప్రభుత్వం పాలన చేస్తుందన్నారు. గ్రామాలు అభివృద్ధి చెందడం వల్ల గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం టీడీపీ ప్రభుత్వం వల్ల నెరవేరుతుందని అన్నారు. మెట్టెక్కివలసలు మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. చిగురువలసలో జనసేన నియోజకవర్గం ఇన్‌చార్జ్ పేడాడ రామ్మోహనరావు గాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వన్‌వే జంక్షన్‌లో ఉన్న విగ్రహానికి బిజెపి నియోజకవర్గం ఇన్‌చార్జ్ పేడాడ సూరపు నాయుడు గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కట్టాచార్యులపేట గ్రామంలో సర్పంచ్ ఎన్ని రామచంద్రరావు ఆధ్వర్యంలో గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఆయా సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ తమ్మినేని గీత, విద్యాసాగర్, కూన ఆంజనేయులు, కూన విజయ్, మొదలవలస రమేష్, నాగళ్ల మురళి, రాడా విజయ్‌కుమార్, జీడి ప్రసాద్, కమిషనర్ పూజారి బాలాజీ ప్రసాద్, ఆర్ఐ తమ్మినేని గోవిందరావు, ఏఈలు అప్పలనాయుడు, బి.సృజన, మున్సిపల్ సిబ్బంది, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గాంధీ విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులు



**రాజాం, అక్టోబర్ 2 ప్రభాతవార్త :**

రాజాం మున్సిపాలిటీ పరిధిలో ఉన్న సారధి ప్రభుత్వ బాలికల పాఠశాలలో గాంధీ విగ్రహానికి గుర్తు తెలియని కొందరు దుండగులు గాంధీ విగ్రహాన్ని ధ్వంసం చేసే పరిస్థితి నెలకొంది. గాంధీ జయంతి రోజున ఇలాంటి సంఘటన చోటు చేసుకోవడం స్వాతంత్ర సమరయోధులు, గాంధీ అభిమానులు జీర్ణించుకోలేకపోతున్నారు. తక్షణమే ఈ ఘటనకు పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని కోరుతున్నారు.

# గాంధీజీ ఆశయ సాధనకు కృషి చేయాలి



**ఇచ్ఛాపురం, అక్టోబర్ 2 ప్రభాతవార్త :**

జాతిపిత మహాత్మాగాంధీ ఆశయ సాధనకు కృషి చేయాలని మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజ్యలక్ష్మి అన్నారు. గాంధీ పార్కులో గాంధీ జయంతి సందర్భంగా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం పారిశుధ్య కార్మికులను సన్మానించారు. కార్యక్రమంలో బచ్చు జగన్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ ఉపేంద్ర కుమార్ తదితరులు పాల్గొన్నారు. ఉప్పాడవీధిలో రైతు ఉప్పాడ బీమయ్యరెడ్డి సొంత నిధులతో నిర్మించిన గాంధీ విగ్రహం వద్ద జయంతి వేడుకలు నిర్వహించారు. కొళిగాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హెచ్ఎం నరేంద్రనాథ్‌పట్నాయక్ ఆధ్వర్యంలో గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో ఉప్పాడ పాపారావురెడ్డి తదితరులు పాల్గొన్నారు. ధర్మపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హెచ్ఎం విశ్వనాథం ఆధ్వర్యంలో గాంధీ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. శాంతి నికేతన్ ఇంగ్లీష్‌మీడియం స్కూల్‌లో స్కూల్ చైర్మన్ దక్కత కృష్ణమూర్తిరెడ్డి ఆధ్వర్యంలో గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. లొద్దపుట్టి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గాంధీ జయంతి వేడుకల్లో సురేష్‌పండా, మురళీధర్, ఊర్మిళ పాల్గొన్నారు. స్వర్ణభారతి విద్యాసంస్థల ఆధ్వర్యంలో విద్యాసంస్థల చైర్మన్ చాట్ల తులసీరెడ్డి ఆధ్వర్యంలో గాంధీ జయంతి వేడుకలు నిర్వహించారు.

# భావనపాడు సాగర తీరాన స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమం

**సంతబొమ్మాళి, అక్టోబర్ 2 ప్రభాతవార్త :**



సంతబొమ్మాళి మండలం భావనపాడు సాగర తీరంలో నెహ్రు యువ కేంద్రం ఆధ్వర్యంలో యువత బుధవారం స్వచ్ఛత హీ సేవా కార్యక్రమం నిర్వహించారు. భారత ప్రభుత్వం యువజన వ్యవహారాలు మరియు క్రీడలు మంత్రిత్వ శాఖ నెహ్రూ యువ కేంద్ర సౌజన్యంతో నిర్వహిస్తున్న స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో సాగర తీరం పరిశుభ్రంగా ఉంచేందుకు చర్యలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ నాయకులు బై తులసీదాసు మాట్లాడుతూ సముద్ర తీరంలో చెత్త వేసి అపరిశుభ్రం చేయడం మనకే మంచిది కాదని ప్రభుత్వం వారు మంచి కార్యక్రమాలను నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో నెహ్రూ యువ కేంద్రం వాలంటీర్లు కొయ్యన మధు, రేవతి, యువకులు మదన్మోహన్, పరమేష్, రేవతిపతి, చంద్రయ్య, వినోద్ పాల్గొన్నారు.

# సింపోలో టైల్స్ 'పర్స్పెక్టివ్-2025' వార్షిక ఉత్పత్తి ఆవిష్కరణ

**గార, అక్టోబర్ 2, ప్రభాత వార్త :**

సిరామిక్స్ సర్ఫేస్ డిజైన్ పరిశ్రమలో అగ్రగామిగా ఉన్న సింపోలో టైల్స్ & బాత్‌వేర్, కొచ్చిన్‌లో పెర్స్పెక్టివ్-2025 అనే అత్యంత ఎదురుచూసిన ప్రోడక్ట్ లాంచ్ ఈవెంట్‌ని విజయవంతంగా నిర్వహించింది. ఈ ఈవెంట్‌లో భారతదేశం అంతటా 400కి పైగా ప్రీమియం డీలర్‌లు, కేరళ అంతటా 100కి పైగా కంటే ఎక్కువ మంది ప్రముఖ ఆర్కిటెక్ట్‌లు పాల్గొన్నారు. వారు ఆధునిక నిర్మాణం, డిజైన్ యొక్క అభివృద్ధి చెందుతున్న అవసరాలను తీర్చడానికి రూపొందించిన సింపోలో యొక్క తాజా అత్యాధునిక సేకరణలు మరియు ఉపరితలాల ఆవిష్కరణను చూసేందుకు సమావేశమయ్యారు.

3-9pg10.qxd:3-9pg10.qxd 1/1/02 7:01 AM Page 1



# నేడే మహిళల ప్రపంచ కప్ స్టార్ట్



## టైటిల్ ఫేవరెట్‌గా భారత్ టీం
## తొలిసారి వరల్డ్ కప్పు కొట్టడంపై గురి

**ఢిల్లీ:** అభిమానులందరూ ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) మహిళల టీ20 వరల్డ్ కప్ టోర్నీకి రంగం సిద్ధమైంది. దుబాయ్ వేదికగా ఈ నెల 3వ తేదీన మహిళల టీ 20 ప్రపంచ కప్ ప్రారంభం కానుంది. ఈ టోర్నీలో టీమిండియా మహిళల జట్టు హాట్ ఫేవరెట్‌గా బరిలోకి దిగుతోంది. 15 ఏళ్ల సుదర్ఘీ నిరీక్షణకు తెరదించి ఎలాగైనా ఈసారి దేశానికి కప్పు అందించాలనే పట్టుదలతో భారత్ మహిళా జట్టు బరిలోకి దిగుతోంది. అన్ని విభాగాల్లోనూ సమిష్టిగా రాణించి టీ20 వరల్డ్ కప్ టైటిల్‌ను ఎగరేసుకుపోవాలని హర్మన్ సేన ఉవ్విళూరుతోంది. ఈ క్రమంలో టీమిండియా మహిళా జట్టు మంచి బ్యాటింగ్ లైనప్, పటిష్టమైన బౌలింగ్ విభాగంతో పాటు అనుభవజ్ఞులైన ఆటగాళ్లతో టీమిండియా బలమైన జట్టుగా ఈ మెగా టోర్నీ బరిలోకి దిగుతోంది. విధ్వంసకర బ్యాటర్లు, విన్నింగ్ ఆల్ రౌండర్లు టీమిండియా సొంతం. ఇక హర్మన్ ప్రీత్ కౌర్ ప్రస్తుతం టీమ్ కెప్టెన్‌గా ఉంది. తనదైన దూకుడు బ్యాటింగ్‌తో మ్యాచ్‌ను భారత్ వైపు తిప్పేయగల సామర్థ్యం ఉన్న బ్యాటర్. 2017 ప్రపంచ కప్‌లో ఓ మ్యాచ్‌లో 171 పరుగులు బాది సత్తా చాటింది. 173 టీ20ల్లో 3,426 పరుగులు చేసింది. అందులో ఒక సెంచరీ, 12 అర్థ శతకాలు ఉన్నాయి. కాగా 2023 ప్రపంచ కప్‌లో 5 మ్యాచ్‌ల్లో 118 పరుగులు చేసి ఫర్వాలేదనిపించింది. ఇక ప్రపంచ క్రికెట్‌లో అత్యంత నిలకడైన బ్యాటర్లలో స్మృతి మంధన ఒకరు. ఆమె భారత్ మహిళా జట్టు టాప్ ఆర్డర్‌కు ప్రధాన బలం. అద్భుతమైన స్ట్రోక్ ప్లేతో దూకుడుగా బ్యాటింగ్ చేయడంలో మంధన దిట్ట. ఒత్తిడిని ఎదుర్కొని రాణించగలగడం స్మృతిలో ఉన్న స్పెషల్. 141 టీ20లు ఆడిన మంధన 3,493 పరుగులు చేసింది. అందులో 26 అర్థ శతకాలు ఉన్నాయి. 2023 టీ20 మహిళల వర్డ్ కప్‌లో 4 మ్యాచ్‌లోలన 151 పరుగులతో రాణించింది. కాగా టీమిండియాలో దూకుడైన బ్యాటర్ షఫాలీ వర్మ, ఈ యువ ప్లేయర్ ఇటీవల కాలంలో నిడకడగా రాణిస్తోంది. ప్రత్యర్థి జట్ల అగ్ర బౌలర్లను సొతం ఎదుర్కొని భారీ పరుగులు చేస్తోంది. 81 టీ20 ఆడిన షఫాలీ 1,948 పరుగులు చేసింది. అందులో 10 అర్థ శతకాలు ఉన్నాయి. అలాగే బౌలింగ్‌లో 10 వికెట్లు పడగొట్టింది. గత ఏడాది 2023 టీ20 వరల్డ్ కప్‌లో షఫాలీ 5 మ్యాచ్‌ల్లో 102 పరుగులు చేసింది. అలాగే భారత మహిళల జట్టుకు దొరికిన అద్భుతమైన ఆల్ రౌండర్ దీప్తి శర్మ. ఆమె బ్యాట్, బంతితో అదరగొడుతుంది. మిడిల్ ఓవర్లలో ఆమె ఆఫ్ స్పిన్‌తో ప్రత్యర్థి జట్ల బ్యాటర్లను ముప్పుతిప్పులు పెడుతోంది. 117 టీ20ల్లో పాల్గొన్న దీప్తి 1,020 పరుగులు చేసింది. అందులో 2 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. అలాగే 131 వికెట్లు పడగొట్టింది. గత ఏడాది టీ20 వరల్డ్ కప్‌లో దీప్తి 5 మ్యాచ్‌ల్లో 27 పరుగులు, 6 వికెట్లు తీసింది. కాగా యువ పేసర్ రేణుకా సింగ్ ఠాకూర్ బంతిని రెండు వైపులా స్వింగ్ చేయగలదు. తనదైన శైలిలో బంతులను వేసి ప్రత్యర్థి టాప్ ఆర్డర్‌ను ఇబ్బంది పెటుతుంది. ముఖ్యంగా యూఏఈ వంటి ఫాస్ట్ ట్రాక్ పిచ్‌లపై రేణుక రెచ్చిపోవడం విశేషం. ?ఇప్పటి వరకూ 47 టీ20లు ఆడిన రేణుక 50 వికెట్లు పడగొట్టింది.

### మహిళల వరల్డ్ కప్ వార్మప్ మ్యాచ్‌లో..
## దక్షిణాఫ్రికాను చిత్తు చేసిన భారత్

**ఢిల్లీ:** ఐసీసీ మహిళల టీ20 వరల్డ్ కప్-2024 సన్నాహాల్లో భాగంగా జరిగిన వార్మప్ మ్యాచ్‌ల్లో భారత్ జట్టు అదరగొట్టింది. ఆడిన రెండు మ్యాచ్‌ల్లోనూ ప్రత్యర్థులను భారత్ చిత్తు చేసింది. దుబాయ్ వేదికగా జరిగిన దక్షిణాఫ్రికాతో జరిగిన రెండో ప్రాక్టీస్ మ్యాచ్‌లో టీమిండియా 28 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన హర్మన్ ప్రీత్ కౌర్ సేన 7 వికెట్లు నష్టానికి 144 పరుగులు చేసింది. భారత్ బ్యాటర్లలో దీప్తి శర్మ 2 ఫోర్లు, 35 పరుగులతో నాటౌట్‌గాను, రిచా ఘోష్ 36 పరుగులు, 2 ఫోర్లు, 2



సిక్స్‌లతోను, జెమీమా రోడ్రిగ్స్ 30 పరుగులు, 3 ఫోర్లుతోను రాణించారు. దక్షిణాఫ్రికా బౌలర్లలో అయిబొగా ఖాక 25 పరుగులిచ్చి 5 వికెట్లు పడగొట్టింది. 145 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన దక్షిణాఫ్రికా 20 ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి 116 పరుగులు చేసింది. ఇక దక్షిణాఫ్రికా బ్యాటర్లలో లారా వోల్వార్ట్ 29 పరుగలతో టాప్ స్కోరర్‌గా నిలిచింది. భారత్ బౌలర్లలో ఆశా శోభన 2 వికెట్లు పడగొట్టగా, దీప్తి శర్మ 2 వికెట్లు, శ్రేయంకా పాటిల్ 2 వికెట్లు, హర్మన్ ప్రీత్ కౌర్ 2 వికెట్లు సాధించారు. ఇక ప్రధాన టోర్నీ ఈ నెల 3వ తేదీ నుండి ప్రారంభం కానుంది. టీమిండియా తమ తొలి మ్యాచ్‌ను 4వ తేదీన న్యూజిలాండ్‌తో తలపడనుంది.




## భారత్ వేదికగా ఖో ఖో తొలి వరల్డ్ కప్

**ఢిల్లీ:** భారత్ చరిత్రలో మొట్ట మొదటి సారిగా ఖో ఖకో వరల్డ్ కప్-2025ను నిర్వహించనుంది. ఈ మేరకు దీనికి సంబంధించి ఖో ఖో ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఏర్పాట్లు చేస్తోంది. భారత్ వేదికగా 2025లో ఖో ఖో ప్రపంచ కప్ పోటీలను నిర్వహిస్తున్నట్లు ప్రకటించింది. ప్రపంచ వ్యాప్తంగా ఈ టోర్నీలో 24 దేశాలు పాల్గొననున్నాయి. మొత్తం 16 పురుష, మహిళల జట్లు పోటీల్లో తపడే అవకాశాలు ఉన్నాఇయ. 2032 ఒలింపిక్స్‌లో చోటు దక్కించుకోవడమే లక్ష్యంగా ఈ వరల్డ్ కప్ ఖో ఖో పోటీలను నిర్వహిస్తోంది. అయితే ప్రపంచ కప్‌కు ముందు ఈ ఆటను మరింత ఎక్కువ మందికి చేరేలా ఖో ఖో ఫెడరేషన్ ప్రణాళిక రచిస్తోంది. ఇందులో భాగంగా దాదాపు 10 నగరాల్లో 200 పాఠశాలల్లో ఖో ఖో గేమ్‌ను ప్రమోట్ చేయడానికి సన్నాహాలు చేస్తోంది. వరల్డ్ కప్ పోటీలకు ముందు ఒక ప్రత్యేకమైన డ్రైవ్‌తో దేశంలో కనీసం 50 లక్షల సభ్యత్వాలు నమోదు చేయాలని లక్ష్యానిననిర్ధారించుకుంది. కాగా ఖో ఖో క్రీడకు సంబంధించి దాని మూలాలు భారత్‌లోనే ఉన్నాయి. భారత్‌లో ఈ ఆటకు సూపర్ క్రేజ్ ఉంది. ఇక్కడ ఈ గేమ్ ఆడే అథ్లెట్లు కూడా ఎక్కువగానే ఉన్నారు. భారత సంస్కృతిక క్రీడ అయినటువంటి ఖో ఖో ఇప్పుడు సరిహద్దులు దాటి వివిధ ప్రపంచ దేశాలకు విస్తరించింది. ప్రస్తుతం ఖో ఖో ప్రపంచ వ్యాప్తంగా 54 దేశాల్లో ఆడుతున్నారు. ఈ సందర్భంగా ఖో ఖో ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఛైర్మన్ సుదాంశూ మిత్తల్ మాట్లాడుతూ భారత్‌లో తొలి ప్రపంచ కప్ నిర్వహించేందుకు సంతోషిస్తున్నట్లు తెలిపారు. ఈ వరల్డ్ కప్ కేవలం పోటీల కోసమే కాకుండా ప్రపంచంలోని వివిధ దేశాలను ఒక్కతాడిపైకి తెచ్చి, ఈ క్రీడకు విశ్వ వ్యాప్తంగా క్రేజ్‌తీసుకురావడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. వచ్చే ఒలింపిక్స్‌లో ఖో ఖో ఆటను చూడడం మా కల అని, దాన్ని సాకారం చేసుకోవడానికి ఈ వరల్డ్ కప్ నిర్వహణ తొలి అడుగని తెలిపారు.

## గెలుపు దిశగా యువ భారత్

**ఢిల్లీ:** అండర్-19 యూత్ టెస్ట్ మ్యాచ్‌లో యువ భారత్ ఆటగాళ్ల గెలుపు దిశగా సాగుతున్నారు. చెన్నైలోని చిదంబరం స్టేడియం వేదికగా ఆస్ట్రేలియాతో జరుగుతున్న ఈ యూత్ టెస్ట్ మ్యాచ్‌లో యంగ్ ఇండియా మరో 85 పరుగులు చేస్తే విజయ తీరాలకు చేరుతుంది. భారత్ చేతిలో మరో 5 వికెట్లు ఉన్నాయి. వైభవ్ సూర్యవంశీ 1 పరుగులు, విహాన్ మల్హోత్రా 11 పరుగులు, నిత్య పాండ్యా 51 పరుగులు, కేపీ కార్తికేయ 35 పరుగులు, సోహమ్ పట్వర్ధన్ 10 పరుగులతో ఔట్ కాగా, అభిగ్యాస్ కుందు 11 పరుగులు, నిచల్ కుమార్ 1 పరుగుతో ప్రస్తుతం క్రీజ్‌లో ఉన్నారు. మూడో రోజు టీ విరామ సమయానికి భారత్ జట్టు స్కోరు 5 వికెట్లు నష్టానికి 127 పరుగులు చేసింది. ఆస్ట్రేలియా బౌలర్లలో ఎయిడెన్ ఓ కాన్నర్, విశ్వ రామ్‌కుమార్ తలో 2 వికెట్లు పడగొట్టగా, థామస్ బ్రౌన్ ఒక వికెట్ దక్కించుకున్నాడు. అంతకు ముందు యువ స్పిన్నర్ మొహమ్మద్ ఎనాన్ ధాటికి ఆస్ట్రేలియా సెకండ్ ఇన్నింగ్స్‌లో 214 పరుగులకు ఆలౌట్ అయింది. ఎనాన్ 6వికెట్లు తీసిఆస్ట్రేలియా పతనాన్నిశాసించాడు. సోహమ్ పట్వర్ధన్ 3 వికెట్లు, ఆదిత్య సింగ్ ఒక వికెట్ పడగొట్టారు. ఆస్ట్రేలియా ఇన్నింగ్స్‌లో రిలే కింగ్‌సలో 48 పరుగులతో టాప్ స్కోరర్‌గా నిలిచాడు. ఇక ఓపెనర్ వైభవ్ సూర్య వంశీ సుడిగాలి శతకంతో 62 బంతుల్లో 104 పరుగులు చేసి విరుచుకుపడటంతో యువ భారత్ తొలి ఇన్నింగ్స్‌లో 296 పరుగులు చేసింది. మరో ఓపెనర్ విహాన్ మల్హోత్రా 76 పరుగులతో అర్థ సెంచరీ చేసి రాణించాడు. ఆస్ట్రేలియా బౌలర్లలో విశ్వరామ్ కుమార్4 వికెట్లు, థామస్ బ్రౌన్ 3 వికెట్లు, అడ్డిసన్ షెరీఫ్ 2 వికెట్లు పడగొట్టారు. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన ఆస్ట్రేలియా 293 పరుగులకు ఆలౌట్ అయింది. రిలే కింగ్సెల్ 53 పరుగులు, ఎయిడెన్ ఓ కాన్నర్ 61 పరుగులతో అర్థ సెంచరీ చేసి రాణించారు. భారత్ బౌలర్లలో సమర్థ్ నాగరాజ్ 3 వికెట్లు, మొహమ్మద్ ఎనాన్ 3 వికెట్లు పడగొట్టగా, ఆదిత్య రావత్ 2 వికెట్లు, ఆదిత్య సింగ్, సోహమ్ పట్వర్ధన్ తలో వికెట్ దక్కించుకున్నారు.



### రంజీ ట్రోఫీకి హైదరాబాద్
## కెప్టెన్‌గా తిలక్

**ఢిల్లీ:** దేశవాళీ ఫస్ట్ క్లాస్ క్రికెట్ టోర్నీ రంజీ ట్రోఫీని తొలి రెండు మ్యాచ్‌ల్లో పాల్గొనే హైదరాబాద్ జట్టును ప్రకటించారు. భారత్ యువ క్రికెటర్ ఠాకూర్ తిలక్ వర్మ హైదరాబాద్ జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరించనున్నాడు. ఇక వైస్ కెప్టెన్‌గా రాహుల్ సింగ్‌ను నియమించారు. గ్రూప్ బిలో ఉన్న హైదరాబాద్ జట్టు తమ తొలి మ్యాచ్‌ను హైదరాబాద్‌లో ఈ నెల 11వ తేదీ నుండి గుజరాత్ జట్టుతో తలపడనుంది. అలాగే రెండో మ్యాచ్‌ను డెహ్రాడూన్‌లో ఈ నెల 18వ తేదీ నుండి ఉత్తరాఖండ్‌తో ఆడుతుంది. ఇక హైదరాబాద్ రంజీ జట్టులో తిలక్ వర్మ (కెప్టెన్), రాహుల్ సింగ్ (వైస్ కెప్టెన్), సీవీ మిలింద్, తన్మయ్ అగర్వాల్, రోహిత్ రాయుడు, తనయ్ త్యాగరాజన్, అనికేత్‌రెడ్డి, కన్నాల నితేశ్, అభిరత్‌రెడ్డి, హిమ తేజ, రాహుల్ రాధేశ్, రక్షణ్‌రెడ్డి, కార్తికేయ కక్, శరణు నిశాంత్, ధీరజ్‌గౌడ్ ఉన్నారు. కాగా స్టాండ్ బైస్ లో బుద్ధి రాహుల్, వరుణ్‌గౌడ్, రిషబ్ బస్లాస్, భగత్ వర్మ, అజయ్ దేవ్‌గౌడ్, హెడెచ్ కోచ్‌గా వినీతన సక్సేనా, అసిస్టెంగ్ కోచ్‌గా ఎస్ఎస్ అమిత్, ఫీల్డింగ్, స్ట్రెంత్ అండ్ కండిషనింగ్ కోచ్ అర్జున్ హోయ్‌సాలా, ఫిజియో సవ్యసాచి, వీడియో ఎనలిస్గ్ం కృష్ణారెడ్డి, మసాజర్ సయ్యద్ సాజిద్‌లను నిమించారు.

# వాణిజ్యం

# రియాల్టీరంగంపై సంస్థాగత ఇన్వెస్టర్ల జోష్!

**ముంబయి, అక్టోబరు 2:** రియల్ ఎస్టేట్ రంగంలో సంస్థాగత పెట్టుబడులు జులై- సెప్టెంబరు మాసాల మధ్య 1148.7 మిలియన్ డాలర్లుగా ఉన్నాయి. అంతకుముందు ఏడాది ఇదే కాలంలో 793.4 మిలియన్ డాలర్లుగా ఉన్న ఈ సంస్థాగత ఇన్వెస్టర్ల పెట్టుబడులు గణనీయంగా పెరిగాయి. మొత్తంగా చూస్తే 45శాతం పెరిగి జులై -సెప్టెంబరులో 1.15 బిలియన్ డాలర్లకు చేరినట్లు డీలర్లు అంచనాలు వేస్తున్నారు. కాల్లీర్స్ కంపెనీ చేసిన సర్వే ప్రకారంచూస్తే 45శాతం పెట్టుబడులు పెరిగాయంటే భవిష్యత్తులో మంచి డిమాండ్‌ఉంటుందని విశ్లేషించారు. ఒక్క మూడో త్రైమాసికంలోనే ఈ రంగానికి 616.3 మిలియన్ డాలర్ల పెట్టుబడులు వచ్చాయి. గత ఏడాది 79.1 మిలియన్ డాలర్లతో పోలిస్తే ఏడురెట్లు పెట్టుబడులు పెరిగాయి. కొవిడ్ తర్వాత గృహనివాసాల విభాగంలో మాత్రం 72శాతం తగ్గింది. 340.3 మిలియన్ డాలర్లవరకూ వచ్చిన పెట్టుబడులు ఈ త్రైమాసికంలో 95.2 మిలియన్ డాలర్లకు పడిపోయాయి. ఇక బహుళ వినియోగ ప్రాజెక్టుల్లో అయితే పెట్టుబడులు పెరిగాయి. 52.4 మిలియన్ డాలర్లకు చేరాయి. గతంలో కేవలం 27.2 మిలియన్ డాలర్లు మాత్రమే ఉన్నాయి. ఇక డేటా సెంటర్లు, లైఫ్‌సైన్సెస్, సీనియర్ హౌసింగ్, హాలిడే హోమ్స్, స్టూడెంట్‌హౌసింగ్, స్కూళ్లు ఇతరవిభాగాలపరంగా చూస్తే జులై- సెప్టెంబరులో ఎలాంటి ఫండింగ్ రాలేదు. గత ఏడాది ఉన్న 72.2 మిలియన్ డాలర్లవద్దనే స్థిరంగా నిలిచాయి. మొత్తంగాచూస్తే కల్లీర్స్ అంచనాలప్రకారం దేశీయ పెట్టుబడులు 0.5 బిలియన్ డాలర్లుగా ఉన్నాయి. మొత్తం పెట్టుబడుల్లో 44శాతంగా మాత్రమే ఉన్నట్లు తేలింది. ఈ పెట్టుబడుల్లో కూడా అధికభాగం చెన్నై, ముంబయి ప్రాంతాల్లోనే ఎక్కువ ఉన్నాయి. 57 శాతం ఈ నగరాల్లోనే ఉన్నట్లుతేలింది. సంస్థాగత పెట్టుబడుల్లో బహుళ నగరాల్లో పెట్టుబడులు వాటా 30శాతానికి పెరిగింది. గురుగ్రామ్‌లోని 4ఎస్ సంస్థ ఎండి సంజు భదానా మాట్లాడుతూ పాలసీ వాతావరణం సానుకూలంగా ఉంది అన్నారు.



## అజాక్స్ ఐపిఒకు ఇన్వెస్టర్ల మద్దతు

**ముంబయి, అక్టోబరు 2:** అజాక్స్ ఇంజినీరింగ్ ఐపిఒపై ఇన్వెస్టర్ల ఆసక్తి పెరిగింది. దేశీయ స్టాక్ మార్కెట్లలో ఈకంపెనీకి కేదారా ఇన్వెస్ట్‌మెంట్స్ మద్దతు ఉండటంతో మార్కెట్‌లో ట్రేడర్ల దృష్టి ఈ కంపెనీపై పడింది. ఐపిఒను విడుదల చేసేందుకు సెబీ వద్ద కంపెనీ డిఆర్‌హెచ్‌పి దాఖలుచేసింది. బెంగళూరు కేంద్రంగా వ్యాపారం కొనసాగిస్తున్న కంపెనీ మంచి ఆర్థిక పరిపుష్టితో ఉంది. ఐపిఒ ద్వారా 2.28 కోట్ల షేర్లను విక్రయిస్తుందని సమాచారం. ఐపిఒ నుంచి కంపెనీకి ఎలాంటి ఆదాయం ఉండదు. ఆఫర్‌ఫర్‌సేల్ కింద విక్రయిస్తోంది. ఎన్ఎస్ఇ, బిఎస్ఇల్లో ఏకకాలంలో లిస్టింగ్ చేయాలని భావిస్తోంది. ఐపిఒలో కేద్రా క్యాపిటల్‌కు చెందిన 74,36,800 షేర్లను విక్రయిస్తుంది. ఇదే క్రమంలో ఒఎఫ్ఎస్‌కింద 28,60,170 వాటాలను కృష్ణస్వామి, వవిజయ్, కళ్యాణి విజయ్‌లు విక్రయించనున్నారు. జాకబ్ టిటెన్‌జాన్‌ద్వారా 22,88,136 ఈక్విటీషేర్లు, జాకబ్ హాన్సెన్ ఫ్యామిలీ ట్రస్ట్‌కు ఉన్న 60,06,357 షేర్లు, సుసీజాన్ ద్వారా 14,30,085 ఈక్విటీషేర్లను విక్రయిస్తున్నాయి. 1992లో ప్రారంభించిన అజాక్స్ ఇంజినీరింగ్ కంపెనీ సెల్ఫ్‌లోడింగ్ కాంక్రీట్ మిక్సర్లు, కాంక్రీటు ఉత్పత్తి బ్యాచింగ్ ప్లాంట్లు, కాంక్రీటు రవాణాకోసం ట్రాన్సిట్ మిక్సర్లు, బూమ్‌పంపులు, కాంక్రీటు పంపులు తయారీ, విక్రయాలు చేస్తుంది. కర్ణాటకలో కంపెనీకి నాలుగు అసెంబ్లీ, తయారీ ప్లాంట్లు ఉన్నాయి. 2025నాటికి మరో ఫెలిసిటీ అందుబాటులోకి తెస్తామని, 23 రాష్ట్రాల్లో 51 డీలర్‌షిప్‌లున్నాయని చెపుతున్న కంపెనీ లాభాల్లోనే ఉన్నట్లు సెబీకి చేసిన దరఖాస్తులో వివరించింది.




## ఔషధ పరిశోధన రంగం వృద్ధికి సూచనలు

**న్యూఢిల్లీ, అక్టోబర్ 2:** దేశీయంగా ఫార్మాస్యూటికల్ పరిశోధన, అభివృద్ధి భవిష్యత్‌ను నిర్ణయించడంలో కీలక పాత్ర పోషిస్తాయని డెలాయిట్, అసోచామ్ సంయుక్త నివేదిక తెలిపింది. ఈ దిశగా అనుమతుల ప్రక్రియను సులభతరం చేయడం, మేధో సంపత్తి హక్కులను కాపాడడం, ఆవిష్కరణలను ప్రోత్సహించడం కీలకమని పేర్కొంది. ఫార్మాస్యూటికల్స్ పరిశ్రమలో పరిశోధన, అభివృద్ధికి ఇప్పటికీ విధానపరమైన సవాళ్లు నెలకొంటున్నట్లు తెలిపింది. నియంత్రణ కార్యాచరణను ఆధునికీకరించడం, అంతర్జాతీయ నియంత్రణ సంస్థలతో భారత ఫార్మా రంం సమన్వయం చేసుకుంటుందని నివేదిక తెలిపింది. అయితే ఈ రంగం మరింత వృద్ధి చెందేందుకు ప్రస్తుతం ఎదురవుతున్న సవాళ్లను అధిగమించాలని సూచించింది. నివేదికలోని వివరాల ప్రకారం, ఔషధ నియంత్రణల పరంగా అత్యాధునిక పరీక్షా కేంద్రాల కొరత ఉంది. తయారీ యూనిట్లలో క్వాలిటీ నిబంధనల అమలును పర్యవేక్షించేందుకు బలమైన కార్యాచరణ లేదు. దాంతో ఫార్మాస్యూటికల్ పరిశోధన, అభివృద్ధి వెనకబడుతోంది. ఏకరూప నియంత్రణ నిబంధనలు అమలు చేసేందుకు కేంద్రం, రాష్ట్రాల మధ్య సమన్వయానికి అవకాశాలున్నాయి. ఇప్పటికే ఉన్న వివిధ నియంత్రణ సంస్థల మధ్య సమన్వయలోపం ఉంది. పాలనాపరమైన సమస్యల వల్ల ఔషధాలు, క్లినికల్ ట్రయల్స్ అనుమతులకు అదనపు సమయం అవసరమవుతుంది. ఫలితంగా అత్యున్నత నాణ్యతతో కూడిన క్లినికల్ పరిశోధనలకు భారత్ ఆకర్షణీయ కేంద్రంగా నిలవలేకపోతుంది. అంతర్జాతీయ ప్రమాణాలతో పోలిస్తే నిబంధనల అమలుకు భారత్‌లో అధికంగా ఖర్చు చేయాల్సి వస్తోంది. ఇది సూక్ష్మ, చిన్న ఫార్మాస్యూటికల్ సంస్థలకు భారంగా మారుతుంది. అంతర్జాతీయంగా ఫార్మాస్యూటికల్ ఆర్అండ్‌డిలో భారత్‌ను మెరుగైన స్థానంలో నిలిపేందుకు స్పష్టమైన నియంత్రణలు, సరళీకృత ప్రక్రియలు అవసరమని ఈ నివేదిక సూచించింది.



## ఈస్ట్‌కోస్ట్ రైల్వేపై ఇన్వెస్టర్ల ఫోకస్!

**న్యూఢిల్లీ, అక్టోబరు 2:** ప్రభుత్వరంగ సంస్థ రైల్ వికాస్‌నిగమ్ మంగళవారం తూర్పుకోస్తారైల్వే నుంచి 283.69 కోట్ల ఆర్డర్ దక్కించుకోవడంతో ఇపుడు ఈ కంపెనీ స్టాక్ ఫోకస్‌లో ఉంది. 24నెలల్లో ఈ ప్రాజెక్టు పూర్తిచేయాల్సి ఉందని స్టాక్‌ఎక్ఛేంజీలకు ప్రాజెక్టు వివరాలను అందించింది. మార్కెట్లు చివరినిమిషంలో ఈ స్టాక్ వెలుగులోకి రావడంతో పాజిటివ్ ట్రెండ్‌లోకి సంస్థ స్టాక్స్ పరుగులు తీస్తున్నాయి. కంపెనీ మార్కెట్ విలువ ప్రస్తుతం 1.13 లక్షలకోట్లుగా ఉంది. కంపెనీ స్టాక్ 52 వారాల గరిష్ట ధర రూ.647 వద్ద ఉంటే 52 వారాల కనిష్టధర రూ.142.15 వద్ద ఉంది. పిఇ రేషియో 75.30గా ఉంది. డివిడెండ్ రాడులు 0.40శాతంగా ఉన్నాయి. ఈ స్టాక్ మంగళవారం నాటి ట్రేడింగ్‌లో పాజిటివ్‌గా ప్రారంభించినా చివరకు నష్టాల్లోనే ముగిసింది. ఆరునెలల స్టాక్ తీరు చూస్తే 100శాతం పెరిగి ఇన్వెస్టర్ల సొమ్మును రెండింతలు చేసింది. ఈ ఏడాది తొమ్మిదినెలల్లోనే కంపెనీ 188 శాతం లాభాలు అందించిందని తెలుస్తోంది. గత ఏడాది కూడా కంపెనీ 204 శాతం లాభాలు అందించిందని ట్రేడర్లు చెపుతున్నారు. ఐదేళ్లక్రితం లక్ష పెట్టి షేర్లు కొంటే ఇపుడు ఆ విలువ రూ.21.81 లక్షలకుపైగా చేరుతుందని కంపెనీ అధీకృత ట్రేడర్లు చెపుతున్నారు.



## బంగారు రుణాలిచ్చే వారికి ఆర్‌బిఐ హెచ్చరిక..

**న్యూఢిల్లీ, అక్టోబర్ 2:** రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా బంగారంపై రుణాలు ఇచ్చే సంస్థల పనితీరులో అనేక అవకతవకలను గుర్తించిందని, వారి విధానాలు, పోర్ట్‌ఫోలియోలను సమీక్షించాలని కోరింది. రుణదాతలకు పంపిన సందేశంలో సెంట్రల్ బ్యాంకు మార్గదర్శకాలకు కట్టుబడి ఉండడంపై ఇటీవలి సమీక్షలో బంగారు ఆభరణాలు, ఆభరణాలపై ఇచ్చిన రుణాలకు సంబంధించి అనేక లోపాలు వెల్లడయ్యాయి. ఆర్‌బిఐ ప్రకారం, రుణాల సోర్సింగ్, వాల్యుయేషన్ కోసం థర్డ్ పార్టీలను ఉపయోగించడంలో లోపాలు, కస్టమర్ లేనప్పుడు బంగారం మదింపు, తగిన శ్రద్ధ లేకపోవడం, డిఫాల్ట్‌ల సందర్భంలో బంగారు రుణాలు, బంగారు ఆభరణాల ముగింపు వినియోగాన్ని ట్రాక్ చేయలేకపోవడంలో పారదర్శకత లేకపోవడం వంటి లోపాలు వేలం సమయంలో గుర్తించింది ఆర్‌బిఐ. రేటింగ్ ఏజెన్సీ ఇక్రా ఇటీవలి అధ్యయనం ప్రకారం, ఆర్‌బిఐ ఇటీవలి చర్యలు తీసుకున్నప్పటికీ, బంగారు రుణాలలో మంచి వృద్ధి ఉంది. మార్చి 2025 నాటికి వ్యవస్థీకృత రుణదాతల పోర్ట్‌ఫోలియో రూ.10 లక్షల కోట్లకు చేరుకుంటుందని అంచనా. బంగారంపై రుణాలు ఇచ్చే వ్యాపారంలో నిమగ్నమైన అన్ని సంస్థలు తమ విధానాలను సమగ్రంగా సమీక్షించాలని, లోపాలను గుర్తించి, సకాలంలో సరైన దిద్దుబాటు చర్యలను ప్రారంభించాలని ఆర్‌బిఐ సూచించింది. ఆర్‌బిఐ నోటిఫికేషన్ ప్రకారం, అవుట్‌సోర్సింగ్ కార్యకలాపాలు, థర్డ్ పార్టీ సర్వీస్ ప్రొవైడర్‌లపై ఈ సంస్థలకు తగిన నియంత్రణ ఉందని కూడా నిర్ధారించుకోవాలని, గోల్డ్ లోన్ లెండింగ్ సంస్థలు తమ చర్య గురించి మూడు నెలల్లోగా ఆర్‌బిఐ సీనియర్ సూపర్‌వైజర్ మేనేజర్‌కి



తెలియచేయవచ్చని పేర్కొంది. ఈ విషయంలో మార్గదర్శకాలను పాటించకపోవడాన్ని రిజర్వ్ బ్యాంకు తీవ్రంగా పరిగణిస్తుందని హెచ్చరించింది.

## గిఫ్ట్ సిటీలో కాగ్నిజెంట్ సెంటర్

**అమ్మదాబాద్, అక్టోబరు 2:** గ్లోబల్ టెక్నాలజీ దిగ్గజం కాగ్నిజెంట్ గుజరాత్ ఇంటర్నేషనల్ టెకిసిటీ (గిఫ్ట్ సిటీ) గాంధీనగర్‌లో టెక్‌ఫిన్ సెంటర్‌ను ఏర్పాటు చేస్తామని ప్రకటించింది. 2025




ఫిబ్రవరిలో ప్రారంభించనున్న ఈ కేంద్రాన్ని అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సొల్యూషన్ల వ్యూహాత్మక కేంద్రంగా వినియోగించనున్నట్లు కంపెనీ ప్రకటించింది. ప్రధానంగా బ్యాంకింగ్ ఫైనాన్షియల్ సర్వీసులు, బీమా పరిశ్రమలకు సంబంధించిన క్లయింట్లకు ఆధునిక సాంకేతిక సొల్యూషన్లు అందిస్తామని తెలిపింది. ప్రాథమికంగా ఈ సెంటర్‌లో 500 మందది ఉద్యోగులకు ఉపాధి కల్పిస్తారు. వచ్చే మూడేళ్లలో ఈ సంఖ్య 2000కు పెంచుతామని కంపెనీ ప్రకటించింది. ప్రపంచ స్థాయి కంపెనీలను ఆకట్టుకోవడంలో గుజరాత్ మొదటిస్థానంలో ఉంది. గిఫ్ట్‌సిటీలో కాగ్నిజెంట్ కొత్తకేంద్రం ప్రతిబింబిస్తున్నట్లుగుజరాత్ సీఎం భూపేంద్రపటేల్ అన్నారు. కొత్త ఆవిష్కరణలు అభివృద్ధికి అత్యుత్తమ వాతావరణాన్ని కల్పిస్తున్నట్లు తెలిపారు. కాగా టెక్‌ఫిన్ కేంద్రం ద్వారా బిఎఫ్ఎస్ఐ క్లయింట్లకు డిజిటల్ పరివర్తనంలో తోడ్పాటునిస్తామని కాగ్నిజెంట్ ప్రకటించింది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.